Saeed's


# షైన్ ఇండియా



తెలుగు మాసపత్రిక

సంపుటి -7 సంచిక-12 మే - 2021 పేజీలు : 92 వెల : 35/-

FREE BOOKLET




ఆల్ ఇన్ వన్ గ్రూప్

అన్ని పోటీ పరీక్షల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడిన మ్యాగజైన్



మార్కెట్‌లో అందుబాటులోకి రానున్న పూర్తి అప్‌డేటెడ్ సయీద్ సిరీస్ పుస్తకాలు
భారతదేశ చరిత్ర
NEW REVISED EDITION
విడుదల
ఆధునిక భారతదేశ చరిత్ర
విడుదల
ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి
NEW REVISED EDITION
తెలంగాణ ఉద్యమ చరిత్ర
తెలంగాణ సామాజిక సాంస్కృతిక చరిత్ర
తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు ప్రత్యేక పుస్తకాలు
REASONING
రీజనింగ్
(Study Material Book)
త్వరలో విడుదల
Sub-Inspector of Police, Police Constable, RRB
Arithmetic
అర్థమెటిక్
త్వరలో విడుదల
Sub-Inspector of Police, Police Constable, Group-IV
REASONING
రీజనింగ్
TM & EM
మార్కెట్లో విడుదల
జనరల్ స్టడీస్
VOLUME-I
జనరల్ స్టడీస్
VOLUME-II
మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి
ఆల్ ఇన్ వన్ గ్రూప్
ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు ప్రత్యేక పుస్తకాలు
ఇండియన్ పాలిటీ
విడుదల
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకాలు, విధానాలు
విడుదల
జనరల్ స్టడీస్
VOLUME-I
SUB INSPECTOR OF POLICE & POLICE CONSTABLE
జనరల్ స్టడీస్
VOLUME-II
త్వరలో విడుదల
SAEED PUBLICATIONS
Himayath Nagar, Hyderabad
8142502155

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

Saeed's

# షైన్ ఇండియా



తెలుగు మాసపత్రిక

సంపుటి - 7 సంచిక - 12 మే - 2021 పేజీలు : 92 వెల : 35

చీఫ్ ఎడిటర్ :
సయ్యద్ రాజా (సయీద్)

మేనేజింగ్ డైరెక్టర్(ఫైనాన్స్) : షేక్ ఫారుక్ అహ్మద్
మేనేజింగ్ డైరెక్టర్(అడ్మిన్) : మహమ్మద్ ఫయాజ్ అలీ
సయీద్ పబ్లికేషన్స్ (OPERATIONS HEAD) : విజయ ప్రసాద్

అసోసియేట్ ఎడిటర్స్
షేక్ రియాజ్, అజయ్ బాబు, మునీర్ బాషా,
పోలిశెట్టి రాజశేఖర్

సబ్ ఎడిటర్స్
జగన్ మిట్టపెల్లి | షేక్ మసూద్
ఆర్. రాజశేఖర్ | సలావత్ రమేష్
పార్థసారధి రెడ్డి | షేక్ నదీమ్, ఎం.ఎ అక్బర్
షేక్ మౌలాలి | లాలం సురేష్ నాయుడు
జిలాని పఠాన్ | ప్రదీప్, కవిత
భూక్యా లోకేశ్వరరావు | కొరుపోలు శివకుమార్

డిటిపి ఆపరేటర్స్
పి. అజయ్ కుమార్ | సరిత | పి. రాజశ్రీ
ఉమా మహేశ్వరరావు | రామ్మూర్తి | అబ్దుల్ రహమాన్

టెక్నికల్ టీమ్
తాజుద్దీన్, ఫిరదౌస్, హనీఫ్
రమణ, చరణ్, కిశోర్, మాలతి, మహాలక్ష్మి

కవర్‌పేజ్ డిజైన్స్: శివ దేవరశెట్టి
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ : బి. సురేందర్‌రెడ్డి

సయీద్ పబ్లికేషన్స్
(షైన్ ఇండియా ట్రెండ్‌సెట్టర్స్ ప్రై. లిమిటెడ్)
ఫ్లాట్ నెం. 101, ఇం.నెం. 3-6-565, డి.యం.ఎస్టేట్స్, స్ట్రీట్ నెం.8,
హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029
ఫోన్ : 8142502155, 040-27652786
E-mail : shineindiamonthlymonthly@gmail.com
/ shineindiamonthly

## విషయ సూచిక

1. కవర్ పేజీ స్టోరీలు
- లింగవ్యత్యాస సూచీ-2021 .... 6
- 'ఆహారశుద్ధి' పరిశ్రమకు ప్రోత్సాహకాలు .... 12
- వాతావరణ దుర్బలత్వ సూచిక .... 15
- రజనీకాంత్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం .... 19
- ప్రధాని నరేంద్ర మోదీ బంగ్లాదేశ్ పర్యటన .... 20
- కొత్త వాహన స్క్రాపింగ్ విధానం ప్రకటించిన కేంద్రం .... 22

2. అంతర్జాతీయ అంశాలు .... 23
3. భారత్ మరియు ప్రపంచం .... 27
4. జాతీయ అంశాలు .... 29
5. పాలిటీ & గవర్నెన్స్ .... 33
6. పర్యావరణం & జీవవైవిధ్యం .... 35
7. తెలంగాణ .... 37
8. ఆంధ్రప్రదేశ్ .... 55
9. ఇతర రాష్ట్రాల సమాచారం .... 59
10. ఆర్థిక అంశాలు .... 60
11. కమిటీలు - నివేదికలు .... 63
12. సైన్స్ & టెక్నాలజీ .... 66
13. వార్తల్లో వ్యక్తులు .... 69
14. అవార్డులు .... 74
15. క్రీడాంశాలు .... 76
16. ప్రదేశాలు .... 79
17. సదస్సులు - సమావేశాలు .... 81
18. పర్యటనలు .... 82
19. దినోత్సవాలు .... 83
20. కరెంట్ అఫైర్స్ ప్రాక్టీస్ బిట్స్ .... 84
21. ప్రత్యేక బుక్‌లెట్ .... 39-54

Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## ఎడిటోరియల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి APPSC ఉద్యోగ క్యాలెండర్‌ని సిద్ధం చేసి విడుదల చేయాలనుకుంది కానీ అంతలోనే తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండర్‌ని ప్రకటించలేకపోయింది. సిద్ధమైన క్యాలెండర్ ప్రణాళికను మే 31లోపు విడుదల చేయడానికి సంసిద్ధంగా ఉన్నారు. కాబట్టి రానున్న నోటిఫికేషన్స్‌లో Group-1, 2, 4 మరియు S.I, కానిస్టేబుల్స్‌కి సంబంధించిన ఖాళీలు చాలా ఉన్నాయి. అభ్యర్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా ప్రిపరేషన్‌ను కొనసాగించగలరు.

తెలంగాణ రాష్ట్రంలో కూడా నాగార్జునసాగర్ ఉపఎన్నికకు సంబంధించిన ఎలక్షన్ కోడ్ ఉండడం వలన నోటిఫికేషన్స్ అన్నీ వాయిదా పడ్డాయి. రానున్న రోజుల్లో నిరుద్యోగుల కోసం భారీ నోటిఫికేషన్స్ రానున్నాయని ఇటీవలే మంత్రి కేటీఆర్‌గారు హామీ కూడ ఇచ్చారు. దానికి తోడు ఎప్పటి నుంచో అవరోధంగా ఉన్న 33 జిల్లాలకు సంబంధించిన జోనల్ వ్యవస్థపై కూడ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. దాంతో నూతన నోటిఫికేషన్స్‌కు అన్ని అడ్డంకులు తొలగిపోయి మార్గం సుగమమైంది. కాబట్టి తెలంగాణ అభ్యర్థులు ప్రిపరేషన్‌ను ప్రారంభించి, అర్థవంతంగా ముందుకు కొనసాగించండి.

అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం మే 1వ తేదీ నుండి 18 సంవత్సరాలు నిండిన అందరికీ కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించనున్నది. కాబట్టి వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే కోవిడ్ ఇంటెన్సిటీ తగ్గుముఖం పడుతుంది. కాబట్టి మే 17వ తేదీన షైన్ ఇండియా అకాడెమీలో కొత్త బ్యాచ్‌ని ప్రారంభించబోతున్నాం. ఏపీ, తెలంగాణ ఇరు రాష్ట్రాలకు చెందిన బ్యాచ్‌లను లిమిటెడ్ అడ్మిషన్స్‌తోనే ప్రారంభించబోతున్నాం కావున త్వరగా అడ్మిషన్ తీసుకోగలరు.

నిరుద్యోగుల కోసం అప్‌డేట్ చేయబడిన భారతదేశ చరిత్ర ఆధునిక భారతదేశ చరిత్ర పుస్తకాలు ఇటీవలే సయ్యాద్ సీరీస్‌లో విడుదలయ్యాయి. రానున్న రోజుల్లో అతి త్వరలో ఏపీ హిస్టరీ, తెలంగాణ ఉద్యమ చరిత్ర రివైజ్డ్ పుస్తకాలు కూడా విడుదల చేయబోతున్నాం. మా పుస్తకాలు మీ ఉద్యోగ సాధనలో ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని మెయిల్స్, కాల్స్ ద్వారా తెలియజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

ప్రస్తుత పరిస్థితుల్లో గృహిణులు, ప్రైవేట్ ఉద్యోగులు, నిరుద్యోగులకు సౌకర్యంగా ఉండే విధంగా షైన్ ఇండియా అకాడెమీ ఆన్‌లైన్ క్లాసెస్‌ని కూడా నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ యాప్‌లో ఇప్పటికే 80% కంటెంట్ వీడియోస్‌ని అప్‌లోడ్ చేయడం పూర్తయింది. మిగిలిన 20% కంటెంట్‌ను కూడా ఒక నెలలో అప్‌లోడ్ చేయబోతున్నాం. కావున డైరెక్ట్‌గా క్లాసులు వినలేని వారందరూ ఈ ఆన్‌లైన్ క్లాసెస్ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు.

షైన్ ఇండియా డిగ్రీ కాలేజ్ లో పరిమిత సంఖ్యలో గల అడ్మిషన్ల కోసం 2021-22 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ తీసుకోగలరు.

**ముఖ్య గమనిక :** పేపర్ కాస్ట్ మరియు ప్రింటింగ్ కాస్ట్ ధరలు పెరిగినందున చాలా నెలల నుండి ఆ భారాన్ని సంస్థ భరిస్తూ వస్తోంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అంత భారాన్ని భరించలేక పాఠకులపై వేయడం బాధ కలిగించే విషయమే. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నెల నుండి మ్యాగజైన్ వెల రూ.35 గా నిర్ణయించడం జరిగింది. కావున దీన్ని పాఠకులందరు అర్థం చేసుకొని సహకరించగలరని మా మనవి.


'ఏ పని సాధించలేని జ్ఞానం నిష్ప్రయోజనం,
జ్ఞానరహితంగా చేసే పని నిరుపయోగం'

మీ సయ్యాద్...




Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad




# Readers' Response







షైన్ ఇండియా టీమ్‌కు ధన్యవాదములు. గత 7 సంవత్సరాల నుండి నిర్విరామంగా కొనసాగుతున్న ఏకైక మ్యాగజైన్ షైన్ ఇండియా మాసపత్రిక, ఎంతో మంది నిరుద్యోగుల ఉజ్వల భవిష్యతుకి ఉపయోగపడుతున్న ఒక కర దీపిక. షైన్ ఇండియా మాసపత్రికను చదవడం వలన నాకు తెలియని విషయాలను, న్యూస్ పేపర్‌లో రాని అంశాలను గురించి వివరంగా తెలుసుకుంటున్నాను. మీరు ఇచ్చే ప్రతి ఆర్టికల్ గ్రూప్-1, సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయి. ఇలాగే మునుముందు కూడా మరిన్ని కొత్త ఆర్టికల్స్‌ని ప్రచురించి మాకు అందించగలరని మనవి.

**-శ్రీనిధి, మంచిర్యాల జిల్లా (ఈ-మెయిల్)**

ప్రస్తుత పోటీపరీక్షలలో కాంపిటీషన్ దృష్ట్యా వర్తమానానికి సంబంధించిన అంశాలు చాలా కీలకమైనవి. అలాంటి వర్తమాన అంశాలను ప్రచురించే మ్యాగజైన్‌లలో షైన్ ఇండియా మ్యాగజైన్ అత్యుత్తమం. గత సంచికల్లో ప్రచురించిన కేంద్ర బడ్జెట్ 2021-22, తెలంగాణ బడ్జెట్ 2021-22 వంటి ఆర్టికల్స్‌కి సంబంధించిన సమాచారం చాలా విపులంగా వివరించారు. అంతేకాక ఫ్రీబుక్‌లెట్‌లో ప్రచురించిన భారత ఆర్థిక సర్వే 2020-21, తెలంగాణ ఆర్థిక సర్వే 2020-21 ల గురించి వివరించిన తీరు అద్భుతం. రానున్న సంచికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పథకాల గురించిన సమాచారాన్ని ఒకేచోట ఇవ్వగలరని కోరుకుంటున్నాను.

**-జె. రోహిణి, తూర్పుగోదావరి**

నేను గత కొన్ని నెలల నుంచి షైన్ ఇండియా మాసపత్రికను చదువుతున్నాను. ఇటీవల జరిగిన ఆర్.ఆర్.బీ. ఎన్.టీ.పీ.సీ. పరీక్షలలో షైన్ ఇండియా మ్యాగజైన్ నుంచి చాలా ప్రశ్నలు రావడం జరిగింది. ఈ ఎగ్జామ్‌లోనే కాదు తెలుగు రాష్ట్రాలలో జరిగే ప్రతి కాంపిటేటివ్ పరీక్షలలో మన మాసపత్రిక నుంచే అధిక ప్రశ్నలు రావడం జరుగుతుంది. అదే విధంగా మీరు ఈ మధ్య కాలంలో సయీద్ సిరీస్ నుంచి విడుదల చేసిన ఆధునిక భారతదేశ చరిత్ర పుస్తకం ప్రిపరేషన్‌కు చాలా ఉత్తమంగా ఉంది.

**-బంక రామకృష్ణ, చిత్తూరు జిల్లా (ఈ-మెయిల్)**

సయీద్ సార్‌కి ముందుగా నమస్కారం. నేను గత సంవత్సరం నుంచి షైన్ ఇండియా కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్ చదువుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నోటిఫికేషన్లు రానున్న నేపథ్యంలో సయీద్ సిరీస్ నుంచి తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ సమాజం, కళలు, సంస్కృతికి సంబంధించిన పుస్తకాలను విడుదల చేయాలని కోరుకుంటున్నాము. గత నెలలో మీరు ఇచ్చినటువంటి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు-2020, ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2020 ర్యాంకులు వంటి ఆర్టికల్స్‌ని చాలా అర్థవంతంగా వివరించారు.

**-తాటి హేమంత్, ఖమ్మం జిల్లా (THemanth73@gmail.com)**

ప్రస్తుతం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కరెంట్ అఫైర్స్ అంశంకు సంబంధించి గుర్తొచ్చే మ్యాగజైన్ ఏది అంటే వారు చెప్పే మాట షైన్ ఇండియా మాసపత్రిక. ఇంత గొప్ప కాంటెంట్‌తో మ్యాగజీన్‌ను మా ముందుకు తీసుకొస్తున్న సయీద్ సర్‌కి కృతజ్ఞతలు. మీరు ఇచ్చే ప్రతి అంశం చాలా అర్థవంతంగా ఉంటుంది. గత నెల సంచికలో ఇచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, మొండి బకాయిల సమస్య పరిష్కారానికి "బ్యాడ్ బ్యాంక్" ఏర్పాటు, క్వాడ్ కూటమి దేశాధినేతల తొలి శిఖరాగ్ర సమావేశం వంటి ఆర్టికల్స్ ఉపయోగకరంగా ఉన్నాయి.

**-గద్దల సింధు, మహబూబ్‌నగర్ జిల్లా (ఈ-మెయిల్)**

మీ యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలను ఈ మెయిల్ / ఉత్తరాల ద్వారా తెలియజేయగలరు. షైన్ ఇండియా మ్యాగజైన్‌ను మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు మీ వంతు సహకారం అందించగలరు.

- చీఫ్ ఎడిటర్

Saeed's
షైన్ ఇండియా
తెలుగు మాసపత్రిక



షైన్ ఇండియా' తెలుగు మాసపత్రిక సంవత్సర చందా కావలసినవారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా రూ. 950లను Saeed Publication పేరు మీద డి.డి. గానీ, ఎం.ఒ గానీ చెల్లించి మీ వివరాలను క్రింది అడ్రస్‌కు పంపగలరు.

SHINE INDIA MONTHLY MAGAZINE
C/o Saeed Publication
Flat No.101, H.No.3-6-565, D.M. Estates, Street No.8,
Himayathnagar, Hyderabad - 500029
Ph : 8142502155, 040 - 27652786
E-mail : shineindiamonthlymonthly@gmail.com



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad


ఆల్ ఇన్ వన్ గ్రూప్

# లింగ వ్యత్యాస సూచీ-2021

లింగ వ్యత్యాస సూచీ(గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్)నివేదిక-2021ను ప్రపంచ ఆర్థిక వేదిక(వరల్డ్ ఎకనమిక్ ఫోరం -డబ్ల్యుఈఎఫ్) మార్చి 31న విడుదల చేసింది. ఈ నివేదికలో 156 దేశాలకు చెందిన సమాచారాన్ని పొందుపరిచారు. మహిళల స్థితిగతులు ఎక్కడెలా వున్నాయో నిర్ధారించటానికి ప్రధానంగా నాలుగు అంశాలను ప్రపంచ లింగ వ్యత్యాస సూచీ పరిగణనలోకి తీసుకుంది. ఆర్థిక కార్యకలాపాల్లో వారి భాగస్వామ్యం, వారికుంటున్న అవకాశాలు... విద్యలో పురోగతి... ఆరోగ్యం... రాజకీయ సాధికారతలను ప్రాతిపదికగా తీసుకుని తాజా నివేదికను రూపొందించింది. ఇందులో ఇండియా ర్యాంకు 28 స్థానాలు దిగజారింది. 2020లో 112వ ర్యాంకు ఉండగా 2021లో 140 (156 దేశాలకు)వ స్థానంలో నిలిచింది. దక్షిణ ఆసియాలో బంగ్లాదేశ్, నేపాల్‌ల కంటే ఇండియా వెనుకబడి ఉంది. ఇండెక్స్ జాబితాలో ఐస్‌లాండ్ అగ్రస్థానంలో నిలిచింది. ఆ తరువాతి స్థానాల్లో ఫిన్లాండ్, నార్వే ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్(156) చివరి స్థానంలో ఉంది.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం (WEF) యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2021 ప్రకారం మరో తరం మహిళలు లింగ సమానత్వం కోసం వేచి ఉండాలి. COVID-19 మహమ్మారి ప్రభావం కొనసాగుతున్నందున, ప్రపంచ లింగ అంతరాన్ని ముగింపు పలకడానికి (రూపుమాపడానికి) కావలసిన వ్యవధి 99.5 సంవత్సరాల నుండి 135.6 సంవత్సరాలకు పెరిగింది. COVID-19 కారణంగా అనేక పెద్ద ఆర్థిక వ్యవస్థలు మరియు పరిశ్రమలలో లింగ సమానత్వం వైపు పురోగతి నిలిచియింది. ఈ సంక్షోభ సమయంలో మహిళల ఉద్యోగ నిర్వహణ, ఇంటి సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలలో బాధ్యతలు పెరగడం ఇందుకు ప్రధాన కారణం.

ఈ నివేదిక నాలుగు రంగాలలో లింగ-ఆధారిత అంతరాల పరిణామానికి ప్రమాణాలను సూచిస్తుంది: అవి 1. ఆర్థిక భాగస్వామ్యం మరియు అవకాశం 2. విద్యా సంబంధమైన నైపుణ్యం 3. ఆరోగ్యం మరియు మనుగడ

**లింగ వ్యత్యాస సూచీ నివేదిక -2021**

| మొదటి ఐదు స్థానాలలో ఉన్న దేశాలు | | | చివరి ఐదు స్థానాలలో ఉన్న దేశాలు | | |
|---|---|---|---|---|---|
| ర్యాంకు | దేశం | విలువ | ర్యాంకు | దేశం | విలువ |
| 1 | ఐస్‌లాండ్ | 0.892 | 152 | సిరియా | 0.568 |
| 2 | ఫిన్లాండ్ | 0.861 | 153 | పాకిస్తాన్ | 0.556 |
| 3 | నార్వే | 0.849 | 154 | ఇరాక్ | 0.535 |
| 4 | న్యూజిలాండ్ | 0.840 | 155 | యెమెన్ | 0.492 |
| 5 | స్వీడన్ | 0.823 | 156 | ఆఫ్ఘనిస్తాన్ | 0.444 |

4. రాజకీయ సాధికారత. ఇది లింగ అంతరాల యొక్క చోదకాలను కూడా పరిశీలిస్తుంది మరియు లింగంతో కూడిన పునరుద్ధరణకు అవసరమైన విధానాలు మరియు అభ్యాసాలను వివరిస్తుంది.

2021లో క్షీణత అనేక పెద్ద జనాభా దేశాలలో రాజకీయ లింగ అంతరం పెరగడానికి కొంత కారణం. 156 సూచీ(ఇండెక్స్) దేశాలలో సగానికి పైగా అభివృద్ధిని నమోదు చేసినప్పటికీ, మహిళలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా పార్లమెంటరీ స్థానాలలో 26.1% మరియు 22.6% మంత్రి పదవులను మాత్రమే కలిగి ఉన్నారు. ప్రస్తుత పథంలో, రాజకీయ లింగ అంతరం ముగింపు పలకడానికి (రూపుమాపడానికి) నివేదిక యొక్క 2020 ఎడిషన్‌లో 95 ఏళ్లతో పోలిస్తే 145.5 సంవత్సరాలు పడుతుందని తాజా నివేదిక పేర్కొంది, అంటే 50% పైగా పెరుగుదలను చూచిస్తుంది.

ఆర్థిక లింగ అంతరం 2020 ఎడిషన్ నుండి స్వల్ప మెరుగుదల మాత్రమే చూసింది. మరియు ఆర్థిక లింగ అంతరం ముగింపు పలకడానికి (రూపుమాపడానికి) మరో 267.6 సంవత్సరాలు పడుతుంది. నెమ్మదిగా పురోగతి చెందడం ధోరణులను వ్యతిరేకిస్తుంది - నైపుణ్యం కలిగిన నిపుణులలో




Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

మహిళల నిష్పత్తి పెరుగుతూనే ఉంది, ఆదాయ అసమానతలు కొనసాగుతున్నాయి మరియు కొద్దిమంది మహిళలు నిర్వాహక స్థానాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఈ పరిశోధనలు పొందాగా ఉన్నప్పటికీ, విద్య మరియు ఆరోగ్యంలో లింగ అంతరాలు దాదాపు రూపుమాపబడ్డాయి. విద్యలో 37 దేశాలు లింగ సమానత్వానికి చేరుకోగా, పురోగతి మందగించడం వల్ల ఈ అంతరాన్ని పూర్తిగా రూపుమాపడానికి మరో 14.2 సంవత్సరాలు పడుతుంది. ఆరోగ్యంలో, ఈ లింగ అంతరంలో 95% పైగా రూపుమాపబడింది, గత సంవత్సరం నుండి స్వల్ప క్షీణతను నమోదు చేసింది.

**లింగ వ్యత్యాస సూచీలో భారత్‌కు 140వ స్థానం**



మహిళలకు ఏ దేశం ఏమేరకు అవకాశాలిస్తున్నదో, ఎక్కడెక్కడ సమానత్వం ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేందుకు 156 దేశాలను అధ్యయనం చేసిన డబ్ల్యుఈఎఫ్ ప్రపంచ లింగ వ్యత్యాస సూచీ(జీజీజీఐ)-2021 నివేదిక గతేడాది(2020)తో పోలిస్తే భారత్ 28 స్థానాలు కిందకుపోయి 140వ స్థానంలో వున్నదని ప్రకటించింది. నివేదిక ప్రకారం.. ఏడాదిలో స్త్రీ పురుషుల మధ్య అంతరం 3శాతం మేర అధికమై ...32.6శాతానికి చేరింది. లింగ భేదాన్ని రూపుమాపడంలో భారత్ పురోగతి 62.5శాతమే. ఆర్థిక కార్యకలాపాల్లో, రాజకీయ సాధికారతలో, ఉపాధి అవకాశాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించకపోవడం తదితరాలు దీనికి ప్రధాన కారణం. దక్షిణాసియాలో పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మాత్రమే భారత్ కన్నా తక్కువ ర్యాంకుల్లో ఉన్నాయి. 2020లో 153 దేశాల జాబితాలో భారత్ 112వ స్థానం దక్కించుకుంది. భారతదేశంలో రాజకీయ, ఆర్థిక తదితర రంగాల్లో మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందని నివేదిక వెల్లడించింది.

**గ్లోబల్ లింగ వ్యత్యాస సూచీలో ఉప-సూచికల వారీగా ఇండియా యొక్క ర్యాంకులు, విలువ వివరాలు**

| ఉప-సూచిక | ర్యాంకు | విలువ |
|---|---|---|
| ఆర్థిక భాగస్వామ్యం మరియు అవకాశం | 151 | 0.326 |
| విద్యా సంబంధమైన నైపుణ్యం | 114 | 0.962 |
| ఆరోగ్యం మరియు మనుగడ | 155 | 0.937 |
| రాజకీయ సాధికారత | 51 | 0.276 |
| **ఇండియా మొత్తం** | **140** | **0.625** |

**గ్లోబల్ లింగ వ్యత్యాస సూచీలో ఉప-సూచికల వారీగా ఇండియా యొక్క ర్యాంకులు, విలువ వివరాలు (దేశం స్కోరు కార్డు): ర్యాంక్ స్కోరు సగటు ఆడ / మగ**

| ఉప-సూచిక | ర్యాంకు | విలువ | సగటు | ఆడ | మగ | ఆడ/మగ |
|---|---|---|---|---|---|---|
| ఆర్థిక భాగస్వామ్యం మరియు అవకాశం | 151 | 0.326 | 0.583 | - | - | - |
| శ్రామిక శక్తి పాల్గొనే రేటు (%) | 148 | 0.280 | 0.655 | 22.3 | 79.6 | 0.28 |
| ఇలాంటి పనికి వేతన సమానత్వం (1-7) (ఉత్తమమైనది) | 135 | 0.482 | 0.628 | - | - | 3.38 |
| అంచనా వేసిన ఆదాయం ($ 1,000) | 148 | 0.207 | 0.494 | 2.2 | 10.8 | 0.21 |
| శాసనసభ్యులు, సీనియర్ అధికారులు మరియు నిర్వాహకులు (%) | 140 | 0.171 | 0.349 | 14.6 | 85.4 | 0.17 |
| ప్రొఫెషనల్ మరియు టెక్నికల్ వర్కర్స్ (%) | 136 | 0.411 | 0.755 | 29.2 | 70.9 | 0.4 |
| విద్యా సంబంధమైన నైపుణ్యం | 114 | 0.962 | 0.950 | - | - | - |
| అక్షరాస్యత రేటు (%) | 129 | 0.799 | 0.897 | 65.8 | 82.4 | 0.80 |
| ప్రాథమిక విద్యలో నమోదు (%) | 1 | 1.000 | 0.755 | 93.0 | 91.6 | 1.02 |
| మాధ్యమిక విద్యలో నమోదు (%) | 1 | 1.000 | 0.950 | 62.4 | 60.9 | 1.02 |
| తృతీయ విద్యలో నమోదు (%) | 1 | 1.000 | 0.927 | 29.1 | 27.2 | 1.07 |
| ఆరోగ్యం మరియు మనుగడ | 155 | 0.937 | 0.957 | - | - | - |
| పుట్టినప్పుడు లింగ నిష్పత్తి (%) | 152 | 0.909 | 0.925 | - | - | 0.91 |
| ఆరోగ్యకరమైన ఆయుర్దాయం, (సంవత్సరాలు) | 145 | 1.002 | 1.029 | 60.4 | 60.3 | 1.00 |
| రాజకీయ సాధికారత | 51 | 0.276 | 0.218 | - | - | - |
| పార్లమెంటులో మహిళలు (%) | 128 | 0.168 | 0.312 | 14.4 | 85.6 | 0.17 |
| మంత్రి పదవుల్లో మహిళలు (%) | 132 | 0.100 | 0.235 | 9.1 | 90.9 | 0.10 |
| స్త్రీ / పురుష దేశాధినేత సంవత్సరాలు (చివరి 50) | 7 | 0.450 | 0.144 | 15.5 | 34.5 | 0.45 |
| ఇండియా మొత్తం | **140** | **0.625** | - | - | - | - |



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

రాజకీయ సాధికారతకు సంబంధించిన అంతర్గత సూచీలో భారత్ 13.5 శాతం మేర క్షీణించి 51వ ర్యాంక్ సాధించింది. భారతదేశ రాజకీయాలలో మహిళల సంఖ్య 22 శాతంగా ఉంది. పార్లమెంటులో మహిళా భాగస్వామ్యం ఎప్పటిలాగే 14.4 శాతం దగ్గర స్థిరంగా వుండిపోగా, మహిళా మంత్రుల సంఖ్య 2019తో పోలిస్తే బాగా తగ్గిందని డబ్ల్యూఈఎఫ్ నివేదిక తెలిపింది. 2019లో అది 23.1 శాతంకాగా, ఇప్పుడు 9.1 శాతం మాత్రమే.

ఆర్థిక సమానత్వంలో 58 శాతంతో 151వ ర్యాంకు సాధించింది. ఆర్థిక భాగస్వామ్యం, అవకాశాల అంతరం కూడా ఒక శాతం క్షీణించింది. మహిళా శ్రామిక శక్తి రేటు 24.8 శాతం నుంచి 22.3 శాతానికి తగ్గింది. అంతేకాకుండా ప్రొఫెషనల్, టెక్నికల్ విభాగాల్లో మహిళల వాటా 29.2 శాతానికి దిగజారింది. సీనియర్, మేనేజర్ ఉద్యోగ స్థానాల్లో మహిళల వాటా కూడా తక్కువగా ఉంది. ఈ విభాగాల్లో మహిళలు 14.6 శాతం మంది మాత్రమే ఉన్నారు. అత్యున్నత స్థాయి మేనేజర్లలో మహిళలు ఉన్న సంస్థలు కేవలం 8.9 శాతం మాత్రమే ఉన్నాయని నివేదిక పేర్కొంది. మహిళలు ఆర్జించే ఆదాయం మగవాళ్ల ఆదాయంలో 5వ వంతే ఉంటోంది. పురుషుల సంపాదనతో పోల్చితే మహిళల సంపాదన అయిదో వంతు మాత్రమే. లాక్‌డౌన్ అనంతరం ఆ వ్యత్యాసం మరింతగా పెరిగింది. పురుషులు పొందే ఆదాయంతో పోలిస్తే మహిళల ఆదాయం అయిదోవంతు మాత్రమే వున్నదని నివేదిక తెలిపింది. ఈ అంశంలో పది అట్టడుగు దేశాల్లో భారత్ కూడా ఒకటి. భారతదేశంలో లింగ నిష్పత్తి (వెయ్యి మంది పురుషులకు ఉండే మహిళల సంఖ్య)లో అంతరం కొనసాగుతోంది. ప్రతి నలుగురు మహిళల్లో ఒకరు తమకు బాగా తెలిసిన వ్యక్తుల నుంచే హింస, వేధింపులకు గురవుతున్నారు. కరోనా మహమ్మారి కారణంగా భారత్‌లో లక్షలాది మంది మహిళలు, బాలికలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ ప్రాణాంతక వైరస్ కారణంగా గత కొన్ని దశాబ్దాలుగా లింగ సమానత్వంపై సాధించిన పురోగతి మళ్లీ వెనక్కు వెళ్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్య రంగంలో 95 శాతంతో 114వ ర్యాంకు సాధించింది. ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య రంగాల్లో బాలురు, బాలికల మధ్య అంతరం తగ్గుముఖం పడుతోందని నివేదిక వెల్లడించింది. అయితే, నిరక్షరాస్యత పురుషుల్లో 17.6శాతం కాగా మహిళల్లో 34.2 శాతంగా ఉంది. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం తక్కువగా వున్న దేశాల్లో భారతదేశం ఒకటి. గతంలో అది 24.8 శాతంగా వుండగా ఇప్పుడది 22.3 శాతానికి తగ్గింది. వృత్తి నైపుణ్యం, సాంకేతిక రంగాల్లో మహిళల భాగస్వామ్యం 29.2 శాతానికి పడిపోయింది. సీనియర్, మేనేజ్‌మెంట్ పదవుల్లో మహిళలు 14.6 శాతంమంది మాత్రమే. అత్యున్నత స్థాయి మేనేజర్లలో మహిళలు 8.9 శాతంగానే ఉన్నారు.



## 2021లో ప్రపంచ లింగ అంతరం



ఆల్ ఇన్ వన్ గ్రూప్

- ప్రపంచ లింగ వ్యత్యాస సూచీ(జీజీజీఐ)-2021 ప్రకారం ... ఐస్‌లాండ్ స్త్రీ, పురుష సమానత్వంలో వరసగా 12వసారి అగ్రస్థానంలో ఉంది. స్త్రీ, పురుష సమానత్వంలో ఐస్‌లాండ్ 89.2 శాతంతో తొలిస్థానంలో ఉండగా.. 86.1 శాతంతో ఫిన్లాండ్ రెండో స్థానంలో, 84.9 శాతంతో నార్వే మూడో స్థానంలో, 84 శాతంతో న్యూజిలాండ్ నాలుగో స్థానంలో, 82.3 స్వీడన్ శాతంతో ఐదో స్థానంలో ఉన్నాయి.
- ప్రపంచ లింగ వ్యత్యాస సూచీ(జీజీజీఐ)-2021 ప్రకారం ...స్త్రీ, పురుష సమానత్వంలో దక్షిణాసియా దేశాల్లో పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ చిట్టచివరన ఉన్నాయి. బంగ్లాదేశ్ 65, నేపాల్ 106, శ్రీలంక 116, భూటాన్ 130వ స్థానాన్ని దక్కించుకోగా.. పాకిస్థాన్ 153, ఆఫ్ఘనిస్థాన్ 156వ ర్యాంకుల్లో నిలిచాయి.
- 2021లో మొత్తం సూచికలో అత్యంత మెరుగైన ఐదు దేశాలు లిథువేనియా, సెర్బియా, తిమోర్-లెస్టే, టోగో మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వారి లింగ అంతరాలను కనీసం 4.4 శాతం పాయింట్లు లేదా అంతకంటే ఎక్కువ తగ్గించాయి. తిమోర్-లెస్టే మరియు టోగో కూడా సంవత్సరంలో కనీసం 17 పూర్తి పాయింట్ల ద్వారా తమ ఆర్థిక అంతరాన్ని రూపుమాపగలిగారు. ఈ ఏడాది ఆఫ్ఘనిస్తాన్ (156వ), గయానా (53వ), నైజర్ (138వ) దేశాలను తొలిసారిగా అంచనా వేశారు.
- పశ్చిమ ఐరోపా ఉత్తమ పనితీరు కనబరిచిన ప్రాంతంగా కొనసాగుతోంది మరియు మరింత మెరుగుపడింది, మొత్తం లింగ అంతరంలో 77.6% ఇప్పుడు రూపుమాపబడింది. ఈ రేటు ప్రకారం లింగ అంతరాన్ని రూపుమాపడానికి 52.1 సంవత్సరాలు పడుతుంది. ఇండెక్స్‌లోని టాప్ 10 దేశాలలో ఆరు దేశాలు ఈ ప్రాంతానికి చెందినవి మరియు ఈ ప్రాంతంలోని 20 దేశాలలో 17 దేశాలు కనీసం వారి పనితీరును స్వల్పంగా మెరుగుపరిచాయి.
- కెనడా మరియు యునైటెడ్ స్టేట్స్‌తో కూడిన ఉత్తర అమెరికా (76.4%) అత్యంత మెరుగైన ప్రాంతం, దాదాపు 3.5% పెరుగుదల కనబరిచింది. ఫలితంగా, ఇక్కడ లింగ అంతరాన్ని రూపుమాపడానికి 61.5 సంవత్సరాలు పడుతుంది. ఈ సంవత్సరం పురోగతిలో ముఖ్యమైన భాగం రాజకీయ లింగ అంతరంలో మెరుగుదలకు సంబంధించినది, ఇది 18.4% నుండి 33.4%కు తగ్గింది.
- లాటిన్ అమెరికా మరియు కరేబియన్ (72.1%) ఈ ప్రాంతంలోని 25 దేశాలలో 15 దేశాలు మొత్తం స్కోర్‌లను మెరుగుపర్చాయి. బెలిజ్, ఎల్ సాల్వడార్ మరియు సురినామ్ తమ లింగ వ్యత్యాసాన్ని ఒక



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad


సంవత్సరంలో 2.3 శాతానికి పైగా పెంచాయి. ఈ రేటు ప్రకారం, ఈ ఖాళీని రూపుమాపడానికి 68.9 సంవత్సరాలు పడుతుంది.

- తూర్పు ఐరోపా మరియు మధ్య ఆసియా (71.2%) రూపుమాపే నిష్పత్తిలో మాత్రమే కాకుండా, పురోగతి వేగంతో కూడా పశ్చిమ ఐరోపా కంటే వెనుకబడి ఉన్నాయి. అలాగే, లింగ అంతరాన్ని మూసివేయడానికి అంచనా వేసిన సమయం 134.7 సంవత్సరాలు, ఇది పశ్చిమ ఐరోపా (52.1 సంవత్సరాలు) కంటే రెండు రెట్లు ఎక్కువ. ప్రాంతీయ సగటు రాజకీయ లింగ అంతరాన్ని రూపుమాపడంలో దేశాల మధ్య పెద్ద అసమానతలను కూడా ముసుగు చేస్తుంది. సెర్బియా, లిథువేనియా, అల్బేనియా మరియు లాట్వియా ఈ అంతరంలో కనీసం 30% రూపుమాపినప్పటికీ, రష్యన్ ఫెడరేషన్ మరియు అజర్‌బైజాన్ వారి అంతరాలలో 10% కన్నా తక్కువ రూపుమాపాయి.
- తూర్పు ఆసియా మరియు పసిఫిక్ (68.9%) మూడు మెరుగైన ప్రాంతాలలో ఒకటి, నాలుగు ఉప-సూచికలలో (ఆర్థిక, విద్య, ఆరోగ్యం) మూడింటిపై దాని లింగ అంతరాలను తగ్గించాయి, కాని రాజకీయ లింగ అంతరం తిరిగి పెరిగింది. ప్రస్తుత పథంలో, అంతరాన్ని పూర్తిగా రూపుమాపడానికి మరో 165.1 సంవత్సరాలు పడుతుంది, ఇది ప్రపంచ సగటు కంటే దాదాపు 30 సంవత్సరాలు ఎక్కువ.
- ఉప-సహారా ఆఫ్రికా (67.2%) నెమ్మదిగా పురోగతి సాధించింది, అంటే లింగ అంతరాన్ని రూపుమాపడానికి 121.7 సంవత్సరాలు పడుతుంది. నమీబియా మరియు రువాండా మాత్రమే కనీసం 80% అంతరాలను రూపుమాపినప్పటికీ, ఈ ప్రాంతంలోని సగానికి పైగా దేశాలు (34 లో 20) లింగ సమానత్వం వైపు పురోగతి సాధించాయి.
- దక్షిణ ఆసియా రెండవ అత్యల్ప ప్రదర్శనగల ప్రాంతం, మొత్తం లింగ అంతరంలో 62.3% రూపుమాపబడింది మరియు గత సంవత్సరంలో పురోగతి తిరోగమనంలోకి వెళ్ళింది. 3.8 శాతం పాయింట్ల క్షీణత అంటే, లింగ అంతరాన్ని రూపుమాపడానికి ఇప్పుడు 195.4 సంవత్సరాలు పడుతుందని భావిస్తున్నారు. పెద్ద జనాభా మరియు పేలవమైన స్కోరుతో, భారతదేశం యొక్క పనితీరు ఈ ప్రాంతం యొక్క మొత్తం స్కోరుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.
- మధ్యప్రాచ్యం మరియు ఉత్తర ఆఫ్రికా ప్రాంతంలో అతిపెద్ద లింగ అంతరం (39.1%) ఇంకా రూపుమాపబడలేదు. స్వల్ప పెరుగుదల(0.5 శాతం పాయింట్లు) ఉన్నప్పటికీ పురోగతి నెమ్మదిగా ఉంది. ఈ ప్రాంతాలలో లింగ అంతరాన్ని రూపుమాపడానికి 142.4 సంవత్సరాలు పడుతుంది, విస్తృత ఆర్థిక లింగ అంతరం కారణంగా, కేవలం 31% మంది మహిళలు శ్రమశక్తిలో పాల్గొన్నారు.



- అత్యధిక అసమానత రాజకీయాల్లో ఉన్నది. రాజకీయాల్లో మహిళల సంఖ్య 22 శాతం మాత్రమే ఉండగా.. ఆరోగ్య రంగంలో సమానత్వం అత్యధికంగా ఉన్నది. అక్కడ మహిళలు 96 శాతంగా ఉన్నారు. ఆర్థిక సమానత్వంలో మహిళల సంఖ్య 58 శాతంగా ఉన్నప్పటికీ, వారు పురుషులతో సమానంగా మారడానికి 267.6 సంవత్సరాలు పడుతుందని నివేదికలో తెలిపారు. 37 దేశాలు విద్యారంగంలో స్త్రీ-పురుష సమానత్వ స్థాయిని సాధించాయి. 156 దేశాల పార్లమెంటు సభ్యులలో 35,500 మందిలో 26.1 శాతం మంది మహిళా ఎంపీలు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 3,400 మంది మంత్రులలో 22.6 శాతం మంది మహిళా మంత్రులు ఉన్నారు. ఐస్‌లాండ్‌లో అతి తక్కువ వివక్ష ఉన్నట్లు నివేదిక తెలిపింది.

**పురోగమనం చెందుతున్న(emerging) ఉద్యోగాలలో మహిళల ప్రాతినిధ్యం**


ఆల్ ఇన్ వన్ గ్రూప్

చారిత్రాత్మకంగా మహిళల తక్కువ ప్రాతినిధ్యం ఉన్న రంగాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న 'రేపటి ఉద్యోగాలు'. ఉదాహరణకు క్లౌడ్ కంప్యూటింగ్‌లో మహిళలు శ్రామిక శక్తిలో 14% ఉన్నారు. ఇంజనీరింగ్‌లో 20% మరియు డేటా మరియు కృత్రిమ మేధస్సులో 32% మరియు పురుషుల కంటే మహిళలు ఈ పురోగమనం చెందుతున్న(emerging) ఉద్యోగాలల్లోకి మారడం చాలా కష్టం. రేపటి ఉద్యోగాలలో లింగ అంతరాలను రూపుమాపడంలో పురోగతిని తెలుసుకోవడానికి తాజా నివేదిక కొత్త కొలమానాలను అందిస్తుంది. సంరక్షణ మరియు విద్య ఉద్యోగాలు భవిష్యత్తులో వృద్ధి చెందుతున్న ప్రాంతాలను కూడా అందిస్తాయి మరియు మహిళలకు బలమైన ప్రాతినిధ్యం ఉంది, అవి రేపటి ఇతర ఉద్యోగాల కంటే తక్కువ-వేతన ఉద్యోగాలు.

**లింగ సమాన రికవరీని ఎలా రూపొందించాలి**

మహమ్మారి వేగవంతమైన ఆటోమేషన్ యొక్క మిశ్రమ ప్రభావం, పని మరియు సంరక్షణ యొక్క పెరుగుతున్న "డబుల్ షిఫ్ట్", వృత్తిపరమైన విభజన వంటి ఇతర కార్మిక మార్కెట్ డైనమిక్స్‌తో సమాంతరంగా, మహిళలకు ఆర్థిక అవకాశాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఉపాధి అవకాశాలు మరియు ఆదాయంలో నిరంతర తగ్గుదల కనిపిస్తుంది. దేశాలు తమ లింగ అంతరాలను రూపుమాపే దిశగా పనిచేయడానికి ఈ నివేదిక మార్గాలను అందిస్తుంది... సంరక్షణ రంగంలో మరింత పెట్టుబడులు పెట్టడం మరియు పని చేసే పురుషులు మరియు మహిళలకు సంరక్షణ సెలవులకు సమానమైన ప్రాప్యత, లింగం ద్వారా వృత్తిపరమైన విభజనను అధిగమించడంపై ముందుగానే దృష్టి సారించే విధానాలు మరియు అభ్యాసాలు, మహిళలకు సమర్థవంతమైన మధ్య వృత్తి నైపుణ్యాలు-అభివృద్ధి విధానాలు నిష్పాక్షిక నియామకం మరియు ప్రమోషన్ పద్ధతులు చేపట్టాలని నివేదిక సూచిస్తుంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

**భారత్‌లో మహిళా సాధికారతకు అవరోధాలు ఏంటి?**




ఆర్థిక సాంఘిక రాజకీయ అంశాలలో మహిళల స్థితిగతులను మెరుగుపరచడం మహిళా సాధికారత ప్రక్రియలో ప్రధానమైంది. లింగ సంబంధిత సమానత్వం సాధికారత లేనిదే దేశంలో అభివృద్ధి సామాజిక మార్పు సాధ్యపడదు. ఆర్థికాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం లేనిదే ఆర్థికాభివృద్ధి ప్రక్రియ వల్ల కలిగే ప్రయోజనాలను పొందలేరు. మహిళా సాధికారత కోసం అమలుపరచే కార్యక్రమాలు విధానాల ద్వారా దేశాలు వ్యాపారాలు సమాజంలోని వివిధ గ్రూపులు లబ్ధి పొందుతాయి. పశ్చిమ దేశాలలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని అంశాలలో సమానమైన హక్కులను కల్గి ఉన్నప్పటికీ మన దేశంలో మాత్రం ఇప్పటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతోంది. విద్యా ప్రమాణాల అందుబాటు తక్కువగా ఉండటం బాలికా శిశుహత్యలు కుటుంబ బాధ్యతలు అధికం నష్ట భయాన్ని భరించగలిగే సామర్థ్యం తక్కువగా ఉండటం బాల్య వివాహాలు ఆర్థిక పరిమితులు తక్కువ చైతన్యం మహిళలపై అధిక దురాగతాలు లాంటి అంశాలు భారత్‌లో మహిళా సాధికారతకు అడ్డుగా నిలబడుతున్నాయి. మహిళల సామాజిక చైతన్యంలో మార్పు శ్రామిక ప్రక్రియలో మార్పు విధాన నిర్ణయాలలో భాగస్వామ్యం విద్య స్వయం ఉపాధి స్వయం సహాయక బృందాల ఏర్పాటు పౌష్టికాహారం ఆరోగ్యం పారిశుద్ధ్యం గృహవసతి లాంటి కనీస అవసరాల కల్పనకు ప్రభుత్వం అమలు పరచే కార్యక్రమాలు విధానాలు దోహదపడినప్పుడే మహిళా సాధికారతకు మార్గం సుగమం అవుతుంది.

మరోవైపు పోరాటాల ద్వారా మహిళలు కొన్ని హక్కులు సాధించుకున్నారు. వారి పని పరిస్థితులు కొంత మేరకు మెరుగుపడ్డాయి. కానీ పితృస్వామ్య విలువలు మహిళల పనిని తక్కువగానే చూస్తున్నాయి. అసమాన వేతనాలు, ఇతర వివక్షతలు ప్రపంచవ్యాప్తంగా ఈనాటికీ ప్రభావం చూపుతూనే వున్నాయి. నయా ఉదారవాద విధానాలు అమలవుతున్న నేటి తరుణంలో...కార్మికులు, ఇతర కష్టజీవులపై జరుగుతున్న దాడుల దుష్ఫలితాలను మహిళలే ఎక్కువగా భరించాల్సి వస్తోంది. స్నేహితులను, జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే హక్కు, తమకు నచ్చిన దుస్తులు ధరించే హక్కు, తమకు నచ్చిన విధంగా జీవించే హక్కు.. వంటివన్నీ మితవాద శక్తుల దారుణ దాడులకు గురవుతున్నాయి. మహిళలపై హింసాత్మక ఘటనలు నానాటికి పెరుగుతున్నాయి.

భారతదేశంలో మహిళల పని విలువ తగ్గిపోతోందని లేదా వారికి తక్కువ వేతనం చెల్లిస్తున్నారని, మహిళల ఉద్యోగిత తగ్గడంతో 'చెల్లించే పని' నుంచి 'చెల్లించని పని'కి వారు మళ్లుతున్నారని ప్రసిద్ధ ఆర్థికవేత్త జయతీ ఘోష్ అంటున్నారు. ఇళ్లల్లో చేసే పనిని 'పని'గా లెక్కించడంలేదు. ఆహార సేకరణ, కట్టెలు తేవడం, పశుపోషణ, నీళ్ల మోయడం, కుట్లు, అల్లికలు, నేత మొదలయినవన్నీ ఇంటి పనిగా పరిగణించడంతో పనిగా సమోదు కావడం లేదు. ఒఇసిడి (ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ) నివేదిక ప్రకారం భారత దేశంలో మహిళలు ఏ విధమైన వేతనమూ లేని పనిని రోజుకు 6 గంటల పాటు చేస్తారు. కానీ పురుషులు రోజులో 52 నిముషాలు మాత్రమే అటువంటి పని చేస్తారు. మహిళలు చేసే ఇంటి పని, ఇతర గుర్తింపు లేని, తక్కువగా అంచనా వేసే పనులను లెక్కలోకి తీసుకుంటే...దేశంలోని మొత్తం పనిలో పురుషుల భాగస్వామ్యం 79.8 శాతం వుండగా మహిళలది 86.2 శాతం వుంటుందని పరిశోధకుల అంచనా.

అయితే మహిళలు చేసే ఇంటి పనికి గుర్తింపు లేకపోవడం అన్నది అక్కడికే పరిమితం కాలేదు. వారు ఇళ్లలో చేసే పనికి విలువ లేకపోవడం వలన.. ఆ పనిని బయట సమాజం కోసం చేసినప్పుడు కూడా... తక్కువగానే లెక్కిస్తున్నారు. వారు ఇంటి బయట చేసే ఇటువంటి పనులకు అత్యంత తక్కువగా చెల్లిస్తున్నారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వమే మహిళల పనికి తక్కువ విలువ చెల్లిస్తోంది. లక్షలాది మహిళలు స్కీమ్ వర్కర్లుగా, ఐసిడిఎస్, ఆశ, యుఎస్‌హెచ్‌ఎ, ఎస్‌హెచ్‌ఎం, మధ్యాహ్న భోజన కార్మికులుగా నియమితులవుతున్నారు. మహిళలు, చిన్న పిల్లలకు వీరు పోషకాహారాన్ని అందిస్తారు. వారి ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఈ పనులు చేస్తున్న వారంతా మహిళలే. కానీ వారికి చెల్లిస్తున్నది గౌరవ వేతనాలు లేదా ప్రోత్సాహకాలు మాత్రమే. వారిని కనీసం కార్మికులుగా కూడా గుర్తించడం లేదు. ఇంటి పనులకు కొనసాగింపుగా వారు సమాజానికి చేస్తున్న 'సేవ'గానే చూస్తున్నారు.

ప్రపంచంలోకెల్లా భారతదేశంలోనే స్త్రీ,పురుషుల మధ్య వేతన వ్యత్యాసం చాలా అధికంగా వుంది. సగటున చూసుకుంటే పురుషులకు చెల్లించే వేతనాల్లో మహిళలకు రెండు వంతులే చెల్లిస్తున్నారు. వ్యవసాయరంగంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మహిళలు మన వ్యవసాయానికి వెన్నెముక వంటి వారు. వ్యవసాయానికి సంబంధించిన అనేక పనులు చేస్తారు. పశుపోషణ, కోళ్ల పెంపకం, అటవీ ఉత్పత్తుల సేకరణ వంటివి చేస్తారు. గ్రామీణ భారతదేశంలో 73 శాతం శ్రామిక మహిళలు వ్యవసాయక పనులపైనే ఆధారపడుతుంటారు. కానీ వ్యవసాయరంగంలో వారి పనికి గుర్తింపు లేదు. వారిని రైతులుగా గుర్తించడంలేదు. ఎటువంటి జీతమూ అందని చాకిరి కేవలం భారత మహిళలకే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా అటువంటి పరిస్థితి వుంది. మహిళలు ఇంటి పనికి కేటాయించే సమయం మగవారికన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా వుంది.






Google: www.ourstudycircle.in/upscpdf/

మహిళలు.. ముఖ్యంగా వివిధ క్షేత్రాల్లో పని చేసేవారు, తమను కార్మికులుగా ఉద్యోగులుగా గుర్తించాలని, తమ పనికి గౌరవ వేతనం కాదు. కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సమాన వేతనాల కోసం, పిల్లల క్రష్‌ల కోసం, లైంగిక వేధింపులు లేని గౌరవప్రదమైన పని ప్రదేశాల కోసం, సురక్షితమైన సమాజం కోసం పోరాడుతూనే వున్నారు. తమను రైతులుగా గుర్తించాలని, భూమిని తమ పేరున రిజిస్టర్ చేయాలని, పురుషులతో పాటు తమకూ రుణ సదుపాయాలు కల్పించాలని మహిళా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### మహిళలపై కోవిడ్-19 ప్రభావం



మహమ్మారి పురుషుల కంటే మహిళలపై ఎక్కువ ప్రతికూల ప్రభావాన్ని చూపింది, మహిళలు అధిక రేటుతో ఉద్యోగాలు కోల్పోతున్నారు (అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం పురుషులలో 3.9% తో పోలిస్తే మహిళలలో 5% గా ఉంది). యునైటెడ్ స్టేట్స్ నుండి వచ్చిన డేటా చారిత్రాత్మకంగా వెనుకబడిన జాతి మరియు జాతి సమూహాల మహిళలు ఎక్కువగా ప్రభావితమవుతుందని సూచిస్తుంది. సంరక్షణ సంస్థలు మూసివేయబడినప్పుడు, ఇంటి పని, పిల్లల సంరక్షణ మరియు పెద్దల సంరక్షణ బాధ్యతలు మహిళలపై అసమానంగా పడిపోయాయని, అధిక స్థాయి ఒత్తిడికి మరియు తక్కువ ఉత్పాదకతకు దోహదం చేస్తాయని ఇప్సోస్ (IPSOS) సర్వే నుండి వచ్చిన సమాచారం సూచిస్తుంది. జాబ్ మార్కెట్ కోలుకోవడంతో, బహుళ పరిశ్రమలలో మహిళలను నెమ్మదిగా తీసుకుంటున్నట్లు లింక్డ్‌ఇన్ డేటా చూపిస్తుంది. నాయకత్వ పాత్రల కోసం వారిని నియమించే. అవకాశం కూడా తక్కువ, ఫలితంగా రెండేళ్ల వరకు పురోగతి వస్తుంది.

కరోనా మహమ్మారి కారణంగా అసమానత పెరిగినట్లు నివేదిక పేర్కొన్నది. పురుషులు-మహిళల మధ్య సమానత్వం చేరుకోవడానికి గత ఏడాది(2020) వరకు 99.5 సంవత్సరాల సమయం అవసరం అవగా.. ఇప్పుడు 135.6 సంవత్సరాలు పడుతుందని నివేదికలో తెలిపారు. అంటే అంతరం ఏడాది పొడవునా సుమారు 36 సంవత్సరాలు పెరిగింది. కరోనా మహమ్మారి భూగోళాన్ని చుట్టుముట్టాక దాదాపు అన్ని దేశాల్లో అన్ని రంగాలూ దెబ్బతిన్నాయి. అంతో ఇంతో సాధించిన పురోగతి కాస్తా వెనక్కి వెళ్లింది. అయితే ఈ తిరోగమనం అన్నిచోట్లా ఒకేలా లేదు. కొన్ని దేశాలు ఈ మహమ్మారి సృష్టించిన అవరోధాలను చాలావరకూ తట్టుకోగలిగాయి. ప్రపంచ దేశాల్లో ఇప్పుడున్న పురోగతి ఆధారంగా లెక్కేస్తే స్త్రీ, పురుష సమానత్వం 99.5 ఏళ్లకుగానీ సాధ్యపడదని గతంలో చెప్పిన డబ్ల్యూఈఎఫ్ వర్తమాన పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకుని దాదాపు 136 ఏళ్ల తర్వాతే సమానత్వం సాధ్యమని తాజాగా అంచనా వేస్తోంది. కరోనా పంజా అనంతరం విధించిన లాక్‌డౌన్ కారణంగా అన్ని రకాల పరిశ్రమలు మూతబడి అందరి ఉపాధి దెబ్బతింది. కానీ ఈ ధోరణి స్త్రీ, పురుషులకు సమానంగా లేదు. మగవారితో పోలిస్తే మహిళల ఉపాధి అవకాశాలే తీవ్రంగా దెబ్బతిన్నాయి.

లింగ అంతరాన్ని తగ్గించేందుకు ప్రపంచ దేశాలు కృషి చేయాలని ప్రపంచ ఆర్థిక సంస్థ సూచిస్తోంది. లింగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణించాలి. అన్ని రంగాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందుకు అవసరమైన చట్టాలను పాలకులు రూపొందించాలి. కరోనా వైరస్ మహమ్మారి అన్ని రంగాల్లోనూ మహిళలపై తీవ్రమైన ప్రభావం చూపింది. ఇప్పటికే ఉన్న అసమానతలను కోవిడ్-19 మరింత తీవ్రం చేసింది. ఈ అంతరాలను పూడ్చడంతో పాటు మహిళా సాధికారతకు విలువ ఇవ్వడం ద్వారా సుస్థిరాభివృద్ధిని సాధించగలుగుతామని ఆర్థికవేత్తలు చెబుతున్నారు.

'మహమ్మారి ప్రాథమికంగా కార్యాలయంలో మరియు ఇంటిలోనూ లింగ సమానత్వాన్ని ప్రభావితం చేసింది, సంవత్సరాల పురోగతిని వెనక్కి తీసుకుంది. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను మనం కోరుకుంటే, రేపటి ఉద్యోగాలలో మహిళలకు ప్రాతినిధ్యం వహించడం చాలా అవసరం. ఇప్పుడు, గతంలో కంటే, నాయకత్వ దృష్టిని కేంద్రీకరించడం, దృఢమైన లక్ష్యాలకు కట్టుబడి ఉండటం మరియు వనరులను సమీకరించడం చాలా ముఖ్యం. రికవరీలో డిజైన్ ద్వారా లింగ సమానత్వాన్ని పొందుపరచడానికి ఇదే సమయం' అని వరల్డ్ ఎకనామిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ సాడియా జాహిది అన్నారు.

### లింగ అంతరాన్ని రూపుమాపడానికి ఫోరం ఎలా పనిచేస్తోంది



గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ అనేది వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్ ఫర్ షేపింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ ది న్యూ ఎకానమీ అండ్ సొసైటీ యొక్క ప్రచురణ. ఈ కేంద్రం లింగ అంతరాలపై తన పరిశోధనను పురోగతిని పెంచే కార్యక్రమాల పోర్ట్‌ఫోలియోతో అందిస్తుంది. జెండర్ గ్యాప్ యాక్సిలరేటర్లను రూపుమాపడం ఆర్థిక సమానత్వానికి వేగవంతమైన త్వరణం కోసం ప్రభుత్వ-ప్రైవేట్ సహకారాన్ని సృష్టించడానికి, శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, లింగ వేతన వ్యత్యాసాన్ని రూపుమాపడం మరియు ఎక్కువ మంది మహిళలు నాయకత్వ పాత్రల్లోకి ఎదగడానికి మరియు డిమాండ్ నైపుణ్యాలు అభివృద్ధి చెందడానికి దృష్టి పెట్టడం. వేగంగా అభివృద్ధి చెందుతున్న వృత్తులలో సమానత్వాన్ని పొందుపరచడానికి హైర్‌వైరింగ్ జెండర్ పారిటీ ఇన్ ది ఫ్యూచర్ ఆఫ్ వర్క్ చొరవతో కలిసి పనిచేస్తుంది. కలిసి పనిచేయడం వాటాదారులు సంక్లిష్ట సమస్యలపై వారి అవగాహనను మరింత పెంచుతారు కొత్త సమూనాలు మరియు ప్రమాణాలను రూపొందిస్తారు మరియు డైన... మార్పు కోసం స్కేలబుల్, సహకార చర్యను డ్రైవ్ చేస్తారు. ప్రపంచంలో 500 కి పైగా ప్రముఖ కంపెనీలు, అంతర్జాతీయ, పౌర సమాజం మరియు విద్యాసంస్థలు మరియు ప్రభుత్వాలు ప్రస్తుతం ఈ కేంద్రంతో కలిసి పనిచేస్తున్నాయి, మెరుగైన ఆర్థిక అవకాశాలతో 1 బిలియన్ ప్రజలు చేరుకోవడమే లక్ష్యంగా ఉన్నాయి.

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# 'ఆహారశుద్ధి' పరిశ్రమకు ప్రోత్సాహకాలు

కేంద్ర ప్రభుత్వం ఆహారశుద్ధి పరిశ్రమ(ఫుడ్ ప్రాసెసింగ్) కు రూ.10,900 కోట్లతో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక(పీఎల్ఐ) పథకాన్ని ప్రకటించింది. 2021-22 నుంచి 2026-27 మధ్య కాలంలో ఆరేళ్లపాటు దీన్ని అమలు చేయాలని మార్చి 31న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. దేశ సహజ వనరులను ఉపయోగించుకొని ప్రపంచ స్థాయి ఆహార తయారీ సంస్థలను సృష్టించడానికి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఆహార ఉత్పత్తి బ్రాండ్లను ప్రోత్సహించడానికి వీలుగా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని తీసుకొస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, ఆహార శాఖల మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఆహార తయారీ రంగంలో నిర్దిష్ట స్థాయిలో పెట్టుబడులు పెట్టి, నిర్దేశిత స్థాయికి తగ్గకుండా అమ్మకాలు జరిపేందుకు ముందుకొచ్చే సంస్థలకు దీని ద్వారా ప్రోత్సాహకాలు అందించనున్నారు.

**చేయూతనందించే ఆహార ఉత్పత్తుల రంగాలు :**

1. వండటానికి/తినడానికి సిద్ధంగా ఉండే వస్తువుల తయారీ
2. పండ్లు, కూరగాయల శుద్ధి
3. సముద్ర ఉత్పత్తులు
4. పాల ఉత్పత్తులు
5. చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి వెలువడే ఆర్గానిక్ ఉత్పత్తులు
6. గుడ్లు, పౌల్ట్రీ మాంసం, గుడ్డు ఆధారిత ఉత్పత్తులు

**ప్రభుత్వ లక్ష్యం :**

- పీఎల్ఐ పథకం అమలు ద్వారా రూ.33,494 కోట్ల విలువైన శుద్ధిచేసిన ఆహారాన్ని ఉత్పత్తి చేయడం. 2026-27నాటికల్లా 2.5 లక్షల ఉద్యోగాల సృష్టి
- పీఎల్ఐ ద్వారా లబ్ధి పొందాలంటే... దరఖాస్తుదారుడు 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో ప్లాంట్ అండ్ మెషనరీ మీద నిర్దేశిత పెట్టుబడి పెట్టాలి. 2020-21 ఆర్థిక సంవత్సరంలో పెట్టిన పెట్టుబడులనూ దీని కింద పరిగణలోకి తీసుకుంటారు. ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ద్వారా అమలుచేస్తారు. అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రోత్సాహకాలు పంపిణీచేసే బాధ్యత ఈ ఏజెన్సీదే. పరిశ్రమలు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ సంవత్సరం పనిచేస్తే, మరుసటి ఏడాది దానికి ప్రోత్సాహకాలు అందిస్తారు. దీనికి పరిమితమైన నిధులే ఉన్నందున ముందుగా ఆమోదించినంత మేరకే ప్రోత్సాహకాలు చెల్లిస్తారు. ఈ పథకం అమలు కోసం ఒక జాతీయ స్థాయి పోర్టల్ ఏర్పాటు చేస్తారు. ఆసక్తి ఉన్న వారు ఆ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఇందులో చేరొచ్చు. రూ. 10,900 కోట్లలో రూ.250 కోట్లు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కేటాయించారు. మిగిలిన రూ. 10,650 కోట్లు పెద్ద ఆహార పరిశ్రమలకు దక్కుతాయి.

**ఆహారశుద్ధి(ఫుడ్ ప్రాసెసింగ్)కు పెరుగుతున్న మార్కెట్**

ఆహార ముడి పదార్థములను సేకరించి వాటి నుండి వివిధ ఉత్పత్తులను తయారు చేయడమే ఆహారశుద్ధి లేదా ఫుడ్ ప్రాసెసింగ్. వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా మార్చే ప్రక్రియ ఫుడ్ ప్రాసెసింగ్. ఒక రకం ఆహారాన్ని అనేక రకాల ఆహారంగా మార్చడం కూడా ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఒక భాగమే. ఆహార పదార్థాలను ఉపయోగించగల రూపంగా మార్చడం, వివిధ భౌతిక మరియు రసాయన ప్రక్రియల ద్వారా ముడిపదార్థాలను ఆహారంగా మార్చే ప్రక్రియలన్నింటినీ ఫుడ్ ప్రాసెసింగ్ అంటారు.

- ఫుడ్ ప్రాసెసింగ్ స్థూల విలువ గత 5 సంవత్సరాల్లో రూ॥ 1.30 లక్షల కోట్ల నుంచి రూ॥ 2.08 లక్షల కోట్లకు పెరిగింది అంటే మార్కెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్‌కు గల డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. భారతదేశం 2035 నాటికి ఆహార ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆరురెట్లు పెంచాలనే లక్ష్యాన్ని కలిగి ఉంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోన్న విషయం తెలిసిందే. ఈ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100 శాతం అవకాశం కల్పిస్తుంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

- ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థలో వ్యవసాయం మరియు పరిశ్రమలు అనేవి ఆర్థిక వ్యవస్థకు రెండు మూల స్తంభాలు. ఆహార ప్రాసెసింగ్ వ్యవసాయం, మాన్యుఫాక్చరింగ్ అనుసంధానాన్ని పెంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. తద్వారా ఆహార ఉత్పత్తుల డిమాండ్ పెరిగి రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. ప్రాసెస్డ్ ఆహారం ద్వారా విటమిన్స్ మినరల్స్ లభించి ప్రజల్లో పోషకాహార లోపం తగ్గుతుంది. దీంతో పాటు ఆహారవృధా అరికట్టబడుతుంది. ఐక్యరాజ్యసమితి ప్రకారం 40 శాతం ఉత్పత్తులు వృధా అవుతున్నాయి. నీతి ఆయోగ్ అంచనా ప్రకారం పంటల కోతల ద్వారా దాదాపు 90000 కోట్ల ఆహారం నష్టం అవుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఇలాంటి వాటిని నిర్మూలించి వాణిజ్య విలువ తీసుకరావచ్చు. తద్వారా విదేశీ వర్తకం పెరుగుతుంది.
- ప్రాథమిక మరియు మాధ్యమిక ఫుడ్ ప్రాసెసింగ్‌లో క్లీనింగ్, గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకేజింగ్, పల్పింగ్ మరియు జ్యూసింగ్ ప్రధానమైనవి. ఫుడ్ ప్రాసెసింగ్ క్రింద తెలిపిన 8 రంగాలలో ముడిపడి ఉంటుంది.

1. పండ్లు, కూరగాయలు
2. డెయిరీ 3. ఆహారధాన్యాలు
4. పౌల్ట్రీ, మాంసం
5. ఫిషరీస్ & మెరైన్
6. సుగంధ ద్రవ్యాలు
7. రెడీ టు ఈట్ / రెడీ టు కుక్
8. న్యూట్రాస్యూటికల్స్

- భారతదేశం పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో ప్రపంచంలో రెండో స్థానాన్ని కలిగి ఉంది. ప్రాసెస్ చేసిన పండ్లు మరియు కూరగాయల పరిశ్రమల విలువ 2019లో 15.4 బిలియన్ డాలర్లు. మనదేశం నుంచి పండ్లు, కూరగాయలు బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్, నేపాల్, మలేసియా, యునైటెడ్ కింగ్‌డమ్, శ్రీలంక, ఒమన్ మరియు ఖతార్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2019-20లో పండ్లు మరియు కూరగాయల ఎగుమతులు 1.3 బిలియన్లు కాగా ఇందులో పండ్లు 668.75 మిలియన్లు, కూరగాయలు, 608.48 మిలియన్లు 2018-19లో దేశంలో మొత్తం హార్టీకల్చర్ ఉత్పత్తులు 313.8517 మిలియన్ టన్నులు కాగా 2019-20లో వీటి ఉత్పత్తులు 320.48 మిలియన్ టన్నులు. భారత్‌లో అతిపెద్ద పండ్ల ఉత్పత్తి రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ మరియు మధ్యప్రదేశ్ కాగా కూరగాయల ఉత్పత్తిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ మరియు గుజరాత్‌తో రాష్ట్రాలు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. దేశంలో 4.58 శాతం నుండి 15.88 శాతం వరకు పండ్లు మరియు కూరగాయలు వృధా అవుతున్నవి. వీటికి కోల్డ్‌చైన్, ప్రాసెసింగ్ వసతులు కల్పించినట్లయితే వీటి వాణిజ్య విలువ పెరగనుంది. ప్యాకేజింగ్, ప్రాసెసింగ్‌లలో ఆధునాతన సాంకేతికత ఉపయోగిస్తే ఎగుమతుల విలువ మరింత పెరుగుతుంది.
- డెయిరీ రంగాన్ని చూస్తే దేశంలో 2019-20లో ఒకరోజులో తలసరి పాల లభ్యత 407 గ్రాములు. ప్రస్తుతం పాల ఉత్పత్తి 198.4 మిలియన్ టన్నులు కాగా ఇది 2014-15లో 146.3 మిలియన్ టన్నులుగా ఉంది. 2019-20లో భారత్ నుంచి ఎగుమతి చేసిన 51421.85 మిలియన్ టన్నుల డెయిరీ ఉత్పత్తుల విలువ 186.71 మిలియన్ డాలర్లు. 2019లో వెన్నతీసిన పాల ఉత్పత్తుల ఎగుమతులు 64000 టన్నులు. భారత్ నుంచి పాలు టర్కీ, యుఏఈ, భూటాన్, ఈజిప్ట్ మరియు బంగ్లాదేశ్‌లకు ఎగుమతి అవుతాయి. దేశంలో పాల ఉత్పత్తుల్లో మొదటి 5 రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్.
- ఆహారధాన్యాల రంగంలో చూస్తే భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. వీటితో పాటు తృణ ధాన్యాలు మరియు పప్పు ధాన్యాలు ఉత్పత్తిలో సైతం భారతదేశానికి ప్రథమ స్థానం 2019-20లో గోధుమ, బార్లీ లాంటి ముతక ధాన్యాల ఉత్పత్తి 273.5 మిలియన్ టన్నులు. పప్పుధాన్యాల ఉత్పత్తి 23.15 మిలియన్ టన్నులు కాగా గోధుమల ఉత్పత్తి 107.59 మిలియన్ టన్నులు. బాస్మతి బియ్యం తూర్పు మధ్య దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతుంది.
- పౌల్ట్రీ మరియు మాంసం రంగాన్ని పరిశీలిస్తే 2019లో పౌల్ట్రీ రంగం 16.81శాతం పెరుగుదలతో 851.81 మిలియన్లు కలిగి ఉంది. 2017-18లో పౌల్ట్రీ మాంసం ఉత్పత్తి 3.76 మిలియన్ టన్నులు. 2019 నాటికి దేశంలో పశుసంపద 536 మిలియన్లు. 2012లో వీటి జనాభా 512 మిలియన్లు అంటే 4.6 శాతం వృద్ధి చెందింది. ఆవులు, ఎద్దులు, గేదెలు, గొర్రెలు మరియు మేకల జనాభా 2012 నుంచి 2019 నాటికి 26.9 శాతం వృద్ధి చెందింది. 2017-18లో మొత్తం వ్యవసాయ స్థూల వ్యాల్యూయాడెడ్‌లో పశుసంపద వాటా 27.4 శాతం ఇదే సమయంలో భారత స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయం మరియు పశుసంపద వాటా 28.4 శాతం. దేశంలోని మొత్తం గుడ్ల ఉత్పత్తి విలువ రూ॥ 103.32 బిలియన్లు పౌల్ట్రీలో (వాణిజ్య)ని గుడ్ల ఉత్పత్తి 84.91 బిలియన్లు కాగా, పెరటికోళ్ళ గుడ్ల ఉత్పత్తి 18.41 బిలియన్లు అయితే మొత్తం గుడ్ల ఉత్పత్తిలో వీటి వాటా వరుసగా 82.2 శాతం, 17.8 శాతం కోడిమాంసం ఉత్పత్తిలో మనదేశం 4వ స్థానంలో ఉంది. 2017లో 4.6 మిలియన్ టన్నుల కోడిమాంసం ఉత్పత్తి అయింది. దేశంలో గుడ్ల ఉత్పత్తిలో ముందున్న 5 రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమబెంగాల్, హర్యానా అయితే దేశంలోని మొత్తం గుడ్ల ఉత్పత్తిలో ఈ 5 రాష్ట్రాల వాటా 65 శాతం. 2019లో దేశంలో 7.4 మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తి జరిగింది. రోజుకు మాంసం తలసరి లభ్యత 2.98 కిలోలు. మాంసం ఉత్పత్తిలో మొదటి 5 స్థానాల్లో నిలిచిన రాష్ట్రాలు వరుసగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ. మొత్తం మాంసం ఉత్పత్తిలో ఈ రాష్ట్రాల వాటా 56.9 శాతం. పశుగ్రాసం లేదా దాణా డిమాండ్ 2020లో 8358.9 మిలియన్లు కలిగిఉంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 4.3 శాతం ఎక్కువగా ఉంది.



- ఫిషరీస్ మరియు మెరైన్ రంగంలో భారత్ తనదైన ముద్రవేసింది. చేపల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ రెండోస్థానంలో నిలవగా,



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

సముద్ర ఆహార ఎగుమతుల్లో నాలుగోస్థానంలో నిలిచింది. ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ రెండోస్థానంలో ఉంది. 2018-19లో దేశంలో చేపల ఉత్పత్తి 13.7 మిలియన్ టన్నులు సముద్ర ఉత్పత్తుల (మెరైన్) ఎగుమతులు 673 బిలియన్లు.

- భారతదేశం నుంచి సముద్ర ఉత్పత్తులను ఆగ్నేసియా, అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్ మరియు మధ్యప్రాచ్యదేశాలకు ఎగుమతి చేస్తారు. దేశంలో ఫిషరీస్ ఉత్పత్తిలో మొదటి 5 స్థానాల్లో నిలిచిన రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, గుజరాత్, ఒడిషా మరియు తమిళనాడు నిలిచాయి.
- ప్రపంచంలో సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తి చేసిన, వినియోగించిన మరియు ఎగుమతి చేసిన మొదటి దేశం భారత్. 2019-20 ముందస్తు అంచనాల ప్రకారం దేశంలో మొత్తం సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 9.41 మిలియన్ మెట్రిక్ టన్నులు. భారత్ నుంచి 2019-20లో ఎగుమతి అయిన సుగంధ ద్రవ్యాల విలువ 3 బిలియన్ డాలర్లు. గత సంవత్సరంతో పోలిస్తే వీటి ఎగుమతుల విలువ 8 శాతం పెరిగింది. భారత్ నుంచి మిర్చి, పుదీనా ఉత్పత్తులు, జీలకర్ర, సుగంధద్రవ్యాల నూనె మరియు పసుపు ప్రధాన ఎగుమతులు. మనదేశంలో ఉత్పత్తి అవుతున్న 109 ఉత్పత్తుల్లో 75 ఉత్పత్తులకు ఐఎస్ఓ గుర్తింపు లభించింది. సుగంద ద్రవాల్యలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో మొదటి స్థానంలో నిలిచిన ఐదు రాష్ట్రాలు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తెలంగాణ మరియు కర్నాటకలు.



- దేశంలో రెడీ టు ఈట్(RTE) / రెడీ టు కుక్-(RTC) పదార్థాలను చేస్తే 2020లో వీటి మార్కెట్ విలువ 460 మిలియన్ డాలర్లు. వీటి ఎగుమతుల విలువ 100 మిలియన్ డాలర్లు. 2019-2024కు వీటి వృద్ధి 16.3 శాతం పెరుగుతుందని అంచనా. ఈ ఉత్పత్తులను వినియోగిస్తున్న వారిలో 25 నుంచి 34 సంవత్సరాల వయసు కలిగిన వారి వాటా 42.1 శాతం. ఈ పదార్థాల తలసరి వినియోగం 2021లో 8.2 కిలోలుగా ఉంటుంది.
- న్యూట్రాస్యూటికల్స్ మార్కెట్ విలువ 2020లో 4 బిలియన్ డాలర్లు. ఇందులో ఔషధాలు, ఆహార పదార్థాలతో పాటు విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. వీటి ఎగుమతుల ద్వారా 2018లో 330 మిలియన్ డాలర్ల ఆదాయం చేకూరింది. ప్రపంచ న్యూట్రాస్యూటికల్స్ మార్కెట్‌లో భారత్ వాటా 2 శాతం. వీటి ఉత్పత్తిలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం ఉంది. భారత్‌లో ఉత్పత్తి అవుతున్న హెర్బల్ ఉత్పత్తులలో 47 శాతం ఎగుమతి అవుతున్నాయి. హెర్బల్ ఉత్పత్తులలో 30 శాతం న్యూట్రాస్యూటికల్స్ మార్కెట్ భారత్‌లో ఉంది. ప్లాంట్ ప్రోటీన్, ఒమేగా-3, సముద్ర మినరల్స్, కాల్షియం,మెగ్నీషియం, వెల్లుల్లి మరియు అమైనో ఆమ్లాల వంటి విటమిన్స్ మరియు మినరల్స్ మానవ దైనందిన జీవితంలో అత్యావశ్యకాలుగా ఉన్నాయి.
- కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ రంగాన్ని అభివృద్ధి చేస్తోంది. 2021-22 బడ్జెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటేరియట్ కోసం మరియు అంతర్జాతీయ సహకారం కోసం 36.26 కోట్లను కేటాయించారు. ప్రధానమంత్రి కిసాన్ సంపద కోసం 700 కోట్లు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ కోసం 31.90 కోట్లు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంట్రప్రెన్యూరోషిప్ లాండ్ మేనేజ్‌మెంట్ కోసం 40.50 కోట్లు కేటాయించారు. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కింద ప్రైమ్ మినిస్టర్ ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లకు (అసంఘటిత రంగంలోని) 5 సంవత్సరాల ప్యాకేజీని ప్రకటించారు.
- ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని అభివృద్ధి చేయడం మరియు దాని వృద్ధికి ఆటంకం కలిగించే క్లిష్టమైన అంతరాలను పరిష్కరించే లక్ష్యంతో జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ విధానం 2019ని అమలు చేశారు. అనంతరం ఆగ్రో-మెరైన్ ప్రాసెసింగ్ మరియు అగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కిసాన్ సంపద (స్కీమ్ ఫర్ ఆగ్రో-మెరైన్ ప్రాసెసింగ్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ అగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్) పథకాన్ని తీసుకొచ్చారు. ఇది కేంద్ర ప్రాయోజిత పథకం దీని కోసం 2016-20 కాలానికి 14వ ఆర్థిక సంఘం రూ॥ 6000 కోట్లను కేటాయించింది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ కింద ఈ పథకం అమలు అవుతుంది. ప్రాసెస్‌డ్ ఆహారం ఎగుమతి చేయడం, వ్యవసాయ ఉత్పత్తుల వృధాను అరికట్టడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే సంకల్పంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేసే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా క్రింది పథకాలను అమలు చేస్తున్నారు. అవి మెగా ఫుడ్ పార్క్‌లు, ఇంటిగ్రేటెడ్ కోల్డ్‌చైన్ అండ్ వాల్యూ అడిషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్రియేషన్ / ఎక్స్‌పాన్షన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ ప్రిజర్వేషన్ కెపాసిటీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ అగ్రో ఫార్వర్డ్ లింకేజెస్, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ, అస్యూరెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు హ్యూమన్ రిసోర్సెస్ అండ్ ఇనిస్టిట్యూషన్స్.
- మెగాఫుడ్ పార్క్‌ల ధ్యేయం రైతులు, ప్రాసెసర్‌లు మరియు రిటైలర్స్‌ను వ్యవసాయ ఉత్పత్తులతో అనుసంధానం చేసే ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను కల్పించి రైతుల ఆదాయాన్ని పెంచడం వీటి లక్ష్యం. క్లస్టర్ అప్రోచ్ విధానంలో మౌలిక వసతులను కల్పించి ఒక సప్లై చైన్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం దేశంలో 22 మెగా ఫుడ్ పార్క్‌లు ఉన్నాయి.
- కోల్డ్‌చైన్ పథకం ఉద్దేశ్యం వాల్యూ ఆడిషన్, భద్రపరచడం లేదా నిల్వ చేయడం. ఇందులో భాగంగా ఫార్మ్ స్థాయిలో ప్రీకూలింగ్, వేయింగ్, సోర్టింగ్, గ్రేడింగ్ మరియు వాక్సింగ్ సదుపాయాలు ఉంటాయి.
- క్రియేషన్ / ఎక్స్‌పాన్షన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ / ప్రిజర్వేషన్ పథకంలో భాగంగా ప్రాసెసింగ్ స్థాయిని పెంచడంతో పాటు, వృధాను అరికడతారు. నూతన ఆధునిక యూనిట్‌లను నెలకొల్పుతారు. అగ్రోప్రాసెసింగ్ క్లస్టర్‌లలో ఆధునిక మౌలిక వసతుల కల్పన ద్వారా ఉత్పత్తిదారులు లేదా రైతులు మరియు ప్రాసెసర్స్‌లను మార్కెట్‌లకు అనుసంధానం చేస్తూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను నెలకొల్పుటకు అవకాశం కల్పిస్తారు. అగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్‌లను ది ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ ఏజెన్సీ ఏర్పాటు చేస్తుంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



ఆల్ ఇన్ వన్ గ్రూప్

# వాతావరణ దుర్బలత్వ సూచిక

కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ 2021 ఏప్రిల్ 17న వాతావరణ దుర్బలత్వ సూచిక (వల్నరబిలిటీ ఇండిసీస్)ను విడుదల చేసింది. 'ఒక సాధారణ ముసాయిదాను ఉపయోగించి భారతదేశంలో అనుసరణ ప్రణాళిక కోసం వాతావరణ దుర్బలత్వం అంచనా' అనే పేరిట విడుదల చేసిన నివేదిక అంచనా జాతీయ వాతావరణ దుర్బలత్వం ఎనిమిది తూర్పు రాష్ట్రాలను అత్యంత హాని కలిగించేదిగా గుర్తించింది. 2021 ఏప్రిల్ 17న విడుదల చేసిన జాతీయ వాతావరణ దుర్బలత్వ అంచనా నివేదిక జార్ఖండ్, మిజోరాం, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, అస్సాం, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, మరియు పశ్చిమ బెంగాల్ వాతావరణ మార్పులకు ఎక్కువగా గురయ్యే రాష్ట్రాలుగా గుర్తించింది.

జాతీయస్థాయి అంచనాలకోసం పేదరికశాతం, జీఎస్‌డీపీకి సహజ వనరుల నుంచి వచ్చే ఆదాయం, వ్యవసాయ అనుబంధ రంగాల దిగుబడిలో హార్టీకల్చర్ వాటా, చెట్ల నుంచి వచ్చే వాటా, సూక్ష్మ-చిన్న భూకమతాలు, ఆహార ధాన్యాల దిగుబడి, కేంద్రపంటల బీమా పథకాల కిందికొచ్చే భూభాగం, వర్షాధారిత వ్యవసాయ శాతం, ప్రతి వెయ్యిమంది జనాభాకున్న అటవీ విస్తీర్ణం, కార్మికుల్లో మహిళల వాటా, ఉపాధిహామీ కింద ఒక్కో కుటుంబానికి సగటున దక్కే పనిదినాలు, రోడ్డు, రైలు మార్గసాంద్రత, ప్రతి లక్షమందికి అందుబాటులో ఉన్న వైద్యఆరోగ్య సిబ్బంది, వైరస్ కారక వ్యాధులు, నీటికారక వ్యాధులు అనే... 14 కేటగిరీలను పరిగణనలోకి తీసుకున్నారు.

రాష్ట్రస్థాయిలో జిల్లాల పరిస్థితిని లెక్కించేటప్పుడు... వ్యవసాయభూమిలో సూక్ష్మ, చిన్న కమతాల శాతం, ప్రతి వెయ్యిమందికి అటవీ విస్తీర్ణం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత బీమా పథకాల పరిధిలోకి వచ్చే భూభాగం, వర్షాధారిత వ్యవసాయ నిష్పత్తి, గత పదేళ్లలో వచ్చిన ఆహార ధాన్యాల దిగుబడులు (హెక్టార్/టన్ను), పనిచేసే కార్మికుల్లో మహిళల భాగస్వామ్యం, రహదారి సాంద్రత, ఉపాధిహామీ పథకం కింద ఒక్కో కుటుంబానికి సగటున దక్కే పనిదినాలు, విద్యుత్తు లభ్యత, మెరుగైన తాగునీటి సౌకర్యమున్న కుటుంబాల నిష్పత్తి, ప్రతి వెయ్యిమందికి అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలు, శిశు మరణాలు అన్న 12 కొలమానాలను తీసుకున్నారు. తలసరి ఆదాయం, మహిళా అక్షరాస్యత, భూమిలేని చిన్న, సన్నకారు రైతులు, పాడిపశువులు, మనుషుల నిష్పత్తి, కార్మికుల్లో మహిళల భాగస్వామ్యం, ప్రతి వెయ్యిమంది జనాభాకు ఉన్న అటవీ విస్తీర్ణం, ఉద్యాన, వ్యవసాయ పంటల దిగుబడి, వర్షాధార సాగు విస్తీర్ణం, ఆహారధాన్యాల దిగుబడులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వెయ్యిమందికి అందుబాటులో ఉన్న బ్యాంకులు, ఉపాధిహామీ పథకం కింద ఒక్కో కుటుంబానికి దక్కుతున్న సగటు పనిదినాలు, బీమా పరిధికి వచ్చే పంటల విస్తీర్ణం, శిశుమరణాలు, ప్రతి వెయ్యిమంది జనాభాకు అందుబాటులో ఉన్న వైద్యులు, స్పెషలిస్టులు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు.

### భారతదేశం యొక్క రాష్ట్రస్థాయి దుర్బలత్వ ప్రొఫైల్

ఈ విభాగంలో రాష్ట్రాల కోసం అభివృద్ధి చేయబడిన దుర్బలత్వ సూచికల(Vulnerability Indices)ను ప్రదర్శిస్తారు మరియు బలహీనత యొక్క చోదకాలు (డ్రైవర్ల) అంచనాతో పోల్చారు. సిద్ధాంతపరంగా, బలహీనత సూచికలు '0' మరియు '1' మధ్య ఉంటాయి. '0' సాధ్యమయ్యే అతి తక్కువ హాని సూచికలు మరియు '1' అత్యధికం. దుర్బలత్వ సూచికల అంచనాలు ఈ విశ్లేషణలో పొందిన రాష్ట్రాల యొక్క దుర్బలత్వ సూచికల యొక్క అత్యల్ప విలువ 0.42 అని చూపిస్తుంది. అనగా, తక్కువ హాని కలిగించే రాష్ట్రాలు కూడా అధిక దుర్బలత్వ సూచికల స్కోర్‌లను కలిగి ఉంటాయి. మొత్తం 29 రాష్ట్రాలు గణనీయంగా హాని కలిగి ఉన్నాయని ఇది సూచిస్తుంది. ఇంకా, రాష్ట్రాల దుర్బలత్వ సూచికల విలువలు చిన్న పరిధిలో (0.42-0.67) మారుతూ ఉంటాయి మరియు ఎక్కువ లేదా తక్కువ సమానంగా పంపిణీ చేయబడతాయి. విధాన రూపకల్పన దృక్పథంలో అన్ని రాష్ట్రాలు వాతావరణ దుర్బలత్వానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలి అని ఈ నివేదిక పేర్కొంది. జార్ఖండ్ (0.67)కు అత్యధిక దుర్బలత్వ సూచికలు, మహారాష్ట్రకు (0.42) అత్యల్ప సూచికలు లభించాయి. ఈ దుర్బలత్వం ర్యాంకింగ్ ఒక నిర్దిష్ట లక్ష్యంతో ఈ అంచనాలో ఉపయోగించిన సూచికల సమితి(set of indicators)పై ఆధారపడి ఉందని కూడా గమనించాలి. ఈ సూచికలు ప్రధానంగా సామాజిక-ఆర్థిక చోదకాలు (డ్రైవర్ల)తో పాటు ప్రాథమిక రంగ-ఆధారిత జీవనోపాధికి సంబంధించినవి మరియు కొన్ని జీవ భౌతిక



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

మరియు సంస్థాగత కారకాలపై దృష్టి సారించాయి. అందువల్ల, ఈ అంచనా యొక్క లక్ష్యం మరియు సూచికలలో మార్పుతో ర్యాంకింగ్‌లు భిన్నంగా ఉండవచ్చు

### రాష్ట్రాల శ్రేణి ఆధారిత వర్గీకరణ

భారతీయ రాష్ట్రాల కోసం దుర్బలత్వ సూచికల విలువ అన్ని రాష్ట్రాలు వాతావరణ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సూచిస్తున్నాయి, అయితే కొన్ని రాష్ట్రాలలో చాలా ఎక్కువ. దుర్బలత్వం సూచికల శ్రేణి సందర్భంలో రాష్ట్రాల వివిధ వర్గాల రాష్ట్రాల గురించి మంచి ఆలోచన పొందడానికి రాష్ట్రాల సమూహం సహాయపడుతుంది. ముందే చెప్పినట్లుగా, దుర్బలత్వ సూచికల విలువలు 0.42 - 0.67 మధ్య ఉంటాయి. కింది వర్గాలను పొందటానికి పరిధిని మూడు సమాన వ్యవధిలో విభజించవచ్చు

- సాపేక్షంగా అత్యంత హాని కలిగించే రాష్ట్రాలు (దుర్బలత్వ సూచికలు: **0.58- 0.67)**: జార్ఖండ్, మిజోరాం, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, అస్సాం, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, మరియు పశ్చిమ బెంగాల్ (8 రాష్ట్రాలు).
- సాపేక్షంగా మధ్యస్తంగా హాని కలిగించే రాష్ట్రా... **0.50-0.58)**: ఉత్తర ప్రదేశ్, త్రిపుర, గుజరాత్, మేఘాలయ, ... జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మణిపూర్, ఆంధ్రప్రదేశ్, ... కర్ణాటక, (10 రాష్ట్రాలు).
- సాపేక్షంగా తక్కువ హాని కలిగించే రాష్ట్రాలు (దుర్బలత్వ సూ... **0.42- 0.50)**: హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, సిక్కిం, పం... ఉత్తరాఖండ్, హర్యానా, తమిళనాడు, కేరళ, నాగాలాండ్, గోవా, మ... మహారాష్ట్ర (11 రాష్ట్రాలు).

### రాష్ట్రాల క్వార్టైల్ ఆధారిత వర్గీకరణ:

క్వార్టైల్-ఆధారిత వర్గీకరణ కింద, 29 రాష్ట్రాలను నాలుగు వర్గా... విభజించారు, అనగా, క్వార్టైల్స్ ప్రతి వర్గం వారి ర్యాంకింగ్ క్రమం ప్ర... సమాన సంఖ్య (7-8) రాష్ట్రాలను కలిగి ఉంటుంది. క్వార్టైల్-Iలో అత్య... హాని కలిగించే 25% రాష్ట్రాలు ఉండగా మరియు క్వార్టైల్-IVలో తక్కువ హాని కలిగించే 25% రాష్ట్రాలు ఉన్నాయి.

**రాష్ట్రాల దుర్బలత్వ సూచికలు, వాటి ర్యాంకింగ్ మరియు వర్గీకరణ**

| | విలువ | ర్యాంకింగ్ | దుర్బలత్వం వర్గం | క్వార్టైల్ (Q) - రాష్ట్రాల దుర్బలత్వం యొక్క వర్గీకరణ |
|---|---|---|---|---|
| జార్ఖండ్ | 0.674 | 1 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| మిజోరం | 0.645 | 2 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| ఒరిస్సా | 0.633 | 3 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| ఛత్తీస్‌గఢ్ | 0.623 | 4 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| అస్సాం | 0.620 | 5 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| బీహార్ | 0.614 | 6 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| అరుణాచల్ ప్రదేశ్ | 0.594 | 7 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| పశ్చిమ బెంగాల్ | 0.592 | 8 | అధిక దుర్బలత్వం | అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (QI) |
| ఉత్తర ప్రదేశ్ | 0.582 | 9 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QII) |
| త్రిపుర | 0.571 | 10 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QII) |
| గుజరాత్ | 0.562 | 11 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QII) |
| మేఘాలయ | 0.560 | 12 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QII) |
| పూర్వపు జమ్మూ కాశ్మీర్ | 0.550 | 13 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QII) |
| రాజస్థాన్ | 0.535 | 14 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య 25% హాని కలిగించే రాష్ట్రాలు (QII) |
| మధ్యప్రదేశ్ | 0.528 | 15 | మితమైన దుర్బలత్వం | ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QII) |
| మణిపూర్ | 0.520 | 16 | మితమైన దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| ఆంధ్రప్రదేశ్ | 0.510 | 17 | మితమైన దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| కర్ణాటక | 0.503 | 18 | మితమైన దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| హిమాచల్ ప్రదేశ్ | 0.486 | 19 | తక్కువ దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| తెలంగాణ | 0.480 | 20 | తక్కువ దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| సిక్కిం | 0.477 | 21 | తక్కువ దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| పంజాబ్ | 0.472 | 22 | తక్కువ దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| ఉత్తరాఖండ్ | 0.468 | 23 | తక్కువ దుర్బలత్వం | దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIII) |
| హర్యానా | 0.463 | 25 | తక్కువ దుర్బలత్వం | అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIV) |
| తమిళనాడు | 0.462 | 24 | తక్కువ దుర్బలత్వం | అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIV) |
| కేరళ | 0.437 | 26 | తక్కువ దుర్బలత్వం | అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIV) |
| గోవా | 0.434 | 27 | తక్కువ దుర్బలత్వం | అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIV) |
| నాగాలాండ్ | 0.437 | 28 | తక్కువ దుర్బలత్వం | అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIV) |
| మహారాష్ట్ర | 0.419 | 29 | తక్కువ దుర్బలత్వం | అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (QIV) |



Google: www.ourstudycircle.in/upscpdf/



- అత్యంత హాని కలిగించే టాప్ 25% రాష్ట్రాలు (క్వార్టైల్-I): ఈ సమూహంలో భారతదేశంలో అత్యంత హాని కలిగించే 8 రాష్ట్రాలు ఉన్నాయి (ఫలిత బలహీనత సూచికలు: 0.58-67).
- ఎగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (క్వార్టైల్-II): ఈ సమూహంలో 7 రాష్ట్రాలు ఉన్నాయి (ఫలిత బలహీనత సూచికలు: 0.52-0.58)
- దిగువ-మధ్య హాని కలిగించే 25% రాష్ట్రాలు (క్వార్టైల్-III): ఈ సమూహంలో 7 రాష్ట్రాలు ఉన్నాయి. (ఫలిత బలహీనత సూచికలు: 0.47-0.52)
- అత్యల్ప హాని కలిగించే 25% రాష్ట్రాలు (క్వార్టైల్-IV): ఈ సమూహంలో అతి తక్కువ దుర్బలత్వ సూచికలు కలిగిన 7 రాష్ట్రాలు ఉన్నాయి (ఫలిత దుర్బలత్వ సూచికలు: చి 0.42-0.47)

### దుర్బలత్వ పటాలు

దుర్బలత్వం యొక్క వర్గాల దృశ్యమాన ప్రాతినిధ్యాన్ని అందించడానికి రాష్ట్ర-స్థాయి దుర్బలత్వ పటాలు అభివృద్ధి చేయబడ్డాయి. భౌగోళికంగా, సాపేక్షంగా అధిక దుర్బలత్వం ఉన్న చాలా రాష్ట్రాలు భారతదేశం యొక్క తూర్పు భాగంలో ఒక సమూహంగా ఉన్నాయి. అవి జార్ఖండ్, మిజోరాం, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్, అస్సాం, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, మరియు పశ్చిమ బెంగాల్. ఈ రాష్ట్రాల్లో, మిజోరాం, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ లోని కొండ జిల్లాలు పర్యావరణపరంగా సున్నితమైన తూర్పు హిమాలయ ప్రాంతంలో ఉన్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ, 2016) తయారుచేసిన బహుళ-ప్రమాద పటాల ప్రకారం ఈ రాష్ట్రాలలో చాలావరకు ఉన్న ప్రదేశం విపత్తు సంభవించే ప్రాంతాలతో అతివ్యాప్తి చెందుతుంది. ఇది ఆ రాష్ట్రాలను రెట్టింపు అననుకూల స్థితిలో ఉంచుతుంది.

### ఏపీకి 17వ ర్యాంకు

వాతావరణ దుర్బలత్వ సూచీలో ఆంధ్రప్రదేశ్ 17వ ర్యాంకులో నిలిచింది. రాష్ట్రానికి 0.510 మార్కులు లభించాయి. అటవీ విస్తీర్ణం తక్కువ, నీటిద్వారా సోకే జబ్బులు అధికం కావడం ఆంధ్రప్రదేశ్‌కు ప్రతికూల అంశాలుగా నిలిచాయి. రాష్ట్రంలోని 3 జిల్లాలు దేశంలోనే వాతావరణ దుర్బలత్వం అత్యంత ఎక్కువ అవకాశమున్న 25% జిల్లాల జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఆరు జిల్లాలు మధ్యస్థ ప్రమాదం పొంచి ఉన్న 46.15% జాబితాలో, మరో మూడు.. తక్కువ ముప్పున్న 23.08% జిల్లాల్లో, ఒక జిల్లా అతి తక్కువ ప్రమాదం ఉన్న 7.69% జిల్లాల జాబితాలో చోటు సంపాదించుకున్నాయి.

జాతీయ స్థాయి కొలమానాల ప్రకారం విజయనగరం జిల్లా మెరుగ్గా కనిపించినా... ప్రకాశం జిల్లా సమస్యాత్మక స్థితిలో ఉంది. ఆంధ్రప్రదేశ్ పరిధిలో తీసుకున్న 12 కొలమానాల ఆధారంగా చూస్తే... కడప జిల్లా పరిస్థితి మెరుగ్గానూ... చిత్తూరు జిల్లా సమస్యాత్మక స్థితిలో ఉన్నాయి. జాతీయస్థాయిలో 14 కొలమానాలు, రాష్ట్రస్థాయిలో 12 కొలమానాల ఆధారంగా ఈ ముప్పు అవకాశాల్ని లెక్కించారు.

**జాతీయస్థాయి కొలమానాల ప్రకారం జిల్లాల పరిస్థితి**

| జిల్లా | మార్కులు | ర్యాంకు |
|---|---|---|
| ప్రకాశం | 0.628 | 104 |
| గుంటూరు | 0.625 | 114 |
| కర్నూలు | 0.619 | 135 |
| శ్రీకాకుళం | 0.605 | 171 |
| నెల్లూరు | 0.601 | 187 |
| విశాఖపట్నం | 0.593 | 212 |
| తూర్పుగోదావరి | 0.575 | 268 |
| కృష్ణా | 0.571 | 287 |
| పశ్చిమగోదావరి | 0.566 | 298 |
| చిత్తూరు | 0.558 | 322 |
| అనంతపురం | 0.528 | 417 |
| కడప | 0.521 | 442 |
| విజయనగరం | 0.504 | 494 |

**ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 12 కొలమానాల ఆధారంగా జిల్లాల పరిస్థితి**

| జిల్లా | మార్కులు | ర్యాంకు |
|---|---|---|
| చిత్తూరు | 0.592 | 1 |
| కృష్ణా | 0.583 | 2 |
| నెల్లూరు | 0.573 | 3 |
| ప్రకాశం | 0.562 | 4 |
| శ్రీకాకుళం | 0.551 | 5 |
| అనంతపురం | 0.547 | 6 |
| విశాఖపట్నం | 0.529 | 7 |
| పశ్చిమగోదావరి | 0.512 | 8 |
| కర్నూలు | 0.506 | 9 |
| గుంటూరు | 0.490 | 10 |
| తూర్పుగోదావరి | 0.483 | 11 |
| విజయనగరం | 0.480 | 12 |
| కడప | 0.468 | 13 |

### తెలంగాణకు 20వ ర్యాంకు

వాతావరణ దుర్బలత్వ సూచీలో 0.480 మార్కులతో దేశంలో తెలంగాణ 20వ ర్యాంకు దక్కించుకొంది. అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటం ఒక్కటే తెలంగాణకు ప్రతికూలాంశంగా మారింది.

జాతీయస్థాయిలో వాతావరణం పరంగా అత్యధిక ముప్పు కలిగిన జిల్లాల్లో మెదక్ (91వ ర్యాంకు), మహబూబ్‌నగర్ (124), నల్గొండ, వరంగల్ (304), కరీంనగర్ (370), ఖమ్మం (460), హైదరాబాద్ (493), ఆదిలాబాద్ (503) ర్యాంకుల్లో నిలిచాయి. రాష్ట్రస్థాయిలో జిల్లాల పరిస్థితిని అంచనా వేసేటప్పుడు నగరప్రాంతమైన హైదరాబాద్‌ను మినహాయించి మిగిలిన 30 జిల్లాలను పరిగణనలోకి తీసుకున్నారు. రాష్ట్ర అంతర్గత విశ్లేషణ ప్రకారం

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

22 జిల్లాలు 6. మోస్తరు ముప్పున్న విభాగంలోకి వచ్చాయి. ఇందులో రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, జనగామ, నాగర్‌కర్నూల్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నిర్మల్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలు ఉన్నాయి. మరో అయిదు జిల్లాలు తక్కువ, మూడు అతితక్కువ వాతావరణ ముప్పున్న జాబితాలో చేరాయి. తక్కువ తలసరి ఆదాయం, అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటం, వ్యవసాయ దిగుబడుల్లో ఉద్యాన పంటల వాటా పెద్దగా లేకపోవడం, జనాభాకు తగ్గట్టు డాక్టర్లు, వైద్యసిబ్బంది లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకులు తక్కువగా ఉండటం తెలంగాణకు ప్రతికూలంగా మారాయి.

**రాష్ట్ర అంతర్గత కొలమానాల ప్రకారం వివిధ జిల్లాల స్థానాలు ఇలా**

| జిల్లా | మార్కులు | ర్యాంకు |
|---|---|---|
| కొమురంభీం ఆసిఫాబాద్ | 0.702 | 1 |
| ఆదిలాబాద్ | 0.652 | 2 |
| జయశంకర్ భూపాలపల్లి | 0.647 | 3 |
| పెద్దపల్లి | 0.629 | 4 |
| వరంగల్ రూరల్ | 0.614 | 5 |
| రాజన్న సిరిసిల్ల | 0.597 | 6 |
| మహబూబాబాద్ | 0.579 | 7 |
| జనగామ | 0.575 | 8 |
| నాగర్‌కర్నూల్ | 0.569 | 9 |
| జగిత్యాల | 0.564 | 10 |
| సంగారెడ్డి | 0.557 | 11 |
| మెదక్ | 0.555 | 12 |
| వనపర్తి | 0.551 | 13 |
| నిర్మల్ | 0.548 | 14 |
| సిద్దిపేట | 0.548 | 15 |
| వరంగల్ అర్బన్ | 0.545 | 16 |
| కామారెడ్డి | 0.540 | 17 |
| యాదాద్రి భువనగిరి | 0.536 | 18 |
| నల్గొండ | 0.534 | 19 |
| సూర్యాపేట | 0.533 | 20 |
| మహబూబ్‌నగర్ | 0.531 | 21 |
| జోగులాంబ గద్వాల | 0.523 | 22 |
| మంచిర్యాల | 0.521 | 23 |
| భద్రాద్రి కొత్తగూడెం | 0.517 | 24 |
| వికారాబాద్ | 0.515 | 25 |
| కరీంనగర్ | 0.510 | 26 |
| ఖమ్మం | 0.501 | 27 |
| నిజామాబాద్ | 0.482 | 28 |
| మేడ్చల్-మల్కాజ్‌గిరి | 0.469 | 29 |
| రంగారెడ్డి | 0.391 | 30 |

# రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు



రష్యా-ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రష్యా భారీ సంఖ్యలో తన బలగాలను మోహరిస్తుండడంతో వివాదాస్పద క్రిమియా ప్రాంతంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో రష్యా అనుకూలవాదులు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో వారిని నియంత్రించేందుకు ఉక్రెయిన్ తమ సైన్యాన్ని రంగంలోకి దింపింది. దాంతో ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో పెద్ద ఎత్తున అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఇవి కాస్తా ఉక్రెయిన్-రష్యా సరిహద్దు దాకా విస్తరించాయి. దాంతో తమ మద్దతుదారుల రక్షణకు రష్యా సైన్యాన్ని ఉక్రెయిన్ సరిహద్దులలోకి తరలించింది. దాంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. రష్యా చర్యలను పలు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. ముఖ్యంగా జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచాయి. నాటో కూటమి దళాలకు సారథ్యం వహిస్తున్న బ్రిటన్ తమ దళాలకు చెందిన యుద్ధ నౌకలను ఉక్రెయిన్‌కు సంఘీభావంగా తరలించాలని నిర్ణయించింది.

ఉక్రెయిన్ ఒకప్పుడు సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉండి.. రష్యా అధికారం కింద ఉండేది. సోవియట్ యూనియన్ 1991లో విచ్ఛిన్నమైన తర్వాత ఉక్రెయిన్ స్వతంత్ర దేశమైంది. కానీ రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సంబంధాలు మొదట్నుంచీ సజావుగా లేవు. ఉక్రెయిన్‌లోని తూర్పు ప్రాంతం చారిత్రకంగా, సాంస్కృతికంగా రష్యాకు చాలా దగ్గర. ఈ ప్రాంత ప్రజల్లో రష్యా సెంటిమెంటు ఎక్కువ. దీంతో ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ వ్యతిరేక తిరుగుబాటుదారులకు మాస్కో మద్దతిస్తోంది. వెరసి రెండు దేశాల మధ్య సంఘర్షణకు బీజాలు పడ్డాయి. 2014లో ఉక్రెయిన్ అధ్యక్షుడిపై తిరుగుబాటు జరిగింది. అదే అదునుగా క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యా ఆక్రమించుకుంది. అనంతరం అక్కడ రెఫరెండం నిర్వహించారు. ఉక్రెయిన్ మద్దతుదారులు బహిష్కరించిన ఆ ప్రజాభిప్రాయ సేకరణలో 90 శాతం మంది రష్యా అధికారానికి ఆమోదం తెలిపారు. కానీ.. అంతర్జాతీయ సంస్థలు, ఐక్యరాజ్యసమితి దీన్ని అంగీకరించలేదు. అయినా, ఆ ఏడాది మార్చి 18న రష్యా లాంఛనంగా క్రిమియాను స్వాధీనం చేసుకుంది. అప్పట్నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ మధ్యకాలంలో సరిహద్దుల్లోని ఉక్రెయిన్ డాన్‌బాస్ ప్రాంతంలో రష్యా సైనిక కార్యకలాపాల వల్ల ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతూనే ఉన్నాయి.




ఆల్ ఇన్ వన్ గ్రూప్

Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# రజనీకాంత్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం



అగ్రకథానాయకుడు రజనీకాంత్‌కు 2019వ సంవత్సరానికిగాను భారతీయ సినీరంగంలోనే అత్యున్నతమైన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం లభించింది. సినీరంగానికి గత 50 ఏండ్లుగా రజనీకాంత్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రకటించినట్టు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఏప్రిల్ 1న ప్రకటించారు. 51వ దాదాసాహెబ్ పురస్కారాన్ని 2019వ సంవత్సరానికిగాను ఆశా భోంస్లే, మోహన్‌లాల్, విశ్వజీత్ ఛటర్జీ, శంకర్ మహదేవన్, సుభాష్ ఘయ్‌లతో కూడిన ఐదుగురు సభ్యులు గల జ్యూరీ రజనీకాంత్‌కు సిఫారసు చేయగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి ప్రకాష్ జావదేకర్ వెల్లడించారు. ఈ అవార్డు ప్రదానోత్సవం 2021 మే 3వ జరుగుతుంది. అదే రోజు జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం కూడా ఉంటుంది. సినీ రంగంలో ఇచ్చే ఈ అత్యున్నత అవార్డు దక్కిన 51వ సినీ ప్రముఖుడు రజనీకాంత్. గతంలో తమిళంలో హీరో శివాజీ గణేశన్ (1996), దర్శక – నిర్మాత కె. బాలచందర్ (2000)లకు కూడా ఫాల్కే అవార్డు దక్కింది. వారి తర్వాత ఆ అవార్డు సాధించిన మూడో తమిళ సినీ ప్రముఖుడిగా రజనీ గుర్తింపు పొందారు.

### రజనీకాంత్ నేపథ్యం

దక్షిణ భారత సినీరంగం తలైవా (నాయకుడు) అని సగౌరవంగా పిల్చుకునే రజనీకాంత్ అసలు పేరు శివాజీరావ్ గైక్వాడ్. కర్ణాటక రాజధాని బెంగళూరులో 1950 డిసెంబర్ 12న మరాఠీ కుటుంబంలో శివాజీ జన్మించారు. తండ్రి రామోజీరావు గైక్వాడ్. ఆయన పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేసేవారు. తల్లి రామాబాయి గృహిణి. శివాజీకి తొమ్మిదేళ్ల వయసున్నప్పుడే తల్లి చనిపోయారు. రజనీకాంత్ కుటుంబ మూలాలు మహారాష్ట్రలోని పుణెకు చెందినవి. రజనీ పుట్టేటప్పటికే వారి కుటుంబం నాటి మైసూర్ స్టేట్‌లో (నేటి కర్ణాటకలో) స్థిరపడింది. నలుగురు సంతానంలో రజనీయే చిన్నవారు. రజనీ ప్రాథమిక విద్య బెంగళూరులోని గవిపురం ప్రభుత్వ కన్నడ మోడల్ ప్రైమరీ పాఠశాలలో సాగింది. తర్వాత రజనీని ఆయన అన్న బెంగళూరు రామకృష్ణ మఠంలో చేర్పించారు. 1966-73 మధ్య బెంగళూరు, చెన్నైలలో రకరకాల ఉద్యోగాలు చేశారు. చివరకు బెంగళూరు ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్‌లో కండక్టర్‌గా చేరారు. అక్కడే డ్రైవర్‌గా పనిచేసిన తన మిత్రుడు రాజ్‌బహదూర్ సూచనతో మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో చేరిన రజనీ, తమిళ సినీ దర్శక దిగ్గజం కే బాలచందర్ ప్రోత్సాహంతో 1975లో అపూర్వ రాగంగల్ సినిమాలో తొలిసారి నటించారు. తొలి చిత్రం 'అపూర్వరాగంగళ్'(తమిళం) కాగా, రెండోది కన్నడలో 'సంగమ'. మూడోది తెలుగు చిత్రం 'అంతులేని కథ'. ఇలా తొలి మూడు చిత్రాలు మూడు భాషల్లో నటించి రజనీ మరో అరుదైన ఘనతనూ దక్కించుకున్నారు. తన మేనరిజం, స్టైల్, డైలాగ్ డెలివరీతో వరుస చిత్రాలను చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ ఇలా ప్రతీ భాషలోనూ నటించారు. 1978లో సుమారు 20కు పైగా చిత్రాల్లో నటించారు. ఈ నేపథ్యంలో ఆయన కథానాయకుడిగా నటించిన 'భైరవి' మంచి విజయాన్ని అందుకుంది. అప్పుడే ఆయన పేరు ముందు 'సూపర్‌స్టార్' అని చేరారు. రజనీకాంత్ హిందీలో చేసిన తొలి చిత్రం 'అంధా కానూన్' (1983). 1975 నుంచి 1985 వరకూ రజనీ 100 సినిమాల్లో నటించారు. వందో సినిమాగా 'శ్రీరాఘవేంద్ర' (1985) చేశారు. నిజజీవితంలో రజనీకాంత్ రాఘవేంద్ర స్వామి భక్తుడు. ఇందులో రాఘవేంద్ర స్వామిగా నటించారు.

- ఆయన కెరీర్‌లో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. రజనీకాంత్ 2000లో పద్మభూషణ్, 2016లో పద్మవిభూషణ్ పురస్కారాలు అందుకున్నారు.
- రజనీ భార్య పేరు లత. వారికి ఇద్దరు కుమార్తెలు- ఐశ్వర్య, సౌందర్య. సౌందర్య తమిళ సినీ రంగంలో దర్శకురాలిగా, నిర్మాతగా, గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.
- రాజకీయ పార్టీ పెడుతున్నట్టు రజనీ గతేడాది(2020) ప్రకటించారు. 2020 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో ఉండగా అస్వస్థతకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి రావాలన్న యోచనను విరమించుకొన్నారు.

### దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం - విశేషాలు

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు భారతీయ సినీరంగంలో అత్యున్నత పురస్కారం. భారతీయ సినిమా పురోగతికీ, అభివృద్ధికీ అందించిన అత్యున్నత సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఈ అవార్డును ఇస్తోంది. భారతీయ సినిమా పితామహుడు ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే పేరు మీదుగా 1969 నుంచి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందజేస్తున్నారు. ఈ అవార్డు కింద రూ.10 లక్షలతో పాటు స్వర్ణ కమలం అందజేస్తారు.

- దక్షిణాది సినీ ప్రముఖులకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును ఇవ్వడం ఇది 13వసారి. ఇప్పటి దాకా ఏడుగురు తెలుగు వారికి ఫాల్కే అవార్డు దక్కింది. తెలుగు వారైన బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి(బి.ఎన్.రెడ్డి), పైడి జైరాజ్, ఎల్వీ ప్రసాద్, నాగిరెడ్డి, అక్కినేని నాగేశ్వరరావు, రామానాయుడు, కె. విశ్వనాథ్‌లు ఈ అవార్డు గ్రహీతల్లో ఉన్నారు.
- దక్షిణాదికి చెందిన శివాజీ గణేషన్(తమిళం), రాజ్‌కుమార్(కన్నడ), అ గోపాలకృష్ణన్(మలయాళం), బాలచందర్(తెలుగు, తమిళం), ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నవారిలో ఉన్నారు.
- ఈ అవార్డు అందుకున్న 50వ వ్యక్తి బాలీవుడ్ అగ్రనటుడు అమితా బచ్చన్. హిందీ చిత్రసీమ నుండి 32 మంది దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. మిగతా 18 మంది ఇతర భాషల నుండి ఎంపికయ్యా 2018కి గాను అమితాబ్ బచ్చన్ 66వ జాతీయ చలన చిత్రాల పురస్కా భాగంగా 2019 డిసెంబర్ 29న అత్యున్నత సినీ జీవిత సా పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# ప్రధాని నరేంద్ర మోడీ బంగ్లాదేశ్ పర్యటన





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్చి 26-27 తేదీల్లో బంగ్లాదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మోడీ బంగ్లాదేశ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటన సందర్భంగా బంగ్లాదేశ్‌తో పలు ద్వైపాక్షిక ఒప్పందాలు జరిగాయి.

### బంగ్లాదేశ్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నరేంద్ర మోడీ

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని హజ్రత్ షాహజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ప్రధాని నరేంద్ర మోడీకి స్వయంగా ఆహ్వానం పలికారు. 19 గన్ శాల్యూట్ స్వాగతం లభించింది. అక్కడ నుంచి నగరానికి 35 కి.మీ.దూరంలోని సావర్‌లో ఉన్న జాతీయ అమరుల స్మారకం వద్దకు చేరుకున్నారు. అక్కడ పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. పర్యటనకు గుర్తుగా అర్జున వృక్షం మొక్కను నాటారు. పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని జాతీయ పరేడ్ మైదానం (నేషనల్ పరేడ్ స్క్వేర్)లో జరిగిన ఆ దేశ 50వ స్వాతంత్ర్య దినోత్సవం, బంగ్లాదేశ్ జాతిపిత, బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ శత జయంతి(100వ జయంతి) వేడుకల్లో ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్ హమీద్, ప్రధానమంత్రి షేక్ హసీనాతోపాటు భారత ప్రధాని నరేంద్ర మోడీ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు ఢాకాకు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న సావర్‌లోని జాతీయ అమరవీరుల స్మారకం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నేషనల్ పరేడ్ స్క్వేర్‌లో జరిగిన బంగ్లాదేశ్ విమోచన ఉద్యమం స్వర్ణోత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ ..1971 నాటి బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో (ముక్తి జుద్ధో) బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ నాయకత్వంతోపాటు భారత సైన్యం ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రశంసనీయమన్నారు. బంగ్లాదేశ్ విముక్తి వెనుక అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ కృషి మరువలేనిదన్నారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలకు 50 ఏండ్లు గడిచిన సందర్భంగా బంగ్లాదేశ్‌కు చెందిన 50 మంది పారిశ్రామికవేత్తలను నరేంద్ర మోడీ భారత్‌కు ఆహ్వానించారు. వారిని స్టార్టప్ ఇండియాలో భాగస్వాములు కావాలని కోరారు.బంగ్లాదేశ్ విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రతిభావంతులకు ఇచ్చే 'సుబర్ణ జయంతి' ఉపకార వేతనాలు మంజూరు చేస్తామని నరేంద్ర మోడీ ప్రకటించారు. బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా అక్కడి ప్రభుత్వం స్వర్ణోత్సవాలు నిర్వహిస్తోంది. ఇది బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రహ్మాన్ శత జయంతి ఉత్సవాల సంవత్సరం కూడా కావడం విశేషం.

### 14 పార్టీల కూటమి నాయకులతో ప్రధాని నరేంద్ర మోడీ చర్చలు

పర్యటన సందర్భంగా బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఎ.కె.అబ్దుల్ మోమెన్, 14 పార్టీల కూటమి నాయకులతో ప్రధాని నరేంద్ర మోడీ ఢాకాలో చర్చలు జరిపారు. తీస్తా జలాల వివాదాన్ని పరిష్కరించాలని ప్రధాని నరేంద్ర మోడీని విపక్ష జాతీయ పార్టీ నాయకుడు రౌషాన్ ఎర్షాద్ కోరారు. బంగ్లాదేశ్ విమోచన ఉద్యమంలో పాల్గొన్న 'ముక్తి జోద్ధా'లతోనూ సమావేశమయ్యారు. మైనార్టీల ప్రతినిధులు, ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా సంస్థ సభ్యులతో సమావేశమయ్యారు.

### భారత్-బంగ్లాదేశ్ మధ్య కొత్త ప్రయాణికుల రైలు ప్రారంభం

బంగ్లాదేశ్, భారత్‌ల మధ్య కొత్త ప్రయాణికుల రైలు ప్రారంభమయింది. ఢాకా నుంచి పశ్చిమ బెంగాల్‌లోని న్యూ జల్పాయిగుడి వరకు 'మిథాలీ ఎక్స్‌ప్రెస్' పేరుతో ఇది నడవనుంది. ఇరు దేశాల ప్రధాన మంత్రులు నరేంద్ర మోడీ, షేక్ హసీనాలు సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ట్రైన్ ప్రారంభించారు. తేజ్‌గావ్‌లోని ప్రధాని హసీనా కార్యాలయం ఇందుకు వేదికయింది. ఢాకా కంటోన్మెంట్ స్టేషన్ నుంచి సరిహద్దులో ఉన్న చిలహటి మీదుగా న్యూ జల్పాయిగుడి చేరుకుంటుంది. ఢాకా నుంచి చిలహటికి 453 కి.మీ కాగా, అక్కడి నుంచి న్యూ జల్పాయిగుడికి 71 కి.మీ. దూరం. ప్రతి ఆది, బుధవారాల్లో ఢాకా నుంచి సోమ, గురువారాల్లో న్యూ జల్పాయిగుడి నుంచి నడుస్తుంది. కరోనా తగ్గిన తరువాత సాధారణ ప్రయాణాలు ప్రారంభమవుతాయి. ఇది రెండు దేశాల మధ్య నడిచే మూడో రైలు. ఇప్పటికే మైత్రీ ఎక్స్‌ప్రెస్ (ఢాకా-కోల్‌కతా), బంధన్ ఎక్స్‌ప్రెస్ (ఖుల్నా-కోల్‌కతా) నడుస్తున్నాయి.

### బంగ్లాదేశ్ ప్రధాని హసీనాతో ద్వైపాక్షిక చర్చలు

పర్యటన సందర్భంగా బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనాతో ప్రధాని నరేంద్ర మోడీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. తీస్తా నదీ జలాల పంపకంపై బంగ్లాదేశ్‌తో కుదుర్చుకున్న ఒప్పందం అమలుకు కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఫెని నదీ జలాల పంపిణీ ముసాయిదాను రూపొందించాలని షేక్ హసీనాను ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. దక్షిణాసియాలో రాజకీయ స్థిరత్వానికి, ఆర్థిక ప్రగతికి చొరవ తీసుకోవాలని భారత ప్రభుత్వానికి బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్‌కు కరోనా టీకాలు సరఫరా చేయడంపై ఆమె మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. రహదారులు, ఇంధనం, వాణిజ్యం, ఆరోగ్యం,



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



ఇతర రంగాల్లో చేపట్టిన పనుల పురోగతిపై ఇరు దేశాల ప్రధాన మంత్రులు సమీక్షించారు. భారత్ బహూకరించిన 109 అంబులెన్స్‌ల అందజేతకు గుర్తుగా హసీనాకు ప్రధాని నరేంద్ర మోడీ తాళాలను అందజేశారు. 10.2 లక్షల డోసుల కరోనా టీకాలు బహూకరించినందుకు గుర్తుగా చిన్న టీకాల బాక్సును అందజేశారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా విడుదల చేసిన బంగారు, వెండి నాణేలను ప్రధాని నరేంద్ర మోడీకి షేక్ హసీనా బహూకరించారు.

### ఐదు ఒప్పందాలపై భారత్ - బంగ్లాదేశ్ సంతకాలు

ఇరు దేశాల ప్రధానమంత్రులు ద్వైపాక్షిక చర్చలు సందర్భంగా రెండు దేశాలు అయిదు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రహదారులు, ప్రకృతి విపత్తులు, వాణిజ్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, క్రీడలు, ఎన్‌సీసీ కెడెట్లు, ఇతర రంగాల్లో సహకారం కోసం ఈ ఒప్పందాలు కుదిరాయి. ఇరు దేశాల ప్రధానుల సమక్షంలో ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాలు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంచుకునేందుకు ఉపయోగపడతాయని ఇరు దేశాల ప్రధానులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బంగ్లాదేశ్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్‌తో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

### పర్యటన ఇతర ముఖ్యాంశాలు.

- కరోనా వ్యాప్తి తర్వాత ప్రధాని తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. వీవీఐపీల కోసం నూతనంగా కొనుగోలు చేసిన బీ777 విమానం (ఎయిర్ ఇండియా వన్/ ఏఐ1)లో తొలిసారిగా ప్రయాణించారు.
- బంగ్లాదేశ్ పర్యటనకు ముందు ఆ దేశ పత్రిక 'ది డెయిలీ స్టార్'లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా వ్యాసం రాశారు. 'ఇమేజింగ్ ఏ డిఫరెంట్ సౌత్ ఆసియా విత్ బంగబంధు' పేరుతో రాసిన ఈ కథనంలో దేశం కోసం బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ చేసిన కృషిని కొనియాడారు.
- బంగ్లాదేశ్ జాతిపిత ముజిబుర్ రహ్మాన్‌కు భారత ప్రభుత్వం ప్రకటించిన గాంధీ శాంతి పురస్కారాన్ని ఢాకాలోని నేషనల్ పరేడ్ స్క్వేర్‌లో జరిగిన బంగ్లాదేశ్ విమోచన ఉద్యమం స్వర్ణోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ బహూకరించారు. దీన్ని ముజిబుర్ కుమార్తెలయిన ప్రధాని షేక్ హసీనా, ఆమె సోదరి షేక్ రెహానాలకు అందజేశారు.
- బంగ్లాదేశ్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముజిబుర్ రెహ్మాన్‌కు నివాళిగా ఖాదీ బట్టతో తయారైన నల్లరంగు ముజీబ్ జాకెట్(షర్టుపైన వేసుకొనే చేతులు లేని అరకోటు)ను ప్రధాని నరేంద్ర మోడీ ధరించారు.
- పర్యటన సందర్భంగా ఉభయ దేశాల ప్రధానులు నరేంద్ర మోడీ , హసీనా సంయుక్తంగా ఢాకాలో బంగబంధు- బాపు మ్యూజియంను ప్రారంభించారు. ఇరు దేశాల జాతిపితల జీవిత చరిత్రలను ఇందులో ప్రదర్శిస్తారు.
- తుంగిపరాలోని బంగబందు షేక్ ముజిబుర్ రెహ్మాన్ సమాధి (ముజిబుర్ మాసోలియం) వద్ద ప్రధాని నరేంద్ర మోడీ పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ముజిబుర్ మాసోలియంను సందర్శించిన ఏకైక విదేశీ ప్రభుత్వ నేతగా నరేంద్ర మోడీ నిలిచారు.

### పురాతన, ప్రసిద్ధ దేవాలయాల సందర్శన



పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పురాతన, ప్రసిద్ధ దేవాలయాలను సందర్శించారు. భక్తుల కోసం అక్కడ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. 51 శక్తి పీఠాల్లో ఒకటయిన సత్‌ఖిరా జిల్లాలోని ఈశ్వరీపూర్‌లో గల ప్రసిద్ధ జెషోరేశ్వరి కాళీ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాళీ ఆలయంలో పూజలు చేశారు. అమ్మవారికి బంగారం పూత పూసిన వెండి కిరీటాన్ని సమర్పించారు. భారతదేశం తరపున ఇక్కడ తుపాను షెల్టరుతో పాటు కమ్యూనిటీ హాలును నిర్మించి ఇస్తామని ప్రకటించారు. పూజలు చేసుకోవడానికి, అత్యవసర సమయాల్లో ఆశ్రయం పొందడానికి వీలుగా దీన్ని నిర్మిస్తామని తెలిపారు. దుర్గామాతకు చెందిన 51 శక్తి పీఠాల్లో జెశోరేశ్వరి ఆలయం కూడా ఒకటి. జెశోర దేవి పేరు మీద ఆ ఆలయం వెలసినది. బంగ్లాదేశ్‌లో ఉన్న ప్రసిద్ధ ఆలయాల్లో ఇది ఒకటి. ప్రతి ఏడాది వేల సంఖ్యలో భారత్‌లోని హిందువులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. కాళీ పూజ జరిగే రోజున ఇక్కడకు భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. 16వ శతాబ్దంలో హిందూ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది.

గోపాల్‌గంజ్ జిల్లాలోని ఓరకండిలో మథువా వర్గానికి చెందిన హరిచంద్- గురుచంద్ దేవాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ పూజలు చేశారు. ఆ వర్గానికి చెందిన ఆధ్యాత్మిక గురువు హరిచంద్ ఠాకూర్ జన్మస్థలం కావడంతో దీనికి ప్రాధాన్యం ఉంది. పశ్చిమ బెంగాల్‌లోనూ మథువాలు అధిక సంఖ్యలో ఉన్నారు. వారికి కూడా ఇదే ఆరాధ్య స్థలం. భారత్ తరపున ఇక్కడి బాలికల మిడిల్ స్కూల్ స్థాయిని పెంచుతామని, ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2015లో కూడా బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లినప్పుడు నరేంద్ర మోడీ ఢాకాలోని ఢాకేశ్వరి అమ్మవారి దేవాలయంలో పూజలు చేశారు. తుంగిపారాలోని బంగబంధు మ్యూజియంను నరేంద్రమోడీ సందర్శించారు. ఆయనకు బంగబంధు కుమార్తెలయిన ప్రధాని షేక్ హసీనా, ఆమె సోదరి షేక్ రెహానా స్వాగతం పలికారు.

### అషుగంజ్‌లో భారత సైనికుల స్మారక స్థూపానికి శంకుస్థాపన



బంగ్లాదేశ్ విమోచనలో అమరులైన భారత సైనికుల కోసం అషుగంజ్‌లో నిర్మించనున్న స్థూపానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. రూప్పూర్ అణు విద్యుత్తు కేంద్రంలో కొన్ని అభివృద్ధి పనులు, కురిబారిలో రవీంద్ర భవన్‌కు కూడా శంకుస్థాపన చేశారు.

### నరేంద్ర మోడీ పర్యటనను నిరసిస్తూ ఆందోళనలు

బంగ్లాదేశ్‌లో నరేంద్ర మోడీ పర్యటనను నిరసిస్తూ ఇస్లామిక్ సంస్థలు దేశవ్యాప్తంగా పలు ఆందోళనలు చేపట్టాయి. పోలీసులతో ఘర్షణకు దిగాయి. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో 16మంది మృతి చెందారు. మదర్సాలు నిర్వహించే హిఫాజత్ ఎ ఇస్లాం అనే ఇస్లామిక్ గ్రూపునకు చెందిన ఆందోళనకారులు బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో విధ్వంసానికి పాల్పడ్డారు.



ఆల్ ఇన్ వన్ గ్రూప్
Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# కొత్త వాహన స్క్రాపింగ్ విధానం ప్రకటించిన కేంద్రప్రభుత్వం



కాలుష్యపరంగా, ఆర్థికంగా భారంగా మారిన పాతవాహనాలను తుక్కు కిందికి మార్చే స్క్రాపింగ్ విధానాన్ని కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మార్చి 18న పార్లమెంటు ఉభయసభల్లో ప్రకటించారు. 15 ఏళ్లపైబడిన వాణిజ్య వాహనాలు, 20 ఏళ్లపైబడిన ప్రైవేటు వాహనాలు అన్‌ఫిట్‌గా తేలి, వాటి రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించక పోతే అలాంటివాటన్నింటినీ తుక్కుగా మార్చాలని కేంద్రమంత్రి ప్రకటించారు. ఇలాంటి నిబంధనలతో సంబంధం లేకుండా 15 ఏళ్ల పైబడిన అన్ని ప్రభుత్వ వాహనాలనూ సేవలనుంచి ఉపసంహరించి తుక్కు (స్క్రాపింగ్)గా మార్చి కొత్త వాహనాలకు వెళ్తే వాటి కొనుగోళ్లపై రాయితీలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

- **తుక్కుగా మార్చడానికి కొలమానం :** ఫిట్‌నెస్ టెస్ట్‌లో విఫలమై, రెన్యూవల్‌కు వీలుకాని వాహనాలను ఎండ్ ఆఫ్ లైఫ్ వెహికిల్‌గా ప్రకటిస్తారు. అలాంటి వాటిని తప్పనిసరిగా సేవలనుంచి ఉపసంహరించి తుక్కుగా మార్చాల్సి ఉంటుంది.
- **వాణిజ్యవాహనాలు :** వీటి ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను పునరుద్ధరించకపోతే 15ఏళ్ల తర్వాత తప్పనిసరిగా సేవలనుంచి ఉపసంహరించాలి. ఇలాంటి వాహన వినియోగాన్ని నిరుత్సాహపరచడానికి 15 ఏళ్ల తర్వాత వీటి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఫీజును పెంచనున్నారు.
- **ప్రైవేటు వాహనాలు :** ఫిట్‌నెస్‌లో ఫెయిలై, రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు వీలుకాని 20 ఏళ్ల పైబడిన ప్రైవేటు వాహనాలను తుక్కుగా మార్చాల్సి ఉంటుంది. ఈ దిశలో ప్రోత్సహించడానికి వీలుగా వీటి రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ ఛార్జీలను పెంచనున్నారు.
- **ప్రభుత్వ వాహనాలు :** 15 ఏళ్ల తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ఆర్టీసీ, ప్రభుత్వరంగ సంస్థలన్నింటి వాహనాలను రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తారు. అవి ఉపయోగించడానికి వీల్లేదు. తప్పనిసరిగా వాటన్నింటినీ తుక్కుగా మార్చాల్సిందే.

స్క్రాపింగ్ విధానం అమల్లోకి తేదీలు :

- ఫిట్‌నెస్ టెస్ట్, స్క్రాపింగ్ సెంటర్ల ఏర్పాటుకు నిబంధనల అమలు : 2021 అక్టోబర్ 1 నుంచి
- 15 ఏళ్ల పైబడిన ప్రభుత్వ వాహనాల స్క్రాపింగ్ ప్రారంభం : 2022 ఏప్రిల్ 1 నుంచి
- ఫిట్‌నెస్ టెస్ట్ ఎప్పటినుంచి తప్పనిసరి : భారీ వాణిజ్యవాహనాలకు - 2023 ఏప్రిల్ 1 నుంచి, మిగతా వాహనాలకు - 2024 జూన్ 1 నుంచి దశలవారీగా

### స్క్రాపింగ్ పాలసీ లక్ష్యాలు

- దేశంలో ప్రస్తుతం 20 ఏళ్ల పైబడిన తేలికపాటి వాహనాలు 51 లక్షలు, 15 ఏళ్లకు మించినవి 34 లక్షలు ఉన్నాయి. ఎలాంటి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని 15 ఏళ్లకు మించిన భారీ వాణిజ్యవాహనాలు 17 లక్షలు ఉన్నాయి. కొత్తవాహనాలతో పోలిస్తే పాతవాహనాలు 10-12 రెట్లు అధికంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇప్పుడు ఈ విధానాన్ని అమల్లోకి తేవడం వల్ల కాలుష్య సమస్య తగ్గుతుంది.
- పాత, లోపభూయిష్టమైన వాహనాల సంఖ్యను తగ్గించడం.
- వాహన కాలుష్యాన్ని 25-30% తక్కువ చేయడం.
- ఈ తుక్కు విధానం వల్ల తయారీ, సేవారంగంలో వృద్ధి పెరుగుతుంది.
- ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్ పరిశ్రమకు చౌకధరల్లో ముడిసరుకును అందుబాటులోకి తేవడానికి వీలవుతుంది.

### లాభాలు

- రిజిస్టర్డ్ తుక్కు కేంద్రాల ద్వారా వాహనాలను తుక్కుగా మార్చిన వాహన యజమానులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తారు.
- స్క్రాపింగ్ సెంటర్ నిర్ధారించే పాత వాహనం తుక్కు విలువ మేర కొత్త వాహనం ఎక్స్‌షోరూం ధరలో మినహాయింపు (దాదాపు 4-6%) ఇస్తారు.
- వ్యక్తిగత వాహనాల రోడ్డుపన్నుల్లో 25%, వాణిజ్యవాహనాల రోడ్డు పన్నుల్లో 15% మేర రాయితీ కల్పిస్తారు.
- కొత్త వాహన రిజిస్ట్రేషన్ ఫీజును రద్దుచేస్తారు.

పాతకారు తుక్కు కింద మార్చి కొత్తది కొంటే కలిగే ప్రయోజనాలు :

- తుక్కు విలువ - కారు విలువలో 4% (గరిష్ఠంగా రూ.32,000)
- తయారీదారు డిస్కౌంట్ 5% (గరిష్ఠంగా రూ.40,000)
- రహదారిపన్నులో మూడేళ్లపాటు 25% రాయితీ (గరిష్ఠంగా రూ.3,000)
- పాత దాంతో పోలిస్తే నిర్వహణ ఖర్చు దాదాపు సగం తగ్గుదల
- కొత్త వాహనం ఇంధన సామర్థ్యం ఎక్కువ కాబట్టి పెట్రోల్, డీజిల్‌పై చేసే ఖర్చు తగ్గుదల

### నాణ్యతా ప్రమాణాలు

- బెల్జియం మోడల్ ప్రకారం 90% ముడిసరుకును రికవరీ చేయాలి. ముడిసరుకు రికవరీ శాతం ఆధారంగా స్క్రాపింగ్ సక్సెస్‌రేట్‌ను నిర్ణయిస్తారు. దాంతోపాటు ఇందులోంచి తీసిన వస్తువులను ఎలక్ట్రానిక్, ఆటోమోటివ్ పరిశ్రమకు ఉపయోగపడేలా తక్కువ ఖర్చుతో రీసైక్లింగ్ చేయాలి. రిజిస్టర్డ్ స్క్రాపింగ్ సెంటర్లలో పార్కింగ్‌కు తగినంత స్థలం ఉండాలి. గాలి, నీరు, శబ్దకాలుష్యాన్ని నియంత్రించే వ్యవస్థలు ఏర్పాటుచేసుకోవాలి. ప్రమాదకరవ్యర్థాలను పూర్తిగా నిర్మూలించాలి.
- రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం, ఆటోమొబైల్ కంపెనీలు సంయుక్తంగా పీపీపీ విధానంలో స్క్రాపింగ్‌సెంటర్లు ఏర్పాటుచేసుకోవచ్చు.
- ఇందుకోసం దేశంలో జిల్లాకొకటి చొప్పున 718 జిల్లాల్లో ఫిట్‌నెస్ సెంటర్లు ఏర్పాటుచేస్తారు. అందులో వాహనాలను పరీక్షించి ఏవి స్క్రాప్ చేయాలన్నది నిర్ణయిస్తారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# అంతర్జాతీయం

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## వేగవంతమైన ఇరాన్ అణు కార్యక్రమంతో ఉద్రిక్తతలు



అణ్వాయుధాలను సమకూర్చుకోవడంలో భాగంగా ఇరాన్ చేపడుతున్న యురేనియం శుద్ధి కార్యక్రమం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. ఈ అంశంలో జరుగుతున్న వరుస ఘటనలు ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. తొలుత యురేనియం శుద్ధి కార్యక్రమంలో భాగంగా నతాంజ్‌లోని తమ అణు కర్మాగారంలో అత్యాధునిక న్యూక్లియర్ సెంట్రిఫ్యూజ్ ఐఆర్-9 పరీక్షలు ఏప్రిల్ 10న ప్రారంభించినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే సెంట్రిఫ్యూజ్‌లను ప్రారంభించిన గంటల వ్యవధిలోనే నతాంజ్‌లోని తమ అణు కర్మాగారంపై సైబర్ దాడి జరిగి అక్కడ విద్యుత్ పంపిణీ వ్యవస్థ కుప్పకూలింది. విద్యుత్ సమస్య వల్ల నేలపై ఉన్న వర్క్‌షాప్‌లు, నేలమాళిగలోని అణుశుద్ధి యూనిట్లు సహా కర్మాగారం అంతటా విద్యుత్ నిలిచిపోయింది. ఈ ఘటన వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. నతాంజ్‌లోని తమ అణు కర్మాగారంపై సైబర్ దాడి ఇజ్రాయెల్ విద్రోహ చర్యేనని ఇరాన్ ఆరోపించింది. తాజా ఘటన వెనుక తమ దేశ ప్రమేయం ఉండొచ్చని ఇజ్రాయెల్ అధికారిక మీడియా 'కాన్' సహా పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. సైబర్ దాడి ఘటన అనంతరం యురేనియం శుద్ధి సామర్థ్యాన్ని 60 శాతానికి పెంచనున్నట్లు ఇరాన్ ఏప్రిల్ 10న ప్రకటించింది. నతాంజ్‌లోని సరికొత్త 164 ఐఆర్-6 సెంట్రిఫ్యూజ్‌లను ప్రారంభించినట్లు తెలిపింది. వాటి కన్నా మెరుగైన ఐఆర్-9 సెంట్రిఫ్యూజ్‌పై పరీక్షలనూ ఆరంభించినట్లు, తొలి తరం 'ఐఆర్-1' కన్నా 50 రెట్లు వేగంగా యురేనియాన్ని శుద్ధి చేస్తుందని పేర్కొంది. అయితే అణుబాంబులో యురేనియం ఉపయోగించడానికి 90 శాతం శుద్ధత అవసరం. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పరిమితం చేసేందుకు అమెరికా 2015లో ఇరాన్‌తోనూ అణు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమంపై స్వీయ ఆంక్షలు విధించుకోవాలి. అలాగే, అమెరికా, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఇరాన్‌కు ఆంక్షల సడలింపుతో పాటు ఆర్థిక సాయం అందించాలి. తర్వాత అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం నుంచి తమ దేశం వైదొలగుతున్నట్లు 2018లో ఏకపక్షంగా ప్రకటించి ఇరాన్‌పై పలు రకాల ఆంక్షలు విధించారు. ఒప్పందం నుంచి అమెరికా వైదొలగిన తర్వాత ఇరాన్ తన అణు సంపత్తిని పెంచుకునేందుకు చర్యలు చేపడుతోంది. అణ్వాయుధాలకు అవసరమైన శుద్ధ యురేనియం నిల్వలను భారీగా పెంచుతోంది.

### శ్రీలంకలో మానవహక్కుల ఉల్లంఘనపై యూఎన్‌హెచ్‌ఆర్‌సీ తీర్మానం ఆమోదం

UNHRC

శ్రీలంకలో ఎల్‌టీటీఈతో అంతర్యుద్ధం సందర్భంగా మానవహక్కుల ఉల్లంఘన, కట్టుబాట్లపై జవాబుదారీతనం లోపించడం లాంటి అంశాలపై అంతర్జాతీయ సమాజం విచారణ జరిపే తీర్మానాన్ని మార్చి 23న ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఆమోదించింది. ఈ తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా భారత్ దూరం పాటించింది. 'శ్రీలంకలో సయోధ్య, జవాబుదారీతనం, మానవహక్కుల పరిరక్షణ' పేరిట ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కౌన్సిల్‌లోని 47 మందికిగాను 22 మంది అనుకూలంగా ఓటు వేశారు. 11 మంది తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. భారత్, నేపాల్‌తో పాటు మొత్తం 14 దేశాలు ఓటింగుకు దూరం పాటించాయి. శ్రీలంకలోని తమిళులతో సయోధ్యగా ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని భారత్ కోరింది. మానవహక్కులు, పౌరుల స్వేచ్ఛను పరిరక్షించేందుకు అంతర్జాతీయ సమాజంతో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సూచించింది. శ్రీలంకలో మానవహక్కుల ఉల్లంఘనపై నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని అవసరమైతే అంతర్జాతీయ మానవహక్కుల చట్టం ప్రకారం తీవ్రమైన ఉల్లంఘనలకు సంబంధించిన అన్ని నేరాలపై విచారణ జరిపించాలని తీర్మానం పేర్కొంది. జెనీవాలో నిర్వహించిన 46వ యూఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశంలో బ్రిటన్, కెనడా, జర్మనీ, మలావి, మాంటెనెగ్రో, నార్త్ మాసిదోనియా దేశాల కోర్ గ్రూప్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

### 2036 వరకు రష్యా అధ్యక్షుడిగా పుతిన్



మరో రెండుసార్లు అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తనకు వీలు కల్పించే ఒక చట్టంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం లాంఛనంగా సంతకం చేశారు. దీనివల్ల ఆయన 2036 వరకూ ఆ పదవిలో కొనసాగేందుకు వీలు కలుగుతుంది. రాజ్యాంగ సంస్కరణల్లో భాగంగా పుతిన్ తెచ్చిన ఈ ప్రతిపాదనకు మద్దతుగా గత ఏడాది (2020) జులైలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు వేశారు. ఈ బిల్లుకు మార్చి నెలలో చట్టసభ సభ్యులు మద్దతు పలికారు. 68 ఏళ్ల పుతిన్ రెండు దశాబ్దాలకు పైగా రష్యాలో అధికారంలో ఉన్నారు. సోవియట్ పాలకుడు జోసెఫ్ స్టాలిన్ కన్నా ఎక్కువ కాలం పాటు పదవిలో కొనసాగారు. ఆయన ప్రస్తుత ఆరేళ్ల పదవీకాలం 2024లో ముగుస్తుంది.

### ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా కరోనా యాంటీబాడీలతో శిశువు జననం

ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా కరోనా యాంటీబాడీలు కలిగిన శిశువుకు ఒక మహిళ జన్మనిచ్చారు. గర్భిణిగా ఉన్నప్పుడు కొవిడ్-19 టీకాకు సంబంధించిన మొదటి డోసును ఆమె పొందడం వల్ల ఇది సాధ్యమైంది. 36 వారాల గర్భిణిగా ఉన్నప్పుడు ఆమె మోడెర్నా సంస్థకు చెందిన ఎంఆర్ఎన్ఏ టీకాను పొందారు. మూడు వారాల తర్వాత ఆరోగ్యవంతురాలైన ఆడ శిశువుకు జన్మనిచ్చారు. ఆ చిన్నారి బొడ్డు తాడు నుంచి సేకరించిన రక్త నమూనాల్లో కరోనాపై పోరాడే సామర్థ్యం కలిగిన యాంటీబాడీలు ఉన్నాయి.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## టాంజానియా తొలి మహిళ అధ్యక్షురాలిగా సమియా సులుహు హాసన్




టాంజానియా దేశ చరిత్రలో మొదటిసారిగా ఒక మహిళ అధ్యక్ష పదవిని చేపట్టారు. ఆ దేశ అతిపెద్ద నగరం దార్ ఎస్ సలాంలో మార్చి 19న పదవీ బాధ్యతలు స్వీకరించడం ద్వారా సమియా సులుహు హాసన్ ఈ ఘనత సాధించారు. చీఫ్ జస్టిస్ ఇబ్రహీం జుమావోవింగ్ సమక్షంలో దేశ రాజ్యాంగంపై సులుహు హాసన్ ప్రమాణం చేశారు. అనంతరం మిలటరీ కవాతును పరిశీలించారు. టాంజానియా మాజీ అధ్యక్షులు అలీ హసన్ మ్వినీ, జకాయ కిక్వేటే, అబీద్ కరుమె కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. అధ్యక్షుడు జాన్ మగుఫులి ఆకస్మిక మరణంతో ఆమె ఈ బాధ్యతలు చేపట్టారు.

## పాకిస్థాన్‌కు రష్యా ప్రత్యేక సైనిక సామాగ్రి



ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ మరింత సమర్థంగా ఎదుర్కొనడానికి, ఆ దేశానికి ప్రత్యేక సైనిక సామాగ్రిని అందివ్వనున్నట్లు ఏప్రిల్ 8న రష్యా వెల్లడించింది. దీనిపై రెండు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లవ్‌రోవ్ దీనిపై ప్రకటన చేశారు. అయితే ఏ పరికరాలు సరఫరా చేస్తామన్న విషయాన్ని ఆయన వెల్లడించలేదు. లవ్‌రోవ్ తన రెండు రోజుల పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషి, సైన్యాధిపతి జనరల్ బజ్వాలతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో రష్యా, పాకిస్థాన్ మధ్య గ్యాస్ పైప్‌లైన్‌పైనా చర్చలు జరిగాయి. ఆఫ్ఘనిస్థాన్ శాంతి ప్రక్రియ జరుగుతున్న తీరును కూడా ఇరు దేశాలు సమీక్షించాయి. ఉగ్రవాదంపై పోరాటం చేసేందుకు కూడా రెండు దేశాలు అంగీకరించాయి. రెండు దేశాలు సైనిక విన్యాసాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు అంగీకరించినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లవ్‌రోవ్ తెలిపారు. 2016 నుంచి రెండు దేశాలు డ్రుజ్బా పేరుతో సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. గత 9 ఏళ్లలో ఓ రష్యా విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కొన్నేళ్ల క్రితం ఎంఐ-35ఎంకు చెందిన యుద్ధ, కార్గో విమానాలను పాకిస్థాన్‌కు రష్యా సరఫరా చేసింది.

## జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్‌లో ఆస్ట్రాజెనెకా టీకాపై నిషేధం



కోవిడ్-19 మహమ్మారి నియంత్రణకు అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా అభివృద్ధి చేసిన వ్యాక్సిన్‌పై జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, దేశాలు నిషేధం విధించాయి. ఆస్ట్రాజెనెకా కరోనా టీకా తీసుకున్న కొందరిలో ప్రమాదకరమైన రీతిలో రక్తం గడ్డకడుతున్నట్లు కొన్ని అధ్యయన ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయా దేశాలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యగా తాత్కాలికంగానే తాము ఈ వ్యాక్సిన్‌పై నిషేధం విధించినట్లు ఇటలీ ఔషధ నియంత్రణ సంస్థ మార్చి 15వ తేదీన ప్రకటించింది. ఇటలీలో మార్చి 13న ఆస్ట్రాజెనెకా టీకా తీసుకున్న 57 ఏళ్ల వ్యక్తి 14వ తేదీ మృతి చెందాడు. ఈ ఘటనతో అప్రమత్తమైన ఇటలీ ప్రభుత్వం ఈ టీకాను పక్కనపెట్టింది. ఫ్రాన్స్, జర్మనీ కూడా అదే దారిలో నడుస్తున్నట్లు స్పష్టం చేశాయి. ఈ వ్యాక్సిన్‌పై మార్చి 16వ తేదీ యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ తన ప్రతిపాదనలను సమర్పించనుందని, అప్పటిదాకా తమ దేశంలో దీన్ని నిషేధిస్తున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. అయితే, తమ టీకా పూర్తి సురక్షితమని ఆస్ట్రాజెనెకా సంస్థ స్పష్టం చేసింది.

## ఐసిస్, అల్‌ఖైదాపై శ్రీలంక నిషేధం



ఐసిస్, అల్‌ఖైదా సహా కరడుగట్టిన 11 ఇస్లామిస్ట్ సంస్థలను ఉగ్రవాద నిరోధక నిబంధనల చట్టం కింద శ్రీలంక నిషేధించింది. విధ్వంసకర కార్యకలాపాలతో ఈ సంస్థలకు సంబంధం ఉందని తెలిపింది. వీటితో కలిసి కుట్రకు పాల్పడేవారికి 10 నుంచి 20 ఏళ్ల వరకు కారాగార శిక్ష పడుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు దేశాధ్యక్షుడు గోటబాయ రాజపక్స ప్రత్యేక గెజిట్ ప్రకటన వెలువరించారు. ఐసిస్‌తో సంబంధాలున్న ఇస్లామిస్ట్ ఉగ్రవాద సంస్థ 'నేషనల్ థవీద్ జమాత్'కు చెందిన ఉగ్రవాదులు.. గత ఏడాది(2020) ఈస్టర్ వేడుకల వేళ శ్రీలంకలో రద్దీగా ఉండే చర్చిలు, హోటళ్లు లక్ష్యంగా 9 వరుస బాంబు పేలుళ్లకు, ఆత్మాహుతి దాడులకు పాల్పడ్డారు. వాటిలో దాదాపు 270 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ



ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా దళాలను ఉపసంహరించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 2021 ఏప్రిల్ 14న తెలిపారు. 2021 సెప్టెంబర్ 11 నాటికి ఆ దేశం నుంచి తమ బలగాలను పూర్తిగా వెనక్కి తీసుకుంటామని ప్రకటించారు. బైడెన్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే నాటికి సుమారు 3 వేల అమెరికా బలగాలు అఫ్గానిస్తాన్‌లో ఉన్నాయి. 2021 మే 1 నుంచి బలగాల ఉపసంహరణ ప్రారంభమవుతుందని బైడెన్ ప్రకటించారు. 2001 సెప్టెంబర్ 11న అమెరికాపై జరిగిన దాడికి ఇరవై ఏళ్లయ్యే నాటి (2021 సెప్టెంబర్ 11 )కి అమెరికా, నాటో దళాలు, ఇతర భాగస్వామ్యులు అఫ్గానిస్తాన్ నుంచి వైదొలగుతాయి అని బైడెన్ స్పష్టం చేశారు.


- 2001లో అల్ ఖైదా 9/11 దాడుల తరువాత అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌లో బలగాలను మోహరించింది. ఈ యుద్ధంలో దాదాపు 2400 మంది సైనికుల ప్రాణాలను అమెరికా కోల్పోయింది. అలాగే, ఈ యుద్ధంలో అమెరికా 2 ట్రిలియన్ డాలర్లు అంటే రూ. 150 లక్షల కోట్లు ఖర్చు చేసింది. 2011 మే లో ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా చంపింది. అయితే, తాలిబాన్లను మాత్రం నిర్మూలించలేకపోయింది. అలాగే ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతిని నెలకొల్పలేకపోయారు. 2021 సెప్టెంబర్ 11 నాటికి అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రదాడి జరిగి 20 ఏళ్ల పూర్తవుతుండటం గమనార్హం.



Google: www.ourstudycircle.in/upscpdf/


https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## పసిఫిక్ సముద్రంలోకి 'ఫుకుషిమా' అణు రియాక్టర్ విషపూరిత అణు జలాలు




2011లో సంభవించిన సునామీ, భూకంపం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఫుకుషిమా అణు విద్యుత్ కేంద్రంలోని విషపూరిత అణు జలాలను పసిఫిక్ సముద్రంలోకి వదిలేయాలని జపాన్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని యొషిహిదే సుగా నేతృత్వంలో ఏప్రిల్ 13న సమావేశమైన క్యాబినెట్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. ఈ ప్రక్రియకు కనీసం 30 సంవత్సరాలు పడుతుందని ప్లాంటు నిర్వహణ సంస్థ టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) అంచనా వేసింది. అయితే, ఫుకుషిమా నీటిని సముద్రంలోకి విడుదల చేయాలన్న నిర్ణయాన్ని స్థానిక జాలర్లతో పాటు పర్యావరణవేత్తలు, చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీర్ఘకాలంలో అనేక సమస్యలు వస్తాయని, తమ సముద్ర ఉత్పత్తులకు గిరాకీ తగ్గిపోతుందని జాలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2011లో సంభవించిన భారీ భూకంపం వల్ల ఫుకుషిమా దైచీ అణువిద్యుత్ కేంద్రంలోని కూలింగ్ వ్యవస్థ దెబ్బతిన్నది. చల్లబర్చే కూలెంట్ నీరు లీకై బయటికి రావటంతో ఆ ప్రాంతమంతా రేడియో ధార్మికత వ్యాపించింది. సునామీకి ఎగిసిపడిన సముద్రపు నీరు కూడా భారీమొత్తంలో ప్లాంటులోకి చేరి, అక్కడే ఉండిపోయింది. ఈ నీటిలో పెద్దమొత్తంలో చేరిన రేడియోధార్మిక పదార్థాలను టెప్కో అప్పటి నుంచి వేరుచేస్తూ వస్తున్నది. ఇలా వేరుచేయగా మిగిలిన నీటిని శుద్ధిచేసిన జలంగా పిలుస్తారు. దాదాపు 1000 భారీ ట్యాంకుల్లో 13.7 లక్షల టన్నుల శుద్ధిచేసిన జలాలను ఇప్పటివరకూ నిల్వచేశారు. 2022 చివరి నాటికి నిల్వ సామర్థ్యం పూర్తిగా అయిపోతున్నది. దీంతో ఈ జలాలను సముద్రంలోకి విడుదలచేయక తప్పదని జపాన్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్లాంటులోని జలాలను అంతర్జాతీయ అణుశక్తి సంఘం నిర్దేశించిన స్థాయికి జపాన్ శుద్ధిచేసినట్లు చెబుతున్నది. అయితే, నీటిలో అణుధార్మికత కలిగిన ట్రిటియం అనే ఐసోటోపులు మాత్రం శుద్ధిచేయటం సాధ్యం కాదని తెల్పింది. ఇప్పుడు విడుదల చేసే జలాల ద్వారా తక్కువ మోతాదులో ట్రిటియం సముద్రంలో కలవనున్నది. ఇది మనిషి శరీరంలోకి చేరితే 20 ఏండ్ల వరకు ప్రభావం చూపొచ్చు. దీంతో శుద్ధిచేసిన జలాన్ని సముద్రంలో విడుదల చేయకూడదని అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. శుద్ధిచేసిన జలంలో మిగిలిపోయిన ట్రిటియం, కార్బన్-14 వంటి అణుధార్మిక పదార్థం ఆహార గొలుసును సులభంగా కలుషితం చేస్తుందని ప్రముఖ పర్యావరణ ఉద్యమ సంస్థ గ్రీన్‌పీస్ తెలిపింది. అణు రియాక్టర్‌ను చల్లబరిచేందుకు వినియోగించిన సుమారు 1.25 మిలియన్ టన్నుల నీరు అణు పదార్థాలతో కలుషితమై ప్రమాదకరంగా మారింది. 2011 నుంచి 1,020 ట్యాంకుల్లో నిల్వ ఉండటంతో లీకేజీ అవుతోంది. వచ్చే ఏడాది చివరికల్లా రియాక్టర్‌లోని ట్యాంకులన్నీ నిండిపోతాయని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ తెలిపింది.

## లైంగిక హింసకు పాల్పడుతున్న సైనిక, అతివాద గ్రూపులు



కరోనా మహమ్మారి కారణంగా గత ఏడాది (2020) పలు దేశాల్లో లైంగిక హింస పెచ్చరిల్లిందని సైనికులు, అతివాదులు యుద్ధ తంత్రంలో భాగంగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని చాలా దేశాల్లో రాజకీయ అణచివేత చోటుచేసుకుందని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఏప్రిల్ 13న ఆయన ఓ నివేదికను విడుదల చేశారు. మొత్తం 18 దేశాల నుంచి ధ్రువీకరించిన సమాచారాన్ని ఐరాస సేకరించి, ఈ నివేదికలో విశ్లేషించింది. ఐరాస భద్రతా మండలి ఎజెండాకు విరుద్ధంగా మొత్తం 52 గ్రూపులు లైంగిక హింసకు, వేధింపులకు పాల్పడుతున్నట్టు పేర్కొంది. వీటిలో 70% పార్టీలు నిరంతరం నేరాలు చేస్తున్నట్టు వెల్లడించింది. వీటన్నింటిపైనా నిషేధం విధించినట్టు గుటెరస్ తెలిపారు. ఈ పార్టీల్లో చాలామటుకు ఉగ్రవాద సంస్థలు, ఇస్లామిక్ అతివాద గ్రూపులు, సైనిక, పోలీసు బలగాలతో అనుసంధానమైనవే. హింసను విడనాడేందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకునేంత వరకూ మయన్మార్ మిలిటరీ, బోర్డర్ గార్డులను ఐరాస శాంతి ప్రక్రియలో భాగం కానివ్వం అని ఆయన పేర్కొన్నారు. కాంగో, దక్షిణ సూడాన్ ప్రభుత్వాలు, పోలీసు బలగాలను ఐరాస నిషేధిత జాబితాలో చేర్చింది. సిరియా ఇంటెలిజెన్స్ సర్వీస్, సోమాలియా సైన్యం, పోలీసు విభాగాలపైనా నిషేధం విధించింది. ఈ పార్టీలు/గ్రూపులకు నిధులను నిలిపివేయాలని, వాటిపై ఆంక్షలను విధించాలని లైంగిక హింసకు తక్షణం ముగింపు పలకాలని ఐరాస సభ్య దేశాలకు గుటెరస్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలు లైంగిక హింసకు గురైనవారిని గుర్తించి, వారికి సహాయం అందించాలని కోరారు.

## నైగర్‌లో సైనిక తిరుగుబాటుకు కుట్ర




ఆఫ్రికా ఖండంలోని నైగర్ దేశంలో మార్చి 31న సైనిక తిరుగుబాటుకు కుట్ర జరిగింది. అయితే దానిని ప్రభుత్వ అనుకూల దళాలు సమర్థంగా అణచివేశాయి. నూతన అధ్యక్షునిగా మహమ్మద్ బజౌమ్ ఏప్రిల్ 2న ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా, సైనిక కుట్ర జరిగింది. బజౌమ్ ఎన్నికల్లో పోటీకి నిలబడిన దగ్గర నుంచి ఏదో ఒక విధ్వంసం జరుగుతూనే ఉంది. ఇటీవల ఆయన విజయం సాధించినట్టు రాజ్యాంగ న్యాయస్థానం ధ్రువీకరణ పత్రం ఇవ్వగా అదే రోజున ఇస్లామిక్ ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించారు. మోటారు సైకిళ్లపై వచ్చిన ఉగ్రవాదులు మాలి దేశ సరిహద్దుల్లోని గ్రామాలపై పడి 137 మందిని హతమార్చారు. ఫిబ్రవరి 21న రెండో విడత అధ్యక్ష ఎన్నికల జరుగుతాయంటూ జనవరిలో ప్రకటన వెలువడిన రోజున కూడా గ్రామాల పడి దాదాపు వంద మంది ప్రాణాలు తీసుకున్నారు. ఈ దేశం 1960లో ఫ్రాన్ నుంచి స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి సైనిక తిరుగుబాట్లు జరుగుతూనే ఉన్నా

## ఉత్తర కొరియా కట్టడికి మూడు దేశాల కీలక నిర్ణయం

అణ్వాయుధాల విషయంలో ఉత్తర కొరియాను కట్టడి చేసేందుకు మరిం సహకరించుకోవాలని అమెరికా, జపాన్, దక్షిణ కొరియాలు నిర్ణయించా ఏప్రిల్ 2న వాషింగ్టన్‌లో జరిగిన మూడు దేశాల జాతీయ భద్రతా సలహా సమావేశంలో ఈ మేరకు అంగీకారం కుదిరింది. ఉత్తర కొరియా పరీక్షలు, బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాల గురించి మూడు దేశాల జా భద్రతా సలహాదారులు తమ అభిప్రాయాల్ని పంచుకున్నారు. ప



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

సహకారంతో వీటిని కట్టడి చేయాలని నిర్ణయించినట్లు శ్వేతసౌధం ఏప్రిల్ 3న వెల్లడించింది. అయితే ఉత్తర కొరియాను ఎలా కట్టడి చేస్తారు? ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తారన్నది మాత్రం అమెరికా వెల్లడించలేదు. అమెరికా హెచ్చరికలను తోసిపుచ్చుతూ 2021 మార్చి నెలలో ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలు చేపట్టింది. రెండు కొత్తతరం గైడెడ్ మిసైల్స్ అనుకున్న లక్ష్యాలను ఛేదించినట్లు ఆ దేశ మీడియా వెల్లడించింది. ఈ క్రమంలో త్రైపాక్షిక సమావేశం జరగడం ప్రాధాన్యం సంతరించుకొంది.

### గబ్బిలాల నుంచి మరో జంతువు ద్వారా కరోనా

కరోనా వైరస్.. గబ్బిలాల నుంచి మరో జంతువు ద్వారా మానవుల్లోకి వ్యాపించి ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)–చైనా నిర్వహించిన సంయుక్త అధ్యయనం పేర్కొంది. ల్యాబ్ నుంచి ఇది ప్రమాదవశాత్తు లీకై ఉండటానికి అవకాశం చాలా తక్కువని వివరించింది. ఈ అధ్యయనానికి సంబంధించిన ముసాయిదా నివేదికను తాజాగా ఒక వార్తా సంస్థ వెలువరించింది. ఇందులోని అంశాలు.. చైనా ఇటీవల పేర్కొన్న రీతిలోనే ఉండటం గమనార్హం. కొవిడ్-19 కేసులు తొలుత చైనాలోని వుహాన్ నగరంలో వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మహమ్మారి కారక సార్స్-కోవ్-2 వైరస్ మూలాలను గుర్తించేందుకు అంతర్జాతీయ నిపుణులతో కూడిన డబ్ల్యూహెచ్‌వో బృందం 2021 జనవరి, ఫిబ్రవరిలో ఆ నగరంలో పర్యటించింది. ఈ అధ్యయనంలో చైనా పరిశోధకులూ పాల్గొన్నారు. డబ్ల్యూహెచ్‌వో ముసాయిదా నివేదికలోని అంశాలను 'అసోసియేటెడ్ ప్రెస్' వార్తా సంస్థ బహిర్గతం చేసింది. సార్స్-కోవ్-2లో వైరస్ ఉత్పన్నం కావడానికి నాలుగు మార్గాలను ఈ నివేదిక పరిశీలించింది. వాటి ప్రకారం..గబ్బిలాల నుంచి మరో జంతువులోకి, దాని నుంచి మానవుల్లోకి కరోనా వైరస్ వ్యాప్తి చెందడానికి ఆస్కారం చాలా అధికంగా ఉంది. నేరుగా గబ్బిలాల నుంచి వ్యాప్తి చెంది ఉండటానికి అవకాశం కొంతమేరే ఉంది. శీతలీకరించిన ఆహార ఉత్పత్తుల ద్వారా వైరస్‌లు వ్యాపించడానికి ఆస్కారం ఉన్నప్పటికీ కరోనా విషయంలో అలా జరిగి ఉండకపోవచ్చు. వుహాన్‌లోని వైరాలజీ ల్యాబ్ నుంచి ఈ వైరస్ వ్యాప్తి చెందడానికి అవకాశం ఏ మాత్రం లేదు. గబ్బిలాల్లో కరోనా వైరస్‌లు ఉంటాయన్నది ఎప్పటి నుంచో తెలిసిన విషయమే. కొవిడ్-19 కారక సార్స్-కోవ్-2ను పోలిన వైరస్.. గబ్బిలాల్లోనే ఉంది. అయితే ఈ గబ్బిలాల వైరస్‌లకు సార్స్-కోవ్-2కు మధ్య పరిణామక్రమంపరంగా కొన్ని దశాబ్దాల దూరం ఉంది. వుహాన్‌లోని వివాదాస్పద హువానన్ సీ ఫుడ్ మార్కెట్‌లో ఈ మహమ్మారి ఆరంభమైందా అన్న అంశంపై నివేదిక ఏదీ తేల్చలేదు. 2019 డిసెంబరులో వుహాన్‌లోని మార్కెట్‌లోనే భారీగా కేసులు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ మార్కెట్‌లో కరోనా విజృంభణకు ముందే స్వల్ప వ్యాధి లక్షణాలు కలిగిన కేసులు నిశ్శబ్దంగా వ్యాపించి ఉంటాయని నివేదిక తెలిపింది.

### ఖతర్‌లో వేతన పరిమితిని పెంచుతూ కొత్త చట్టం



విదేశీ వలస కార్మికుల కష్టాలను గుర్తించిన ఖతర్ ప్రభుత్వం కనీస వేతన పరిమితిని పెంచుతూ కొత్త చట్టం రూపొందించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని ప్రతి కంపెనీ వలస కార్మికులకు నెలకు వెయ్యి రియాళ్ల కనీస వేతనం (మన కరెన్సీలో రూ.20 వేలు) చెల్లించడంతో పాటు భోజనం, వసతి కోసం మరో ఎనిమిది వందల రియాళ్లు ఇవ్వాలని ఖతర్ ప్రభుత్వం నిర్దేశించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కార్మిక శాఖ జారీ చేసింది. ప్రస్తుతం ఖతర్‌లో ఉపాధి పొందుతున్న విదేశీ వలస కార్మికులకు నెలకు 500 రియాళ్ల నుంచి 700 రియాళ్ల వరకు వేతనం చెల్లిస్తున్నారు. కొన్ని కంపెనీలు తమ క్యాంపులలో కార్మికులకు వసతి కల్పిస్తుండగా మరి కొన్ని కంపెనీలు మాత్రం కార్మికుల వసతి, ఇతర సదుపాయాల గురించి పట్టించుకోవడంలేదు. వలస కార్మికులకు తక్కువ వేతనం చెల్లించడం వల్ల వారి శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని భావించిన ఖతర్ ప్రభుత్వం కనీస వేతన పరిమితిని పెంచింది. 2020 ఆగస్టులోనే కనీస వేతన పరిమితి పెంచిన ఖతర్ ప్రభుత్వం, ఇందుకు సంబంధించిన చట్టాన్ని 2021 మార్చి 20 నుంచి అమలులోకి తీసుకురానుంది. ఈ చట్టం ప్రకారం వలస కార్మికులకు ఆయా కంపెనీలు వసతి, భోజన సదుపాయాలను కల్పిస్తే ప్రతి నెలా వెయ్యి రియాళ్ల కనీస వేతనం చెల్లించాలి. ఒక వేళ వసతి, భోజన సదుపాయాలను కల్పించకపోతే అదనంగా 800 రియాళ్లను చెల్లించాలని ఖతర్ ప్రభుత్వం స్పష్టంచేసింది. ఖతర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికే కొన్ని కంపెనీలు అమలులోకి తీసుకువచ్చాయి. ఇప్పటి వరకు కనీస వేతన పరిమితిని అమలు చేయని కంపెనీలు మార్చి 20 నుంచి కచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది.

### మయన్మార్ నిరసనల్లో వందలాదిమంది పౌరుల మృతి



మయన్మార్‌లో సైనిక తిరుగుబాటుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆందోళనలకారులను సైన్యం విచక్షణా రహితంగా అణచివేస్తూ వారిపై కాల్పులకు పాల్పడుతోంది. ఇలా సైన్యం జరిపిన కాల్పుల్లో 700 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి న్యాయవాదులు, మీడియా విడుదల చేసిన నివేదికలో తేలింది. మార్చి 27న మయన్మార్‌లో మిలటరీ ఒకవైపు సాయుధ బలగాల దినోత్సవాన్ని జరుపుకుంటూనే నిరసనకారులపై తన క్రూరత్వాన్ని ప్రదర్శించింది. మిలటరీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న వారిపై కాల్పులు జరిపింది. మార్చి 27న ఒక్క రోజే దేశ వ్యాప్తంగా 40 ప్రాంతాల్లో 114 మంది కాల్పుల్లో చనిపోయారు.. వీరి సంఖ్య ఇంకా అధికంగా ఉండొచ్చని స్థానిక మీడియా చెబుతోంది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. ఫిబ్రవరి 1న మయన్మార్‌లో ప్రభుత్వాన్ని కూలదోసి అధికారాన్ని చేజిక్కించుకున్న మిలటరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంది. ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణిచి వేయడానికి సైనికులు యాంగాన్, మాండాలే సహా 12 పట్టణాల్లో నిరసనకారులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఇప్పటివరకు మొత్తంగా 400 మందికిపైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఫిబ్రవరి 1న ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చివేసి, సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకున్న తర్వాత ఈ స్థాయిలో రక్తపాతం సంభవించడం ఇదే తొలిసారి. మరోవైపు ఈ మారణకాండను అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్య సమితి కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# భారత్ - ప్రపంచం

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## హిందూ మహాసముద్రంలో 'లా పెరోస్' నౌకాదళ యుద్ధవిన్యాసాలు



తూర్పు హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఏప్రిల్ 5-7వ తేదీ వరకు లా పెరోస్ నౌకాదళ యుద్ధ విన్యాసాలు జరిగాయి. ఫ్రాన్స్ నౌకాదళం నేతృత్వంలో జరిగిన ఈ విన్యాసాల్లో భారత్ సహా అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా నావికాదళాలు పాలుపంచుకున్నాయి. లా పెరోస్ నౌకాదళ యుద్ధవిన్యాసాల్లో భారత్ పాల్గొనడం ఇదే తొలిసారి. ఈ విన్యాసాల్లో భారత నౌకాదళ యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ సత్పురా (సమగ్ర హెలికాప్టర్‌తో), ఐఎన్ఎస్ కిల్తాన్‌తో పాటు పి-8I లాంగ్ రేంజ్ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్ పాల్గొన్నాయి. ఉపరితల యుద్ధం, వైమానిక యుద్ధం మరియు ఉపరితల రక్షణ, ఒక నౌక నుంచి మరో నౌక వెళ్లడం, వ్యూహాత్మక విన్యాసాలు మరియు సముద్రంలో తిరిగి ఇంధనం నింపడం లాంటి సంక్లిష్టమైన కార్యక్రమాలను నిర్వహించడానికి నౌకాదళాలు కలిగి వుండే శక్తిసామర్థ్యాలను లా పెరోస్ విన్యాసాలలో ప్రదర్శించారు.

### భారత్-అమెరికా సంయుక్త నౌకాదళ విన్యాసాలు

రక్షణ, సైనిక వ్యవహారాల్లో భాగస్వామ్యం బలోపేతమే లక్ష్యంగా తూర్పు హిందూ మహాసముద్రంలో భారత్-అమెరికా దేశాల నౌకాదళ విన్యాసాలు జరిగాయి. 'పాసెక్స్' పేరిట మార్చి 28,29 తేదీల్లో నిర్వహించిన ఈ నౌకాదళ విన్యాసాల్లో తొలిసారిగా భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్లు సైతం భాగస్వామ్యులయ్యాయి. భారత్‌కు చెందిన యుద్ధ నౌకలు శివాలిక్, లాంగ్ రేంజ్ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ పీ8ఐ విన్యాసాల్లో పాల్గొన్నాయి. అమెరికా తరఫున యూఎస్ఎస్ థియోదర్ రోజ్‌వెల్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ పాల్గొంది.

### ఇండియా - ఉజ్బెకిస్తాన్ మధ్య దస్త్‌లిక్-II ఎక్సర్‌సైజ్



భారతదేశం-ఉజ్బెకిస్తాన్ మధ్య ఉమ్మడి మిలటరీ ఎక్సర్‌సైజ్ 'డస్ట్‌లిక్-II (DUSTLIK-II)' మార్చి 11 నుంచి మార్చి 19 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రాణిఖేట్ వద్ద ఉన్న విదేశీ శిక్షణ ప్రాంతం చౌబాటియాలో జరిగింది. ఈ విన్యాసాల్లో కౌంటర్ టెర్రరిజంపై ముఖ్యంగా దృష్టి పెట్టారు. పర్వత లేదా పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాల్లో ఉగ్రవాద నిరోధక చర్యలను ఎలా చేపట్టాలో రెండు సైన్యాలు తమ నైపుణ్యాలను ప్రదర్శించాయి. ఇండియా మరియు ఉజ్బెకిస్తాన్ సైన్యాల మధ్య తొలి సంయుక్త సైనిక విన్యాసం 2019 సంవత్సరంలో ఉజ్బెకిస్తాన్‌లో జరిగింది.

### భారత్-బంగ్లాదేశ్ సంయుక్త సైనిక విన్యాసాలు



భారత్-బంగ్లాదేశ్ సైనిక విన్యాసాలు 'శాంతిర్ అగ్రోషేన-2021 (ఫ్రంట్ రన్నర్ ఆఫ్ ది పీస్)' పేరుతో బంగ్లాదేశ్‌లో ఏప్రిల్ 4 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు ఈ విన్యాసాలు కొనసాగాయి. బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రహమాన్ శతజయంతి, బంగ్లాదేశ్ 50 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఈ విన్యాసాలు నిర్వహించారు. దీనిలో డోగ్రా రెజిమెంట్ బెటాలియన్‌కు చెందిన 30 మందితో కూడిన ఆర్మీ బృందం పాల్గొంది.

### ఉమ్మడి సైనిక విన్యాసాలకు భారత్, పాకిస్థాన్, చైనా

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై భారత్, పాకిస్థాన్, చైనా దేశాలు త్వరలోనే ఉమ్మడి సైనిక విన్యాసాలను నిర్వహించనున్నాయి. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) కూటమిలో భాగంగా ఈ కార్యక్రమం జరగనుంది. 8 దేశాలతో కూడిన ఈ కూటమిలో భారత్, చైనా, పాకిస్తాన్ దేశాలకు సభ్యత్వం ఉంది. 'పబ్బి- యాంటీ టెర్రర్-2021' పేరిట ఈ విన్యాసాలు జరుగుతాయని ఎస్‌సీవో తెలిపింది. అయితే, సైనిక విన్యాసాలు ఎక్కడ నిర్వహిస్తారనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఎస్‌సీవో అనేది ఒక ఆర్థిక, భద్రతాపరమైన కూటమి. దీనిలో 2017న భారత్, పాకిస్తాన్‌ను పూర్తి సభ్యులుగా చేర్చారు. దీని వ్యవస్థాపక సభ్యులలో చైనా, రష్యా, కజకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ ఉన్నాయి. రాష్ట్ర సంబంధిత ఎస్‌సీవో కౌన్సిల్ తదుపరి సమావేశం సెప్టెంబరులో ఉజ్బెకిస్తాన్‌లో జరగనుంది.

### సీఏఏపై వీగిన 'షికాగో' తీర్మానం

భారత్‌లో సీఏఏ(పౌరసత్వం సవరణ చట్టం), మానవ హక్కుల పరిస్థితిని విమర్శిస్తూ షికాగో నగర కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన ఓ తీర్మానం 26-18 ఓట్లతో వీగిపోయింది. అమెరికాలో న్యూయార్క్ తర్వాత శక్తివంతమైన నగర కౌన్సిళ్లలో షికాగో ఒకటి. భారత్‌లో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో తెలియదు కాబట్టి ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడానికి చాలామంది సభ్యులు సుముఖత వ్యక్తం చేయలేదని షికాగో మేయర్ లోరి లైట్‌ఫుట్ తెలిపారు.

### నేపాల్ సైన్యానికి భారత్ నుంచి లక్ష డోసుల కరోనా టీకాలు

భారత సైన్యం పొరుగు దేశం నేపాల్ సైన్యానికి మార్చి 30న లక్ష డోసుల కరోనా టీకాలను అందజేసింది. నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచుకొనే ప్రయత్నంలో భాగంగానే భారత సైన్యం ఔదార్యం ప్రదర్శించింది. నేపాల్ రాజధాని ఖాట్మాండులోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## అనుమతి లేకుండా భారత జలాల్లోకి అమెరికా క్షిపణి విధ్వంసక నౌక



భారత్ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే లక్షద్వీప్ సమీపంలోని భారతీయ జలాల్లో ఫ్రీడమ్ ఆఫ్ నేవిగేషన్ ఆపరేషన్(ఎఫ్ఓఎన్ఓపీ)ను నిర్వహించామని ఏప్రిల్ 7న అమెరికా ప్రకటించింది. క్షిపణి విధ్వంసక నౌక 'జాన్ పాల్ జోన్స్' భారతీయ జలాల్లో ఫ్రీడమ్ ఆఫ్ నేవిగేషన్ ఆపరేషన్‌లో పాల్గొందని తెలిపింది. తద్వారా ఆ జలాల పరిధిపై భారతదేశం పేర్కొంటున్న మితిమీరిన హక్కును సవాలు చేశామని పేర్కొంది. ఎలాంటి అనుమతి లేకుండా భారత సముద్ర జలాల్లోకి తమ నౌకాదళం ప్రవేశించడాన్ని అమెరికా సమర్థించుకుంది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే ప్రవర్తించామని పేర్కొంది. ఏప్రిల్ 7న అమెరికాకు చెందిన ఏడో నౌకాదళం (7వ ఫ్లీట్) లక్షద్వీప్ దీవులకు పశ్చిమాన 130 నాటికల్ మైళ్ల దూరంలోని భారత ప్రత్యేక ఆర్థిక మండలి (ఈఈజెడ్)లోకి ప్రవేశించింది. దీనిపై అమెరికాకు భారత్ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది. అయినా ఈ చర్యలను అమెరికా రక్షణశాఖ ఏప్రిల్ 10న సమర్థించుకుంది. అనుమతులు లేకుండా ప్రవేశించే హక్కు తమకు ఉందని, దీన్నెవరూ కాదనలేరని అమెరికా పేర్కొంది. పర్షియన్ గల్ఫ్ నుంచి మలక్కా సంధి వరకు అమెరికా నిర్వహించిన ఎఫ్ఓఎన్ఓపీపై భారత్ తీవ్రంగా స్పందించింది. దేశాల ప్రత్యేక ఆర్థిక ప్రాంతాలు(ఈఈజెడ్), కాంటినెంటల్ జోన్‌ల పరిధిలో ఇతర దేశాలు అనుమతి లేకుండా కార్యకలాపాలు చేపట్టడం, ముఖ్యంగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు వినియోగించడం 'యూఎన్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ ది సీ'కి వ్యతిరేకమని పేర్కొంది. భారతీయ ఈఈజెడ్ పరిధిలో ఇతర దేశాలు మిలటరీ ఆపరేషన్లు నిర్వహించాలంటే తమ అనుమతి తప్పనిసరి అన్న భారత వాదనను అమెరికా కొట్టివేస్తోంది.

భారత ఆర్మీ అధికారులు నేపాల్ సైనికాధికారులకు లక్ష డోసులను అందజేశారు. ఈ టీకా డోసులను భారత్‌లోనే తయారు చేశారు. భారత్ గతంలోనే నేపాల్‌కు 10 లక్షల డోసుల కరోనా టీకాలను ఇచ్చింది. చైనా తాజాగా 8 లక్షల డోసులను నేపాల్‌కు బహుమతిగా ఇచ్చింది.

### సింధు జలాల ఒప్పందంపై ముగిసిన భారత్-పాకిస్థాన్ చర్చలు



సింధు నదీ జలాల ఒప్పందంపై భారత్-పాకిస్థాన్ మధ్య మార్చి 23,24 తేదీల్లో పర్మనెంట్ ఇండస్ కమిషన్ 116వ సమావేశం జరిగింది. జమ్ముకశ్మీర్‌లో భారత్ నిర్మిస్తున్న జల విద్యుత్ ప్రాజెక్టులపై, లద్దాఖ్‌లోని ఓ ప్రాజెక్టుపై ఈ సమావేశాల సందర్భంగా పాకిస్థాన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. వీటిపై భారత్ కూడా తన వాదనలు వినిపించిందని అధికార వర్గాలు తెలిపాయి. ప్రతి ఏటా జరగాల్సిన ఈ సమావేశం రెండేళ్ల తర్వాత ఈసారి జరిగింది. చివరిసారిగా ఈ సమావేశాలు 2018లో లాహోర్‌లో జరిగాయి. సింధూ నదీ జలాల ఒప్పందం ప్రకారం రెండు దేశాల కమిషనర్లు ప్రతి ఏటా కనీసం ఒక్కసారైనా సమావేశం కావాలి. ఒకసారి పాకిస్థాన్‌లో, ఒకసారి భారత్‌లో ఈ చర్చలు జరుగుతాయి.

### టిబెట్ వద్ద చైనా 5జీ కమ్యూనికేషన్ సిగ్నల్ స్టేషన్

భారత్ సరిహద్దుల సమీపంలోని టిబెట్ వద్ద చైనా సరికొత్త 5జీ కమ్యూనికేషన్ సిగ్నల్ స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. గన్‌బాల రాడార్ స్టేషన్‌లో భాగంగా దీనిని కూడా ప్రారంభించింది. ప్రపంచంలో అత్యంత ఎత్తులో (5,374 మీటర్లు) నిర్వహిస్తున్న రాడార్ స్టేషన్ ఇదే. ఈ విషయాన్ని చైనా మిలటరీ వెబ్‌సైట్ పేర్కొంది. టిబెట్‌లోని నగార్జె కౌంటీలో ఇది ఉంది. ఇది భారత్, భూటాన్ బోర్డర్‌కు సమీపంలో ఉంటుంది. గతేడాది(2020) పలు సంస్థలతో కలిసి ఇక్కడ 5జీ స్టేషన్‌ను ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టింది. సరిహద్దుల్లోని రక్షణ దళాలకు కమ్యూనికేషన్‌లో సమస్యలను తొలగించేందుకు దీనిని ఉపయోగించనున్నారు. ఈ సేవలతో దట్టమైన పర్వతాల్లో ఉన్నా సైనికులకు స్పష్టమైన సిగ్నళ్లను చైనా అందించగలుగుతుంది. భారత సరిహద్దుల్లో చైనా గగనతల రక్షణ వ్యవస్థలను గతంలో మోహరించింది. వాటిని ఇప్పటికీ కొనసాగిస్తోంది. భారత దళాలు వీటిపై ఓ కన్నేసి పెట్టాయని ఆంగ్ల వార్త సంస్థ ఏఎన్ఐ పేర్కొంది. హెచ్‌క్యూ, హెచ్‌క్యూ22 వంటి గగనతల రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసింది.

### కరోనా టీకాలపై మేధో హక్కులు రద్దు

కరోనా టీకాలపై మేధో హక్కులను తాత్కాలికంగా రద్దు చేయాలన్న భారత్, దక్షిణాఫ్రికా దేశాలు చేసిన విజ్ఞప్తికి మద్దతు లభించింది. టీకాల ఉత్పత్తి మరింతగా పెంచడం, అన్ని దేశాలకూ అందుబాటులో ఉండేలా చేయడం కోసం వీటిపై కొంతకాలం పాటు మేధో హక్కులు రద్దు చేయాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ఇటీవల భారత్ సూచించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థకు కూడా భారత్‌తో పాటు దక్షిణాఫ్రికా ఇదే తరహా విజ్ఞప్తి చేసింది. దీనికి అత్యల్ప అభివృద్ధి దేశాల కూటమి మద్దతు తెలిపింది. ఈ కూటమిలో 46 దేశాలు ఉన్నాయి.

### అమెరికా పార్లమెంట్‌లో అంబేద్కర్‌కు నివాళులు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 130వ జయంతితో పాటు బైషాఖీ పండుగ ప్రాముఖ్యతను అంగీకరిస్తూ అమెరికా పార్లమెంటులో ఈ తీర్మానాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌కు అమెరికా పార్లమెంట్ ఘనంగా నివాళులర్పించింది. డాక్టర్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) ప్రతిపాదనను వరుసగా రెండవ సంవత్సరం అమెరికా ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగ వాస్తుశిల్పిగా గుర్తు చేసుకున్నారు. ఇదే సందర్భంగా బైషాఖీ పండుగ సందర్భంగా భారతదేశానికి సంబంధించిన రెండవ తీర్మానాన్ని తీసుకువచ్చారు. బైషాఖీని అమెరికాలో సిక్కులు, హిందువులు విస్తృతంగా జరుపుకుంటారు.

### సంక్షిప్త సమాచారం

- అరుణాచల్ ప్రదేశ్‌లో యురేనియం కోసం అన్వేషణ చేపట్టినట్లు అణు ఖనిజాల డైరెక్టరేట్ (ఏఎండీ) అధిపతి డి.కె.సిన్హా ధ్రువీకరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అణు ఇంధన శాఖలో ఈ సంస్థ భాగంగా ఉంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad





## గ్రామ ఉజాలా పథకాన్ని ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం



గ్రామీణ ప్రజలకు కేవలం 10 రూపాయలకే ఎల్ఈడీ బల్బులను అందించే పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'గ్రామ ఉజాలా' పేరుతో చేపట్టిన ఈ పథకాన్ని కేంద్ర విద్యుత్తు, నూతన-పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ఆర్కే సింగ్ బీహార్‌లో ప్రారంభించారు. ఈ పథకాన్ని తొలి దశలో అమలు చేసేందుకు దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఒక్కో ప్రాంతాన్ని ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడతో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి, మహారాష్ట్రలోని నాగపూర్, బీహార్‌లోని ఆరా, పశ్చిమగుజరాత్ ప్రాంతాలను ఎంచుకున్నారు. గ్రామీణులకు 7 వాట్లు, 12 వాట్లు గల మొత్తం 1.5 కోట్ల ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేస్తారు. గ్రామీణ వినియోగదారులు తమ దగ్గర ఉన్న పనిచేసే బల్బును అందించి దానికి బదులుగా వీటిని పొందవచ్చు. ఐదు బల్బుల వరకూ మార్చుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఈ బల్బులకు మూడేళ్ల వరకూ వారంటీ ఉంటుంది. ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా 5 బల్బులను విక్రయిస్తారు. వీటి వినియోగార్థం ఇండ్లలో మీటర్లనూ బిగించనున్నారు. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) అనుబంధ సంస్థ కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సీఈఎస్ఎల్) ఆయా పథకం నిర్వహణ బాధ్యతలు చేపడుతోంది. ఈ బల్బులను వినియోగించటం వల్ల ఏడాదికి 2025 కిలోవాట్ అవర్ విద్యుత్తును, 1.65 మిలియన్ టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ప్రభావం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

### ఏసీలు, ఎల్ఈడీ బల్బుల కోసం పీఎల్ఐ పథకం



ఎయిర్ కండీషనర్లు(ఏసీ), ఎల్ఈడీ లైట్ రంగాలకు ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 7న ఆమోదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ రెండు రంగాలకు రూ. 10,700 కోట్ల మేర ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాలను ప్రకటించింది. ఎయిర్ కండీషనర్లు (ఏసీ), ఎల్ఈడీ బల్బులతో కూడిన వైట్‌గూడ్స్ ఒకటి కాగా, సోలార్ పీవీ మాడ్యూల్స్ రెండోది. వైట్‌గూడ్స్ రంగానికి అయిదేళ్లలో రూ. 6,238 కోట్ల ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఫలితంగా రూ. 7,920 కోట్ల అదనపు పెట్టుబడులకు వెసులుబాటు లభిస్తుందని తెలిపారు. దీనివల్ల దేశీయంగా రూ. 1.68 లక్షల కోట్ల విలువైన ఏసీలు, ఎల్ఈడీల ఉత్పత్తి జరుగుతుందని, రూ. 64,400 కోట్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని పేర్కొన్నారు.

### త్రివిధ దళాల ఉమ్మడి సామగ్రి కేంద్రం ముంబయిలో ప్రారంభం

త్రివిధ దళాల కార్యకలాపాలను మరింతగా సమీకృతం చేసే దిశగా భారత్ ఏప్రిల్ 1న ఒక ముందడుగు వేసింది. ముంబయిలో సైనికదళాల ఉమ్మడి సామగ్రి కేంద్రం ప్రారంభమైంది. 'జాయింట్ లాజిస్టిక్స్ నోడ్' (జేఎల్ఎన్) అనే కేంద్రాన్ని త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఇందులో సైన్యం, వైమానిక దళం, నౌకాదళానికి సంబంధించిన చిన్నపాటి ఆయుధాల మందుగుండు సామగ్రి, సరుకులు, ఇంధనం, సాధారణ వస్తువులు, పౌర రవాణా వ్యవస్థ, వైమానిక దుస్తులు, విడిభాగాలు, ఇంజినీరింగ్ తోడ్పాటు వంటివి లభించనున్నాయి.

### రహదారుల నిర్మాణ వేగవంతంలో భారత్ ప్రపంచ రికార్డు



వేగవంతంగా రహదారుల నిర్మాణంలో భారత్ గడచిన ఆర్థిక సంవత్సరం (2020-21) ప్రపంచ రికార్డు సాధించిందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఏప్రిల్ 2న తెలిపారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ 2020 ఏప్రిల్ నుంచి 2021 మార్చి వరకూ 13,394 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరిపిందనీ, రోజువారీ సగటు 37 కిలోమీటర్లని ఆయన వివరించారు. వేగవంతమైన రహదారుల నిర్మాణంతో సహా మొత్తం మూడు అంశాల విషయంలో గిన్నిస్ వరల్డ్ రికార్డులను భారత్ నమోదు చేసింది. 2014 ఏప్రిల్ నాటికి 91,287 కిలోమీటర్ల మేర ఉన్న జాతీయ రహదారులు 2021 మార్చి 20 నాటికి 1,37,625 కిలోమీటర్లకు చేరినట్లు మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. 2014-15లో రహదారుల నిర్మాణానికి కేటాయింపులు రూ. 33,414 కోట్లు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఈ నిధుల పరిమాణం 5.5 రెట్లు పెరిగి రూ. 1,83,101 కోట్లకు చేరింది. భారత్‌మాల పరియోజన బృహత్తర ప్రణాళిక కింద దాదాపు రూ. 5.35 లక్షల కోట్లతో 34,800 కిలోమీటర్ల నిర్మాణం కేంద్రం లక్ష్యం. దేశవ్యాప్తంగా రహదారి నెట్‌వర్క్ 62.17 లక్షల కిలోమీటర్ల మేర ఉండగా అందులో జాతీయ రహదారుల వాటా 2.2% మాత్రమేనని తెలిపారు.

### భారత్‌కు చేరిన మరో మూడు రఫేల్ యుద్ధ విమానాలు

ఫ్రాన్స్ నుంచి మరో మూడు రఫేల్ యుద్ధ విమానాలు మార్చి 31న భారత్‌కు చేరాయి. నాలుగో దశలో భాగంగా ఫ్రాన్స్ అందజేసిన ఈ విమానాలు ఎక్కడా ఆగకుండా నేరుగా భారత్‌కు చేరుకున్నాయి. మార్గమధ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)కు చెందిన విమానం 'మిడ్ ఎయిర్ రీఫిల్లింగ్' విధానంలో వీటికి ఇంధనం సమకూర్చింది. భారత్ 2016 సెప్టెంబర్‌లో




Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad


ఫ్రెంచ్ ప్రభుత్వంతో రూ.59 వేల కోట్లతో 36 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు కోసం ఒప్పందం చేసుకుంది. మొదటి విడతలో ఫ్రెంచ్ కంపెనీ దసాల్ట్ ఏవియేషన్ ఐదు యుద్ధ విమానాలను సరఫరా చేయగా గతేడాది (2020)జులై 28న దేశానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు 11 యుద్ధ విమానాలు భారత్‌కు చేరగా వాటిని భారత వైమానిక దళం గోల్డెన్ ఆరోస్ స్క్వాడ్రన్‌లో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానాలను లడఖ్ సరిహద్దులో మోహరించారు. వీటి రాకతో గోల్డెన్ ఆరోస్ స్క్వాడ్రన్ బలం 14కు చేరుకుంది.

### థర్మల్ పవర్ ప్లాంట్లకు కొత్త నిబంధనలు



కాలుష్య ఉద్గారాల కట్టడికి సంబంధించిన నూతన ప్రమాణాలను అందుకునేందుకు థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలకు (టీపీపీలు) కేంద్ర పర్యావరణ శాఖ కొత్త గడువును నిర్దేశించింది. ఈ మేరకు తాజాగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతానికి (ఎన్‌సీఆర్) 10 కి.మీ.ల పరిధిలో, 10 లక్షల జనాభా దాటిన నగరాల్లో టీపీపీలు 2022 సంవత్సరం ఆఖరు నాటికి లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంటుంది. ఐదేళ్ల కాలంలో జాతీయ వాయు నాణ్యత ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైన 'నాన్-ఎటైన్‌మెంట్' నగరాలు, తీవ్రంగా కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్న ప్రాంతాలకు 10 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న టీపీపీలకు ఈ గడువు 2023 డిసెంబరు 31గా ఉంటుంది. దేశంలో నాన్ ఎటైన్‌మెంట్ నగరాలు 124 ఉన్నాయి. మిగతా ప్రాంతాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలు 2024 డిసెంబరు 31 నాటికి కొత్త ప్రమాణాలను అందుకోవాలి. 2025 డిసెంబరు 31లోగా మూసేసే కర్మాగారాలు ఈ నిబంధనలను అమలు చేయాల్సిన అవసరం లేదు. అయితే కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ నుంచి ఈ మేరకు మినహాయింపు పొందాల్సి ఉంటుంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే ఉద్గారాల్లో పార్టికులేట్ మ్యాటర్ (పీఎం), సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌ల స్థాయికి సంబంధించి 2015 డిసెంబరులో కేంద్ర పర్యావరణ శాఖ నిబంధనలను సవరించింది. ఇందుకు అనుగుణంగా ఉద్గార నియంత్రణ వ్యవస్థలను 2017 డిసెంబరులోగా ఏర్పాటు చేసుకోవాలని టీపీపీలకు స్పష్టం చేసింది. అయితే వీటి అమలులో ఉన్న ఇబ్బందులు, సవాళ్ల దృష్ట్యా ఈ గడువును 2022 డిసెంబరు నాటికి పొడిగించింది. జాతీయ రాజధాని ప్రాంతంలోని థర్మల్ కేంద్రాలకు మాత్రం ఈ గడువును 2019 సంవత్సరాంతానికి నిర్దేశించింది. అయితే కరోనా మహమ్మారి, దిగుమతికి సంబంధించిన అంశాలు వంటి కారణాలను ప్రస్తావిస్తూ టీపీపీలకు గడువును 2022 నుంచి 2024 నాటికి పెంచాలని ఇటీవల కేంద్ర విద్యుత్ శాఖ పర్యావరణ శాఖకు విజ్ఞప్తి చేసింది.

### అరుదైన వ్యాధులపై జాతీయ విధానం ఆవిష్కరణ



అరుదైన వ్యాధుల జాతీయ విధానం-2021ని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ మార్చి 3న ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ వ్యాధుల చికిత్సయ్యే అధిక వ్యయాలను తగ్గించడం, దేశంలోనే పరిశోధనలు జరిపి, మందులు తయారు చేయడం ప్రధాన ఉద్దేశాలు. వ్యాధిగ్రస్తులకు రాష్ట్రీయ ఆరోగ్య నిధి కింద రూ.20 లక్షల వరకు సహాయం అందించనున్నారు. ఇది పేదలకే పరిమితం కాకుండా, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద సహాయానికి అర్హులైనవారందరికీ (40% జనాభాకు) వర్తిస్తుంది. కార్పొరేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి విరాళాలు సేకరించడానికీ వీలుంటుంది. పరిశోధనల నిమిత్తం వ్యాధుల సమాచారాన్ని కూడా భద్రపరుస్తారు. విశిష్ట సంస్థలుగా గుర్తింపు పొందిన 8 ఆరోగ్య కేంద్రాలకు రూ.5 కోట్ల వరకు సహాయం అందించాలని ఇందులో ప్రతిపాదించారు.

### పది రోజుల ముందే ఆయుష్మాన్ భారత్ లక్ష్య సాధన

ఆయుష్మాన్ భారత్ కింద 2021 మార్చి 31 నాటికి దేశవ్యాప్తంగా 70 వేల హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు (ఏబీ-హెచ్‌డబ్ల్యూసీ) ప్రారంభించాలన్న లక్ష్యాన్ని పది రోజుల ముందే చేరుకున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. మార్చి 21 నాటికి దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో (ఢిల్లీ మినహా) 70,015 హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 3,411, తెలంగాణలో 1,577 ఉన్నట్లు తెలిపింది. 2022 డిసెంబర్ నాటికి వీటి సంఖ్య 1.50 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఈ కేంద్రాల్లో 9.1 కోట్ల బీపీ పరీక్షలు, 7.4 కోట్ల మధుమేహం, 4.7 కోట్ల నోటి క్యాన్సర్, 2.4 కోట్ల రొమ్ము క్యాన్సర్, 1.7 కోట్ల సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొంది.

### కొత్తగా 4 కోట్ల ఇళ్లకు కుళాయి నీరు

దేశవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ కార్యక్రమం కింద కొత్తగా 4 కోట్ల గ్రామీణ ఇళ్లకు కుళాయి నీరు అందించినట్లు కేంద్ర జల్‌శక్తి శాఖ మార్చి 29న ఒక ప్రకటనలో వెల్లడించింది. 2024 నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు పూర్తిగా కుళాయి నీరు అందించాలన్న లక్ష్యంలో ఇప్పటివరకు 1/3 వంతు పూర్తి చేసినట్లు వెల్లడించింది. గ్రామాల్లో 100% ఇళ్లకు కుళాయినీరు అందించిన ప్రథమ రాష్ట్రంగా గోవా, ఆ తర్వాత స్థానాలను తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు దక్కించుకున్నాయని తెలిపింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం కుకునూర్ గ్రామానికి కుళాయి నీరు అందించడాన్ని జల్‌శక్తిశాఖ ప్రత్యేకంగా ప్రస్తావించింది.



- ఆంధ్రప్రదేశ్‌లోని 95,66,332 ఇళ్లలో 2019 ఆగస్టు 15 నాటికి 30,74,310 (32.14%) ఇళ్లకు నల్లా నీటి సౌకర్యం ఉందని, ఆ తర్వాత 13,33,479 (13.94%) ఇళ్లకు కొత్తగా ఈ సౌకర్యం అందుబాటులోకి తెచ్చామని జల్‌శక్తి శాఖ పేర్కొంది. దీంతో ఇప్పటి వరకు నల్లా నీటి సౌకర్యం ఉన్న ఇళ్ల సంఖ్య 44,07,789 (46.08%)కి చేరినట్లు తెలిపింది. రాష్ట్రంలో కేవలం 828 పంచాయతీలు, 1,560 గ్రామాల్లో మాత్రమే 100% ఇళ్లకు కుళాయి సౌకర్యం ఉందని వెల్లడించింది. కడప జిల్లాలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యల్పంగా గ్రామీణ ప్రాంత ఇళ్లకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## విదేశీ టీకాల వినియోగానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి




దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో విదేశాల్లో అత్యవసర అనుమతులు పొందిన పలు టీకాలకు దేశంలో అత్యవసర వినియోగానికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 13న నిర్ణయించింది. దీంతో ఫైజర్, మోడెర్నా, జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థల టీకాలు దేశంలో త్వరగా అందుబాటులోకి వచ్చే వీలుంది. దేశంలో టీకాల లభ్యతను పెంచడంతో పాటు, ప్రస్తుతం జరుగుతున్న వ్యాక్సినేషన్ పరిధిని, వేగాన్ని విస్తరించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. విదేశాల్లో ఇప్పటికే అభివృద్ధి చేసిన లేదా ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉండి.. అమెరికా, బ్రిటన్, ఐరోపా, జపాన్‌లకు చెందిన ఔషధ నియంత్రణ సంస్థల నుంచి అత్యవసర వినియోగానికి అనుమతి పొందిన లేదా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అత్యవసర వినియోగ జాబితాలో ఉన్న వ్యాక్సిన్లకు ఈ మార్గంలో ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు వివరించింది. అయితే ఈ విదేశీ వ్యాక్సిన్ల సురక్షితను అంచనా వేయడానికి, వాటిని తీసుకున్న తొలి 100 మంది లబ్ధిదారులను వారం రోజుల పాటు పరిశీలిస్తారు. ఆ తర్వాతే దేశవ్యాప్తంగా వాటి వినియోగానికి సమ్మతిస్తారు. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం.. భారత్‌లో క్లినికల్ ప్రయోగాలు నిర్వహించాకే విదేశీ టీకాల వినియోగానికి ఆమోద ముద్ర లభించేది. ఈ నిబంధనను తాజాగా సడలించారు. ఈ మేరకు ఓ వైపు టీకాల వినియోగం జరుగుతుండగానే సమాంతరంగా ఆయా కంపెనీలు వాటిపై అనుబంధ క్లినికల్ ప్రయోగాలను భారత్‌లో నిర్వహించాల్సి ఉంటుందని ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.

- కొవిడ్ నిరోధానికి భారతదేశంలో 'స్పుత్నిక్ వీ' టీకాకు అత్యవసర వినియోగ అనుమతిని భారత ఔషధ నియంత్రణ మండలి (డీసీజీఐ)కి చెందిన సబ్జెక్టు నిపుణుల కమిటీ ఇచ్చింది. రష్యాకు చెందిన ఆర్‌డీఐఎఫ్ ఆవిష్కరించిన 'స్పుత్నిక్ వీ' టీకాపై భారతదేశంలో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ క్లినికల్ పరీక్షలు నిర్వహించి, ఆ సమాచారంతో అత్యవసర అనుమతి కోసం డీసీజీఐకి దరఖాస్తు చేసింది. దీనికి ఏప్రిల్ 12న ఆమోదం లభించింది. దీంతో కొవిడ్-19 వ్యాధికి భారతదేశంలో మూడో టీకా అనుమతి పొందినట్లు అయ్యింది. ఇప్పటికే సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ) 'కొవిషీల్డ్' టీకా, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ 'కొవాగ్జిన్' టీకాలను ప్రజలకు ఇస్తున్న సంగతి తెలిసిందే. 'స్పుత్నిక్ వీ' వ్యాక్సిన్‌ని 'అడినో వైరల్ వెక్టార్' (జలుబును కలగజేసే వైరస్ బలహీన రూపం) ఆధారంగా అభివృద్ధి చేశారు. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న కరోనా వ్యాక్సిన్‌లలో 90 శాతం కంటే ఎక్కువ సమర్థత కలిగిఉన్న టీకాలు కేవలం మూడే. అందులో స్పుత్నిక్ వీ కూడా ఒకటి. (ఫైజర్ టీకా 95 శాతం, మోడెర్నా వ్యాక్సిన్ 95 శాతం సమర్థతను కలిగి ఉన్నాయి).

### డీఎఫ్ఐ ఏర్పాటు బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం




మౌలిక వసతుల రంగానికి నిధులను సమకూర్చుకోవడం కోసం డెవలప్‌మెంట్ ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్ (డీఎఫ్ఐ)ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ దిశగా ఒక బిల్లును కేంద్ర కేబినెట్ మార్చి 16న ఆమోదించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ బిల్లు రూపొందింది. డీఎఫ్ఐకి పెట్టుబడి కింద రూ.20 వేల కోట్లను సమకూర్చాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కింలో విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ప్రాజెక్టులో ధర అంచనాల సవరణకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) మార్చి 16న కేంద్రం రూ.9,129.32 కోట్లతో ప్రాజెక్టును చేపట్టేందుకు ఆమోదం తెలిపింది.

### దేశవ్యాప్తంగా 'టీకా ఉత్సవ్'

సాధ్యమైనంత ఎక్కువ మందికి టీకాలు అందించే లక్ష్యంతో ఏప్రిల్ 11న దేశవ్యాప్తంగా 'టీకా ఉత్సవ్' ప్రారంభమైంది. మహాత్మ జ్యోతిబాపులే జయంతి (ఏప్రిల్ 11) నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) వరకు ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. దేశంలో అర్హులైనవారిలో ఎక్కువ మందికి వ్యాక్సిన్ వేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. 'టీకా ఉత్సవ్'ను కొవిడ్-19పై రెండో పెద్ద యుద్ధానికి నాందిగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ సందర్భంగా అందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతకు విశేష ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన ఏప్రిల్ 11న ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా నాలుగు విషయాలను ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలని ఒక ప్రకటనలో ప్రధాని కోరారు. ప్రతి ఒక్కరు మరొకరికి టీకా వేయించాలి. ప్రతి ఒక్కరు మరొకరికి చికిత్స అందేలా చూడాలి. ప్రతి ఒక్కరు మరొకరిని రక్షించాలి. ఎవరికైనా కరోనా సోకితే చిన్న కంటైన్మెంట్ జోన్లను ఏర్పాటు చేయడానికి ఆయా కుటుంబాలు, చుట్టుపక్కలవారు చొరవ చూపాలి' అని సూచించారు. వృద్ధులకు, చదువుకోని వారికి టీకా వేయించుకోవడానికి సహాయం అందించాలన్నారు. స్థోమత లేని, సమాచారం తెలియని కరోనా రోగులకు చికిత్స అందించేందుకు చేయూతనందించాలని కోరారు. ప్రజలు వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతను, నిబంధనలను పాటించాలని సూచించారు.

### ది నర్చరింగ్ నైబర్‌హుడ్స్ ఛాలెంజీకు ఎంపికైన 25 నగరాలు



దేశవ్యాప్తంగా చిన్నపిల్లలు వారి సంరక్షకుల ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ తీసుకొచ్చిన "ది నర్చరింగ్ నైబర్‌హుడ్స్ ఛాలెంజ్"కు 25 నగరాలు ఎంపికయ్యాయి. అందులో తెలంగాణ నుంచి హైదరాబాద్, వరంగల్, ఆంధ్రప్రదేశ్ నుంచి కాకినాడ నగరాలు ఉన్నాయి. ఈ ఛాలెంజ్‌లో పాల్గొనేందుకు అన్ని స్మార్ట్ సిటీలు, అన్ని రాజధాని నగరాలు, ఐదు లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాలకు అవకాశం ఇవ్వగా వచ్చిన దరఖాస్తుల్లో నుంచి 25 నగరాలను పైలట్ దశలో పాల్గొనేందుకు ఎంపిక చేశారు.



Google: www.ourstudycircle.in/upscpdf/


https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## 'క్యాచ్ ద రెయిన్' 100 రోజుల ప్రచార కార్యక్రమం




వాన నీటిని పూర్తిగా సద్వినియోగం చేయడం కోసం చెరువులు, కాల్వలు నిర్వహణపై కేంద్ర జలమంత్రిత్వ శాఖ జలశక్తి అభియాన్- 'క్యాచ్ ద రెయిన్' అనే 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మార్చి 22న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచులు, వార్డు సభ్యులనుద్దేశించి మోడీ మాట్లాడుతూ దేశంలో జల సంక్షోభం సవాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాన నీటిని ఒడిసి పట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రధాని తెలిపారు. రాబోయే తరాల పట్ల బాధ్యతను ప్రస్తుత తరం నిర్వర్తించాల్సి ఉందన్నారు. క్యాచ్ ద రెయిన్ కార్యక్రమం 2021 మార్చి 22 నుంచి 2021 నవంబర్ 30వ తేదీ వరకు అమలు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం అమలు కానుంది. 'వర్షం ఎక్కడ, ఎప్పుడు పడినా ఆ నీటిని ఒడిసి పట్టుకోండి' అనేది ఈ కార్యక్రమ నినాదం.

### రెమ్‌డెసివిర్ ఎగుమతులపై నిషేధం




కొవిడ్-19 చికిత్సలో అత్యంత కీలకంగా మారిన రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్‌తోపాటు, దాని తయారీకి ఉపయోగించే క్రియాశీలక ఔషధ మూలకాల (యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రీడియెంట్స్) ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. రోజురోజుకీ కరోనా కేసులు పెరిగిపోతుండటంతో దేశీయంగా దీనికి విపరీతమైన డిమాండ్ నెలకొన్న నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ ఏప్రిల్ 11న ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలో కొవిడ్ అదుపులోకి వచ్చేంత వరకు ఈ నిషేధం అమల్లో ఉంటుంది. కరోనా సెకండ్ వేవ్ దేశాన్ని పట్టి కుదిపేస్తున్న నేపథ్యంలో రెమిడెసివర్ వినియోగం అకస్మాత్తుగా పెరిగిపోయింది. ఎబోలా చికిత్సకు వాడే ఈ యాంటీ వైరల్ ఇంజెక్షన్ కరోనాని అరికట్టడంలో కూడా సత్ఫలితాలనే ఇస్తోంది. రెమిడెసివర్ ఇంజక్షన్, రెమిడెసివర్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రీడియెంట్స్ (ఏపీఐ) ఎగుమతులపై నిషేధం విధిస్తున్నట్లుగా ఏప్రిల్ 11న కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

### విదేశాల్లోని భారత సంతతి పౌరులకు ఓసీఐ కార్డుల జారీ




ఇండియా ఓవర్సీస్ సిటిజన్ (ఓసీఐ) కార్డుల జారీ ప్రక్రియను సరళతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. విదేశాల్లోని భారత సంతతి పౌరులకు ఓసీఐ కార్డులను తిరిగి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. విదేశాల్లో నివసిస్తున్న భారత పౌరులు, వారి జీవిత భాగస్వాములు, ఓసీఐ కార్డు హోల్డర్లకు చాలా ప్రజాదరణ పొందిన కార్డుగా ఓసీఐ కార్డు నిలిచింది. ఈ కార్డుదారులు స్వేచ్ఛగా భారతదేశంలో అపరిమిత కాలం నివసించేందుకు అనుమతి ఇస్తుంది. ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం 37.72 లక్షల ఓసీఐ కార్డులు జారీ చేసింది. ఓసీఐ కార్డు ఒక దీర్ఘకాలిక వీసా కావడంతో పాటు అపరిమిత కాలం దేశంలో నివాసం ఉండేందుకు వెసులుబాటు కలిగిస్తుంది. ప్రస్తుతం 20 ఏండ్ల వయస్సులు మొదలు 50 ఏండ్లు పూర్తయిన వారికి ప్రభుత్వం ఓసీఐ కార్డులు తిరిగి ఇవ్వనున్నది. 20 ఏండ్ల వయస్సు నిండిన వారికి నూతన పాస్‌పోర్ట్ జారీ అయిన తర్వాత ఓసీఐ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

### 'దండి పాదయాత్ర' ముగింపు కార్యక్రమం



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గుజరాత్‌లోని నవసరీ జిల్లా జలాల్‌పూర్ తాలూకాలోని దండి గ్రామంలో ఏర్పాటు చేసిన 25 రోజుల 'దండి పాదయాత్ర' ముగింపు కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దండి మార్చ్ ఉత్సవంలో 25 రోజుల్లో 385 కిలోమీటర్ల దూరాన్ని నడిచిన 81 మంది వాలంటీర్లను ఉపరాష్ట్రపతి అభినందించారు. అనంతరం జాతీయ ఉప్పు సత్యాగ్రహ స్మారకాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుజరాత్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ యొక్క భౌగోళిక సూచిక (జీఐ ట్యాగ్) ఉత్పత్తులపై ప్రత్యేక ఎన్వలప్‌ను ఉపరాష్ట్రపతి విడుదల చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరిట 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న 75 ప్రాంతాల్లో 75 వారాల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలను మార్చి 12న తొలుత గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ సమీపంలోని సబర్మతీ ఆశ్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. 2022 ఆగస్టు 15 వరకూ వేడుకలు కొనసాగుతాయి.

### 'జీవన్ ప్రమాణ్' నిబంధనలో మార్పు




పింఛనుదారులు తమ పింఛన్లు పొందేందుకు సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 'జీవన్ ప్రమాణ్'కు ఆధార్ ఉండాలన్న నిబంధన ఇకపై తప్పనిసరి కాదు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త నిబంధన స్పష్టం చేస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల నుంచి పెన్షనర్లకు పంపే 'యాప్' సందేశాలకు, హాజరు నిర్వహణకు కూడా ఆధార్ పరిశీలన తప్పనిసరి కాకుండా, స్వచ్ఛంద వ్యవహారంగా ఉంటుంది. ప్రతినెలా పింఛన్లు పొందడంలో ఆధార్ కార్డులు, వేలిముద్రలకు సంబంధించి తాము పలు ఇబ్బందులు పడుతున్నామని పెన్షనర్ల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు పెద్దసంఖ్యలో వెళ్లడంతో ఈ నిబంధన సవరించారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# పాలిటీ & గవర్నెన్స్



## 18 ఏండ్లు దాటితే నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు

భారతదేశంలో 18 ఏండ్లు నిండిన ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చని, అనుసరించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. బలవంతపు మతమార్పిళ్లను, చేతబడి వంటి తాంత్రిక విద్యలను కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలివ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ స్పష్టతనిచ్చింది. జస్టిస్‌లు ఆర్ఎఫ్ నారీమన్, బీఆర్ గవాయి, హృషికేశ్ రాయ్‌తో కూడిన బెంచ్ దీనిపై ఏప్రిల్ 9న విచారణ చేపట్టింది.



18 ఏండ్లు నిండిన వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించకూడదు అనడానికి ఎలాంటి కారణం లేదని న్యాయస్థానం పేర్కొంది. బలవంతపు మతమార్పిడులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21, 25 కింద నేరం. బలవంతపు మతమార్పిళ్లను, తాంత్రిక విద్యలను కట్టడి చేయడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. మతమార్పిడులతో మత సామరస్యాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు కమిటీని నియమించాలన్నారు.

### బీమా సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం



బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను 49 శాతం నుంచి 74 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన బీమా సవరణ బిల్లు-2021కు పార్లమెంటు మార్చి 22న ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందింది. దీని వల్ల బీమా సంస్థలు ఆర్థిక ఇబ్బందులు అధిగమించి అదనపు నగదు సమీకరించేందుకు వీలు పడుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇప్పటిదాకా జీవిత బీమా, సాధారణ బీమా విభాగాల్లో ఈ పరిమితి 49 శాతంగా ఉంది. బీమా చట్టం 1938ని సవరిస్తూ ప్రతిపాదించిన ఇన్సూరెన్స్ (సవరణ) బిల్లు 2021కి రాజ్యసభ ఇటీవల ఆమోదముద్ర వేసింది. ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని పెంచడం బీమా కంపెనీలు మరిన్ని నిధులు సమీకరించుకునేందుకు, ఆర్థిక సమస్యలను అధిగమించేందుకు తోడ్పడగలదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బిల్లుపై లోక్‌సభలో చర్చ సందర్భంగా తెలిపారు. బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ ఐఆర్‌డీఏఐ సిఫార్సులు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన మీదట పరిమితి పెంపు నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ వివరించారు. గతంలో బీమా రంగంలో 26 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐ పరిమితిని 2015లో 49%కి పెంచగా తాజాగా దాన్ని 74 శాతానికి పెంచినట్లు తెలిపారు.

### మద్యం తాగి చనిపోతే బీమా చెల్లించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పు



అతిగా మద్యం తాగి చనిపోయిన వ్యక్తి వారసులకు బీమా పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని మార్చి 22న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ప్రమాదంలో మరణిస్తే తప్ప ఇతర సందర్భాల్లో పరిహారం ఇవ్వాల్సిన పనిలేదని జస్టిస్ ఎం.ఎం. శాంతనగౌండర్, జస్టిస్ వినీత్ శరణ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ విషయమై జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార సంఘం ఇచ్చిన తీర్పును సమర్థించింది. సిమ్లా జిల్లాలోని చోపాల్ పంచాయతీలో హిమాచల్ అటవీ సంస్థలో చౌకీదారుగా పనిచేస్తున్న ఓ వ్యక్తి 1997 అక్టోబరు 7-8 తేదీల మధ్య కురిసిన భారీ వర్షాలు, చలి కారణంగా ప్రాణాలు కోల్పోయినట్టు కుటుంబ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే శవ పరీక్ష జరపగా ఆయన శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, అధికంగా మద్యం తాగడం వల్ల ప్రాణాలు కోల్పోయినట్టు తేలింది. ఇది ప్రమాదం కాకపోవడంతో పరిహారం చెల్లించడానికి బీమా కంపెనీ నిరాకరించింది. కుటుంబ సభ్యులు జిల్లా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చింది. అనంతరం బీమా కంపెనీ జాతీయ ఫోరంను ఆశ్రయించింది. బీమా కంపెనీ ఎలాంటి పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని, అయితే అటవీ సంస్థ మాత్రం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపింది. దీనిపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయగా పరిహారం చెల్లించాల్సిన బాధ్యత రెండు సంస్థలకూ లేదని తెలిపింది.

### సుప్రీంకోర్టుకు 'ఇస్రో కుట్ర కేసు' నివేదిక



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) పరిశోధనల వివరాల్ని విదేశీయులకు అమ్ముతున్నారన్న ఆరోపణలతో శాస్త్రవేత్త నంబినారాయణ్‌పై నమోదైన కేసు, తదనంతర పరిణామాలపై సుప్రీంకోర్టు నియమించిన ఉన్నతస్థాయి దర్యాప్తు సంఘం తన నివేదికను కోర్టుకు సమర్పించింది. అయితే నివేదికలో ఏం ఉందనేది వెల్లడించలేదు. 1994లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసు 'ఇస్రో కుట్ర కేసు'గా పేరొందింది. అంతరిక్ష పరిశోధనల సమాచారాన్ని నంబినారాయణ్, మరో శాస్త్రవేత్త అమ్ముకొంటున్నారని 1994లో వారిపై కేసు నమోదైంది. కేరళ పోలీసులు వారిద్దరినీ అరెస్టు చేశారు. అయితే సీబీఐ దర్యాప్తులో శాస్త్రవేత్తలు నిర్దోషులు అని తేలింది. దీంతో కేరళ పోలీసులపై చర్యలు తీసుకోవాల్సిందిగా నంబినారాయణ్ కోర్టుకెక్కారు. కేరళ పోలీసుల పాత్రపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి డీకే జైన్ నేతృత్వంలో దర్యాప్తు సంఘాన్ని నియమించింది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

### మారటోరియంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



కరోనా, లాక్‌డౌన్ సమయంలో రుణాలపై విధించిన మారటోరియం పొడిగింపు, మొత్తం వడ్డీని మాఫీ చేయడం లాంటి అంశాలపై జస్టిస్ అశోక్ భూషణ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు మార్చి 23న కీలక తీర్పును వెలువరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే ఆరు నెలల రుణ మారటోరియంను పొడిగించాలని కోరుతూ వివిధ వాణిజ్య సంఘాలు, కార్పొరేట్ సంస్థల పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. అలాగే మాలాఫైడ్, ఏకపక్షంగా ఉంటే తప్ప కేంద్రం ఆర్థిక నిర్ణయాలను న్యాయ సమీక్ష చేయలేమని పేర్కొంది. ప్రత్యేక ఆర్థిక ఉపశమనం లేదా ప్యాకేజీలను ప్రకటించమని ప్రభుత్వాన్ని లేదా కేంద్ర బ్యాంకును ఆదేశించలేమని, ప్రత్యేక రంగాలకు ఉపశమనం అడగలేమని కూడా సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. చక్రవడ్డీ వసూలును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ అశోక్ భూషణ్, సుభాష్ రెడ్డి, ఆర్‌షా కూడిన అత్యున్నత ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది గతేడాది(2020) భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) విధించిన మారటోరియం 2020 ఆగస్టుతో ముగిసింది. రుణాలపై వడ్డీ వసూళ్ల మీద మారటోరియం పొడిగించడానికి కేంద్ర ఆర్థికశాఖ, ఆర్‌బీఐ నిరాకరించాయి ఇప్పటికే రూ. 2 కోట్ల వరకు రుణాలపై కేంద్రం వడ్డీ మాఫీ చేసిన సంగతి తెలిసిందే

### కొత్త వేతన కార్మిక చట్టాల అమలు వాయిదా

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక(లేబర్ కోడ్స్) చట్టాల అమలును తాత్కాలికంగా వాయిదా వేసింది. నూతనంగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్‌లను 2021 ఏప్రిల్ 1 నుంచే అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఇంకా ఖరారు చేయకపోవడంతో వాయిదా వేయాల్సి వచ్చింది. కార్మికుల వ్యవహారాలు కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉండడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం తప్పనిసరి. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, హర్యానా, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు నూతన నిబంధనలను ఇంకా నోటిఫై చేయలేదు. నూతన వేతన స్మృతి అమల్లోకి వస్తే బేసిక్ వేతనం, భవిష్యనిధికి చందా లెక్కింపులో మార్పులు చోటు చేసుకుంటాయి. కొత్త విధానంలో ఉద్యోగికి చెల్లించే భత్యాలు 50 శాతానికి మించడానికి వీల్లేదు. అంటే జీతంలో సగం మొత్తాన్ని మూలవేతనంగా పరిగణిస్తారు. బేసిక్, కరవు భత్యం ఆధారంగా భవిష్య నిధికి చెల్లించాల్సిన మొత్తాన్ని లెక్కిస్తారు. మొత్తం వేతనాన్ని పలురకాల భత్యాలుగా చూపించి ఆదాయపు పన్ను, భవిష్యనిధి చందాల భారాన్ని తగ్గించుకుంటుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొంది.


### గర్భవిచ్ఛిత్తి సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

కాల పరిమితి పెంచుతూ చేసిన గర్భవిచ్ఛిత్తి సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. గరిష్ఠంగా 24 వారాల వరకు గర్భవిచ్ఛిత్తికి అవకాశమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టంలో సవరణ చేసింది. దీంతో ప్రత్యేక కేసుల్లో 24 వారాల వరకూ గర్భవిచ్ఛిత్తికి వీలు ఉంటుంది. గతేడాది(2020) కేంద్ర కేబినెట్ ఈ బిల్లుకు సవరణ చేసి ఆమోద ముద్ర వేసింది. అనంతరం లోక్‌సభలోనూ ఈ బిల్లు ఆమోదం పొందింది. తాజాగా రాజ్యసభలో ఆమోదం లభించింది. గతంలో గర్భవిచ్ఛిత్తి కాల పరిమితి 20 వారాలే ఉండేది. అయితే అత్యాచారం, మైనర్లు, దివ్యాంగులపై లైంగిక దాడి ఘటనల్లో బాధితులకు ఊరట కల్పించడం కోసం ఈ బిల్లులో సవరణ చేశారు. రాజ్యసభలో ఈ బిల్లు ప్రవేశపెట్టగా సెలక్ట్ కమిటీకి పంపాలని కొందరు సభ్యులు డిమాండ్ చేశారు. కానీ, మూజువాణి ఓటు ద్వారా గర్భవిచ్ఛిత్తి సవరణ బిల్లు ఆమోదం పొందినట్లు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్‌సింగ్ ప్రకటించారు.

### ప్రత్యేక కులాన్ని ఎస్ఈబీసీగా ప్రకటించే ఆర్టికల్ 342ఏ

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఎస్ఈబీసీలకు) లబ్ధి చేకూర్చే రాష్ట్ర చట్టాలకు 102వ రాజ్యాంగ సవరణతో విఘాతం కలగదని సుప్రీంకోర్టుకు అటార్నీ జనరల్ కె.కె. వేణుగోపాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్ర అధికారాల విషయంలో ఆర్టికల్ 342ఎ కింద కేంద్రం జోక్యం చేసుకోలేదని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్టికల్ 15(ఎ), 16(4) ప్రకారం- వెనుబడిన వర్గాలను గుర్తించే అంశం కేంద్ర , రాష్ట్ర పరిధుల్లో ఉందని, 102వ రాజ్యాంగ సవరణ ఈ విషయంలో జోక్యం చేసుకోదని ఆయన స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో మరాఠాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయడంపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్ కోటాను 50 శాతానికి పరిమితం చేయాలన్న 1992 నాటి 'మండల్' తీర్పును మరోసారి సమీక్షించాల్సిన అవసరముందని పలువురు పిటిషనర్లు అభ్యర్థించారు. జస్టిస్ అశోక్ భూషణ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాజ్యాలపై మార్చి 18న విచారణ చేపట్టింది. 2018 నాటి 102వ రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సీబీసీ) విధులు, అధికారాలకు సంబంధించిన ఆర్టికల్ 338బి ఒక ప్రత్యేక కులాన్ని ఎస్ఈబీసీగా ప్రకటించే రాష్ట్రపతి అధికారానికి సంబంధించిన 'ఆర్టికల్ 342ఏ'ను రాజ్యాంగంలో చేర్చారు.

### నాబ్‌ఫిడ్‌కు పార్లమెంటు ఆమోదం



జాతీయ మౌలిక వసతులు, అభివృద్ధి పెట్టుబడుల బ్యాంకు (నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్-నాబ్‌ఫిడ్)కు పార్లమెంటు ఆమోదం లభించింది. ఈ బిల్లుకు మార్చి 25న రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును మార్చి 23న లోక్‌సభ అంగీకరించింది. దీంతో ఈ బ్యాంకు ఏర్పాటుకు పార్లమెంటు ఆమోదం లభించినట్టయింది. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చడమే ఈ బ్యాంకు ప్రధాన ఉద్దేశమని బిల్లును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ బ్యాంకు నేరుగా రిజర్వు బ్యాంకు నుంచి రుణాలు పొందుతుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5వేల కోట్లు గ్రాంటుగా ఇస్తుందని, రూ. 20 వేల కోట్లు పెట్టుబడి పెడుతుందని తెలిపారు. 2021 ఫిబ్రవరి 1వ తేదీన వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పిస్తూ ఆమె మౌలిక వసతుల కల్పనకు జాతీయ బ్యాంకును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.



ఆల్ ఇన్ వన్ గ్రూప్

Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# పర్యావరణం & జీవవైవిధ్యం



## ట్రేస్ బయోమ్ ప్రాజెక్టు ప్రారంభం




సముద్ర గర్భంలోని జీవుల జన్యు వైవిధ్యాన్ని మ్యాపింగ్ చేయడమే లక్ష్యంగా కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (సీఎస్ఐఆర్-ఎన్ఐవో) 'ట్రేస్ బయోమ్' అనే పేరుతో ప్రాజెక్టును చేపట్టింది. ప్రాజెక్టులో భాగంగా హిందూ మహాసముద్రంలో కంటికి కనిపించని జీవరాశులు ఎన్ని రకాలున్నాయి, లోపాలు, వాతావరణ పరిస్థితులు, బ్యాక్టీరియా తదితరాలను అన్వేషించనున్నారు. ట్రేస్ బయోమ్ ప్రాజెక్టు కోసం ఆర్‌వీ సింధు సాధన నౌకలో విశాఖ నుంచి మార్చి 16న సీఎస్ఐఆర్-ఎన్ఐవోకి చెందిన 30 మంది శాస్త్రవేత్తల బృందం సముద్రంలోకి బయల్దేరారు. సముద్ర యాత్రలో భాగంగా 90 రోజుల పాటు సుమారు తొమ్మిది వేల నాటికల్ మైళ్లు సముద్రంలో ప్రయాణించి గోవా చేరుకుంటారు. దక్షిణార్ధగోళం 30 డిగ్రీల అక్షాంశం వరకు వెళ్లి వచ్చేలా రూపొందించిన యాత్రలో భాగంగా సముద్ర జీవుల జీనోమ్-ప్రోటీన్ పరిణామ క్రమాన్ని ప్రధానంగా అధ్యయనం చేస్తారు. వేలాది నమూనాలను సేకరిస్తారు. సముద్ర జీవులు, వాటి జన్యువులు, ప్రోటీన్ (ప్రోటీన్ల గుచ్ఛం) కారణంగా మానవాళికి ఒనగూరే ప్రయోజనాలపై అధ్యయనం చేస్తారు. ఇదే సమయంలో సముద్ర వాతావరణం, భౌతిక, భూవిజ్ఞాన, రసాయన, జీవశాస్త్ర అంశాలను పరిశీలిస్తారు. కాలుష్యం, వాతావరణ మార్పులు, నీటిమట్టాలు పెరగడం, జీవ వైవిధ్యం, ప్రవాహాలు, పోషకాలు, శిలలు, ఖనిజాలు, భూభౌతిక అంశాలపై పరిశోధిస్తారు. సముద్రాలు, సముద్ర జీవ వైవిధ్యం దెబ్బతినకుండా ఉండాలంటే ఐక్యరాజ్యసమితి సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపైనా అధ్యయనం చేస్తారు.

### శ్రీ బాండెడ్ రోజ్ ఫించ్ నూతన పక్షి గుర్తింపు




బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం శ్రీ బాండెడ్ రోజ్ ఫించ్ అనే నూతన పక్షిని గుర్తించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కోనిఫెరస్ అడవుల్లో దీని గుర్తించారు. దీని నివాస ప్రాంతం దక్షిణ చైనా మరియు వాగ్రింట్ భూటాన్ (వాగ్రింట్ అనగా ఇల్లు లేనిది). ఈ పక్షిని మొదట సముద్ర మట్టానికి 3852 మీటర్ల ఎత్తులో ఫోటో తీశారు. వీటి ప్రకారం చైనా నుండి భూటాన్‌కు వలస వెళ్తున్నప్పుడు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన సమశీతోష్ణ శంఖాకార అడవుల్లో శ్రీ బాండెడ్ రోజ్ ఫించ్‌ను గుర్తించారు. దేశంలో 2016 నుంచి 104 నూతన పక్షి జాతులను గుర్తించారు.

### తెలంగాణలో 2,450 రకాల జంతుజాలం

తెలంగాణలోని అటవీ ప్రాంతాల్లో ఎన్నో రకాల జంతువులు, పక్షులు, పాములు, కీటకాలు వంటి మొత్తం 2,450 రకాలు జాతులు ఉన్నాయి. ఇందులో 1,744 వెన్నెముక లేనివి. మిగిలిన 706 వెన్నెముక కలిగినవి. తెలంగాణ అడవుల్లోని జంతుజాలంపై జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం చేసి పుస్తకం రూపొందించింది. అమ్రాబాద్, కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రాలతో పాటు ప్రాణహిత, శివారం, ఏటూరునాగారం, పాకాల, కిన్నెరసాని, మంజీరా, పోచారం ఏడు అభయారణ్యాలు, జాతీయ పార్కులైన కేబీఆర్, మృగవని, హరిణ వనస్థలిల్లో ఈ అధ్యయనం జరిగింది. ఈ పుస్తకాన్ని అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అరణ్యభవన్‌లో మార్చి 25న ఆవిష్కరించారు. కవ్వాల్, అమ్రాబాద్ పులుల సంరక్షణ కేంద్రాలు విశిష్ట జంతుజాలానికి కేంద్రంగా ఉన్నట్లు జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పేర్కొంది. తెలంగాణ అడవుల్లో మాత్రమే కనిపించే 82 రకాల జంతువుల్ని గుర్తించినట్లు వెల్లడించింది.

### డైనోసార్ల యుగంలో నివసించిన ఉడుమును కనుగొన్న శాస్త్రవేత్తలు



డైనోసార్ల యుగంలో నివసించిన ఉడుము వంటి క్షీరద శిలాజాన్ని చిలీ పటగోనియాలో శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఐదు దంతాలతో ఉండే ఈ జీవి యొక్క శిలాజ దవడ ఎముకలో ఒక భాగం ప్రసిద్ధ టోర్రెస్ డెల్ పైన్ జాతీయ ఉద్యానవనానికి సమీపంలో కనుగొన్నారు. అర్జెంటీనా నేచురల్ హిస్టరీ, లా ప్లాటా మ్యూజియం, చిలీ అంటార్కిటిక్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులతో కలిసి పనిచేస్తున్న చిలీ విశ్వవిద్యాలయ నిపుణులు సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్‌లో ఈ ఆవిష్కరణను ప్రచురించారు. ఈ జంతువుకు ఓరెథెరియం టజెన్ అని పేరు పెట్టారు. గ్రీకు, స్థానిక దేశీయ భాషలో దీనికి 'ఐదు దంతాల మృగం' అని అర్థం. ఈ జంతువు 72 నుంచి 74 మిలియన్ సంవత్సరాల క్రితం ఎగువ క్రెటేషియస్ కాలంలో మెసోజోయిక్ శకం చివరిలో నివసించినట్లు భావిస్తున్నారు. ఇది పూర్తిగా శాకాహారి అని కూడా గుర్తించారు. దీనిని గుర్తించడానికి ముందు, గత సంవత్సరం ఇదే ప్రాంతంలో ఎలుకల వంటి జీవి అయిన మగల్లనోడాన్ బైకాస్పెంశే యొక్క దంతాలను కూడా కనుగొన్నారు. అవి 38 నుంచి 46 మిలియన్ సంవత్సరాల క్రితం నివసించిన క్షీరదాలు అని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. వీటిని అమెరికా యొక్క దక్షిణ చివరలో కనుగొన్నారు.

### 121 ఏండ్లలో మూడోసారి ఉష్ణమండలంగా భారత్

గత 121 ఏండ్లలో మూడోసారి మార్చిలో భారతావనిలో వేడి వాతావరణం నెలకొందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. దేశవ్యాప్తంగా మార్చి నెలలో గరిష్ఠంగా 32.65 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. 1980-



Google: www.ourstudycircle.in/upscpdf/

2010 మధ్యకాలంలో సాధారణ ఉష్ణోగ్రత 31.24 డిగ్రీలుగా నిలిచింది. 2011 తర్వాత 2021 మార్చి ఉష్ణమానంగా నిలిచింది. దేశవ్యాప్తంగా కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే ఎక్కువగా నమోదయ్యాయి.

### సూర్యలంకలో తూర్పు పిల్లి గద్ద



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతి సిటిజన్ సైన్స్ సమన్వయకర్త బండి రాజశేఖర్, బాపట్లకు చెందిన జీవ వైవిధ్య మండలి సభ్యుడు రమణకుమార్ ఇటీవల గుంటూరు జిల్లా సూర్యలంక సముద్ర తీర సమీపంలోని అటవీ భూముల్లో తూర్పు పిల్లి గద్ద(సర్కస్ స్పిలోనోటస్)ను తొలిసారిగా గుర్తించారు. దీనికి ముందుకు వంగిన పదునైన ముక్కు, దృఢమైన కాళ్లు ఉంటాయని, తీక్షణమైన దృష్టితో చిన్న చిన్న జంతువులను వేటాడి ఆహారాన్ని సంపాదించుకుంటుందని వివరించారు. ఇది తూర్పు, మధ్య ఆసియా దేశాల్లో, మన దేశంలో అరుదుగా ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్, మిజోరాంలలో కనిపిస్తుంది.

### మహేంద్రగిరి బయోస్పియర్ రిజర్వ్ కోసం ఒడిశా ప్రతిపాదన




ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో రెండో బయోస్పియర్ రిజర్వ్‌గా దక్షిణ ప్రాంతంలోని మహేంద్రగిరిని ప్రతిపాదించింది. మహేంద్రగిరులు గజపతి జిల్లాలో 1501 మీటర్ల ఎత్తులో ఉన్నాయి. మహేంద్రగిరి బయోస్పియర్ రిజర్వ్ కమిటీ తయారు చేసిన సాధ్యాసాధ్య నివేదిక ఇక్కడి కొండల పర్యావరణ వ్యవస్థ హిమాలయాలు మరియు దక్షిణ భారతదేశం మధ్య వృక్ష, జంతుజాలాల మధ్య పరివర్తన ప్రాంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. దీనిపై కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ నిర్ణయం తీసుకుంటుంది. ఇటీవల ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంట్ ఆఫ్ మహేంద్రగిరి హిల్ కాంప్లెక్స్ పేరుతో జరిగిన ఒక వర్క్‌షాప్‌లో అనేకమంది పర్యావరణ వేత్తలు మహేంద్రగిరిని బయోస్పియర్ రిజర్వ్‌గా ప్రకటించుటకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొంతకాలం మహేంద్రగిరులలోని పురావస్తు ప్రాంతం యునెస్కో వారసత్వ జాబితాలో చేరింది. కావున ఇది బయోస్పియర్ రిజర్వ్‌గా ప్రకటించడం సులభమవుతుంది. మహేంద్రగిరిలో నివసించే సౌర మరియు కంధ తెగ ప్రజలు ఆదిమ జాతులు. ప్రతిపాదిత ప్రాంతంలో 1358 వృక్షజాతులతో రాష్ట్రంలోని 40 శాతం వృక్షజాలం ఉంది. ఐయుసిఎన్ ప్రకారం ఒడిశాలో 41 రకాల ఔషధ మొక్కలు ముప్పును ఎదుర్కొనే జాబితాలో ఉండగా, బయోస్పియర్ ప్రాంతంలో అవి 29 రకాలు ఉన్నాయి. ఇక్కడి జంతుజాలం జీవవైవిధ్యం 388 జంతు జాతులను కలిగి ఉంది. వాటిలో 165 రకాల పక్షులు, 27 జాతుల క్షీరదాలు, 23 రకాల జాతుల సరీసృపాలు, 3 రకాల తాబేళ్ళు, 15 రకాల ఉభయచరాలు మరియు 19 జాతుల బల్లులు ఉన్నాయి. సిమ్లిపాల్ బయోస్పియర్ రిజర్వ్ ఒడిశాలో మొదటిది ఇది 5569 చదరపు కిలోమీటర్లలో విస్తరించింది.

### చిల్కా సరస్సులో ఇర్రవడ్డీ డాల్ఫిన్ల సంఖ్య పెరుగుదల



చిల్కా డెవలప్‌మెంట్ అథారిటీ మరియు స్టేట్ వైల్డ్ లైఫ్ వింగ్స్ చిల్కా సరస్సులో డాల్ఫిన్‌ల జనాభాను లెక్కించగా అవి 146 నుంచి 162కు పెరిగాయి. చిల్కా సరస్సులో ఆక్రమణలకు వ్యతిరేకంగా చిల్కా డెవలప్‌మెంట్ అథారిటీ కఠినమైన చర్యలు తీసుకోవడంతో అంతరించిపోతున్న ఇర్రవడ్డీ డాల్ఫిన్ల జనాభా పెరిగింది. సరస్సులో సుమారు 25223 హెక్టార్లలో అక్రమ రొయ్యల చెరువులు ఉన్నాయి. 2019లో ఒడిశా హైకోర్టు రాష్ట్రంలోని చిత్తడి నేలల్లో రొయ్యల చెరువులను తీసివేయాలని ఆదేశించింది. 2018 నుంచి 15163 హెక్టార్లను ఆక్రమణ నుండి విడిపించింది. కోవిడ్-19 కారణంగా 2020లో పర్యాటక రంగంపై ఉన్న ఆంక్షలు డాల్ఫిన్లకు సుస్థిరతను పెంచాయి. వీటి జనాభా లెక్కల ప్రకారం సరస్సులో మూడు జాతులకు చెందిన 342 డాల్ఫిన్లు లభించాయి. గత సంవత్సరంలో ఈ జాతులలో 62 మాత్రమే ఉన్నాయి. ఈ సర్వే ప్రకారం సుమారు 281 హంప్ బ్యాక్ డాల్ఫిన్లు, 22 బాటిల్ ముక్కు డాల్ఫిన్‌లు కనిపించాయి. ఇర్రవడ్డీ డాల్ఫిన్లు ఐయుసిఎన్ రెడ్ లిస్ట్‌లో అంతరించిపోతున్న కేటగిరీ క్రింద చేర్చబడ్డాయి. ఒక లాగూన్‌లో అత్యధికంగా డాల్ఫిన్లు ఉన్నది చిల్కా సరస్సులోనే ఈ డాల్ఫిన్లు ప్రధానంగా మెకాంగ్ (చైనా), ఇర్రవడ్డీ (మయన్మార్) మరియు మహాకం (ఇండోనేషియా, బోర్నియో) అనే మూడు నదులలో కనిపిస్తాయి. చిల్కా సరస్సు ప్రపంచంలో రెండో అతిపెద్ద లాగూన్. 1981లో ఈ సరస్సు దేశంలో మొట్టమొదటి రామ్సర్ ప్రదేశంగా గుర్తించబడింది.

### ఐయుసిఎన్ రెడ్ లిస్ట్‌లో ఆఫ్రికల్ ఏనుగులు



ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్) సవన్నాలు మరియు అడవుల్లో నివసిస్తున్న ఆఫ్రికన్ ఏనుగులు అంతరించి పోయే ప్రమాదంలో ఉన్నాయని రెడ్ లిస్ట్‌లో చేర్చింది. ఇక్కడ వేటను అంతం చేయాలని అటవీ పరిరక్షణాధికారులు పిలుపునిచ్చారు. ఐయుసిఎన్ నూతన అసెస్‌మెంట్ ప్రకారం సవన్నాలోని ఆఫ్రికన్ ఏనుగులు అంతరించిపోతున్నట్లు గుర్తించింది. గత 50 సంవత్సరాల్లో సవన్నాలోని ఆఫ్రికన్ ఏనుగుల జనాభా 60 శాతం తగ్గిపోయినట్లు ఐయుసిఎన్ డాటా చెబుతోంది. గత 31 సంవత్సరాల్లో మధ్య ఆఫ్రికాలోని అడవుల్లో నివసిస్తున్న ఆఫ్రికా ఏనుగుల సంఖ్య 86 శాతం తగ్గిపోయింది. ప్రస్తుతం సవన్నా మరియు అడవుల్లో నివసిస్తున్న ఆఫ్రికా ఏనుగుల సంఖ్య 4,15,000. ఇక్కడ రెండు జాతులు ముఖ్యంగా ఆఫ్రికా ముళ్ళ పొదల్లో నివసించే ఏనుగులు మరియు ఆఫ్రికన్ చిన్న ఫారెస్ట్ ఏనుగులు ఇవి రెండు బూడిద రంగులో ఉంటాయి.

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

ఆల్ ఇన్ వన్ గ్రూప్

# తెలంగాణ



## తెలంగాణలో జాతీయ రహదారులకు రూ.1,005 కోట్లు



తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులకు 2020-21 సంవత్సరంలో రూ.1,005 కోట్లు మంజూరు చేసినట్లు రోడ్డు, రవాణా శాఖ మంత్రి గడ్కరీ తెలిపారు.

- ఎల్.బి.నగర్ నుంచి మల్కాపూర్ వరకు రహదారి ఆరు వరుసల విస్తరణ, సర్వీసు రోడ్ల నిర్మాణం, డ్రెయిన్లు, నడకదారులు, వంతెనల విస్తరణ, రహదారి భద్రత పెంపు పనులకు రూ.545.11 కోట్లు.
- రెండు వరుసలుగా ఉన్న జాతీయ రహదారి-163ను నాలుగు వరుసల విస్తరణ, రెయిలింగ్ నిర్మాణానికి రూ.317.19 కోట్లు.
- జడ్చర్ల-కల్వకుర్తి మార్గం (ఎన్‌హెచ్-167)లో జడ్చర్లలో నాలుగు వరుసల ఆర్వోబీ నిర్మాణం/పునర్నిర్మాణానికి రూ.45.81 కోట్లు.
- హైదరాబాద్-బెంగళూరు మార్గం (ఎన్‌హెచ్-44)లో రహదారి భద్రత పెంపునకు అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్ల పనులకు రూ.21.16 కోట్లు.
- హైదరాబాద్-భూపాలపట్నం (ఎన్‌హెచ్-163) రహదారి అభివృద్ధి, ఆరు వరుసల విస్తరణ, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.48.23 కోట్లు.
- నిజాంపేట్-బీదర్ (ఎన్‌హెచ్-161బి) రెండు వరుసల విస్తరణ, భూ సేకరణ, రెయిలింగ్ పనులకు రూ.27.79 కోట్లు.
- నకిరేకల్-నాగార్జునసాగర్ (ఎన్‌హెచ్-565) రహదారి అభివృద్ధి పనులు మంజూరు.

### రాష్ట్రంలో 4,540 కి.మీ.కు చేరిన జాతీయ రహదారులు

జాతీయ రహదారుల్లో తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటును అధిగమించింది. గత 6 నెలల్లో రికార్డు స్థాయిలో 716 కిలోమీటర్ల నేషనల్ హైవే (ఎన్‌హెచ్)లను కేంద్రం మంజూరు చేయడంతో ఈ ఘనత సాధించింది. దీంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల పొడవు 4,540 కిలోమీటర్లకు చేరింది. ప్రస్తుతం దేశంలో ప్రతి వంద చదరపు కి.మీ. భౌగోళిక ప్రాంతంలో సగటున 4.06 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్‌లు ఉన్నాయి. తాజా మంజూరుతో రాష్ట్ర సగటు 4.13 కి.మీ.కి చేరింది. అంటే జాతీయ సగటు కన్నా రాష్ట్రంలో 0.7 కిలోమీటర్లు అధికంగా ఈ రహదారులు ఉన్నాయి.

### రామగుండంలో దేశంలోనే అతిపెద్ద తేలియాడే సౌరశక్తి ప్రాజెక్ట్



దేశంలోనే అతిపెద్ద తేలియాడే సోలార్ ప్రాజెక్ట్ తెలంగాణా రాష్ట్రంలోని రామగుండంలో ఏర్పాటు కానుంది. దీని సామర్థ్యం 100 మెగావాట్లు. ఇది 2021 మే నాటికి ప్రారంభం కానుంది. రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ రిజర్వాయర్‌లో ఈ సౌరశక్తి ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తారు. ఈ రిజర్వాయర్ 450 ఎకరాల్లో ఉంది. జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ తమ కార్బన్ ఫుట్‌ప్రింట్స్‌ను తగ్గించడంతో పాటు 30 శాతం హరితశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్ట్ 4.5 లక్షల ఫోటో వోల్టాయిక్ ప్యానెల్స్‌తో ఏర్పాటు అవుతుంది. ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ॥ 423 కోట్లు. ప్రపంచంలోనే అతిపెద్ద తేలియాడే సోలార్ ప్రాజెక్ట్ కూడా మధ్యప్రదేశ్‌లోని నర్మదా నదిపై ఓంకారేశ్వర్ డ్యామ్‌లో రూ॥ 3000 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు అవుతున్న విషయం తెలిసిందే. అది 2022-23లో ప్రారంభం కానుంది. అయితే భారత్‌లో తొలి తేలియాడే సోలార్ ప్రాజెక్ట్ 2014లో కోల్‌కత్తాలో ప్రారంభం అయింది. ప్రస్తుతం దేశంలో అతిపెద్ద తేలియాడే సోలార్ ప్రాజెక్ట్ మాత్రం 500 కిలోవాట్ల సామర్థ్యంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో గల బనసూర సాగర్ రిజర్వాయర్‌లో ఉంది.

### తెలంగాణలో జాతీయ అంటు వ్యాధుల నియంత్రణ కేంద్రం ఏర్పాటు

తెలంగాణలో జాతీయ అంటు వ్యాధుల నియంత్రణ కేంద్రాన్ని (ఎన్‌సీడీసీ) నెలకొల్పడంపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ విషయమై తాజాగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసినట్లు వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. ఎన్‌సీడీసీ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంపై ఇప్పటికే కేంద్ర అధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించారు. హైదరాబాద్‌లో అంటు వ్యాధుల నియంత్రణ కేంద్రం ఏర్పాటైతే ప్రమాదకరమైన వైరస్‌లపై ఇక్కడే పరిశోధనలు చేయడానికి వీలుంటుంది. కరోనా, స్వైన్‌ఫ్లూ, బర్డ్‌ఫ్లూ, జీకా, గనేరియా, యాస్, వైరల్ హెపటైటిస్, రేబిస్, లెప్టోస్పైరోసిస్ వంటి వ్యాధుల నియంత్రణ, నిర్మూలనలో ఎన్‌సీడీసీ కీలకంగా వ్యవహరిస్తుంది. వ్యాధుల తీవ్రత అధికంగా ఉన్నప్పుడు తక్షణమే నిర్ధారణ పరీక్షలు, పరిశోధనలు, సత్వర చర్యలు, అవగాహన, శిక్షణ తదితర కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎన్‌సీడీసీ ఏర్పాటైతే శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఇతర మానవ వనరుల నియామకాలకయ్యే పూర్తి ఖర్చును కేంద్రమే భరిస్తుంది. దాదాపు రూ.25 కోట్ల వ్యయంతో అత్యాధునిక లేబొరేటరీని నిర్మించనున్నారు. దానితో రాష్ట్రంలో అంటువ్యాధులపై నిరంతర పరిశోధనలు కొనసాగే అవకాశం ఉంటుందని వైద్యారోగ్య శాఖ వర్గాలు చెబుతున్నాయి.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

### అరుదైన వ్యాధుల పరీక్షా కేంద్రంగా నిమ్స్



అరుదైన వ్యాధులను తొలిదశలో గుర్తించడం, మెరుగైన చికిత్స అందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలోని నిమ్స్‌లో అరుదైన వ్యాధుల పరీక్షా కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది. అలాగే హైదరాబాద్‌లోని 'సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నొస్టిక్స్ (సీడీఎఫ్‌డీ)'లో అరుదైన వ్యాధుల పరిశోధనకు ప్రాధాన్యమిచ్చింది. దేశం మొత్తం మీద అరుదైన వ్యాధుల నిర్ధారణ పరీక్షల కేంద్రాలను ఐదింటిని గుర్తించగా వాటిలో రాష్ట్రానికి చెందిన నిమ్స్ ఒకటి కాగా దేశవ్యాప్తంగా అరుదైన వ్యాధుల పరిశోధన, శిక్షణ, అవగాహనకు 8 కేంద్రాలను గుర్తించగా వాటిలో హైదరాబాద్‌లోని సీడీఎఫ్‌డీ ఒకటి కావడం విశేషం. అరుదైన వ్యాధులపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన జాతీయ విధానంలో ఈ విషయాలను పొందుపరిచింది.

### నానక్‌రామ్‌గూడలో మెడ్‌ట్రానిక్ ఇంజనీరింగ్, ఇన్నోవేషన్ కేంద్రం ప్రారంభం



మెడికల్ టెక్నాలజీ రంగంలో ఉన్న అమెరికా దిగ్గజం మెడ్‌ట్రానిక్ ఇంజనీరింగ్, ఇన్నోవేషన్ సెంటర్ (ఎంఈఐసీ)ను హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో ఏర్పాటు చేసింది. వంశీరామ్ బిల్డర్స్ నిర్మించిన టీఎస్ఆర్ టెక్ పార్క్‌లో 1,50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది కొలువు దీరింది. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు ఏప్రిల్ 7న ఈ ఫెసిలిటీని ప్రారంభించారు. అమెరికాకు చెందిన వైద్య పరికరాల తయారీ సంస్థ మెడ్‌ట్రానిక్ రూ. 1200 కోట్లతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో ప్రపంచస్థాయి వైద్య పరికరాల ఇంజనీరింగ్, ఆవిష్కరణలు చేయనుంది. అమెరికాలోని మిన్నెసోటా కేంద్రంగా మెడ్‌ట్రానిక్ పనిచేస్తున్నది. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లో పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని నిర్వహిస్తున్నది. అమెరికాకు బయట మెడ్‌ట్రానిక్ సంస్థ ఏర్పాటు చేసిన అతి పెద్ద ఇన్నోవేషన్ సెంటర్ ఇదే కావటం విశేషం.

### ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు ఉత్తర్వులు జారీ



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగుల 61 ఏళ్ల వయోపరిమితి చట్టం పెంపుపై గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ఆర్థికశాఖ మార్చి 30న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచుతూ తీసుకువచ్చిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఇటీవలే ఆమోదం తెలిపింది. పరిపాలనలో అనుభవం గడించిన ఉద్యోగుల సేవలను వినియోగించుకునేందుకుగాను వారి పదవీ విరమణ వయస్సును 61కి పెంచుతూ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయంతో 36 వేల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.

### ప్రభుత్వ రంగ ఉద్యోగులకూ పదవీ విరమణ వయసు పెంపు

రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా పదవీ విరమణ వయసు 61 ఏళ్లను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు, విశ్వవిద్యాలయాల్లో బోధనేతర సిబ్బందికీ దీనిని వర్తింపజేసేందుకు అనుమతిస్తూ ఏప్రిల్ 4న ఆదేశాలిచ్చింది. 2021 మార్చి 30 నుంచి అన్ని శాఖల ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 నుంచి 61 ఏళ్లకు పెంచిన విషయం తెలిసిందే.

### ఎఫ్‌డీఐల రాకలో తెలంగాణకు ఏడో స్థానం



విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు(ఎఫ్‌డీఐ)ల రాకలో దేశంలో తెలంగాణ 7, ఏపీ 14వ స్థానాల్లో నిలిచాయి. 2020 ఏప్రిల్ - డిసెంబరు మధ్య కాలంలో దేశంలోకి 51,470.22 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు రాగా అందులో తెలంగాణకు 859.96, ఆంధ్రప్రదేశ్‌కి 66.81 మిలియన్ డాలర్లు వచ్చాయి. దేశానికి వచ్చిన ఎఫ్‌డీఐల్లో తెలంగాణకు 1.67%, ఏపీకి 0.12% వాటా మాత్రమే దక్కింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ తెలిపారు. దేశంలో అత్యధిక మొత్తం ఎఫ్‌డీఐలు గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, తమిళనాడు, హర్యానాకు వెళ్లాయి. ఇందులో గుజరాత్, మహారాష్ట్రల వాటానే 68 శాతంగా ఉంది.

### ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి కేటీఆర్ ప్రసంగం

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాణ రక్షణ అంశంపై ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) ఏప్రిల్ 7న జపాన్ నుంచి దృశ్య మాధ్యమంలో నిర్వహించిన ప్రపంచ సాంకేతిక పాలన శిఖరాగ్ర సదస్సులో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీ రామారావు హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుంచి పాల్గొని ప్రసంగించారు. కరోనా వంటి మరో సంక్షోభాన్ని ఎదుర్కోవాలంటే ప్రపంచంలోని ప్రతి మానవుని ఆరోగ్య సమాచారాన్ని డిజిటలీకరించాలని మంత్రి కేటీ రామారావు సూచించారు. ఆరోగ్య వివరాల నమోదుపై ప్రభుత్వాలు చొరవ తీసుకోవడంతో పాటు ప్రజలను చైతన్య పరచాలన్నారు.

### సంక్షిప్త సమాచారం

- స్వచ్ఛ సర్వేక్షణ్-2021 ర్యాంకుల కోసం దేశ వ్యాప్తంగా చేపట్టిన పౌర స్పందన ప్రక్రియ ఫలితాలను మార్చి 31న విడుదల చేశారు. దీనిలో హైదరాబాద్ వరుసగా రెండో ఏడాది మొదటి స్థానంలో నిలిచింది. అహ్మదాబాద్ 2, సూరత్ 3వ స్థానాల్లో నిలిచాయి.
- తెలంగాణ రాష్ట్రంలో తయారవుతున్న సంప్రదాయ హస్త కళా కృతులకు ప్రపంచస్థాయి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు రూపొందించిన 'ఈ-గోల్కొండ' వెబ్ పోర్టల్ ప్రారంభమైంది.
- ఖమ్మం జిల్లాలోని ఐటీ హబ్ వద్ద రెండో ప్రాజెక్టుకు ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఏప్రిల్ 2న శంకుస్థాపన చేశారు.
- మహబూబ్‌నగర్ సమీపంలోని దివిటిపల్లిలో రూ. 2,000 కోట్ల పెట్టుబడులతో 100 ఎకరాల్లో న్యూ ఎనర్జీ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. పార్కులో ఎలక్ట్రిక్ వాహనాలు, లిథియం అయాన్ బ్యాటరీల (దేశంలో తొలిసారి) తయారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి.



Google: www.ourstudycircle.in/upscpdf/



# ఆంధ్రప్రదేశ్

## రూ.70,983.11కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్

రానున్న ఆర్థిక సంవత్సరం 2021-22లో తొలి మూడు నెలల (ఏప్రిల్, జూన్) కాలానికి వివిధ శాఖలు, రంగాల వారీగా వ్యయానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.70,983.11 కోట్లను కేటాయించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను మార్చిలో నిర్వహించడం సాధ్యం కాలేదు. మరోవైపు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఇంకా మిగిలిపోయి ఉండటం, కోవిడ్-19 వ్యాక్సినేషన్ కొనసాగుతున్న నేపథ్యంలో 2021-22 తొలి మూడు నెలల ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్ జారీకి మార్చి 26న కేబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్‌కు పంపగా మార్చి 28న ఆయన ఆమోదముద్ర వేశారు. దీంతో న్యాయశాఖ ఆర్డినెన్స్ గెజిట్ పబ్లికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ ఏప్రిల్ నుంచి జూన్ వరకు అన్ని రంగాల వ్యయానికి సంబంధించి ఓటాన్ అకౌంట్ కేటాయింపులతో మార్చి 28న జీవో జారీ చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలలకు రూ.70,983.11 కోట్ల వ్యయం అవుతుందని ఓటాన్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు నవరత్నాలకు సంబంధించి వివిధ పథకాలకు ఓటాన్ అకౌంట్‌లో వ్యయాలను ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020-21)లో సేవల కోసం అదనంగా రూ.7,955.66 కోట్లను మంజూరు చేస్తూ ఆర్డినెన్స్‌కు కూడా గవర్నర్ ఆమోదం తెలపడంతో ఆర్థిక శాఖ జీవో జారీ చేసింది.



- రాష్ట్రంలో తొలి మూడు నెలల కాలానికి ఆమోదించిన ఓటాన్ అకౌంట్‌లో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆ తర్వాత వ్యవసాయం, విద్యా రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించారు. సాంఘిక, వెనుకబడిన తరగతులు, స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంలో అన్ని కేటాయింపులూ కలిపి రూ.10 వేల కోట్లు దాటాయి. మొత్తం బడ్జెట్ ప్రతిపాదనలో ఏడోవంతు సంక్షేమానికే కేటాయించారు. ఆ తర్వాత వ్యవసాయానికి రెవెన్యూ వ్యయం కింద రూ.7,171.26 కోట్లు, పెట్టుబడి వ్యయం కింద రూ.167.64 కోట్లు కేటాయించారు. ఖరీఫ్‌కు ముందే రైతు భరోసా నిధులు చెల్లించాల్సి రావడంతో ఈ మొత్తం కేటాయించినట్లు చెబుతున్నారు. భారీ, మధ్యతరహా, చిన్న నీటిపారుదల రంగంలో ప్రాజెక్టుల కోసం సుమారు రూ.2,000 కోట్లు కేటాయించారు. ఈ రంగానికి మొత్తం మీద రూ.2,653 కోట్లు చూపారు. వైద్య ఆరోగ్య రంగానికి రూ.3,567 కోట్లు, విద్యారంగానికి సుమారు రూ.7,972 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి రూ.7,955.66 కోట్లతో అనుబంధ పద్దుకు ఆమోదం తెలిపారు. ఆ మేరకు ఆర్డినెన్సు జారీచేస్తూ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2020 నవంబరు 26 నుంచి 2021 మార్చి 31 వరకు శాఖల వారీగా తొలుత బడ్జెట్ కేటాయింపులకు మించి ఖర్చు చేయాల్సి వచ్చింది. ఆ అనుబంధ పద్దునూ మంత్రిమండలి ఆమోదించడంతో గవర్నర్‌కు పంపి ఆమోదం పొందారు. కన్సాలిడేటెడ్ ఫండ్ కింద రూ.13.59 కోట్లు, శాఖల వారీగా అదనపు ఖర్చుకు రూ.7,942.07 కోట్ల మేర ఆమోదం తెలిపారు.
- స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా 2021-22 ఆర్థిక సంవత్సరానికి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి నెలలో నిర్వహించడానికి సాధ్యపడని విషయం తెలిసిందే. అదే సమయంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ ఇంకా మిగిలిపోయి ఉండడంతో పాటు కోవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న పరిస్థితుల్లో 2021-22 ఆర్థిక సంవత్సరానికి తొలి మూడు నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు సంబంధించి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఆ మేరకు ఏప్రిల్ నుంచి జూన్ వరకు అన్ని రంగాలకు వ్యయం చేసేందుకు గాను ఆర్టికల్ 213(1) ప్రకారం రాజ్యాంగానికి అనుగుణంగా ఆర్డినెన్స్ జారీకి గవర్నర్ ఆమోదం తెలిపారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలోనూ కరోనా వైరస్ వ్యాప్తితో నెలకొన్న అత్యవసర పరిస్థితుల దృష్ట్యా తొలి మూడు నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆర్డినెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా మూడేళ్లుగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించడం ఇదే తొలిసారి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో సాధారణ ఎన్నికల కారణంగా తొలుత మూడు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించారు. అనంతరం పూర్తిస్థాయి బడ్జెట్‌ను కొత్త ప్రభుత్వం ఆమోదించుకుంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కరోనా కారణంగా బడ్జెట్ సమావేశాలకు ఆస్కారం లేకుండా పోయింది. దీంతో ఆ ఏడాదీ తొలుత ఓటాన్ అకౌంట్‌కు ఆర్డినెన్సు ఇచ్చారు. ప్రస్తుత (2021-22) ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల నేపథ్యంలో మళ్లీ ఓటాన్ అకౌంట్‌ను ఆర్డినెన్సు రూపంలో జారీ చేశారు. జూన్ నెలాఖరులోపు తిరిగి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆమోదించుకోవాల్సి ఉంటుంది.

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



## రాష్ట్రానికి రూ.2.31లక్షల కోట్ల నాబార్డు రుణసాయం

NABARD

రాష్ట్రంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వలు బ్యాంకుల ద్వారా ప్రాధాన్యతా రంగాలకు రూ. 2.31 లక్షల కోట్ల రుణ సహాయం అందించేందుకు అవకాశమున్నట్లు నాబార్డు (జాతీయ గ్రామీణ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు) రూపొందించిన స్టేట్ ఫోకస్ పేపర్ వెల్లడించింది. దీనిలో వ్యవసాయ రంగానికి రూ.1.67 లక్షల కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ 47,402 కోట్లు, ఎగుమతులు క్రెడిట్ కింద రూ.2,880 కోట్లు, విద్యా రంగానికి రూ 1,584 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ 14,335 కోట్లు, రెన్యువబుల్ ఎనర్జీకి రూ 461 కోట్లు, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వాల్వింగ్ బ్యాంకు క్రెడిట్ కింద రూ.513 కోట్లు, ఇతర రంగాలకు రూ.6,418 కోట్ల రుణాలు అందించేందుకు అవకాశముందని ఫోకస్ పేపర్లో పేర్కొన్నారు. ఈ పేపర్‌ను రిఫరెన్స్ డాక్యుమెంట్‌గా చేసుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళికను రూపొందించనుంది. గతేడాదితో పోలిస్తే నాబార్డు తన రుణ ప్రణాళికను 9 శాతం మేర పెంచింది. మార్చి 26న సచివాలయంలో 2021-22 దార్శనిక పత్రాన్ని(ఫోకస్ పేపర్) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్, నాబార్డు సీజీఎం సుధీర్‌కుమార్ జొన్నావర్, మంత్రి కన్నబాబు ఆవిష్కరించారు.

## రాష్ట్రంలో నదుల పునరుజ్జీవం కార్యక్రమం

ఎండిన నదులకు పునరుజ్జీవం తీసుకొచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'నదుల పునరుజ్జీవం' పేరుతో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఈ కార్యక్రమం కింద శ్రీకాకుళం జిల్లాలోని చంపావతి, ప్రకాశంలో గుండ్లకమ్మ, అనంతపురంలో పెన్నా, కర్నూలులో హంద్రీ, వైఎస్సార్ జిల్లాలో పాపాఘ్ని, చిత్తూరు జిల్లాలో స్వర్ణముఖి నదులను ఎంపిక చేశారు. తమిళనాడులోని నాగా నది విషయంలో వచ్చిన సత్ఫలితాల స్ఫూర్తితో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ పథకం నిధులను ఉపయోగించనున్నారు. కార్యక్రమంలో భాగంగా ఒక్కో నది పునరుజ్జీవానికి మూడేళ్లలో రూ.50-70 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. తమిళనాడులో ఎండిపోయిన నాగా నది పునరుజ్జీవ నానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ (ఆర్ట్ ఆఫ్ లివింగ్)కు చెందిన 'వ్యక్తి వికాస కేంద్ర ఇండియా' సంస్థ చేసిన కృషి సత్ఫలితాలను ఇచ్చింది. ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ పథకానికి రూపకల్పన చేశారు. కర్ణాటకలో కూడా మరో నదికి పనిచేసిన అనుభవం ఈ సంస్థకు ఉండడంతో ఏపీ ప్రభుత్వం ఈ సంస్థతో ఎంఓయూ కుదుర్చుకుంది. దీంతో నదుల పునరుజ్జీవం కార్యక్రమానికి వ్యక్తి వికాస కేంద్ర సహకారం అందించనుంది.

## కృష్ణపట్నం పోర్టులో అదానీ గ్రూపుకు 100 శాతం వాటా



నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు పూర్తిగా అదానీ గ్రూపు చేతికి వచ్చింది. ఈ పోర్టులో ఇప్పటికే 75% వాటా ఉండగా, విశ్వ సముద్ర హోల్డింగ్స్ అనే సంస్థ నుంచి రూ 2,800 కోట్లకు 25% వాటాను కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకున్నట్లు అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ ఏప్రిల్ 6న వెల్లడించింది. కృష్ణపట్నం పోర్టును హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న నవయుగ గ్రూపు నిర్మించింది. నవయుగ నుంచి గత ఏడాది(2020) అక్టోబరులో 75% వాటాను అదానీ గ్రూపు కొనుగోలు చేసింది. అప్పట్లో దీనికి రూ.13,675 కోట్ల సంస్థాగత విలువ కట్టారు. ఇటీవల విశాఖ సమీపంలోని గంగవరం పోర్టును సైతం అదానీ గ్రూపు పూర్తిగా సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. చెన్నైకు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణపట్నం పోర్టు అతి తక్కువ సమయంలోనే తూర్పు తీరంలో అత్యంత ముఖ్యమైనదిగా ఎదిగింది. ఈ పోర్టు నుంచి ఇనుప ఖనిజం, బొగ్గు, వంట నూనెలు . మరిన్ని రకాల సరకులు భారీగా రవాణా అవుతున్నాయి.

## క్షయ నివారణలో శ్రీకాకుళం జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు

క్షయ వ్యాధి నివారణలో శ్రీకాకుళం జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా 73 జిల్లాల్లో ఇటీవల టీబీ ఎలిమినేషన్ (క్షయ నివారణ) సర్వే చేపట్టింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు పాల్గొన్నాయి. సర్వేలో 2015, 2020 సంవత్సరాల్లోని కేసులను పరిపోల్చగా జిల్లాలో 20 శాతం తగ్గుదల కనిపించడాన్ని అధికారులు గుర్తించి కాంస్య పతకానికి ఎంపిక చేశారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 25న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్, సహాయమంత్రి అశ్వినీ కుమార్ చౌబే నుంచి జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ అనురాధ పతకం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## వలంటీర్ల సత్కార ప్రారంభ కార్యక్రమం



ఉగాది పండుగ సందర్భంగా వలంటీర్ల సేవలకు గుర్తింపుగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట సేవా పురస్కారాలు అందజేసే కార్యక్రమాన్ని సీఎం జగన్ ఏప్రిల్ 12న కృష్ణా జిల్లా పెనమలూరు నియోజక వర్గంలో ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా వలంటీర్ల సత్కారాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ తొలిరోజు 18,576 మంది వలంటీర్ల ఖాతాల్లోకి రూ.18,93,36,000 నగదు ప్రోత్సాహకాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశారు. వలంటీర్ల విజయాలను తెలియచేస్తూ ప్రచురించిన ప్రత్యేక బుక్‌లెట్‌ను సీఎం జగన్ ఆవిష్కరించారు. మూడు కేటగిరీలలో మొత్తం 2,22,990 మంది గ్రామ, వార్డు వలంటీర్లను ప్రభుత్వం సత్కరిస్తోంది. మొత్తం రూ.228.74 కోట్ల నగదు బహుమతితో పాటు అవార్డులు అందచేస్తోంది. 'సేవావజ్ర' అవార్డు గ్రహీతలకు రూ.30 వేల నగదు, పతకం, సర్టిఫికెట్, శాలువాతో పాటు బ్యాడ్జి ప్రదానం చేస్తారు. 'సేవారత్న' అవార్డు గ్రహీతలు రూ.20 వేల నగదు, పతకం, సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జి అందుకుంటారు. 'సేవామిత్ర' కేటగిరీలో రాష్ట్రవ్యాప్తంగా 2,18,115 మంది వలంటీర్లను సత్కరిస్తారు. రూ.10 వేల నగదు, సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జి ప్రదానం చేస్తారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## కర్నూలు ఎయిర్‌పోర్టుకు 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' పేరు



ఓర్వకల్లులో కర్నూలు విమానాశ్రయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్చి 25న ప్రారంభించి, జాతికి అంకితమిచ్చారు. కర్నూలు విమానాశ్రయానికి 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' పేరు పెట్టారు. ఇండిగో సంస్థ రెండేళ్ల పాటు కర్నూలు నుంచి బెంగళూరు, చెన్నై, విశాఖ నగరాలకు విమాన సర్వీసులను నడపనుంది. స్వాతంత్ర్యానికి వందేళ్ల క్రితమే, 1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే, 1847లోనే కర్నూలు గడ్డపై బ్రిటిష్ పరాయి పాలకుల గుండెల్లో నిద్ర పోయిన మహా సమరయోధుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి అని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కొనియాడారు. 1846 జూన్ నెలలో మొదలైన నర్సింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరి 22న ఆయన మరణంతో ముగిసింది. చరిత్ర గుర్తించని ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా ఇది కీర్తి కెక్కింది.

### మూగజీవాల కోసం అంబులెన్స్‌లను ప్రారంభించనున్న ప్రభుత్వం



గ్రామాల్లో 104 అంబులెన్స్‌ల ద్వారా పేదలకు వైద్య సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మూగజీవాలకూ అదే తరహాలో వైద్య సదుపాయాలు కల్పించనుంది. ఇందుకోసం నియోజక వర్గానికి ఒకటి చొప్పున సంచార పశు వైద్యశాలలను తీసుకురావాలని నిర్ణయించింది. వీటి నిమిత్తం ఏటా రూ.56.70 కోట్లు ఖర్చు చేయనుంది. 2019 లైవ్‌స్టాక్ (పశు సంపద) సెన్సెస్ ప్రకారం రాష్ట్రంలో 46 లక్షల ఆవులు, 62.19 లక్షల గేదెలు, 1.76 కోట్ల గొర్రెలు, 55.22 లక్షల మేకలు, 92 వేల పందులతో పాటు 10.79 లక్షల పౌల్ట్రీ సంపద ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆవులు, గేదెలు, దున్నపోతులు, మేకలు, గొర్రెలు, పెంపుడు కోళ్లకు.. అర్బన్ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు పెంచుకునే కుక్కలు, పిల్లులు, ఇతర పెంపుడు జంతువులు, పక్షులకు వాటి యజమానుల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే సంచార పశు వైద్యశాలలను తీసుకురానున్నారు. ఈ సంచార వైద్యశాల సేవలు 24 గంటలూ పొందేందుకు '1962'తో టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా ఏర్పాటు చేశారు.

### మధ్యప్రదేశ్‌లో ఏపీఎండీసీ బొగ్గుగనికి పర్యావరణ అనుమతి

ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)కి మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీలో కేటాయించిన బొగ్గు గనుల తవ్వకానికి కేంద్ర పర్యావరణశాఖ నిపుణుల మదింపు కమిటీ ఆమోదముద్ర వేసింది. 1298 హెక్టార్లలో ఏటా 50 లక్షల టన్నుల బొగ్గు వెలికి తీయడానికి అవకాశం ఉన్న సులియారీ కోల్ మైనింగ్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వడానికి సిఫార్సు చేస్తున్నట్లు నిపుణుల కమిటీ పేర్కొంది.

### విశాఖపట్నం మెడ్‌టెక్ జోన్‌లో ట్రాన్సాసియా బయో మెడికల్స్ ప్రారంభం



ఆసియాలో అతిపెద్ద బయో మెడికల్స్ తయారీ కేంద్రంగా 35 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాఖ మెడ్‌టెక్ జోన్‌లో నిర్మించిన ఇన్ విట్రో డయాగ్నొస్టిక్ (ఐవీడీ) కంపెనీ 'ట్రాన్సాసియా బయో మెడికల్స్' ప్రారంభమైంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి వర్చువల్ విధానంలో ఏప్రిల్ 13న ఈ కంపెనీని ప్రారంభించారు. రూ.30 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన ఈ కంపెనీలో కోవిడ్-19 ఐజీజీ ఎలిసా టెస్ట్ కిట్స్, ఆర్టీపీసీఆర్ కిట్స్, ర్యాపిడ్ కిట్స్ వంటి వాటిని తయారు చేయనున్నారు.

### వైఎస్సార్ బీమా పరిహారం విడుదల

వైఎస్సార్ బీమా పథకానికి అర్హులైనప్పటికీ బ్యాంకుల్లో ఎన్‌రోల్ కాకుండా మిగిలిపోయి దురదృష్టవశాత్తు మృతి చెందిన 12,039 మందికి సంబంధించిన రూ.254 కోట్ల పరిహారాన్ని మార్చి 31న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరినీ వైఎస్సార్ బీమా పరిధిలోకి తేవాలనే లక్ష్యంతో గతేడాది(2020) అక్టోబరు 21న రాష్ట్ర ప్రభుత్వం రూ.510 కోట్ల బీమా ప్రీమియం చెల్లించింది. బియ్యం కార్డులున్న 1.41 కోట్ల కుటుంబాల్లో 70 ఏళ్లు దాటిన వాళ్లు, బీమా వర్తించని వారిని పక్కన పెడితే 1.31 లక్షల కుటుంబాలకు వర్తిస్తుందని గుర్తించారు

### వీఎంఆర్‌డీఏ పరిధిలోకి విశాఖపట్నంలోని 431 గ్రామాలు

విశాఖపట్నం జిల్లాలోని గిరిజనేతర ప్రాంతం మొత్తాన్నీ విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) పరిధిలోకి తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 23న నోటిఫికేషన్ జారీ చేసింది. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, రావికమతం, బుచ్చయ్య పేట, నాతవరం, కె.కోటపాడు, దేవరపల్లి, మాకవరపాలెం, కోటవురట్ల, గొలుగొండ, రోలుగుంట, చీడికాడ మండలాల పరిధిలోని 431 గ్రామాలు, 2,28,019 హెక్టార్ల (2,280.19 చదరపు కి.మీ.) భూమిని వీఎంఆర్‌డీఏలో చేర్చింది. విశాఖపట్నం జిల్లాలో మొత్తం 43 మండలాలు ఉన్నాయి. అందులో 19 మండలాలు ఇప్పటికే వీఎంఆర్‌డీఏ పరిధిలో, 11 మండలాలు ఏజెన్సీలో ఉన్నాయి. వీటిని మినహాయించి మిగతా 13 మండలాల్లోని అన్ని గ్రామాల్నీ వీఎంఆర్‌డీఏలో విలీనం చేశారు.

### జులై 8 నుంచి 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమం

రాష్ట్రంలోని గ్రామాలన్నింటినీ పరిశుభ్రంగా ఉంచాలని, వాటిని 'స్వచ్ఛ' గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో మాదిరి గ్రామాల్లోనూ ప్రతిరోజూ ఇంటింటి నుంచి చెత్తను సేకరించడం, ప్రతిరోజూ రోడ్లను ఊడ్చే కార్యక్రమాలను చేపట్టనుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి రోజైన జులై 8వ తేదీ నుంచి 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' పేరుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. గ్రామాల్లోని వీధుల్లో చెత్తకుప్పలు ఉండరాదు. ఇళ్ల మధ్య నీటిగుంతలు కనిపించకూడదు. రోడ్లపై చెత్త, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండరాదు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

వీధులన్నీ పరిశుభ్రంగా ఉండాలి. అనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపడుతోంది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 100 రోజులపాటు ఈ బృహత్తర కార్యక్రమం కొనసాగుతుంది. వీధుల్లో చెత్తకుప్పలు లేని చెత్తకుండీలు సైతం అవసరం లేని ఇళ్ల మధ్య నీటి గుంతలకు తావులేని పూర్తి పరిశుభ్రమైన గ్రామంగా ఉండడానికి ప్రతిరోజూ ఎలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలో, వాటన్నింటినీ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో జులై 8వ తేదీ నుంచి వంద రోజుల పాటు పంచాయతీరాజ్ శాఖ అధికారులే అమలు చేసి చూపిస్తారు. ఈ వంద రోజుల కార్యక్రమానికయ్యే ఖర్చును పంచాయతీరాజ్ శాఖ నిధుల నుంచే వ్యయం చేస్తారు

### సాగులో సాంకేతికత వినియోగంపై ఏపీకి మైక్రోసాఫ్ట్ సాయం

ఆంధ్రప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాల్లో వ్యవసాయంలో సాంకేతికత వినియోగంపై ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ సాయం అందించనుంది. ఈ మేరకు ఆ సంస్థతో కేంద్ర వ్యవసాయ శాఖ ఏప్రిల్ 14న ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా, రాజస్థాన్‌ల్లోని 100 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టులో మైక్రోసాఫ్ట్ స్థానిక భాగస్వామి కార్ఫ్‌డాటాతో కలిసి భాగస్వామ్యమైంది. ఈ మేరకు థర్డ్‌పార్టీ ఒప్పందం చేసుకుంది.

### ఆర్‌బీకే ఛానల్‌ను ప్రారంభించిన సీఎం జగన్

వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన ఆర్‌బీకే ఛానల్‌ను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్చి 18న ప్రారంభించారు. పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం తదితర అంశాలపై రైతు భరోసా కేంద్రాల్లోని స్మార్ట్ టీవీల ద్వారా సమాచారం ఇచ్చేందుకు ఆర్‌బీకే (రైతు భరోసా కేంద్రం) ఛానల్ దోహదపడుతుంది.

### ఫడ్‌నా లిఖ్‌నా అభియాన్ ప్రారంభం



రాష్ట్రంలో ఫడ్‌నా లిఖ్‌నా అభియాన్ (అక్షరాస్యత కార్యక్రమం) ప్రారంభమైంది. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ భవనంలో ఏప్రిల్ 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పడ్‌నా లిఖ్‌నా అభియాన్‌లో భాగంగా చదువు వయసు దాటిపోయిన 3,28,000 మందికి 40 రోజుల్లో చదవడం, రాయడం నేర్పుతామని మంత్రి తెలిపారు. చదువు లేని 15 ఏళ్ల వయసు దాటిన వారిని బడికి తీసుకొస్తామన్నారు.

### రూ.167 కోట్లతో పశుగ్రాసం అభివృద్ధి పథకం

రాష్ట్రంలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.167 కోట్లతో బహువార్షిక పశుగ్రాసాల అభివృద్ధి పథకాన్ని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు శ్రీకాకుళం జిల్లాలోని పలాస-కాశీబుగ్గలో ఏప్రిల్ 1న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.

### విశాఖపట్నంలో వైజాగ్ టెక్ పార్క్

విశాఖపట్నంలో డేటా సెంటర్, బిజినెస్ పార్క్ నెలకొల్పేందుకు వైజాగ్ టెక్ పార్క్ (వీటీపీఎల్) పేరిట అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది. దీని అధీకృత మూలధనం రూ.5 లక్షలుగా ఉంటుందని పేర్కొంది. విశాఖపట్నంలో సమీకృత డేటా సెంటర్ పార్క్‌తో పాటు టెక్నాలజీ/బిజినెస్ పార్క్ అభివృద్ధి చేసే లక్ష్యంతో వీటీపీఎల్ ఏర్పాటైందని అదానీ తెలిపింది.

### అదానీ గ్రూపు ఆధీనంలోకి గంగవరం పోర్టు

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం సమీపంలోని గంగవరం పోర్టు లిమిటెడ్(జీపీఎల్) పూర్తిగా అదానీ గ్రూపు ఆధీనంలోకి వచ్చింది. ఈ పోర్టు కంపెనీలో ప్రమోటర్ అయిన డీవీఎస్ రాజు కుటుంబానికి ఉన్న 58.1% వాటాను అదానీ గ్రూపు సంస్థ అయిన అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ లిమిటెడ్ రూ.3,604 కోట్లకు కొనుగోలు చేసింది. గంగవరం పోర్టు కంపెనీలో విదేశీ సంస్థ అయిన వార్‌బర్గ్ పింకస్‌కు ఉన్న 31.5% వాటాను ఇటీవల అదానీ పోర్ట్స్ సంస్థ రూ.1,954 కోట్లకు కొన్న విషయం తెలిసిందే. తాజాగా డీవీఎస్ రాజు వాటానూ సొంతం చేసుకోవడంతో గంగవరం పోర్టు కంపెనీలో 89.6% వాటా అదానీ గ్రూపు చేతికి వచ్చినట్లు అవుతోంది. ఇక మిగిలిన 10.4% వాటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతిలో ఉంది. గంగవరం పోర్టు ఆంధ్రప్రదేశ్‌లోని రెండో అతి పెద్ద నాన్-మేజర్ పోర్టు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో 2059 వరకు కన్సెషన్ ఒప్పందం కింద ఈ పోర్టును డీవీఎస్ రాజు ఆధ్వర్యంలోని గంగవరం పోర్టు కంపెనీ అభివృద్ధి చేసి నిర్వహిస్తోంది. దాదాపు 1800 ఎకరాల్లో 9 బెర్తులతో రూపుదిద్దుకున్న ఈ పోర్టు వార్షిక సామర్థ్యం 6.4 కోట్ల టన్నులు. 2 లక్షల డీడబ్ల్యూటీ పరిమాణంలోని భారీ సరకు రవాణా ఓడలూ ఈ పోర్టుకు రాకపోకలు సాగించే వీలుంది. బొగ్గు, ఇనుప ఖనిజం, ఎరువులు, సున్నపురాయి, బాక్సైట్, పంచదార, అల్యూమినియం, స్టీలు ఈ పోర్టు నుంచి ఎక్కువగా రవాణా అవుతున్నాయి.

### సంక్షిప్త సమాచారం

- ప్రతిష్ఠాత్మకమైన అమెరికా కార్నర్ (అమెరికా స్పేస్) దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. దేశంలో అహ్మదాబాద్ తరువాత అమెరికా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో కార్నర్ ఇది.
- విజయవాడ డివిజన్ నుంచి తొలి కిసాన్ రైలు నూజివీడు రైల్వేస్టేషన్ నుంచి దిల్లీకి మామిడి ఎగుమతులతో ప్రారంభమైంది. రైల్వేశాఖ సరకు రవాణాపై 50 శాతం రాయితీ ఇస్తోంది.
- రెండో సబర్మతిగా పేరుగాంచిన నెల్లూరు జిల్లా పల్లెపాడులోని పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో భారతీయ తపాలా శాఖ ప్రత్యేక తపాలా కవర్‌ను విడుదల చేసింది.
- అనకాపల్లి బెల్లం పొడరుకు ఇండియన్ పేటెంట్ లభించింది. ఈ విషయాన్ని గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి ప్రకటించారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# ఇతర రాష్ట్రాల సమాచారం

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## 'ఢిల్లీ ప్రభుత్వమంటే లెఫ్టినెంట్ గవర్నరే' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం




ఢిల్లీలో ప్రభుత్వం అంటే లెఫ్టినెంట్ గవర్నరే అని తేల్చిచెప్పే 'గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (అమెండ్‌మెంట్) బిల్ 2021'కి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్ని మార్చి 28న కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా వెల్లడించింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ)కి ప్రజా ప్రభుత్వం కన్నా ఎక్కువ అధికారాలు కల్పించే ఈ బిల్లును లోక్‌సభ మార్చి 22న ఆమోదించింది. ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వం' సవరణ (జీఎన్‌సీటీడీ)'బిల్లు-2021ను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి సభలో ప్రవేశ పెట్టారు. ఈ బిల్లును తీసుకురావాల్సిన పరిస్థితులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి సభకు వివరించారు. ఢిల్లీ ప్రభుత్వం ఎవరనే అంశానికి సంబంధించి కొన్ని విషయాల్లో గందరగోళం నెలకొందని, దీన్ని తొలగించేందుకే ఈ బిల్లును తెచ్చామని తెలిపారు. బిల్లు ప్రకారం ఢిల్లీలో ప్రభుత్వం అంటే లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ), అంతేకాక ఢిల్లీ ప్రభుత్వం ఎలాంటి ఎగ్జిక్యూటివ్ చర్యకైనా ఎల్‌జీ అనుమతి తీసుకోవడం తప్పనిసరి.

### కాశీ జ్ఞాన్‌వాపీ మసీదుపై సర్వేకు యూపీ కోర్టు ఆదేశం



వారణాసి కాశీ విశ్వనాథుని ఆలయం పక్కన ఉన్న జ్ఞాన్‌వాపీ మసీదును సర్వే చేయాలని పురావస్తు శాఖ (ఏఎస్ఐ)ను స్థానిక కోర్టు ఆదేశించింది. పురాతన విశ్వేశ్వరుడి గుడిని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కూలగొట్టించి ఆ శిథిలాలతో అక్కడే మసీదు నిర్మించాడంటూ మూడు దశాబ్దాల క్రితం దాఖలైన ఓ పిటిషన్‌పై ఈ ఆదేశాలు ఇచ్చింది. సర్వేకు పురావస్తు నిపుణులు ఐదుగురితో కమిటీని ఏర్పాటు చేయాలని, వారిలో ఇద్దరు మైనారిటీ వర్గానికి చెందినవారు ఉండాలని ఏఎస్ఐను కోర్టు ఆదేశించింది. ఈ కమిటీకి పరిశీలకుడిగా ప్రముఖ విద్యావేత్తను నియమించాలని తెలిపింది. స్థానిక కోర్టు ఆదేశాలను హైకోర్టులో సవాల్ చేస్తామని సున్నీ వక్ఫ్ బోర్డు తెలిపింది.

### నాగా తిరుగుబాటుదారులతో కాల్పుల విరమణ మరో ఏడాది పొడిగింపు

నాగాలాండ్‌లోని మూడు తిరుగుబాటు దళాలతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్/ఎన్‌కే, నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్/రిఫార్మేషన్, నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్/కే-ఖాంగో దళాలతో ఏర్పర్చుకున్న ఈ ఒప్పందాలను 2022 ఏప్రిల్ వరకూ పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 12న ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ మూడు దళాల మాతృ సంస్థ అయిన నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఎన్ఎస్‌సీఎన్)-ఐఎం కేంద్రంతో 1997లో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకుంది. స్వాతంత్ర్యానంతరం నాగాలాండ్‌లో మొదలైన సుదీర్ఘ తిరుగుబాటుకు పరిష్కారం దిశగా అప్పుడు తొలి అడుగు పడింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం 2015 ఆగస్టులో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ఎన్ఎస్‌సీఎన్-ఐఎం ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంపై సంతకం చేసింది. అయితే ఆ సంస్థ నాగాలాండ్‌కు ప్రత్యేక జెండా, రాజ్యాంగం కోసం పట్టుబడుతుండటంతో కేంద్రం జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపించడం లేదు.

### మయన్మార్ శరణార్థులపై ఉత్తర్వులను ఉపసంహరించుకున్న మణిపూర్



మయన్మార్ నుంచి వస్తున్న శరణార్థులకు ఆహారం, ఆవాసం కల్పించొద్దంటూ మణిపూర్ ప్రభుత్వం మార్చి 26న ఆదేశాలు ఇచ్చింది. అయితే దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆ ఆదేశాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రభుత్వం మార్చి 30న ప్రకటించింది. మయన్మార్‌లో చెలరేగిన సైనిక హింసాకాండతో అక్కడి ప్రజలు దేశం విడిచి పారిపోతున్నారు. ఈ క్రమంలో వేలాది మంది మయన్మార్ వాసులు భారత్‌కు వలస వచ్చే అవకాశమున్న నేపథ్యంలో వారిని కట్టడిచేసేందుకు సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్ ఇటీవల చర్యలకు ఉపక్రమించింది. వలసదారులకు భోజన సదుపాయం, వసతి కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయొద్దంటూ, మార్చి 26న చందేల్, టెంగ్నోపాల్, కామ్‌జాంగ్, ఉఖ్రుల్, చూరాచాంద్‌పూర్ జిల్లా డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న వారిని సున్నితంగా వెనక్కి తిప్పి పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే గాయాలపాలై వచ్చిన వారికి మానవతా దృక్పథంతో వైద్యసేవలు అందించాలని సూచించింది. మయన్మార్‌లో ప్రజాస్వామ్యాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో సైన్యం ప్రజలపై కాల్పులు జరపడం అక్కడ సర్వసాధారణమై పోయింది. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు దాదాపు 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ప్రాణాలు కాపాడుకునేందుకు చాలా మంది పొరుగు దేశాలకు వలస వెళ్తున్నారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# ఆర్థికాంశాలు



## ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగింపు

కీలక పాలసీ వడ్డీ రేట్లు అయిన రెపో రేటు, రివర్స్ రెపో రేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ఆధ్వర్యంలో సమావేశమైన ఆర్‌బీఐ పరపతి విధాన కమిటీ(మానిటరీ పాలసీ కమిటీ -ఎంపీసీ) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతం ఉన్న 4 శాతం రెపో రేటు, 3.35 శాతం రివర్స్ రెపో రేటు వరుసగా ఐదోసారి యథాతథంగా కొనసాగనున్నాయి. వృద్ధికి మద్దతుగా కీలకమైన వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పులు చేయడం లేదని ఏప్రిల్ 7న ఆర్‌బీఐ ఎంపీసీ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2021-22) జీడీపీ 10.5 శాతం వృద్ధిని నమోదు చేస్తుందన్న గత సమీక్ష సందర్భంగా వేసిన అంచనాలను ఆర్‌బీఐ ఎంపీసీ కొనసాగించింది. అదే సమయంలో పెరుగుతున్న కరోనా కేసులు దీనిపై అనిశ్చితికి దారితీసినట్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

## 2031-32 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



భారత్ ఆర్థిక వ్యవస్థ 2031-32 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని బ్యాంక్ ఆఫ్ అమెరికా (బీఓఏ) సెక్యూరిటీస్ తన తాజా నివేదికలో పేర్కొంది. నిజానికి 2028-29 ఆర్థిక సంవత్సరం నాటికే భారత్ ఈ స్థాయిని అందుకోవాల్సి ఉన్నప్పటికీ, కరోనా ప్రతికూలతలు భారత్ వృద్ధి వేగాన్ని అడ్డగించాయని వివరించింది. యువత అధికంగా ఉండడం, ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిపక్వత భారత్ ఆర్థిక వ్యవస్థకు సానుకూలతలని నివేదిక వివరించింది. గడిచిన ఎనిమిది సంవత్సరాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) సమర్థవంతమైన స్థాయిలో విదేశీ మారకద్రవ్య నిల్వలను (ప్రస్తుతం దాదాపు 550 బిలియన్ డాలర్లు) నిర్వహిస్తోందని, రూపాయి స్థిరత్వానికి, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి ధోరణుల నుంచి భారత్‌ను రక్షించడానికి ఈ చర్య దోహదపడుతుందని బ్యాంక్ ఆఫ్ అమెరికా విశ్లేషించింది. ఇక భారత్ బ్యాంకింగ్ మొండి బకాయిల సమస్య పరిష్కారంలో 'బ్యాడ్ బ్యాంక్' ఏర్పాటు ఆలోచన మంచి ఫలితాలను అందిస్తుందని వివరించింది. అయితే తీవ్ర స్థాయిలో ఉన్న క్రూడ్ ఆయిల్ ధరలు ఆర్థిక వ్యవస్థకు ఆందోళనకరమైన అంశంగా పేర్కొంది. 2024-25 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకోవాలన్నది భారత్ లక్ష్యం. ప్రస్తుతం అమెరికా, చైనాలు (వరుసగా దాదాపు 16, 10 ట్రిలియన్ డాలర్లు) ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మొదటి రెండవ స్థానాల్లో ఉండగా, జపాన్ ఆర్థిక వ్యవస్థ మూడవ స్థానంలో ఉంది. జర్మనీ, భారత్‌లు నాలుగు, ఐదు స్థానాల్లో నిలుస్తు న్నాయి. 2019-20లో భారత్ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 2.65 ట్రిలియన్ డాలర్లు కాగా, 2020లో జపాన్ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 4.87 ట్రిలియన్ డాలర్లు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ పరిమాణం దాదాపు 3.8 ట్రిలియన్ డాలర్లు.

## రూ.5 లక్షల వరకు జమపై పీఎఫ్‌కు పన్ను మినహాయింపు

భవిష్య నిధి(పీఎఫ్)లో వడ్డీపై పన్ను మినహాయింపు పొందడానికి పరిమితిని కొన్ని నిర్దిష్ట కేసుల విషయంలో గరిష్ఠంగా రూ.5 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పీఎఫ్ ఖాతాలో ఉద్యోగుల, యాజమాన్యాల వాటా కలిపి ఏడాదిలో రూ.2.50 లక్షలకు మించి జమ అయినట్లయితే దానిపై లభించే వడ్డీకి పన్ను పడుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఆర్థిక బిల్లుపై మార్చి 23న లోక్‌సభలో జరిగిన చర్చకు నిర్మల సమాధానమిస్తూ పీఎఫ్ పరిమితి గురించి ప్రస్తావించారు.

## కొత్త 20 రూపాయల నాణేలు మార్కెట్లో విడుదల



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) 2020 మార్చి7న విడుదల చేసిన కొత్త 20 రూపాయల నాణేలు మార్కెట్లో చలామణిలోకి వచ్చాయి. ప్రస్తుతం ఉన్న రూ. 1, రూ. 2, రూ. 5, రూ. 10 నాణేలకు అదనంగా కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా రూ.20 నాణేలను అందుబాటులోకి తెచ్చింది. 12 కోణాల బహుభుజ ఆకృతిలో ఉండే ఈ 20 రూపాయల నాణెంపై ధాన్యపు గింజలు ముద్రించి ఉంటాయి. దేశీయంగా వ్యవసాయ రంగానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేసేలా దీన్ని రూపొందించారు. రూ.20 నాణెం బరువు సుమారు 8.54 గ్రాములు, వ్యాసం 27 మిల్లీమీటర్లుగా ఉంటుంది. అంధులు కూడా సులువుగా గుర్తించగలిగే రీతిలో వీటిని రూపొందించారు.

## డబ్ల్యూఎల్‌పీ రెండో హబ్‌గా ఎంపికైన హైదరాబాద్



వర్ధమాన దేశాల మధ్య వాణిజ్య అవకాశాలను మెరుగుపర్చేందుకు ఏర్పాటైన వరల్డ్ లాజిస్టిక్స్ పాస్‌పోర్ట్ (డబ్ల్యూఎల్‌పీ) భారత్‌లో తమ కార్యకలాపాలకు రెండో హబ్‌గా హైదరాబాద్‌ను ఎంచుకుంది. ఈ మేరకు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న జీఎంఆర్ గ్రూప్ అనుబంధ సంస్థల్లో రెండింటితో జట్టు కట్టింది. డబ్ల్యూఎల్‌పీ 2021 ఫిబ్రవరిలో తొలిసారిగా భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, నావ షేవా ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్, ఎమిరేట్స్ స్కైకార్గోతో చేతులు కలిపింది. డబ్ల్యూఎల్‌పీకి దేశీయంగా ముంబై తొలి



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

...ల్ కాగా, హైదరాబాద్ రెండోది కానుంది. ఆఫ్రికా, ఆసియా, సెంట్రల్ అమెరికా, దక్షిణ అమెరికాలోని వ్యాపార సంస్థలకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాణిజ్య మార్గాలను మెరుగుపర్చడంతో పాటు కొత్త మార్గాలను అభివృద్ధి చేయడం తదితర అంశాలపై డబ్ల్యుఎల్‌పీ గ్రూప్ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం బ్రెజిల్, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా తదితర 10కి పైగా దేశాలు ఈ గ్రూప్‌లో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం డబ్ల్యుఎల్‌పీ సీఈవోగా మైక్ భాస్కరన్ ఉన్నారు.

**సౌదీ అరేబియాతో క్రూడాయిల్ కొనుగోళ్ల ఒప్పందాలపై భారత్ పునఃసమీక్ష**





చమురు విషయంలో సౌదీ అరేబియా పెత్తనానికి చెక్ చెప్పే దిశగా భారత్ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా క్రూడాయిల్ కొనుగోళ్ల కోసం ఆ దేశంతో కుదుర్చుకున్న ఒప్పందాలను పునఃసమీక్షించుకోవాలని ఏప్రిల్ 2న ప్రభుత్వ రంగ రిఫైనరీలను ఆదేశించింది. మధ్యప్రాచ్య ప్రాంతం కాకుండా ఇతరత్రా దేశాల నుంచి కూడా చమురు కొనుగోళ్లు జరిపే అవకాశాలను అన్వేషించాలని సూచించింది. చమురు ఉత్పత్తి కోత విషయంలో సౌదీ అరేబియాతో వివాదం నెలకొన్న నేపథ్యంలో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. చమురు అవసరాల కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. 85 శాతం పైగా చమురును దిగుమతి చేసుకుంటోంది.

**సౌదీ అరేబియా వివాదం నేపథ్యం:-** చమురు ధరలు 2021 ఫిబ్రవరిలో పెరగడం మొదలైనప్పుడు... కరోనా నేపథ్యంలో 2020 ఏడాదిలో అమలు చేసిన నియంత్రణలను సడలించుకుని ఉత్పత్తి పెంచడం ద్వారా రేట్లు తగ్గేందుకు చర్యలు తీసుకోవాలంటూ సౌదీ అరేబియాను భారత్ కోరింది. దీన్ని సౌదీ పట్టించుకోలేదు.

**ఆర్గనైజేషన్ ఆఫ్ ద పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్(ఒపెక్-OPEC) :-** ప్రపంచంలో పెట్రోలియంను అత్యధికంగా ఉత్పత్తి చేసే ఇరాక్, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా, వెనెజులా దేశాలు 1960లో ఇరాక్‌లో ఒపెక్ కూటమిగా ఏర్పడ్డాయి. పెట్రోలియం ఉత్పత్తి విధి విధానాలు, సరఫరా, ధరల నియంత్రణలో ఏకీకరణ సాధించడం ఈ కూటమి ప్రధాన ఉద్దేశం. దీని ప్రధాన కార్యాలయంను మొదట స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఏర్పాటు చేశారు. ఐదేళ్ల తర్వాత ఆస్ట్రియా రాజధాని వియన్నాకు మార్చారు. ప్రస్తుతం ఈ కూటమి సభ్యదేశాల సంఖ్య 13. ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో 1/3వ వంతు ఈ దేశాల్లోనే జరుగుతుంది. ప్రస్తుతం ఒపెక్ ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ సనుసి బర్కిండో వ్యవహరిస్తున్నారు.

## 2021లో భారత్ వృద్ధి అంచనాలు

### 2021లో భారత్ వృద్ధి 12.5 శాతం ఐఎంఎఫ్ అంచనా



2021-22 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 12.5 శాతంగా ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ అంచనా వేసింది. ఇటీవల వార్షిక 'వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్' అంచనాలను ఐఎంఎఫ్ వెలువరించింది. ఈ అంచనాల ప్రకారం 2020లో రికార్డు స్థాయి క్షీణతను నమోదు చేసిన భారత్.. 2021లో మాత్రం 12.5 శాతం మేర రాణించవచ్చు. 2022లో 6.9 శాతం మేర వృద్ధి చెందొచ్చు. 2020లో 2.3 శాతం మేర వృద్ధి చెందిన చైనా ఈ ఏడాది 8.6 శాతం వచ్చే ఏడాది 5.6 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేయొచ్చు. 2021 జనవరిలో అంతర్జాతీయ ద్రవ్య నిధి తన అంచనాలో 2021-22లో భారత ఆర్థిక వ్యవస్థ 7.5 శాతం వృద్ధి చెందుతుందని పేర్కొన్నది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 6.9 శాతం వృద్ధి చెందగలదని ఐఎంఎఫ్ తెలిపింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ రికార్డు స్థాయిలో ఎనిమిది శాతం సంకోచానికి గురైందని అంచనా వేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి గత అంచనాలను ఐఎంఎఫ్ మెరుగుపరచింది. 2020లో 3.3 శాతం క్షీణించిన గ్లోబల్ ఎకానమీ 2021, 2022లో వరుసగా 6 శాతం, 4.4 శాతం పురోగమిస్తుందని అంచనా వేసింది. 2020 అక్టోబర్ నివేదికతో పోల్చితే 2020కి సంబంధించి క్షీణత అవుట్‌లుక్ 1.1 శాతం మెరుగుపరచింది. 2020 చివరి ఆరు నెలల్లో పలు దేశాల్లో కఠిన లాక్‌డౌన్ ఆంక్షలు సడలించడం దీనికి కారణమని తాజా అవుట్‌లుక్ వివరించింది. లాక్‌డౌన్ ఆంక్షలు తగ్గడం వల్ల ఆర్థిక రంగం క్రియాశీలత అంచనాలకు మించి మెరుగుపడిందని తెలిపింది. దీనికి అనుగుణంగానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలను 2021, 2022ల్లో వరుసగా గతంకన్నా 0.8 శాతం, 0.2 శాతం మెరుగు పడినట్లు వివరించింది.

### ఐక్యరాజ్యసమితి నివేదిక

భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2021-22లో 7 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక ఒకటి అంచనా వేసింది. ఆసియా, పసిఫిక్ ఆర్థిక, సామాజిక వ్యవహారాల ఐక్యరాజ్యసమితి కమిషన్ (యూఎన్‌ఈఎస్‌సీఏపీ) మంగళవారం విడుదల చేసిన తన సర్వే ఆధారిత నివేదికలోని వివరాల ప్రకారం కరోనా మహమ్మారి భారత్ వ్యాపార క్రియాశీలతను తీవ్రంగా దెబ్బతీసింది. దీనితో 2020-21లో ఆర్థిక వ్యవస్థ 7.7% క్షీణిస్తుంది. బేస్ ఎఫెక్ట్ సహా ఆర్థిక క్రియాశీలత మళ్లీ ప్రారంభం కావడంతో 2021-22లో వృద్ధి రేటు 7%గా ఉండే వీలుంది.

### మూడీస్

భారత జీడీపీ 2021లో 12 శాతం మేర వృద్ధి చెందుతుందని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. సమీప కాలంలో పరిస్థితులు భారత్‌కు ఎంతో సానుకూలంగా ఉన్నట్టు ఈ సంస్థ పేర్కొంది. 2020 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశ జీడీపీ మైనస్ 7.5 శాతానికి పడిపోయిన తర్వాత.. డిసెంబర్ త్రైమాసికంలో 0.4 శాతం వృద్ధిలోకి చేరుకున్న విషయం తెలిసిందే.

### గ్లోబల్ లెండర్

2021-22లో భారత్ ఆర్థిక వ్యవస్థ 7.5 శాతం నుంచి 12.5 శాతం శ్రేణిలోనే నమోదవుతుందని వాషింగ్టన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న గ్లోబల్ లెండర్ అంచనా వేసింది. దక్షిణాసియా ఎకానమీలపై బహుళజాతి బ్యాంకింగ్ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2016-17లో 8.3 శాతం వృద్ధిని సాధించిన తర్వాత 2019-20లో భారత్ కేవలం 4 శాతం వృద్ధికి పరిమితమైంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## చిన్న మొత్తాలపై వడ్డీరేట్లు యథాతథం




చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను తగ్గిస్తూ మార్చి 31న చేసిన ప్రకటనను కేంద్ర ప్రభుత్వం కొద్ది గంటల్లోనే ఉపసంహరించింది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్సీ) సహా పలు వడ్డీరేట్ల తగ్గింపు ఉత్తర్వులు పొరపాటున జారీ అయ్యాయని వాటిని వెంటనే ఉపసంహరిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్ 1న ట్విటర్‌లో వెల్లడించారు. ఇప్పుడున్న వడ్డీరేట్లనే యథాతథంగా కొనసాగించనున్నట్లు తెలిపారు. చిన్నమొత్తాల పొదుపు పథకాలపై 1.1 శాతం వరకు వడ్డీరేటును తగ్గిస్తూ మార్చి 31న కేంద్ర ఆర్థికశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మార్చి 2021లో ఉన్న వడ్డీరేట్లు యథాతథంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. దీంతో ఇక పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), నేషనల్ సేవింగ్స్ స్కీమ్ (ఎన్ఎస్సీ)ల వడ్డీరేట్లు వరుసగా 7.1%, 6.8%గానే ఉండనున్నాయి.

ఒపెక్ కూటమిలోని ప్రస్తుత సభ్యదేశాలు(13) - అల్జీరియా, అంగోలా, ఈక్వటోరియల్ గినియా, గబాన్, ఇరాన్, ఇరాక్, కువైట్, లిబియా, నైజీరియా, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), వెనిజులా.

### బీపీసీఎల్ సంస్థలో భారత్ గ్యాస్ విలీనం

ప్రభుత్వ రంగ దిగ్గజం భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్)లో భారత్ గ్యాస్ రిసోర్సెస్ (బీజీఆర్ఎల్) విలీనం కానుంది. ఈ విలీన ప్రతిపాదనకు మార్చి 22న బీపీసీఎల్ బోర్డు ఆమోదముద్ర వేసింది. ప్రధానంగా గ్యాస్ కొనుగోలు, రిటైలింగ్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే బీజీఆర్ఎల్ ప్రస్తుతం బీపీసీఎల్‌కు 100 శాతం అనుబంధ సంస్థగా ఉంది. ఈ విలీనంతో కార్పొరేట్ స్వరూపాన్ని క్రమబద్ధీకరించడానికి వీలవుతుందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు బీపీసీఎల్ తెలిపింది.

### ఎన్‌సీఆర్ కార్పొరేషన్ కార్డ్‌లెస్ ఏటీఎం ఆవిష్కరణ



ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్ (ఏటీఎం)లను తయారుచేసే ఎన్‌సీఆర్ కార్పొరేషన్ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఆధారంగా పనిచేసే ఇంటర్ ఆపరబుల్ కార్డ్‌లెస్ ఏటీఎంలను ఆవిష్కరించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), సిటీ యూనియన్ బ్యాంక్‌తో కలిసి వీటిని ప్రవేశపెట్టింది. డెబిట్ కార్డులకు బదులుగా భీమ్, పేటీఎం, గూగుల్‌పే లాంటి యూపీఐ ఆధారిత యాప్‌లను కలిగిన మొబైల్ ఫోన్లను ఉపయోగించి నగదును ఉపసంహరించుకునే వీలుండటం ఈ ఏటీఎంల ప్రత్యేకత. ఈ సౌలభ్యాన్ని ఉపయోగించుకునేందుకు కస్టమర్లు ఏటీఎంలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ మొబైల్ యాప్ నుంచి లావాదేవీకి అనుమతిస్తే సరిపోతుంది. ఈ క్యూఆర్ కోడ్ ఎప్పుడూ ఒకేలా ఉండకుండా ప్రతి లావాదేవీకీ మారుతుంది. కనుక దీన్ని ఎవరూ కాపీ చేసేందుకు వీలుండదు. దీంతో లావాదేవీల నిర్వహణలో భద్రత పెరుగుతుంది. ప్రస్తుతం ఈ సదుపాయం ద్వారా రూ.5 వేలకు మించి నగదు ఉపసంహరించేందుకు వీల్లేదు. కానీ మున్ముందు ఈ పరిమితిని పెంచే అవకాశమున్నది.

### పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుకు రూ. 5,500 కోట్ల పెట్టుబడులు

ప్రభుత్వ రంగ సంస్థ పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుకు కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ. 5,500 కోట్ల ఈక్విటీ పెట్టుబడులు సమకూర్చింది. ఇందుకు వీలుగా బ్యాంకు ప్రభుత్వానికి 335 కోట్లకు పైగా ప్రిఫరెన్స్ షేర్లను కేటాయించింది. తాజా కేటాయింపుల తదుపరి బ్యాంకులో కేంద్ర ప్రభుత్వ వాటా 83.06 శాతం నుంచి 97.07 శాతానికి పెరిగింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

### 'కొవాగ్జిన్' టీకాకు అనుమతి ఇవ్వని బ్రెజిల్




భారత్ బయోటెక్ తయారు చేస్తున్న 'కొవాగ్జిన్' టీకాను బ్రెజిల్‌కు ఎగుమతి చేయటంలో ఇబ్బందులు తలెత్తాయి. ఈ టీకాను తయారు చేస్తున్న ప్లాంటులో అనుసరిస్తున్న విధానాలు కొన్ని ప్రస్తుత జీఎంపీ (గుడ్ మానుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్) ప్రమాణాల ప్రకారం లేవని, అందువల్ల ప్రస్తుతానికి టీకాకు అనుమతి ఇవ్వలేమని బ్రెజిల్‌లోని ఔషధ నియంత్రణ సంస్థ 'అన్విసా' పేర్కొంది. బ్రెజిల్ ప్రభుత్వానికి 20 మిలియన్ డోసుల 'కొవాగ్జిన్' టీకా సరఫరాకు భారత్ బయోటెక్ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. అంతేగాక ఆ దేశంలోని ప్రైవేట్ మార్కెట్‌కు టీకా సరఫరా చేయటానికి ప్రెసిసా మెడికమెంటోస్ అనే అక్కడి సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అందుకు అనుమతులు ఇచ్చే ప్రక్రియలో భాగంగా 'అన్విసా' ప్రతినిధి బృందం మార్చి మొదటి వారంలో భారత్ బయోటెక్ ప్లాంటును పరిశీలించి, తాజాగా తన నిర్ణయాన్ని వెల్లడించింది.

### జీఎస్టీ పరిహారం, ఐజీఎస్టీ కింద రూ.44 వేల కోట్ల విడుదల




రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం, ఐజీఎస్టీ కింద కేంద్ర ఆర్థిక శాఖ మార్చి 30న రూ.44 వేల కోట్లు విడుదల చేసింది. ఇందులో జీఎస్టీ పరిహారం రూ.30 వేల కోట్లు, ఐజీఎస్టీ 14 వేల కోట్లు. తెలంగాణకు రూ.1,333 కోట్లు (జీఎస్టీ పరిహారం రూ.770 కోట్లు, ఐజీఎస్టీ రూ.563 కోట్లు), ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,227 కోట్లు (జీఎస్టీ పరిహారం రూ.742 కోట్లు, ఐజీఎస్టీ రూ.485 కోట్లు) దక్కాయి. 2020-21 ఆర్థిక సంవత్సరంలో మార్చి 27 వరకు రాష్ట్రాలకు ఏర్పడిన జీఎస్టీ నష్టాన్ని లెక్కించి పరిహారం విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు పరిహారం కింద రూ.70 వేల కోట్లు ఇచ్చినట్లైందని తెలిపింది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లుగా ప్రత్యేక గవాక్షం ద్వారా రూ.1.10 లక్షల కోట్ల రుణం తీసుకొని దాన్ని కూడా యథాతథంగా రాష్ట్రాలకు విడుదల చేసినట్లు పేర్కొంది.

### ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్‌ను కొనుగోలు చేసిన బైజూస్

టెస్ట్ ప్రిపరేషన్ సేవల దిగ్గజం ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్(ఏఈఎస్ఎల్)ను... ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ స్టార్టప్ సంస్థ బైజూస్ కొనుగోలు చేసింది. తద్వారా ఆఫ్‌లైన్ విద్యా విభాగంలోనూ బైజూస్ తన కార్యకలాపాలు విస్తరించనుంది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ దాదాపు 1 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ.7,300 కోట్లు) ఉంటుంది.




Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# కమిటీలు-నివేదికలు

## అత్యంత శక్తివంతమైన సైనిక శక్తి దేశాల జాబితాలో నాలుగో స్థానంలో భారత్



అత్యంత శక్తివంతమైన సైనిక శక్తిని కలిగిన దేశాల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉన్నట్లు మిలటరీ డైరెక్ట్ అనే డిఫెన్స్ వెబ్‌సైట్ అధ్యయనంలో తేలింది. ఈ జాబితాలో మొత్తం 100 పాయింట్లకు చైనా 82 పాయింట్లతో సూచికలో అగ్రస్థానంలో నిలిచింది. అమెరికా మిలటరీ బడ్జెట్ భారీగా ఉన్నప్పటికీ, 74 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. తర్వాత 69 పాయింట్లతో రష్యా మూడో స్థానంలో, 61 పాయింట్లతో భారత్ నాలుగో స్థానంలో ఉన్నాయి. ఈ పట్టికలో బ్రిటన్ 43 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచింది. అల్టిమేట్ మిలిటరీ స్ట్రెంత్ ఇండెక్స్ పేరుతో జరిగిన ఈ అధ్యయనంలో బడ్జెట్, క్రియాశీలంగా ఉన్న మిలిటరీ సిబ్బంది, మొత్తం గగన, సముద్ర, ఉపరితల, అణ్వాయుధ సంపత్తి, సగటు జీతాలు, పరికరాల బరువు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ మిలిటరీ బడ్జెట్ మాత్రం అమెరికాదే. ఆ దేశం ఏడాదికి 73200 కోట్ల డాలర్ల బడ్జెట్‌ను రక్షణ రంగానికి కేటాయిస్తుంది. చైనా 26100 కోట్ల డాలర్లతో రెండో స్థానంలో, 7100 కోట్ల డాలర్లతో భారత్ మూడోస్థానంలో ఉన్నాయి.

### భారత్‌లో 22 అత్యంత కలుషిత నగరాలు



'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్-2020' (ఐక్యూ ఎయిర్) పేరిట స్విస్ అనే సంస్థ రూపొందించిన నివేదిక ప్రపంచవ్యాప్తంగా మార్చి 16న విడుదలైంది. 106 దేశాల నుంచి సేకరించిన పీఎం 2.5 వివరాల ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చారు. కొవిడ్-19 తదనంతరం లాక్‌డౌన్ వంటి పరిణామాల ప్రభావం కూడా ఈ నివేదికపై ఉంది.

- స్విస్ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 30 నగరాలు అత్యంత కలుషితమైనవిగా గుర్తించారు. దీనిలో 22 నగరాలు భారత్‌లోనే ఉండటం గమనార్హం.
- స్విస్ నివేదిక ప్రకారం, ప్రపంచంలో అత్యంత కలుషిత నగరంగా చైనాలోని ఝింజియాంగ్ తొలి స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో ఘజియాబాద్, మూడో స్థానంలో బులంద్‌షహర్ ఉంది. ఈ ర్యాంకింగ్స్‌లో ఢిల్లీ పదవ స్థానంలో నిలిచింది. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా అత్యంత కలుషిత రాజధాని నగరాలలో ఢిల్లీ తొలి స్థానంలో నిలిచింది.
- ఈ నివేదిక ప్రకారం కరోనా నేపథ్యంలో ఢిల్లీలో 2019 నుంచి 2020ల మధ్య వాయునాణ్యత 15 శాతం మెరుగుపడింది. అయినా ఢిల్లీ ప్రపంచ కాలుష్య పీడిత నగరాల్లో పదో స్థానంలో, రాజధాని నగరాల్లో అగ్రస్థానంలో ఉంది.
- స్విస్ సంస్థ పరిశీలన మేరకు భారత్‌లో వాయు కాలుష్యానికి రవాణా రంగం, వంట కోసం జీవవ్యర్థాల (వంటచెరకు, పేడ) దహనం, విద్యుదుత్పత్తి పరిశ్రమలు, నిర్మాణరంగం, వ్యర్థాలను కాల్చడం, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం ప్రధాన కారకాలుగా వెల్లడైంది. ఇందులో రవాణారంగం నుంచి వెలువడుతున్న కాలుష్యం ఎక్కువగా ఉంది. పీఎం 2.5 అని పిలువబడే ఊపిరితిత్తులకు హాని కలిగించే గాలిలో కణాల సాంద్రత ఆధారంగా గాలి నాణ్యత స్థాయిలను కొలుస్తారు.

### భారత ప్రజల ఆర్థిక పరిస్థితిపై కరోనా తీవ్ర ప్రభావం

భారత్‌లో కరోనా మహమ్మారి మూలంగా 2020లో మధ్యతరగతి జనాభా 3.2 కోట్లు తగ్గిందని ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక వెల్లడించింది. మరో 7.5 కోట్ల మందిని దారిద్ర్య రేఖ దిగువకు నెట్టిందని పేర్కొంది. అయితే పేదల సంఖ్యలో ఎలాంటి మార్పు లేదని వెల్లడించింది. ప్రపంచ బ్యాంకు గణాంకాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది. మహమ్మారి వెలుగులోకి రావడానికి ముందు భారత్‌లో 2020లో 9.9 కోట్ల మంది మధ్యతరగతి ప్రజలు ఉంటారని అంచనా వేశారు. కానీ, ఏడాది గడిచిన తర్వాత ఆ సంఖ్య 6.6 కోట్లకు చేరనున్నట్లు లెక్కగట్టారు. ఇక భారత్‌లో పేదల సంఖ్య 5.9 కోట్లుగా ఉంటుందని అంచనా వేస్తే ఆ సంఖ్య 13.4 కోట్లకు చేరనున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని తెలిపారు. 2020లో పేదరికం రేటు 9.7 శాతంగా ఉండనుందని తాజాగా అంచనా వేశారు. 2020 జనవరిలో దీన్ని 4.3 శాతంగా లెక్కగట్టారు. భారత్‌లో జనాభాను ప్యూ ఏజెన్సీ ఐదు వర్గాలుగా విభజించింది. రోజు రెండు డాలర్లు లేదా అంతకంటే తక్కువ ఆదాయంతో జీవించే వారిని పేదలుగా వర్గీకరించింది. అలాగే 2.01-10 డాలర్లు ఆదాయం ఉన్న వారిని తక్కువ ఆదాయశ్రేణిగా, 10.01-20 డాలర్లు ఆదాయం ఉన్న వారిని మధ్యతరగతిగా, 20.01-50 డాలర్లు ఆదాయం ఆర్జించే వారిని ఎగువ మధ్యతరగతిగా, 50 డాలర్ల కంటే ఎక్కువ సంపాదించే వారిని అధిక ఆదాయ వర్గంగా పేర్కొంది

### ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో కుబేరులున్న దేశంగా అమెరికా

ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో కుబేరులున్న దేశంగా అమెరికా నిలిచింది. అమెరికా తర్వాత చైనా రెండో స్థానంలో, భారత్ మూడో స్థానంలో ఉన్నాయి. ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ మ్యాగజైన్ ఏప్రిల్ 7న విడుదల చేసిన 35వ వార్షిక బిలియనీర్ల జాబితా నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. నివేదిక ప్రకారం



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

అమెరికాలో 724 మంది, చైనాలో 698 మంది, భారత్‌లో 140 మంది బిలియనీర్లు ఉన్నారు. జర్మనీ (136), రష్యా (117) తర్వాత స్థానాల్లో ఉన్నాయి. బిలియనీర్స్ జాబితాలో సంపన్నుల సంఖ్య 660 పెరిగి 2,755కి చేరింది. వీరి సంపద విలువ 13.1 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపక సీఈవో జెఫ్ బెజోస్ వరుసగా నాలుగో ఏడాది కూడా ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఆయన సంపద 177 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లా, స్పేస్ ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ 151 బిలియన్ డాలర్ల సంపదతో (126 బిలియన్ డాలర్ల వృద్ధి) రెండో స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా అగ్రస్థానం దక్కించుకున్నారు. 84.5 బిలియన్ డాలర్ల సంపదతో టాప్-10 అంతర్జాతీయ బిలియనీర్స్ జాబితాలో మరోసారి పదో స్థానం దక్కించుకున్నారు.

### ఫోర్బ్స్ 'వరల్డ్ బిలియనీర్స్ లిస్ట్-2021' నివేదిక



కరోనా సంక్షోభంలో సామాన్య ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నప్పటికీ, కోటీశ్వరుల ఆస్తులు మరింత పెరుగుతున్నాయి. మహమ్మారి సమయంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 17 గంటలకు ఒక కొత్త బిలియనీర్ పుట్టుకొచ్చారు (ఒక బిలియన్ అంటే వందకోట్లు). ఈ మేరకు ప్రఖ్యాత వార్త పత్రిక ఫోర్బ్స్ 'వరల్డ్ బిలియనీర్స్ లిస్ట్-2021' పేరిట ఏప్రిల్ 8న ఒక నివేదికను విడుదల చేసింది. కరోనా విజృంభించిన 2020-21 సంవత్సరంలో ఏకంగా 493 మంది కొత్త బిలియనీర్లు పుట్టుకొచ్చినట్లు నివేదిక వెల్లడించింది. 2015లో అత్యధికంగా 290 మంది బిలియనీర్లు ఆ ఏడాది కొత్తగా జాబితాలో చేరారు. ఇప్పటి వరకూ ఇదే రికార్డు. దీనిని తాజా రికార్డు అధిగమించింది. ప్రస్తుతం కొత్తగా జాబితాలో చేరిన 493 మంది బిలియనీర్ల ఆస్తులు 200 కోట్ల డాలర్లని ఫోర్బ్స్ వెల్లడించింది. బిలియనీర్ల జాబితాలో తొలి పది స్థానాల్లో ఉన్న వారి సంపద మొత్తం కలిపితే 1.15 లక్షల కోట్ల డాలర్లని నివేదిక వివరించింది.

### 2020లో 12 వేల కోట్లకు పెరిగిన సంపన్న కుటుంబాల విరాళాలు

కరోనా మహమ్మారితో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నప్పటికీ అత్యంత సంపన్న కుటుంబ (హెచ్ఎన్ఐ) విరాళాలు 2020 ఆర్థిక సంవత్సరంలో మూడింతలు పెరిగి రూ. 12,000 కోట్లకు చేరాయి. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి చూస్తే ప్రైవేట్ రంగం ఇచ్చిన విరాళాల్లో మూడింట రెండొంతుల వాటాకు చేరాయి. బెయిన్ అండ్ కంపెనీ, దస్రా సంస్థలు కలిపి రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2020 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ రంగ (విదేశీ, కార్పొరేట్, రిటైల్, అత్యంత సంపన్న వర్గాల (హెచ్ఎన్ఐ) కుటుంబాలు) విరాళాలు మొత్తం రూ. 64,000 కోట్లుగా ఉండగా ఇందులో కుటుంబాల వాటా దాదాపు 20 శాతంగా ఉంది. మొత్తం నిధుల్లో విదేశీ వనరుల నుంచి వచ్చినది 25 శాతంగా ఉండగా, దేశీ కంపెనీలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కేటాయించినది 28 శాతంగాను, రిటైల్ ఇన్వెస్టర్ల వాటా మరో 28 శాతంగాను ఉంది. అయితే, దాతృత్వ కార్యక్రమాలకు ఇబ్బడి ముబ్బడిగా విరాళాలు వస్తున్నప్పటికీ సామాజిక సంక్షేమం మాత్రం కుంటినడకనే నడుస్తుండటం గమనార్హమని నివేదిక పేర్కొంది.

### వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యం, సామాజిక జీవనంపై కొవిడ్ ప్రభావం



కొవిడ్-19 వల్ల భారత్‌లో వృద్ధులపై పెను ప్రభావం పడిందని తాజా అధ్యయనం పేర్కొంది. దేశంలోని 26 శాతం మంది సీనియర్ సిటిజన్ల ఆరోగ్యంపై ఇది ప్రభావం చూపిందని వెల్లడైంది. 24.95 శాతం మందిలో ఇది మానసిక సమస్యలను కలిగించిందని తేలింది. ఏజ్‌వెల్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 10 మంది సీనియర్ సిటిజన్లను ప్రశ్నించింది. మహమ్మారి వల్ల వృద్ధుల ఆరోగ్యంపైనే కాక వారి సామాజిక జీవనం, మానసిక పరిస్థితి, ఆర్థిక స్థితిగతులపై ప్రభావం పడింది. కొవిడ్, దాని ఫలితంగా విధించిన లాక్‌డౌన్ వల్ల తమ సామాజిక జీవితంపై ప్రభావం పడిందని 29.5 శాతం మంది చెప్పారు. కరోనా వల్ల తమ ఆరోగ్యంపై ప్రభావం పడిందని 26 శాతం మంది చెప్పారు. 24.95 శాతం మంది తమ మానసిక స్థితిపై ప్రభావం పడిందని తెలిపారు. వృద్ధాప్యం వల్ల తమ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని 64.6 శాతం మంది చెప్పారు. ఆరోగ్యం ఫర్వాలేదని 23.9 శాతం మంది తెలిపారు. ఆరోగ్యంగానే ఉన్నామని 11 శాతం మంది చెప్పారు. తమ ఆరోగ్యం బాగానే ఉందని పట్టణ ప్రాంతాల్లోని 51.2 శాతం మంది

### ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన దేశాల జాబితాలో భారత్‌కు 139వ స్థానం



ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా పనిచేసే స్థిరాభివృద్ధి పరిష్కార సమాఖ్య 'వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్-2021' పేరిట నివేదికను మార్చి 19న విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన దేశాల జాబితాలో భారత్ 139వ స్థానంలో నిలిచింది. ఈ సర్వే 149 దేశాల్లో నిర్వహించారు. వరుసగా నాలుగో ఏడాది కూడా ఈ జాబితాలో యురోపియన్ దేశమైన ఫిన్లాండ్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ జాబితాలో డెన్మార్క్ రెండో స్థానంలో, స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్, నెదర్లాండ్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. హ్యాపీనెస్ ఇండెక్స్‌లో యునైటెడ్ కింగ్‌డమ్ 13 నుంచి 17వ స్థానానికి, అమెరికా 19వ స్థానానికి పడిపోయాయి. జర్మనీ 17 నుంచి 13వ స్థానానికి వెళ్లగా, ఫ్రాన్స్ రెండు స్థానాలు మెరుగుపరచుకొని 21వ స్థానంలో ఉంది. ఈ జాబితాలో అఫ్ఘనిస్థాన్ చివరి స్థానంలో నిలవగా ఆఫ్రికా దేశాలైన లెసోతో, బోట్స్‌వానా, రువాండా, జింబాబ్వే ఆపైన ఉన్నాయి. ఐక్యరాజ్యసమితికి అనుసంధానంగా ఉన్న స్థిరాభివృద్ధి పరిష్కార సమాఖ్య సంస్థ ప్రతి ఏటా ఈ నివేదికను అందిస్తుంది. వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ విడుదల చేయడం ఇది 9వ సారి. జీవన శైలి-పరిణామాలు, సామాజిక మద్దతు, వ్యక్తిగత స్వేచ్ఛ, అవినీతి స్థాయి, దేశ జీడీపీ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ నివేదికను రూపొందించారు. గత మూడేళ్లలో వీటిలో సదరు దేశం పనితీరు సగటును చూసి ర్యాంకులు కేటాయిస్తారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

## ఆరోగ్య రంగంపై నీతి ఆయోగ్ నివేదిక



ఆసుపత్రులు, వైద్య పరికరాలు, వైద్య బీమా, టెలిమెడిసిన్ తదితర అంశాల్లో పెట్టుబడుల అవకాశాలపై రూపొందించిన నివేదికను నీతి ఆయోగ్ విడుదల చేసింది. భారత్‌లో ఆరోగ్య రక్షణ రంగం 2016 నుంచి ఏటా 22% చొప్పున పెరుగుతూ వస్తోంది. ఇది 2022లో 372 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. 2015లో ఆరోగ్య రంగం ప్రత్యక్షంగా 4.7 మిలియన్ల మందికి ఉపాధి కల్పించగా 2022 నాటికి 7.5 మిలియన్లకు పెరుగుతుందని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) అంచనా వేసింది. ఆరోగ్య రంగం ఆదాయపరంగా, ఉద్యోగాల పరంగా అతిపెద్ద రంగాలలో ఒకటిగా మారింది. జీవనశైలి వ్యాధుల పెరుగుదల, ప్రభుత్వ -ప్రైవేటు భాగస్వామ్యం, డిజిటల్ టెక్నాలజీ వినియోగం వైద్య రంగం పెరుగుదలకు కారణం. మెడికల్ వీసాతో 2017లో విదేశాల నుంచి 4,95,056 మంది వస్తే 2019లో 6,97,000 మంది భారత్‌కు వచ్చారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, ఒమన్, బంగ్లాదేశ్, మాల్దీవులు, నైజీరియా, కెన్యా, ఇరాక్ నుంచి ఎక్కువగా వస్తున్నారు. గుండె, ఆర్థోపెడిక్, అవయవాల మార్పిడి, న్యూరో, అంకాలజీ, బేరియాట్రిక్స్ తదితర చికిత్సల కోసం ఎక్కువ మంది విదేశీయులు వస్తున్నారు. అధునాతన వైద్య విధానాలతో పాటు ఆయుర్వేదం, యోగా ఇతర సంప్రదాయ వైద్య విధానాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది.

చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని 19.8 శాతం మంది మాత్రమే తమ ఆరోగ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వయోధికుల్లో పురుషులతో పోలిస్తే మహిళలే ఎక్కువగా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగిస్తున్నారు. ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య పరిరక్షణ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నామని 23.6 శాతం మంది సీనియర్ సిటిజన్లు తెలిపారు.

### దేశంలోని టాప్-100 డెవలపర్లలో లోధాకు మొదటి స్థానం



ఇళ్లు, గృహ సముదాయాలు, వాణిజ్య స్థలాల విక్రయాలపై కొవిడ్-19 ప్రతికూల ప్రభావం చూపినప్పటికీ స్థిరాస్తి రంగంలో కొత్త కుబేరుల సంఖ్య పెరిగింది. ఈ రంగంలో 100 మంది భారతీయ కుబేరుల జాబితాను హురున్ విడుదల చేసింది. ఇందులో ఎనిమిది మంది తొలిసారి చోటు దక్కించుకున్నారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మాక్రోటెక్ డెవలపర్స్ (గతంలో లోధా డెవలపర్స్)కు చెందిన మంగళ్ ప్రభాత్ లోధా వరుసగా నాలుగోసారి జాబితాలో అగ్రస్థానాన్ని పొందారు. 2020లో లోధా, ఆయన కుటుంబ సంపద నికరంగా 29 శాతం పెరిగి రూ.44,270 కోట్లకు చేరింది. డీఎల్ఎఫ్‌కు చెందిన రాజీవ్ సింగ్ రూ.36,430 కోట్ల సంపదతో రెండో స్థానాన్ని పొందారు. డీఎల్ఎఫ్ షేరు 50 శాతం పెరగడంతో ఆయన నికర సంపద 45 శాతం వృద్ధి చెందింది.

### సాగు చట్టాలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ నివేదిక



వివాదాస్పదంగా మారిన మూడు నూతన వ్యవసాయ చట్టాలను అధ్యయనం చేయడానికి సుప్రీం కోర్టు నియమించిన నిపుణుల కమిటీ తన నివేదికను మార్చి 19వ తేదీన సీల్డ్ కవర్‌లో అత్యున్నత న్యాయస్థానానికి సమర్పించింది. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతు సంఘాలు గత ఏడాది(2020) నవంబర్ 26 నుంచి ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన కొనసాగిస్తూ రావడంతో పాటు, వాటి చట్టబద్ధతను సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం వాటి అమలుపై స్టే విధించడంతో పాటు, ఆ చట్టాల లోటుపాట్లను అధ్యయనం చేయడానికి 2021 జనవరి 12న కమిటీ ఏర్పాటు చేసింది. భారతీయ కిసాన్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు భూపిందర్‌సింగ్ మాన్, వ్యవసాయ ఆర్థికవేత్తలు ప్రమోద్ కుమార్ జోషి, అశోక్ గులాటీ, షేత్కారీ సంఘటన్ అధ్యక్షుడు అనిల్ గన్వట్‌లు సభ్యులుగా ఈ కమిటీ ఏర్పాటయింది. రెండు నెలల్లో మూడు చట్టాలపై అధ్యయనం చేసి నివేదిక అందించాలని ఆదేశించింది. ఈ కమిటీ ఏర్పాటైన తర్వాత భూపిందర్‌సింగ్ మాన్ తప్పు కోవడంతో మిగిలిన ముగ్గురు సభ్యులతోనే అది కొనసాగింది. ఈ కమిటీ దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయాలను ఆహ్వానిస్తూ పత్రికల్లో బహిరంగ ప్రకటన జారీచేసి ఆన్‌లైన్ ద్వారా వాటిని స్వీకరించింది. వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో ఆన్‌లైన్ ద్వారానే సమావేశాలు నిర్వహించి అందులో వ్యక్తమైన అభిప్రాయాల ఆధారంగా నివేదిక రూపొందించింది.

### 'భారత్‌లో వేలిముద్రల నివేదిక-2019'

జాతీయ నేరగణాంక సంస్థ 'భారత్‌లో వేలిముద్రల నివేదిక-2019'ను మార్చి 29న విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 2019లో ఘటనాస్థలంలో లభించిన వేలిముద్రల విశ్లేషణ, పాత నేరగాళ్ల వేలిముద్రలతో వాటిని సరిపోల్చడం ద్వారా కేసులను ఛేదించిన రాష్ట్రాలను ఇందులో వెల్లడించారు. ఈ విధంగా 512 కేసుల్ని ఛేదించిన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలువగా తర్వాతి స్థానాల్లో కేరళ (402), కర్ణాటక (399), తెలంగాణ (350) నిలిచాయి.


### అమెరికా విదేశీ విద్యార్థుల్లో 47 శాతం చైనా, భారత్ దేశస్థులు

అమెరికాలోని విదేశీ విద్యార్థుల్లో (2020లో) 47 శాతం మంది భారత్, చైనా దేశస్థులేనని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. కరోనా మహమ్మారి ప్రభావంతో కొత్తగా చేరే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయినట్లు తెలిపింది. ఈ మేరకు 'యూఎస్ ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్'లో భాగంగా 'స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్' వార్షిక నివేదికను వెల్లడించింది. 'సెవిస్' పేరిట వెబ్ ఆధారిత విధానంలో అమెరికాలోని అంతర్జాతీయ నాన్ ఇమ్మిగ్రెంట్ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లకు సంబంధించిన ఈ సమాచారాన్ని పొందుపరుస్తారు. 'సెవిస్' రికార్డుల ప్రకారం 2020లో అమెరికాలోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 5,90,021 (47%) మంది చైనా (3,82,561), భారత్ (2,07,460)లకు చెందినవారే. 2019లో ఈ రెండు దేశాలకు చెందిన వారు 48% ఉన్నారు. అమెరికాలోని విదేశీ విద్యార్థుల్లో చైనా, భారత్‌ల తర్వాత స్థానాల్లో దక్షిణ కొరియా (68,217), సౌదీ అరేబియా (38,039), కెనడా (35,508), బ్రెజిల్ (34,892)లకు చెందిన వారున్నారు.


https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# సైన్స్ & టెక్నాలజీ



## భారత నౌకాదళంలోకి శక్తిమంతమైన యుద్ధనౌక 'ధ్రువ్'



పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన నిఘా యుద్ధనౌక 'ఐఎన్ఎస్ ధ్రువ్'ను త్వరలో భారత నౌకాదళంలో ప్రవేశపెట్టనున్నారు. ఈ నిఘా యుద్ధనౌక సాధారణ క్షిపణులతో పాటు అణు క్షిపణులను కూడా గుర్తించగలదు. పాకిస్థాన్, చైనా తదితర దేశాల భూభాగాల్లో నుంచి క్షిపణులను ప్రయోగించినా వాటి ప్రయాణ మార్గాల్ని ఈ యుద్ధనౌక గుర్తించగలదు. అవి ఏ లక్ష్యం దిశగా వెళ్తున్నాయో ముందుగానే అంచనా వేస్తుంది. మార్గమధ్యంలోనే శత్రుదేశాల క్షిపణులను ధ్వంసం చేయడానికి అవసరమైన కీలక సమాచారాన్ని వంద శాతం కచ్చితత్వంతో ఇందులోని నిపుణులు అందించగలుగుతారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే రూపొందించినప్పటికీ ఈ యుద్ధనౌకలో వాడిన సాంకేతికత ప్రపంచంలోని నాలుగు దేశాల్లో మాత్రమే ఉంది. తద్వారా అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్ దేశాల సరసన భారత్ చేరినట్లైంది. ఈ తరహా అధునాతన సముద్ర నిఘా వ్యవస్థలున్న ఐదో దేశంగా భారత్ గుర్తింపు పొందినట్లైంది. ఈ నౌక బరువు 15వేల టన్నులు 14 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే సదుపాయం కూడా ఇందులోనే ఉంది. దేశంలోని షిప్‌యార్డ్‌లన్నింటిలో ఇప్పటివరకు తయారైన యుద్ధనౌకలతో పోల్చితే 'ధ్రువ్' అతిపెద్దది. ఈ నౌకను విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో వి.సి 11184 పేరుతో అత్యంత రహస్యంగా ఐదేళ్లపాటు శ్రమించి తయారు చేశారు. ఈ యుద్ధనౌకను డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు, విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ సాంకేతిక నిపుణులు, నౌకాదళ ఇంజినీర్లు రూపొందించారు. ప్రధాని కార్యాలయంలోని జాతీయ భద్రతా సలహాదారు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండే 'జాతీయ సాంకేతిక పరిజ్ఞానాల పరిశోధన సంస్థ' (నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ - ఎన్‌టీఆర్‌ఓ) శాస్త్రవేత్తలు కూడా భాగస్వాములయ్యారు. 2015లో ప్రారంభించి 2020 అక్టోబరు నాటికి దీని నిర్మాణం పూర్తిచేశారు. నిర్మాణానికి రూ. 750 కోట్ల వరకు వ్యయమైనట్లు అంచనా.

### కోస్ట్‌గార్డ్‌కు వజ్ర అప్పగింత



ఇండియన్ కోస్‌గార్డ్ షిప్ వజ్రను చెన్నైలోని కట్టుపల్లి వద్ద కోస్ట్‌గార్డ్‌కు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్ అప్పగించారు. లార్సెన్ అండ్ టుబ్రో తయారు చేస్తున్న ఏడు తీర ప్రాంత గస్తీ నౌక (ఆఫ్‌షోర్ పెట్రోల్ వెసెల్స్)లో ఇది ఆరవది. 98 మీటర్ల పొడవున్న ఈ ఓడలో అత్యాధునిక నావిగేషన్, కమ్యూనికేషన్ పరికరాలు, మెషినరీ, సెన్సార్లు ఉన్నాయి. ఒక ట్విన్ ఇంజిన్ హెలికాప్టర్, నాలుగు హై స్పీడ్ బోట్లను దీనిపై తీసుకెళ్లవచ్చు. ఐఎన్ఎస్ వజ్రను సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్, తీరప్రాంత గస్తీలో ఉపయోగిస్తారు. సముద్రంలో చమురు లీకైనప్పుడు క్లీనింగ్‌కు ఉపయోగపడే పరికరాలను దీని ద్వారా తేలికగా తీసుకెళ్లవచ్చు. ఇండియా తీర ప్రాంతంలోని ప్రత్యేక ఆర్థిక మండలాల్లో నిఘా పెట్టడానికి ఇది ఉపయోగపడుతుంది.

### అడ్వాన్స్‌డ్ చాఫ్ టెక్నాలజీని అభివృద్ధి చేసిన డీఆర్‌డీవో



శత్రు క్షిపణి దాడుల నుంచి నౌకాదళ నౌకలను రక్షించేందుకు 'అడ్వాన్స్‌డ్ చాఫ్ టెక్నాలజీ'ని భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అభివృద్ధి చేసింది. డీఆర్‌డీవోకి చెందిన 'డిఫెన్స్ లాబొరేటరీ జోధ్‌పూర్' (డీఎల్‌జే) ఈ కీలక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేసి షార్ట్ రేంజ్ చాఫ్ రాకెట్ (ఎస్ఆర్‌సీఆర్), మీడియం రేంజ్ చాఫ్ రాకెట్ (ఎంఆర్‌సీఆర్), లాంగ్ రేంజ్ చాఫ్ రాకెట్ (ఎల్ఆర్‌సీఆర్) అనే మూడు రకాల రాకెట్లను రూపొందించింది. నౌకాదళ గుణాత్మక అవసరాలను తీర్చేలా వీటిని డీఎల్‌జే తీర్చిదిద్దింది. ఈ మూడు విభాగాల రాకెట్లను భారత నౌకాదళం ఇటీవల అరేబియా సముద్రంలో విజయవంతంగా పరీక్షించింది. శత్రు రాడార్, రేడియో ఫ్రీక్వెన్సీ ఆధారిత క్షిపణుల నుంచి రక్షణ నౌకలను రక్షించేందుకు చాఫ్ పరిజ్ఞానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగిస్తున్నారు. దీని ద్వారా శత్రువుల భవిష్యత్ దాడులను ఎదుర్కొనే నైపుణ్యాన్ని డీఆర్‌డీవో సాధించింది.

### భారత సైన్యానికి కేఆర్ఏఎస్ మిస్సైల్ కిట్



ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలను ఛేదించే మధ్యతరహా క్షిపణి (ఎంఆర్ ఎస్ఏఎం)లోని కీలక భాగాన్ని ఉత్పత్తి చేసిన కల్యాణి రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (కేఆర్ఏఎస్) తమ తొలి కిట్‌ను మార్చి 16న భారత్ సైన్యం, వైమానిక దళానికి అందించింది. భారతదేశపు కల్యాణి గ్రూపు, ఇజ్రాయిల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉమ్మడి సంస్థే కేఆర్ఏఎస్. హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తి కేంద్రంలో ఈ కిట్‌లు రూపొందిస్తున్నారు. దీన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, అంతిమంగా ఉపయోగించేందుకు, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)కు అప్పగించింది. మొత్తం 1,000 ఎంఆర్ఎస్ఏఎంల కోసం కిట్ తయారు చేసి, అందించేందుకు 10 కోట్ల డాలర్ల (సుమారు రూ. 730 కోట్ల) ఒప్పందాన్ని ఈ సంస్థ కుదుర్చుకుంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

### మిలాన్-2టీ మిస్సైళ్ల కోసం బీడీఎల్‌తో 1188 కోట్ల ఒప్పందం



భారత సైన్యానికి సుమారు 4960 మిలాన్-2టీ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైళ్లను అందించేందుకు భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)తో మార్చి 19న రక్షణ మంత్రిత్వ శాఖ రూ. 1188 కోట్లతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. మిలాన్-2టీ క్షిపణులను బీడీఎల్ ఉత్పత్తి చేస్తుంది. ఈ క్షిపణులను భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు బీడీఎల్ ఫ్రాన్స్‌కు చెందిన ఎంబీడీఏ మిస్సైల్ సిస్టమ్స్ దగ్గర లైసెన్స్ తీసుకున్నది. మిలాన్-2టీని టాండెమ్ వార్‌హెడ్ ఏటీజీఎం ఆయుధంగా పరిగణిస్తారు. దీని రేంజ్ 1850 మీటర్లు. గ్రౌండ్ నుంచి లేదా వాహనాల నుంచి లాంచర్ల ద్వారా ఈ మిస్సైల్‌ను ప్రయోగించవచ్చు యాంటీ ట్యాంకర్ పాత్రలో కూడా దీన్ని వాడే అవకాశం ఉన్నది.

### మూడో ప్రాజెక్టుకు సిద్ధమైన భారత, ఫ్రాన్స్ అంతరిక్ష సంస్థలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) - ఫ్రాన్స్ అంతరిక్ష సంస్థ సీఎన్ఈఎస్ (సెంటర్ నేషనల్ డి ఎట్యూడ్స్ స్పేషియల్స్) సంయుక్తంగా మూడో అంతరిక్ష ప్రాజెక్టు కోసం ఒప్పందం కుదుర్చుకున్నాయి. విజ్ఞాన్ ప్రసార్, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్‌లు 'అన్‌లాకింగ్ ఇండియాస్ స్పేస్ పొటెన్షియల్ జియోస్పేషియల్ డేటా మ్యాపింగ్' అనే అంశంపై మార్చి 20న నిర్వహించిన దృశ్యమాధ్యమ సమావేశంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ కె. శివన్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇస్రో, సీఎన్ఈఎస్‌లు సంయుక్తంగా 2011లో మేఘ-ట్రాపిక్స్, 2013లో సరళ్ ఆల్టికా ప్రాజెక్టులను ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈ రెండు సంస్థలూ మూడో అంతరిక్ష ప్రాజెక్టును రూపొందించేందుకు సిద్ధమయ్యాయన్నారు. అంతరిక్ష ప్రాజెక్టుల కోసం సాంకేతిక ఉపకరణాలతో పాటు థర్మల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజర్‌తో భూపర్యవేక్షణ ఉపగ్రహం, థర్మల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ శాటిలైట్ ఫర్ హై రెజల్యూషన్ అసెస్‌మెంట్ల అధ్యయనాలను ఇరు సంస్థలు చేపడుతున్నట్లు డాక్టర్ శివన్ తెలిపారు.

### డీఆర్‌డీవో తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ఆవిష్కరణ




అత్యంత తేలికైన బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్‌ను తయారు చేయడంలో భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) విజయం సాధించింది. కాన్పూర్‌లోని డీఆర్‌డీవో సంస్థ డిఫెన్స్ మెటీరియల్స్ అండ్ స్టోర్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ అభివృద్ధి చేసిన ఈ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లేబొరేటరీ(ఛండీగఢ్)లో విజయవంతంగా పరీక్షించారు. భారతీయ ఆర్మీ అవసరాలకు తగ్గట్టుగా, అత్యంత నాణ్యత ప్రమాణాలతో దీన్ని రూపొందించామని ఏప్రిల్ 1న డీఆర్‌డీవో తెలిపింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న జాకెట్ల బరువు దాదాపు పదిన్నర కిలోల బరువు ఉండగా కొత్త జాకెట్ బరువు 1.4 కిలోలు తక్కువగా ఉంటుంది. అంటే దీని బరువు తొమ్మిది కిలోల బరువు మాత్రమే ఉంటుంది.

### భారత్, అమెరికాల నుంచి పేటెంట్ పొందిన 'గిగా మెష్'



గ్రామాలు, పట్టణ శివారు ప్రాంతాలకు తీగలు లేకుండానే నాణ్యమైన, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను తక్కువ ధరకే అందించేందుకు ఆస్ట్రోమ్ అనే అంకుర పరిశ్రమ 'గిగా మెష్' సాధనాన్ని అభివృద్ధి చేసింది. దానికి భారత్, అమెరికాల నుంచి పేటెంట్ లభించింది. భారత్ వంటి దేశాల్లోని మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందించడం చాలా

## గగన్‌యాన్ కోసం భారత్ - ఫ్రాన్స్ ఒప్పందం



భారత్ తొలిసారిగా చేపట్టబోతున్న మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కోసం ఫ్రాన్స్ తోడ్పాటు అందించనుంది. ఈ మేరకు రెండు దేశాల అంతరిక్ష సంస్థలు ఏప్రిల్ 15న ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతరిక్ష వైద్యశాస్త్రంలో నైపుణ్యాన్ని పంచుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. ఫలితంగా భారత ఫ్లైట్ ఫిజీషియన్లు, కమ్యూనికేషన్ బృందాలు ఫ్రాన్స్ సంస్థల్లో శిక్షణ పొందడానికి వీలవుతుంది. ఫ్రాన్స్ అంతరిక్ష సంస్థ (సీఎన్ఈఎస్) అభివృద్ధి చేసిన, పరీక్షించిన, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో వినియోగంలో ఉన్న సాధనాలను భారత సిబ్బంది ఉపయోగించుకోవడానికీ మార్గం సుగమమవుతుంది. ఫ్రాన్స్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జీన్ వెస్ లి డ్రియాన్ తాజాగా బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తాజా ఒప్పందంపై ప్రకటన వెలువడింది. మానవసహిత అంతరిక్ష యాత్రల నిర్వహణలో వ్యోమగాముల శిక్షణే కీలకం. ఈ యాత్ర సమయంలోను, దానికి ముందు, ఆ తర్వాత.. వ్యోమగామి ఆరోగ్యాన్ని పరిరక్షించే బాధ్యత ఫ్లైట్ ఫిజీషియన్లు, సర్జన్లదే. ప్రస్తుతం గగన్‌యాన్ కోసం భారత వైమానిక దళానికి చెందిన వైద్యుల సేవలను ఉపయోగించుకుంటున్నారు. అంతరిక్ష వైద్య విభాగంలో ఫ్రాన్స్ వద్ద మెరుగైన యంత్రాంగం, శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. తాజా ఒప్పందం వల్ల ఆహార ప్యాకేజింగ్, పోషకాల కార్యక్రమంపై సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి, ఫ్రాన్స్ సాధన సంపత్తి, వైద్య పరికరాలను భారత వ్యోమగాములు పొందడానికి వీలవుతుంది.

'గగన్‌యాన్' కోసం ఎంపికైన నలుగురు వ్యోమగాములు రష్యాలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరంతా భారత వైమానిక దళంలో యుద్ధవిమానాల పైలట్లు. వీరు గత ఏడాది(2020) ఫిబ్రవరి నుంచి మాస్కోలోని యూరి గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందారు. భారత ఆస్ట్రోనాట్లకు శిక్షణ కోసం ఇస్రో, రష్యన్ లాంచ్ సర్వీస్ ప్రొవైడర్ గ్లావ్‌కాస్మోస్ మధ్య జూన్ 2019లో ఒప్పందం కుదిరింది. శిక్షణ పొందిన వాళ్లలో నలుగురు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్లు ఉన్నారు. రష్యాలో శిక్షణ పూర్తి చేసుకున్న ఈ ఆస్ట్రోనాట్లకు ఇండియాలో మాడ్యూల్‌కు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్లు గతంలో ఇస్రో వెల్లడించింది. ఈ మిషన్ కోసం భారత ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించింది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## తొలిసారిగా మహిళా వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపనున్న యూఏఈ

అంగారకుడిపైకి ఉపగ్రహాన్ని పంపిన మొట్టమొదటి గల్ఫ్ దేశంగా రికార్డు సృష్టించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తాజాగా మరో అడుగు ముందుకు వేసింది. మొట్ట మొదటిసారిగా మహిళా వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపనున్నట్లు యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ తెలిపారు. ఏప్రిల్ 10న ఆయన ప్రకటించిన ఇద్దరు వ్యోమగాముల పేర్లలో ఒకరు మహిళ ఉన్నారు. నౌరా అల్ మత్రౌషి, మొహమ్మద్



అల్-ముల్లాను అంతరిక్షంలోకి పంపేందుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. 1993లో జన్మించిన మత్రౌషి అబుదాబిలోని నేషనల్ పెట్రోలియం కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. అదే విధంగా అల్-ముల్లా ప్రస్తుతం దుబాయ్ పోలీస్ విభాగంలో పైలట్ శిక్షణా విభాగానికి అధిపతిగా ఉన్నారు. వీరిద్దరూ త్వరలో అమెరికాలో టెక్సాస్‌లోని నాసాకు చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో శిక్షణ పొందనున్నారు.

కష్టం. ఫైబర్ వేసేందుకు భారీగా వ్యయమవుతుంది. మారుమూల ప్రాంతాలకు తీగలు లేకుండా (వైర్‌లెస్) అంతర్జాల సేవలు అందించడం బ్యాక్‌హాల్ సాంకేతికతతోనే సాధ్యం. ప్రస్తుత బ్యాక్‌హాల్ టెక్నాలజీతో సరిపడా డేటా వేగం, పరిధి సాధ్యం కావడం లేదు. పైగా దాన్ని వినియోగంలో తీసుకు రావడానికీ చాలా ఖర్చవుతోంది. ఆస్ట్రోమ్ అభివృద్ధి చేసిన 'గిగా మెష్' అనే వైర్‌లెస్ సాధనం ఈ ఇబ్బందిని అధిగమిస్తోంది. మారుమూల గ్రామాలకు తక్కువ ఖర్చుతో ఇంటర్నెట్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నేహా శతక్ అమెరికా నుంచి భారత్‌కు తిరిగొచ్చారు. ప్రసాద్ హెచ్.ఎల్.భట్‌తో కలిసి ఆమె బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)లో ఆస్ట్రోమ్ అనే అంకుర పరిశ్రమను ప్రారంభించారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక విభాగంలోని డీఎస్‌టీ-ఎస్‌బీఐ మహిళా అంకుర కార్యక్రమంలో దీనికి ప్రోత్సాహం లభించింది. 2018లో ఆస్ట్రోమ్ మిల్లీమీటరు వేవ్, మల్టీబీమ్‌తో కూడిన ఒక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది. దీనికి మనదేశంతో పాటు అమెరికా నుంచి పేటెంట్ లభించింది. ఆ తర్వాత దీన్ని మరింత మెరుగుపరచి గిగా మెష్ పేరుతో ఒక సాధనాన్ని ఆస్ట్రోమ్ అభివృద్ధి చేసింది. దీని సాయంతో గ్రామాల్లో నాణ్యమైన, అధికవేగం కలిగిన టెలికం మౌలిక వసతులను, ప్రస్తుతమున్న దానితో పోలిస్తే ఐదు రెట్లు తక్కువ ఖర్చుతో సాకారం చేయవచ్చు.

### గర్భానికి వెలుపల పిండాల వృద్ధి

పుట్టుకతో వచ్చే కొన్ని లోపాలను సరిచేసే దిశగా ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. ఎలుకల పిండాలను గర్భానికి వెలుపల వృద్ధి చేసే ఒక వినూత్న విధానాన్ని వారు కనుగొన్నారు. పిండం ఎదుగుదలపై జన్యువులు చూపే ప్రభావానికి సంబంధించి సరికొత్త విషయాలను వెలుగులోకి తీసుకురావడానికి ఇది సాయపడుతుందని తెలిపారు. వెయిజ్‌మాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు చెందిన జాకొబ్ హన్నా నేతృత్వంలోని శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించారు.

### గామా కిరణాలను వెదజల్లుతున్న గెలాక్సీ



గామా కిరణాలను వెదజల్లుతున్న అత్యంత సుదూర గెలాక్సీని భారత శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ క్రియాశీల నక్షత్ర మండలం ఎన్‌ఎల్‌ఎస్-1 అనే విభాగంలోకి వస్తుందని వారు తెలిపారు. అది భూమికి 31 బిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. గామా కిరణాలను వెలువరించే ఇలాంటి గెలాక్సీల కోసం మరింత విస్తృతంగా అన్వేషించడానికి ఈ ఆవిష్కారం వీలు కల్పిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. విశ్వం విస్తరిస్తోందని ప్రముఖ శాస్త్రవేత్త ఎడ్విన్ హబుల్ 1929లో కనుగొన్నారు. అనేక ఇతర గెలాక్సీలు మనకు దూరం జరగడాన్ని శాస్త్రవేత్తలు నాటి నుంచి గమనిస్తున్నారు. సదరు గెలాక్సీల కాంతి.. సుదీర్ఘ తరంగ దైర్ఘ్యాల్లోకి (అరుణ వర్ణంలో) మారుతుంది. దీన్ని రెడ్ షిఫ్ట్‌గా పేర్కొంటారు. అలాంటి నక్షత్ర మండలాలను గుర్తించి, తొలినాటి విశ్వం గురించి లోతుగా అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. తాజాగా నైనిటాల్‌లోని 'ఏరీస్' సంస్థ శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్థలకు చెందిన పరిశోధకులతో కలిసి 'స్లోన్ డిజిటల్ స్కై సర్వే'కు సంబంధించిన డేటాను విశ్లేషించారు. అందులో క్రియాశీల కేంద్రభాగం కలిగిన నక్షత్ర మండలాల కోసం అన్వేషించారు. ఈ క్రమంలో అధిక రెడ్ షిఫ్ట్ వద్ద శక్తిమంతమైన గామా కిరణాలను వెలువరించే గెలాక్సీని గుర్తించారు.

### దేశీయంగా తొలిసారి హైడ్రాలిక్ రిగ్స్‌ను తయారు చేసిన ఎంఈఐఎల్



చమురు, ఇంధనం వెలికితీసే హైడ్రాలిక్ రిగ్స్ విభాగంలోకి మౌలిక రంగ సంస్థ మేఘా ఇంజినీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ (ఎంఈఐఎల్) ప్రవేశించింది. దేశంలో తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో వీటిని తయారు చేసి వినియోగంలోకి తెచ్చిన ఘనతను కంపెనీ సొంతం చేసుకుంది. గుజరాత్ అహ్మదాబాద్‌లోని కలోల్ చమురు క్షేత్రంలో ఏర్పాటు చేసిన తొలి రిగ్ తన కార్యకలాపాలను ఏప్రిల్ 7న మొదలు పెట్టింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో హైడ్రాలిక్ వ్యవస్థతో పనిచేసేలా దీనిని రూపొందించారు. భూ ఉపరితలం నుంచి 4,000-6,000 మీటర్ల లోతు వరకు చమురు బావులను ఇవి సులభంగా తవ్వుతాయి.

### ప్రపంచంలోనే అతిపెద్ద సబ్‌మెరైన్‌ను తయారు చేసిన చైనా

ప్రపంచంలోనే అతిపెద్ద అణుశక్తి సబ్‌మెరైన్‌ను(జలాంతర్గామి) ఏప్రిల్ 1 నుంచి చైనా వినియోగంలోకి తీసుకొచ్చింది. హులుదావోలోని బోహైడ్ షిప్‌యార్డ్‌లో దీనిని ప్రారంభించారు. దాదాపు 210 మీటర్ల పొడవు 30 మీటర్ల వెడల్పుతో దీనిని నిర్మించారు. దీనిని టైప్-100 'సన్ జూ' శ్రేణి సబ్‌మెరైన్‌గా పిలుస్తున్నారు. ఇప్పటి వరకు ప్రపంచంలో రష్యా వద్ద ఉన్న టీకేఆర్ 941 టైఫూన్ శ్రేణి సబ్‌మెరైనే అతిపెద్దది. దీని పొడవు 175 మీటర్లు, వెడల్పు 23 మీటర్లు. దీంతో పోల్చినా టైప్ -100 చాలా పెద్ద జలాంతర్గామి. ఇక అమెరికా వద్ద ఉన్న ఒహాయో శ్రేణిలోని బూమర్ సబ్‌మెరైన్ల కంటే ఇది కనీసం మూడు రెట్లు పెద్దది. అమెరికాకు చెందిన ఒహాయో శ్రేణి సబ్‌మెరైన్‌కు 24 బాలిస్టిక్ క్షిపణుల సామర్థ్యం ఉంటే టైప్-100కు 48 క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం ఉంది. ఇక రష్యా వద్ద ఉన్న టైఫూన్ కేవలం 20 క్షిపణులను తీసుకెళ్లగలదు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# వార్తల్లో వ్యక్తులు

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ



భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జస్టిస్ నూతలపాటి వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏప్రిల్ 6న ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 124(2) కింద దఖలుపడిన అధికారాలను అనుసరించి జస్టిస్ రమణను ఏప్రిల్ 24వ తేదీ నుంచి ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తున్నట్లు రాష్ట్రపతి ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ ఎస్ఏ బోబ్డే ఏప్రిల్ 23న పదవీ విరమణ చేస్తారు. ఏప్రిల్ 24న రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో జస్టిస్ రమణ బాధ్యతలు చేపట్టనున్నారు. 2022 ఆగస్టు 26 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) బాధ్యతలు చేపడుతున్న తెలుగు వారిలో జస్టిస్ ఎన్.వి.రమణ రెండో వ్యక్తి. అంతకు ముందు రాజమహేంద్రవరానికి చెందిన జస్టిస్ కోకా సుబ్బారావు సుప్రీం కోర్టు 9వ ప్రధాన న్యాయమూర్తిగా (1966 జూన్ 30 నుంచి 1967 ఏప్రిల్ 11 వరకు) సేవలందించారు.
- సుప్రీంకోర్టులో జస్టిస్ బోబ్డే తర్వాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ.
- ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా పొన్నవరం గ్రామంలో 1957 ఆగస్టు 27న జన్మించిన జస్టిస్ రమణ స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగారు. అమరావతి ఆర్‌వీవీఎస్ కాలేజీ నుంచి బీఎస్సీ డిగ్రీ, 1982లో నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2000 జూన్ 27న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులైన ఆయన.. తర్వాత అదే హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, అనంతరం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2014 ఫిబ్రవరి 17 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు. 2019 మార్చి 7 నుంచి అదే ఏడాది నవంబర్ 26 వరకు సుప్రీంకోర్టు న్యాయ సేవల కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. 2019 నవంబర్ 27 నుంచి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.
- గత ఏడేళ్లుగా సుప్రీంకోర్టులో ఎన్నో ముఖ్యమైన తీర్పులు వెలువరించారు. సుప్రీంకోర్టులో గత ఏడేళ్లలో ఏటా 2వేల వరకు కేసులను విచారించారు. 156 కీలకమైన తీర్పులు ఇచ్చారు. ఇంటర్‌నెట్ ద్వారా వ్యక్తం చేసే భావ ప్రకటన కూడా ప్రాథమిక హక్కు కిందికే వస్తుందని అనురాధ భాసిన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో జస్టిస్ ఎన్.వి.రమణ తీర్పునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుకున్న గుణాన్ని అందులో స్పష్టంగా వివరించారు. ఆ తీర్పే కశ్మీర్ లోయలోకి ఇంటర్‌నెట్ తిరిగి రావడానికి బాటలు వేసింది. ప్రాథమిక హక్కుల స్వరూపంలో వచ్చే మార్పులను ఈ తీర్పు గుర్తించింది. దానికి తోడు కర్ఫ్యూకి సంబంధించి కొన్ని కొలమానాలను కోర్టు నిర్దేశించింది. న్యాయబద్ధమైన అభిప్రాయం, ఆవేదన, ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి సీఆర్‌పీసీలోని సెక్షన్ 144ని ప్రయోగించకూడదని ఈ తీర్పు నిర్దేశించింది. సమాచార హక్కు వ్యక్తిగత గోప్యత హక్కులకు సమాన స్థాయి ఉంది. అందువల్ల ఇందులో ఒకదాని కంటే మరొకటి గొప్పది కాదని సుప్రీంకోర్టు వర్సెస్ సుభాష్ చంద్ర అగర్వాల్ కేసులో జస్టిస్ ఎన్.వి.రమణతో కూడిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు చెప్పింది. ఆతియబరీ టీ, ఆటోమొబైల్ ట్రాన్స్‌పోర్ట్ కేసుల్లో అయిదు దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హరియాణా కేసులో తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సరికొత్త తీర్పు చెప్పింది. అందులో ధర్మాసనం ఇచ్చిన తీర్పును సమర్థిస్తూనే జస్టిస్ ఎన్.వి.రమణ తన ప్రత్యేక అభిప్రాయం వ్యక్తం చేశారు. అయోమయం, విరుద్ధ అభిప్రాయాలకు తావిచ్చేలా ఉన్న రాజ్యాంగంలోని పదో షెడ్యూలుపై శ్రీమంత్ బాలాసాహెబ్ పాటిల్ వర్సెస్ కర్ణాటక లెజిస్లేటివ్ అసెంబ్లీ కేసులో జస్టిస్ రమణ స్పష్టమైన ప్రకటన చేశారు. రాజకీయ నాయకులకు ఆయన కొన్ని సూచనలు చేశారు. రాజకీయాల్లో బేరసారాల్లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడానికి, ప్రజాస్వామ్యం సమర్థవంతగా, సున్నితంగా కొనసాగడానికి శాసనసభలో బలపరీక్ష ఎంత ముఖ్యమో శివసేన వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టంగా చెప్పారు.

### ఏపీ ఎస్ఈసీగా నీలం సాహ్నీ నియామకం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్(ఎస్ఈసీ)గా నీలం సాహ్నీ నియమితులయ్యారు. ఏప్రిల్ 1న విజయవాడలోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్ఈసీగా బాధ్యతలు నిర్వహించిన నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ పదవీకాలం మార్చి 31వ తేదీతో ముగిసింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నీలం సాహ్నీ బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ తొలి మహిళా ఎస్ఈసీగా ఆమె గుర్తింపు పొందారు. నీలం సాహ్నీ 1984 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. కెరీర్ తొలినాళ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం సహాయ



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

కలెక్టర్‌గా పనిచేశారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత 2019 నవంబర్ 13న రాష్ట్ర తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా నియమితులయ్యారు. నీలం సాహ్ని 2019 నవంబర్ 16 నుంచి 2020 డిసెంబర్ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా పని చేశారు. క్యాబినెట్ హోదాలో ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుగా నీలం సాహ్ని కొనసాగారు. అయితే ఎస్ఈసీ పదవి చేపట్టే నాటికి ఆమె ఈ పదవికి రాజీనామా చేశారు.

## టీఎస్‌పీఎస్సీ తాత్కాలిక ఛైర్మన్‌గా సాయిలు



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) తాత్కాలిక ఛైర్మన్‌గా ప్రొఫెసర్ చింతా సాయిలు మార్చి 31న బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు తాత్కాలిక ఛైర్మన్‌గా ఉన్న కృష్ణారెడ్డి పదవీ కాలం మార్చి 18న ముగిసింది. టీఎస్‌పీఎస్సీ సభ్యుల్లో ప్రస్తుతం సాయిలు ఒక్కరే ఉన్నారు. సభ్యుడిగా సాయిలు పదవీ కాలం 2021 నవంబరు 1 వరకు ఉంది. పూర్తిస్థాయి ఛైర్మన్‌ను నియమించే వరకు లేదా సాయిలు పదవీకాలం ముగిసేవరకు ఆయన తాత్కాలిక ఛైర్మన్‌గా కొనసాగుతారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. 2020 డిసెంబర్ నుంచి టీఎస్‌పీఎస్సీ తాత్కాలిక ఛైర్మన్‌తో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

## స్టాప్ టీబీ పార్ట్‌నర్‌షిప్ బోర్డు ఛైర్మన్‌గా కేంద్ర మంత్రి హర్షవర్ధన్



కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచవ్యాప్తంగా క్షయ నిర్మూలనకు కృషి చేస్తున్న 'స్టాప్ టీబీ పార్ట్‌నర్‌షిప్ బోర్డు ఛైర్మన్‌గా ఆయన ఎన్నికయ్యారు. భారత్‌లో 2025 నాటికి క్షయ వ్యాధిని తరిమి కొట్టాలని తీసుకుంటున్న చర్యల కారణంగానే హర్షవర్ధన్ బోర్డు ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు తెలుస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రపంచ సంస్థకు హర్షవర్ధన్ జులై 2021 నుంచి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారని బోర్డ్ ఆఫ్ స్టాప్ టీబీ పార్ట్‌నర్ షిప్ ఒక ప్రకటనలో తెలిపింది. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాధి నిర్మూలనకు అవసరమైన వైద్య, సామాజిక నైపుణ్యాన్ని బోర్డు అందిస్తుందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది.

## నీతి ఆయోగ్ ప్రత్యేక కార్యదర్శిగా కొలనుపాక రాజేశ్వర్‌రావు



నీతిఆయోగ్ ప్రత్యేక కార్యదర్శి(స్పెషల్ సెక్రటరీ)గా 1988 బ్యాచ్ ఐఏఎస్ త్రిపుర కేడర్ అధికారి కొలను పాక రాజేశ్వరరావు నియమితులయ్యారు. ప్రస్తుతం నీతి ఆయోగ్‌లో అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్న రాజేశ్వరరావును స్పెషల్ సెక్రటరీ స్థాయిలో నియమిస్తూ కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏప్రిల్ 6న కేబినెట్ నియామకాల కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన రాజేశ్వర్‌రావు సైకాలజీ, జర్నలిజంలలో పీజీ, సామాజిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించారు. జాతీయ స్థాయిలో ఖనిజ విధాన కమిటీ ఛైర్మన్‌గా విధాన రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. పీఎం జన ఆరోగ్య యోజన పథకం మార్గదర్శకాలను రూపొందించారు.

## అమెరికా సర్జన్ జనరల్‌గా వివేక్ మూర్తి




ప్రవాస భారతీయ వైద్యుడు డాక్టర్ వివేక్ మూర్తి అమెరికా సర్జన్ జనరల్‌గా మరోసారి నియమితులయ్యారు. డాక్టర్ వివేక్ మూర్తి నియామకాన్ని 57-43 ఓట్లతో అమెరికన్ సెనేట్ ఆమోదించింది. వివేక్ మూర్తి అమెరికా సర్జన్ జనరల్ బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. 2013లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో మూర్తి ఈ పదవిని చేపట్టారు. 37 ఏళ్ల వయసులోనే సర్జన్ జనరల్‌గా నియమితులైన వివేక్ మూర్తి చిన్న వయసులోనే ఆ బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత ట్రంప్ హయాంలో మూర్తి ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు.

## ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా దత్తాత్రేయ హొసబళె



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నూతన జాతీయ 'సర్‌కార్యవాహ్' (ప్రధాన కార్యదర్శి)గా కర్ణాటకకు చెందిన దత్తాత్రేయ హొసబళె ఎన్నికయ్యారు. ఈ పదవిని ఆర్ఎస్ఎస్‌లో నం. 2గా పరిగణిస్తారు. బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగిన ఆర్ఎస్ఎస్ అత్యున్నత నిర్ణాయక సంఘమైన అఖిల భారతీయ ప్రతినిధి సభ వార్షిక సమావేశాల్లో మార్చి 20న ఈ ఎన్నిక జరిగింది. ఇప్పటివరకూ ఆ బాధ్యతలను భయ్యాజీ జోషి నిర్వహించేవారు. ఆయన

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా సుశీల్ చంద్ర



భారత 24వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)గా సుశీల్ చంద్ర ఏప్రిల్ 13న బాధ్యతలు స్వీకరించారు. 2022 మే 14 వరకు సుశీల్ చంద్ర సీఈసీగా కొనసాగుతారు. ఇంతకముందు ఈ పదవిలో ఉన్న సునీల్ ఆరోడా ఏప్రిల్ 12న పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో అత్యంత సీనియర్ కమిషనర్‌గా ఉన్న సుశీల్ చంద్రను నూతన సీఈసీగా కేంద్రం నియమించింది. ముగ్గురు సభ్యులుండే ఎన్నికల సంఘంలో సునీల్ ఆరోడా పదవీ విరమణతో సుశీల్ చంద్ర, రాజీవ్ కుమార్ ఇద్దరే మిగిలారు. సుశీల్ చంద్ర సీఈసీ కాగా, రాజీవ్ కుమార్ ఎన్నికల కమిషనర్‌గా కొనసాగుతారు. ఎన్నికల సంఘంలో అత్యంత సీనియర్ కమిషనర్‌ను సీఈసీగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. 1980వ బ్యాచ్ భారత రెవిన్యూ సర్వీస్(ఐఆర్ఎస్) అధికారి అయిన సుశీల్ చంద్ర జమ్మూ-కశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంత సరిహద్దులు నిర్ణయించే కమిషన్‌లో 2020 ఫిబ్రవరి 18 నుంచి ఎక్స్-అఫీషియో సభ్యుడుగా ఉన్నారు. 2019లో ఎన్నికల కమిషనర్‌గా నియమితులు కావడానికి ముందు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి(సీబీడీటీ) ఛైర్మన్‌గా పని చేశారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## ఏపీ హెచ్ఆర్సీ ఛైర్మన్‌గా జస్టిస్ సీతారామమూర్తి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) ఛైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మంథాట సీతారామమూర్తిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపిక చేసింది. కమిషన్ సభ్యులుగా రిటైర్డ్ జిల్లా జడ్జి దండే సుబ్రహ్మణ్యం (జ్యుడీషియల్), న్యాయవాది డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు (నాన్ జ్యుడీషియల్)ను ఎంపిక చేసింది. వారు మార్చి 24న బాధ్యతలు చేపట్టారు.

**జస్టిస్ మంథాట సీతారామమూర్తి:-** తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో 1958 జనవరి 16న జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా జడ్జిగా సహా పలు బాధ్యతలు నిర్వర్తించారు. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గానూ వ్యవహరించారు. 2013 అక్టోబర్ 23న అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత 2016 మార్చి 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది(2020) జనవరి 15న హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు.

**డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు :-** గుంటూరు జిల్లా నంబూరు స్వస్థలం. హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. మానవ హక్కులకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. మానవ హక్కులపై ఆయన రాసిన పలు ఆర్టికల్స్ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

**దండి సుబ్రహ్మణ్యం :-** కర్నూలు నగరానికి చెందిన సుబ్రహ్మణ్యం 1955 ఆగస్టు 8న జన్మించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ హోదాల్లో పని చేశారు.

పదవీకాలం పూర్తి కావడంతో నూతన సర్‌కార్యవాహను ఎన్నుకున్నారు. ఆర్ఎస్ఎస్ విధివిధానాలను రూపొందించడం, తీర్మానాల అమలులో ఈ పదవిలో ఉన్నవారు ప్రముఖ పాత్ర పోషిస్తారు.

### రాయిటర్స్ చీఫ్ ఎడిటర్‌గా అలెశాంద్రా గల్లోని



అంతర్జాతీయ వార్తా సంస్థ 'రాయిటర్స్' చీఫ్ ఎడిటర్‌గా మహిళకు బాధ్యతలు అప్పగించారు. రాయిటర్స్ సంస్థలో ఎడిటర్‌గా చేస్తున్న అలెశాంద్రా గల్లోనిని చీఫ్ ఎడిటర్‌గా ఎంపిక చేశారు. 170 ఏళ్ల చరిత్ర ఉన్న రాయిటర్స్ వార్తా సంస్థలో మహిళా జర్నలిస్టు చీఫ్ ఎడిటర్ కావడం ఇదే మొదటిసారి. ప్రస్తుత ఎడిటర్ స్టీఫెన్ జే అడ్లర్ స్థానంలో రోమ్‌కు చెందిన గల్లోని బాధ్యతలు స్వీకరించనున్నారు. గత దశాబ్ద కాలం నుంచి విధులు నిర్వర్తిస్తున్న స్టీఫెన్ ఏప్రిల్ నెల చివర్లో పదవి విరమణ చేయనున్నారు. ఆయన సారథ్యంలో రాయిటర్స్ వార్తా సంస్థ అనేక జర్నలిజం అవార్డులను గెలుచుకున్నది. ఏడు పులిట్జర్ అవార్డులు గెలుచుకోవడం విశేషం. రాయిటర్స్ ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉంది. రాయిటర్స్ న్యూస్ ఏజెన్సీకి ప్రపంచవ్యాప్తంగా 2450 మంది జర్నలిస్టులు, 600 మంది ఫోటో జర్నలిస్టులు ఉన్నారు. 1851లో పాల్ రాయిటర్స్ అనే వ్యక్తి లండన్‌లో ఈ సంస్థను స్థాపించాడు.

### ఎన్ఎస్‌జీ నూతన అధిపతిగా గణపతి



జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎం.ఎ.గణపతి, కేంద్ర రిజర్వు పోలీసు దళం(సీఆర్‌పీఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా కుల్దీప్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వశాఖ మార్చి 16న ఉత్తర్వులు జారీ చేసింది. గణపతి.. ప్రస్తుతం పౌర విమానయాన భద్రతా బ్యూరో (బీసీఏఎస్)కు డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తున్నారు. 1986 బ్యాచ్‌కే చెందిన కుల్దీప్ సింగ్ పశ్చిమ బెంగాల్ క్యాడర్ అధికారి.

### ఏఐబీఏ కమిటీ ఛైర్మన్‌గా మేరీకోమ్



బాక్సింగ్ అసోసియేషన్ (అసోసియేషన్ ఇంటర్నేషనల్ డి బాక్స్ అమెచ్యూర్-ఏఐబీఏ) ఛాంపియన్స్, వెటరన్స్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా భారత బాక్సర్ మేరీకోమ్ మార్చి 3న ఎంపికయ్యింది. ప్రపంచవ్యాప్తంగా గొప్ప విజయాలు సాధించి, ఎంతో గౌరవం పొందుతున్న బాక్సర్లతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఏఐబీఏ అధ్యక్షుడిగా ఉమర్ క్రెమ్లెవ్ ఉన్నారు.

### అమెరికా యుద్ధనౌకలోని తుపాకీకి మహిళ ఆఫీసర్ పేరు

అమెరికా నౌకాదళంలో చీఫ్ పెట్టీ ఆఫీసర్‌గా నియమితులైన తొలి మహిళకు అరుదైన గౌరవం దక్కింది. యూఎస్ఎస్ కాన్‌స్టిట్యూషన్ అనే యుద్ధనౌకలోని ఒక భారీ తుపాకీకి ఆమె పేరును పెడుతున్నట్లు నేవీ పేర్కొంది. లోరెట్టా పర్ఫెక్టస్ వాల్ష్ పేరిట 'ఫర్ఫెక్టస్' అని ఆ ఆయుధానికి నామకరణం చేసింది. ఆమె 1917 మార్చి 21న నౌకాదళ చీఫ్ పెట్టీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. 'మహిళా మాసాన్ని' పురస్కరించుకొని మార్చి 22న బోస్టన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పేరును ఖరారు చేశారు. యూఎస్ఎస్ కాన్‌స్టిట్యూషన్.. ప్రపంచంలోనే అత్యంత పురాతన యుద్ధనౌక. 1797 నుంచి 1855 వరకూ అది సేవలు అందించింది. ఇప్పటికీ సముద్రయానం చేసే స్థితిలో ఉంది. ఎన్నో యుద్ధాల్లో పాల్గొన్న ఈ నౌక.. ఓటమి ఎరుగదు.

### అమెరికా చరిత్రలో తొలిసారిగా ట్రాన్స్‌జెండర్‌కు కీలక పదవి



అమెరికా చరిత్రలోనే తొలిసారిగా ఒక ట్రాన్స్ జెండర్‌కు ప్రభుత్వంలో కీలక పదవి లభించింది. అధ్యక్షుడు జోబైడెన్‌కు ఆరోగ్య రంగంలో సహాయకురాలిగా రాచెల్ లెవీన్ నియామకానికి అమెరికా సెనేట్ మార్చి 24న ఆమోద ముద్ర వేసింది. ఆమె నియామకాన్ని 52-48 ఓట్లతో సెనేట్ ఖరారు చేసింది. ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు కూడా రాచెల్‌కు మద్దతు ఇచ్చారు. పెన్సిల్వేనియా స్టేట్ కాలేజీ ఆఫ్ మెడిసన్ పీడియాట్రీషన్‌గా పనిచేస్తున్న రాచెల్ ఆరోగ్య రంగంలో అసిస్టెంట్ సెక్రటరీగా కరోనా వైరస్‌పై పోరాటానికి ఏర్పాటు చేసిన బృందానికి నేతృత్వం వహిస్తారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

### ప్రపంచ అపర కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ



భారత్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ప్రపంచ అపర కుబేరుల జాబితాలో చేరారు. ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన 20వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ ఏడాది అదానీ గ్రూపునకు చెందిన వివిధ రంగాల షేర్లు గణనీయంగా పెరగడంతో ఆయన సంపద కూడా అంతే భారీ స్థాయిలో పెరిగింది. దీంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) అధినేత ముకేశ్ అంబానీ తర్వాత ఫోర్బ్స్ టాప్-20 జాబితాలో స్థానం దక్కించుకున్న రెండవ భారతీయునిగా అదానీ నిలిచారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్లాంట్లు, బొగ్గు గనుల్లాంటి వివిధ రంగాల్లో వ్యాపారాలు సాగిస్తున్న అదానీ గ్రూపు ఇటీవల సాంకేతిక రంగంలోకి కూడా అడుగు పెట్టింది. 2021లో అదానీ గ్రూపునకు చెందిన టోటల్ గ్యాస్ లిమిటెడ్ షేర్ల విలువ ఏకంగా 96 శాతం ఎగబాకగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 90 శాతం పెరిగాయి. ఫలితంగా గతేడాది 16.2 బిలియన్ డాలర్లు (రూ. 1,19,006 కోట్లు)గా ఉన్న గౌతమ్ అదానీ సంపద ఈ ఏడాది 59 బిలియన్ డాలర్ల (రూ. 4,33,450 కోట్ల)కు వృద్ధి చెందింది. దీంతో ఈ ఏడాది ఆయన ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్, ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కంటే ఎక్కువ సంపద ఆర్జించిన వ్యక్తిగా నిలిచారు. భారత్‌లో టాటా గ్రూప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తర్వాత మార్కెట్ విలువలో 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అధిగమించిన మూడో గ్రూపుగా గౌతమ్ అదానీ గ్రూపు ఆవిర్భవించింది.

### వాయుసేనకు ఎంపికైన గురుకుల విద్యార్థిని చాముండేశ్వరిదేవి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవాపురంలోని ప్రభుత్వ గురుకుల మహిళా సైనిక శిక్షణ కళాశాల విద్యార్థిని చాముండేశ్వరిదేవి వాయుసేనకు ఎంపికయ్యారు. మైసూరులోని సర్వీసెస్ సెలక్షన్ బోర్డు(ఎస్ఎస్‌బీ) క్లియర్ ఎయిర్‌ఫోర్స్‌కు సిఫారసు చేసింది. భువనగిరి సాంఘిక సంక్షేమ మహిళా సాయుధ దళాల శిక్షణ కళాశాలల నుంచి భారత వాయుసేనకు అధికారిగా ఎంపికైన తొలి గురుకుల విద్యార్థినిగా చాముండేశ్వరిదేవి చరిత్ర సృష్టించింది.

### సీఆర్‌పీఎఫ్ జవాను రాకేశ్వర్ సింగ్ విడుదల



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ దండకారణ్యంలో తమ వద్ద బందీగా ఉన్న సీఆర్‌పీఎఫ్ (కోబ్రా) జవాను రాకేశ్వర్ సింగ్ మన్హాస్‌ను మావోయిస్టులు ఏప్రిల్ 8న విడుదల చేశారు. ఏప్రిల్ 3న బీజాపూర్ జిల్లాలోని తెర్రెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎదురుకాల్పులు జరిగిన సమయంలో 22 మంది జవాన్లను మావోయిస్టులు హతమార్చారు. ఇదే క్రమంలో కోబ్రా 210 బెటాలియన్‌కు చెందిన రాకేశ్వర్ సింగ్‌ను తమ బందీగా పట్టుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని జొన్నగూడ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీ స్థాయిలో ప్రజాకోర్టు ఏర్పాటు చేశారు. వారి సమక్షంలోనే జమ్మూకశ్మీర్‌కు చెందిన రాకేశ్వర్ సింగ్‌ను తాళ్లు విప్పి విడుదల చేశారు. మధ్యవర్తులైన ధర్మపాల్ సైనీ, గోండ్వానా సమాజ్ అధ్యక్షుడు తెల్లం బోరయ్య, మరో ఏడుగురు జర్నలిస్టులకు అతన్ని అప్పగించారు.

### ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ బీపీ కనుంగో పదవీ విరమణ



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్ బీపీ కనుంగో ఏప్రిల్ 2న పదవీ విరమణ చేశారు. కనుంగో ఏడాది పదవీకాలం పొడిగింపు ఏప్రిల్ 2వ తేదీ నాటికి ముగిసింది. 1982లో కనుంగో ఆర్‌బీఐలో చేరారు. నగదు నిర్వహణ, విదేశీ పెట్టుబడులు, నిర్వహణ, పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్ వంటి పలు కీలక విభాగాల్లో ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఉర్జిత్ పటేల్ గవర్నర్‌గా ఉన్న సమయంలో 2017 ఏప్రిల్‌లో డిప్యూటీ గవర్నర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2020 ఏప్రిల్ 2తో ఆయన మూడేళ్ల పదవీ కాలం ముగిసింది. అయితే ఆయన పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది.

### 8.78 సెకన్లలో 100 మీటర్ల పరుగుతో శ్రీనివాసగౌడ రికార్డు



అభినవ ఉసేన్‌బోల్ట్‌గా అందరి ప్రశంసలు పొందుతున్న కంబళ వీరుడు శ్రీనివాసగౌడ తన రికార్డును తానే అధిగమించాడు. మార్చి 28న కర్ణాటక రాష్ట్రం మంగళూరు సమీపంలోని బంట్వాళ తాలూకా కక్యపదవు గ్రామంలో నిర్వహించిన కంబళ పోటీల్లో ఆయన వంద మీటర్ల దూరాన్ని దున్నపోతులతో కలిసి 8.78 సెకన్లలోనే చేరుకున్నారు. ఇటీవలే ఆయన వేణూరులో నిర్వహించిన కంబళ పోటీల్లో వంద మీటర్ల దూరాన్ని 8.96 సెకన్లలో చేరుకున్నారు. ఇప్పుడా రికార్డును అధిగమించాడు.

### పాక్ జలసంధిని ఈదిన తొలి తెలుగు మహిళగా శ్యామల రికార్డు



భారత్, శ్రీలంకల మధ్యనున్న పాక్ జలసంధిని ఈదిన తొలి తెలుగు మహిళగా గోలి శ్యామల రికార్డు సృష్టించారు. 30 కిలోమీటర్ల పొడవున్న ఈ జలసంధిని శ్యామల 13 గంటల 43 నిమిషాల్లోనే ఈది రికార్డు నెలకొల్పారు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన రెండో మహిళగా, తొలి తెలుగు మహిళగా శ్యామల

### 'రీసైక్లింగ్ హీరోయిన్'గా సాహితీ స్నిగ్ధ



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 'రీసైక్లింగ్ హీరోయిన్'గా సాహితీ స్నిగ్ధకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపునిచ్చింది. తెలంగాణ నుంచి ఈ పురస్కారం పొందిన మొదటి వ్యక్తి స్నిగ్ధ కావడం విశేషం. స్నిగ్ధకు చిన్నప్పటి నుంచి పర్యావరణంపై మక్కువ. బీటెక్ పూర్తయిన తర్వాత అమెరికాకు వెళ్లి తన ఇష్టానికి తగినట్టు 'గ్రీన్ టెక్నాలజీస్'లో మాస్టర్స్ చేశారు. అనంతరం అమెరికా, కెన్యా, దుబాయ్ వంటి దేశాల్లో హరిత భవనాలు, పునరుత్పాదక శక్తి వనరుల ప్రాజెక్టుల్లో పనిచేశారు. పలు ఎన్జీవోలు, ప్రభుత్వ సంస్థలతో కలిసి వాతావరణ మార్పులపై అవగాహన కల్పించారు. 2018లో అమెరికా నుంచి భారతదేశానికి తిరిగి వచ్చిన ఆమె 'వేస్ట్ వెంచర్స్ ఇండియా' అనే సంస్థలో మేనేజర్‌గా చేరారు. ప్రస్తుతం సీవోవో, డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

...ఈత్సాహ: మార్చి 19న తెల్లవారుజామున శ్రీలంకలోని పాక్ జలసంధిలో ...మొదలుపెట్టిన శ్యామల 13 గంటల 43 నిమిషాల పాటు బంగాళాఖాతంలో ...ఈతగా ఈది తమిళనాడు రామేశ్వరంలోని ధనుష్కోటి తీరానికి ...చుకున్నారు. గోలి శ్యామల స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట.

## ...బైడెన్ యంత్రాంగంలో ఇద్దరు ప్రవాస భారతీయ మహిళలకు పదోన్నతులు

...అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పాలనా యంత్రాంగంలో భాగస్వాములైన ...ఇద్దరు ప్రవాస భారతీయ మహిళలకు పదోన్నతులు లభించాయి. రవాణా ...శాఖకు చెందిన ఫెడరల్ మోటార్ క్యారియర్ సేఫ్టీ విభాగ ఉపఅధినేతగా ...ఉన్న న్యాయ నిపుణురాలు మీరా జోషి ఇప్పుడు ఆ విభాగ అధిపతి కానున్నారు. ...పర్యావరణ, జల సంరక్షణ సంస్థ ఉప అధిపతిగా ఉన్న రాధికా ఫాక్స్‌ను ఆ సంస్థ ...అధిపతిగా నామినేట్ చేయనున్నట్లు శ్వేత సౌధం ఒక ప్రకటనలో తెలిపింది.

## బ్రిటన్ రాణి ఎలిజబెత్ భర్త ప్రిన్స్ ఫిలిప్ మృతి



బ్రిటన్ రాణి ఎలిజబెత్-2 భర్త ప్రిన్స్ ఫిలిప్ (99) ఏప్రిల్ 9న లండన్‌లో మరణించినట్లు బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించింది. ఫిలిప్‌ను డ్యూక్ ఆఫ్ ఎడిన్‌బరో అని కూడా పిలుస్తారు. ఆయన 1921 జూన్ 10న గ్రీక్ రాజ కుటుంబంలో జన్మించాడు. గ్రీకు, డెన్మార్క్ రాజ కుటుంబాల వారసుడైన ప్రిన్స్ ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్‌లో చదువుకున్నారు. 1947 నవంబరు 20న ఎలిజబెత్‌ను వివాహం చేసుకున్నారు.

## 'గ్లోబల్ టీచర్' మరియమ్మ మృతి



గ్లోబల్ టీచర్ అవార్డుకు స్ఫూర్తి ప్రదాత మరియమ్మ వార్కే(89) ఏప్రిల్ 2న లండన్‌లో మరణించారు. కేరళకు చెందిన మరియమ్మ దుబాయ్‌లో విద్యారంగంలో విశేషంగా సేవచేసి అక్కడి విద్యావ్యవస్థలో గొప్ప మార్పునకు కారణమయ్యారు. మరియమ్మ తన జీవితమంతా ఉపాధ్యాయురాలిగా విద్యార్థులను తీర్చిదిద్దడంలోనే గడిపారు. ఆమె స్ఫూర్తితో కుమారుడు సన్నీ వార్కే 2015లో గ్లోబల్ టీచర్ అవార్డును ఏర్పాటు చేశారు.

## ఖాకీ బతుకులు నవల రచయిత గంటినపాటి మోహనరావు మృతి

...స్పార్టకస్ కలం పేరుతో పోలీస్ వ్యవస్థలోని మరో కోణాన్ని 'ఖాకీ బతుకులు' ...నవలగా చిత్రీకరించి సంచలనం రేపిన విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ గంటినపాటి ...మోహనరావు(68) గుంటూరు జిల్లా తెనాలిలో మార్చి 21న మరణించారు. ...1940-75 మధ్య పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేసిన తన తండ్రి ...హాటు జీవితానుభవాలతో రాసిన ఈ నవల, 1996లో పుస్తకరూపం దాల్చింది.

## దేశంలోనే తొలి ఎమ్మెల్యే బాపు సాహెబ్ భోసలే మృతి

...దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన స్వాతంత్ర్య ...సమరయోధుడు, గాంధేయవాది సదాశివరావు బాపు సాహెబ్ భోసలే (101) ...కర్ణాటకలోని బెళగావి తాలూకా కడోలి గ్రామంలో ఏప్రిల్ 15న మరణించారు. ...భోసలే బెళగావి దక్షిణ, హిరేబాగేవాడి స్థానాల నుంచి కర్ణాటక శాసనసభకు ...రెండు సార్లు ఎన్నికయ్యారు. భూదానోద్యమంలో పాల్గొనడమే కాకుండా తనకున్న ...5 ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టారు.

## తెలంగాణ మాజీ మంత్రి చందూలాల్ మృతి



తెలంగాణ మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ (67) హైదరాబాద్‌లో ఏప్రిల్ 15న మరణించారు. ప్రస్తుత ములుగు జిల్లా జగ్గన్నపేటలో 17 ఆగస్టు 1954న జన్మించిన ఆయన 1985లో ఎమ్మెల్యేగా గెలిచి అప్పటి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో గిరిజన సంక్షేమ మంత్రిగా పని చేశారు. 1996 మధ్యంతర లోక్‌సభ ఎన్నికల్లో, 1998 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన వరంగల్ స్థానం నుంచి టీడీపీ తరఫున పోటీచేసి గెలుపొందారు. 2005లో టీడీపీని వీడి కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ సభ్యత్వం తీసుకుని తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున విజయం సాధించిన చందూలాల్‌కు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కింది.

## సంక్షిప్త సమాచారం

- చిత్తూరు జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు సముద్రాల శ్రీధర్ అమెరికా డెలావర్ కౌంటీలోని డెల్హై మేయర్‌గా ఎన్నికయ్యారు.
- ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఛైర్మన్‌గా సంజీవ్ కుమార్ మార్చి 25న నియమితులయ్యారు.
- యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) సీఈవోగా సౌరభ్ గార్గ్ మార్చి 26న నియమితులయ్యారు.
- ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా అతీష్‌చంద్ర మార్చి 26న నియమితులయ్యారు.
- వాణిజ్య ప్రోత్సాహక అంతర్జాతీయ సంస్థ బ్రిక్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ(సీసీఐ) అంతర్జాతీయ బ్రాండ్ అంబాసిడర్ (2021-22)గా హైదరాబాద్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సృష్టి జూపూడి నియమితులయ్యారు.
- స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కల్వకుంట కవిత రెండోసారి ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2న హైదరాబాద్‌లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో కవిత విజయం సాధించారు.
- నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ (ఎన్‌జేఏ) డైరెక్టర్‌గా మద్రాస్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ అమ్రేశ్వర్ ప్రతాప్ సాహి మార్చి 1న నియమితులయ్యారు.
- ఫెడరల్ జడ్జిగా భారత అమెరికన్ రూపా రంగ పుట్టగుంట ఏప్రిల్ 1న నియమితులయ్యారు. అమెరికాలోని వాషింగ్టన్ కోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో జిల్లా కోర్టుకు ఎంపికైన తొలి ఆసియా అమెరికన్ ఈమె.
- ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) సీఎండీగా సుభాష్ కుమార్ ఏప్రిల్ 2న బాధ్యతలు చేపట్టారు. ఓఎన్‌జీసీని 1956, ఆగస్టు 14న స్థాపించారు. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

ఆల్ ఇన్ వన్ గ్రూప్



# అవార్డులు

## ముజీబుర్ రెహ్మన్, ఖబూస్ సయిద్‌కు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం

ప్రపంచంలోని వివిధ రంగాల ప్రముఖులకు ఇచ్చే గాంధీ శాంతి పురస్కారాలను కేంద్ర సాంస్కృతిక శాఖ మార్చి 22న ప్రకటించింది. 2020, 2019 సంవత్సరాలకు కలిపి ఒకేసారి ఈ పురస్కారాలను వెల్లడించింది. 2020 సంవత్సరానికి దివంగత బంగ్లాదేశ్ నేత, బంగబంధుగా కీర్తిగాంచిన షేక్ ముజీబుర్ రెహ్మాన్‌కు, 2019 సంవత్సరానికి ఒమన్ దేశానికి చెందిన దివంగత సుల్తాన్ ఖబూస్ బిన్ సయిద్ అల్ సయిద్‌కు బహూకరించనున్నట్లు తెలిపింది. పురస్కారం కింద కోటి రూపాయల నగదు, ప్రశంసా పత్రం, చేనేత వస్త్రాన్నిగానీ, సంప్రదాయ హస్తకళల వస్తువును గానీ బహూకరిస్తారు. ముజీబుర్ రెహ్మాన్, ఖబూస్.. ఇద్దరూ గాంధీజీ చూపిన అహింసాయుత మార్గంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరివర్తన కోసం చేసిన విశేషకృషికి గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.





- బంగ్లాదేశ్‌కు తొలి అధ్యక్షుడిగా, రెండవ ప్రధానిగా షేక్ ముజీబుర్ రెహ్మాన్ బాధ్యతలు నిర్వర్తించారు.
- భారత్-ఒమన్ దేశాల మధ్య సంబంధాల మెరుగుదలకు చేసిన కృషికిగాను సుల్తాన్ ఖబూస్‌కు పురస్కారాన్ని ప్రకటించింది. 2019కి గాంధీ శాంతి పురస్కారానికి ఎంపికైన ఖబూస్ అంతర్జాతీయ సమస్యలు తలెత్తినప్పుడు మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించడంలో చొరవ తీసుకొని, శాంతియుత మార్గంలో పరిష్కారానికి కృషిచేసి ప్రపంచ మన్ననలు పొందారు. పలు ప్రాంతాల్లో వివాదాలు, సంఘర్షణలు తలెత్తినప్పుడు శాంతియుత ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారు. భారత్- ఒమన్ మధ్య ప్రత్యేక సంబంధాల నిర్మాణంలో ఆయనదే కీలక పాత్ర. భారత్‌లో విద్యాభ్యాసం చేసిన ఖబూస్ మన దేశంతో ప్రత్యేక సంబంధాలు కొనసాగించారు. ఆయన నాయకత్వంలో భారత్, ఒమన్ వ్యూహాత్మక భాగస్వాములుగా మారాయి.

### శరణ్ కుమార్ లింబాలేకు సరస్వతి సమ్మాన్-2020



ప్రముఖ మరాఠీ రచయిత డాక్టర్ శరణ్ కుమార్ లింబాలే సరస్వతి సమ్మాన్-2020కు మార్చి 31న ఎంపికయ్యారు. ఆయన రచించిన 'సనాతన్' పుస్తకానికి ఈ అవార్డు లభించింది. ఈ నవలలో దళిత పోరాటం, సామాజిక అంశాలను వివరించారు. ఈ అవార్డు కింద రూ. 15 లక్షలు ప్రశంసా పత్రం దక్కనున్నాయి.

### శరద్ పగారేకు వ్యాస్ సమ్మాన్ అవార్డు-2020



హిందీ రచయిత, ప్రొఫెసర్ శరద్ పగారేకు వ్యాస్ సమ్మాన్ అవార్డు-2020 మార్చి 25న లభించింది. ఈయన రచించిన 'పాటలీపుత్ కీ సామ్రాజ్ఞి' నవలకు ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు కింద రూ. 4 లక్షల నగదును అందజేస్తారు. 1991లో ఈ అవార్డును స్థాపించారు. కేకే బిర్లా ఫౌండేషన్ బహుమతిని ప్రదానం చేస్తుంది.

### 74వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్ విజేతల జాబితా విడుదల



74వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్ (బాఫ్తా) విజేతల జాబితా విడుదలైంది. లండన్‌లోని రాయల్ ఆల్బర్ట్ హాల్‌లో ఈ వేడుక వర్చువల్‌గా జరిగింది. బాఫ్తా విజేతల ప్రకటన ఏప్రిల్ 10,11 తేదీల్లో జరిగింది. మొత్తం 25 విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ చిత్రంగా 'నోమాడ్ ల్యాండ్' నిలిచింది. ఉత్తమ నటుడి అవార్డును సర్ అంథోనీ హాప్కిన్స్ (ఫాదర్), ఉత్తమ నటి అవార్డును ఫ్రాన్సెస్ మెక్ డోర్మాండ్ (నోమాడ్ ల్యాండ్) దక్కించుకున్నారు. బెస్ట్ డైరెక్టర్ అవార్డును చోలే జావ్ (నోమాడ్ ల్యాండ్) దక్కించుకున్నారు. బెస్ట్ యానిమేటెడ్ ఫిల్మ్‌గా 'సోల్', బెస్ట్ డాక్యుమెంటరీగా 'మై ఆక్టోపస్ టీచర్', స్పెషల్ ఎఫెక్ట్స్ విభాగంలో 'టెనెట్' నిలిచాయి.

### జాతీయ పంచాయతీ అవార్డులు

ఉత్తమ ప్రతిభ చూపిన గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పంచాయతీ పురస్కారాలను ప్రకటించింది. అవార్డులకు ఎంపికైన జడ్పీ, మండల పరిషత్తులు, గ్రామ పంచాయతీలకు నగదు బహుమతి అందించనున్నారు. జడ్పీకి రూ. 50 లక్షలు, మండల పరిషత్తులకు రూ. 25 లక్షల చొప్పున నగదు బహుమతి ఇస్తారు. గ్రామ పంచాయతీల్లో క్యాటగిరీల ఆధారంగా రూ. 12 లక్షల నుంచి 8 లక్షల వరకు నగదును నేరుగా వాటి అకౌంట్‌లో వేస్తారు.

#### ఆంధ్రప్రదేశ్

- వివిధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు రాష్ట్రానికి 16 జాతీయ స్థాయి పంచాయతీ అవార్డులు లభించాయి.
- దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ స్వశక్తీకరణ్ పురస్కారం కింద జిల్లా స్థాయి అవార్డుకు గుంటూరు, కృష్ణా ఎంపికయ్యాయి. మండల స్థాయి అవార్డుకు చిత్తూరు జిల్లా సదుం, తూర్పు గోదావరి జిల్లా కాకినాడ గ్రామీణం, అనంతపురం జిల్లా పెనుకొండ, కృష్ణా జిల్లాలో విజయవాడ గ్రామీణ మండలం ఎంపికయ్యాయి. పంచాయతీ స్థాయి అవార్డుకు చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె మండలంలో రేణిమాకులపల్లె, నెల్లూరు జిల్లా కావలి మండలంలో తాళ్లపాలెం, తడ మండలంలో తడకండ్రిగ, ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలో కొండేపల్లి, విశాఖ జిల్లా అరకు వ్యాలీ



Google: www.ourstudycircle.in/upscpdf/

మండలంలో పెదలబుడు, గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలో గుల్లపల్లి, కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో వర్కూరు గ్రామ పంచాయతీ ఎంపికయ్యాయి.


- దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ గ్రామసభ పురస్కారానికి నెల్లూరు గ్రామీణ మండలంలోని పాత వెల్లంటి గ్రామ పంచాయతీ ఎంపికైంది.
- గ్రామ స్థాయి డెవలప్‌మెంట్ ప్లాను విభాగంలో తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం మండలంలోని పి.రాగంపేట పంచాయతీని ఎంపిక చేశారు.

### తెలంగాణ

2019-20 సంవత్సరానికిగాను తెలంగాణకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ స్వశక్తికరణ్ పురస్కార్, నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామ పురస్కార్, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, చిన్నారుల స్నేహపూర్వక గ్రామపంచాయతీ విభాగాల్లో 12 పురస్కారాలు వచ్చాయి.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పురస్కారం కింద మెదక్ జిల్లా పరిషత్‌కు, జగిత్యాల జిల్లా కోరుట్ల, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల పరిషత్‌లకు పురస్కారాలివ్వనున్నారు. గ్రామపంచాయతీ పురస్కారాల విభాగంలో బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కింద కరీంనగర్ జిల్లా పార్లపల్లి, సహజ వనరుల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా హరిదాస్‌నగర్, పారిశుద్ధ్య విభాగంలో సిద్దిపేట జిల్లా మిట్టపల్లి, మాల్యాల్, ఆదిలాబాద్ జిల్లా రుయ్యాడి, జనరల్ విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లా చక్రపూర్‌లను ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా సుందిళ్లను నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ పురస్కారం, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పురస్కారం వరించాయి. స్నేహపూర్వక గ్రామపంచాయతీ కింద రాజన్న సిరిసిల్ల జిల్లా మోహినీకుంట ఎంపికైంది.

### ముళ్లపూడి నరేంద్రనాథ్‌కు యు.బి.రాఘవేంద్రరావు స్మారక పురస్కారం



పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ జేఎండీ ముళ్లపూడి నరేంద్రనాథ్‌కు 2020వ సంవత్సరానికిగాను 'యు.బి. రాఘవేంద్రరావు స్మారక పురస్కారం' లభించింది. చక్కెర పరిశ్రమకు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా క్షేత్రం, అవార్డు కమిటీ ఏకగ్రీవంగా పురస్కారానికి ఎంపిక చేశాయి.

### ఏపీ పోలీసుశాఖకు మూడు పురస్కారాలు




ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ ఒకే రోజు వివిధ జాతీయ సంస్థల నుంచి 3 వేర్వేరు పురస్కారాలు అందుకుంది. స్మార్ట్ ఇన్నోవేటివ్ పోలీసింగ్‌కుగాను ఫిక్కీ సంస్థ ప్రత్యేక జ్యూరీ పురస్కారాన్ని ప్రకటించగా, ప్రజాభద్రత విభాగంలో సమర్థమైన సేవలకు స్కోచ్ అవార్డు లభించింది. ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్) అమలుకు గాను జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) పురస్కారం దక్కింది.

### సింగరేణి థర్మల్ కేంద్రానికి జాతీయ స్థాయి పురస్కారం

ఫ్లైయాష్‌ను 100 శాతం పైబడి సద్వినియోగం చేసినందుకు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయస్థాయిలో పురస్కారం లభించింది. మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవాలో ఏప్రిల్ 9న జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఈ అవార్డును అందజేశారు. సుమారు 500 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్న థర్మల్ ప్లాంట్ల విభాగంలో సింగరేణి ఈ అవార్డును సాధించింది.

### ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్‌కు ఇండియన్ సిమెంట్ రివ్యూ అవార్డు

ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ (నాగార్జున సిమెంట్) తాజాగా ప్రతిష్ఠాత్మక ఇండియన్ సిమెంట్ రివ్యూ పురస్కారాన్ని గెలుచుకుంది. దేశీయంగా అత్యంత వేగంగా ఎదుగుతున్న సిమెంటు కంపెనీ (స్మాల్ విభాగం)గా అవార్డును కైవసం చేసుకుంది. గడిచిన ఆరేళ్లుగా ఆర్థిక పనితీరు, వృద్ధి తదితర అంశాల ప్రాతిపదికన ఎన్‌సీఎల్ ఈ అవార్డును దక్కించుకుంది.

### రామ్మోహన్‌నాయుడికి సన్సద్ రత్న పురస్కారం

పార్లమెంటులో తగిన ప్రతిభ కనబరుస్తున్నందుకు ముగ్గురు ఎంపీలకు సన్సద్ మహారత్న పురస్కారాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ సునీల్ అరోడా అందజేశారు. మార్చి 20న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో వీటిని భర్తృహరి మెహతాబ్ (బీజేడీ), సుప్రియా సూలే (ఎన్‌సీపీ), శ్రీరంగ్ అప్పా బర్నే (శివసేన) అందుకున్నారు. మరో 12 మందికి సన్సద్ రత్న అవార్డులు బహూకరించారు. వీరిలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు (తెలుగుదేశం) పార్టీ ఉన్నారు. చెన్నైకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రైమ్ పాయింట్, ఈ-మ్యాగజైన్ ప్రీసెన్స్‌లు సంయుక్తంగా వీటిని బహూకరించాయి.

### హేమ ఎల్లాప్రగడ ఉద్యమానికి 'యూకే పార్లమెంట్ వీక్ యాక్టివిటీ ఆఫ్ ది ఇయర్' పురస్కారం



యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఓరుగల్లు మహిళ చేపట్టిన తెలుగు ఉద్యమానికి అక్కడి పార్లమెంట్‌లో గుర్తింపు లభించింది. ఆమె అధ్యక్షురాలిగా ఉన్న యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు హిందూ ఆర్గనైజేషన్ (ఉరో) 'యూకే పార్లమెంట్ వీక్ యాక్టివిటీ ఆఫ్ ది ఇయర్' పురస్కారం గెలుచుకుంది. వరంగల్‌కు చెందిన హేమ ఎల్లాప్రగడ యూకేలో స్థిరపడ్డారు. తెలుగు భాష పరిరక్షణకు అక్కడ అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. యూకేలో సుమారు 50 వేల మంది తెలుగు వారు స్థిరపడినా అక్కడి జనరల్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జీసీఎస్ఈ)లో తెలుగు భాషకు చోటు దక్కలేదు. గుజరాతీ, హిందీ, తమిళం, పంజాబీ లాంటి పలు భారతీయ భాషలను జీసీఎస్ఈలో భాగంగా అక్కడి విద్యాలయాల్లో బోధిస్తున్నారు. తెలుగును కూడా చేర్చాలని హేమ ఎల్లాప్రగడ ఉద్యమం చేస్తున్నారు. జీసీఎస్ఈలో ఏదైనా భాషను చేర్చాలంటే యూకేలో ఆ భాషను మాట్లాడే జనాభా తగినంత మంది ఉండాలి. అప్పుడే అక్కడి పార్లమెంట్ దాన్ని ఆమోదిస్తుంది. 2011 జనాభా లెక్కల్లో అక్కడ తెలుగు వారు కేవలం 11వేల మంది మాత్రమే ఉన్నట్లు నమోదైంది. వాస్తవానికి 50 వేల మంది వరకూ ఉన్నా తాము మాట్లాడుతున్న ప్రధాన భాష తెలుగని వారు జనాభా లెక్కల సమయంలో పేర్కొనకపోవడంతో నమోదు కాలేదు. 2021 జనాభా లెక్కల గణన ప్రక్రియ గతేడాది మొదలైంది. ఈసారి తెలుగు వాళ్లంతా తాము మాట్లాడే ప్రధాన భాష తెలుగేనని నమోదు చేయాలని హేమ 'ఉరో' తరఫున ఉద్యమం మొదలుపెట్టారు. 32 తెలుగు సంఘాలను ఏకతాటిపైకి తెచ్చారు. తద్వారా తెలుగును విద్యాలయాల్లో ఒక సబ్జెక్టుగా చేర్పేలా కృషి చేస్తున్నారు. ఇలాంటి పోరాటాలకు అక్కడి 'పార్లమెంట్ వీక్' గుర్తింపునిస్తుంది. ఈ పోటీకి 8 వేల దరఖాస్తులు రాగా మొత్తం నాలుగు పురస్కారాలు లభించాయి. అందులో 'వీక్ యాక్టివిటీ ఆఫ్ ది ఇయర్' పురస్కారం 'ఉరో'కు దక్కింది.


https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

ఆల్ ఇన్ వన్ గ్రూప్



# క్రీడాంశాలు

## విజ్డెన్ 'దశాబ్దపు వన్డే క్రికెటర్'గా విరాట్ కోహ్లీ



ప్రతిష్ఠాత్మక క్రికెట్ మ్యాగజీన్ విజ్డెన్ 'దశాబ్దపు (2010-2020) వన్డే క్రికెటర్'గా టీమ్ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ ఎంపికయ్యాడు. తొలి అంతర్జాతీయ వన్డేకు 50 ఏళ్లవుతున్న నేపథ్యంలో 1971 నుంచి 2021 మధ్య దశాబ్దానికి ఒక్కరు చొప్పున ఐదుగురు అత్యుత్తమ ఆటగాళ్లను విజ్డెన్ ఎంపిక చేసింది. 2010 దశాబ్దానికి అత్యుత్తమ వన్డే ఆటగాడిగా కోహ్లీ ఎంపికయ్యాడు. 2010 నుంచి పదేళ్ల కాలంలో వన్డేల్లో కోహ్లీ 60 పైచిలుకు సగటుతో 11,000 పరుగులు రాబట్టాడు. అందులో 42 సెంచరీలు ఉన్నాయి. క్రికెట్ దిగ్గజాలు కపిల్‌దేవ్ (1980-90), సచిన్ టెండూల్కర్ (1990-2000)లకు కూడా ఈ గౌరవం దక్కింది. భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ 1990 దశాబ్దానికి అత్యుత్తమ వన్డే ఆటగాడిగా ఎంపికయ్యాడు. అలాగే కపిల్‌దేవ్ 1980 దశాబ్దానికి అత్యుత్తమ ఆటగాడిగా అవార్డు దక్కించుకున్నాడు. 1998లో సచిన్ ఏకంగా 9 శతకాలు సాధించాడు. టీమ్ఇండియాకు ప్రపంచకప్ అందించిన కపిల్‌దేవ్ 1980 దశకంలో అందరి కంటే ఎక్కువ వికెట్లు తీసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌లోనూ రాణించాడు. 1970ల్లో వివ్ రిచర్డ్స్ (వెస్టిండీస్), 2000ల్లో ముత్తయ్య మురళీధరన్ (శ్రీలంక) ఉత్తమ క్రికెటర్లుగా నిలిచారు. ఇక ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ స్టోక్స్ వరుసగా రెండో ఏడాది విజ్డెన్ 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుకు ఎంపికయ్యాడు.

### పోల్గార్ చెస్ ఛాలెంజ్ టోర్నీ విజేత ప్రజ్ఞానంద



పోల్గార్ ఛాలెంజ్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద ఛాంపియన్‌గా నిలిచాడు. 20 మంది క్రీడాకారుల మధ్య రౌండ్ రాబిన్ లీగ్ ర్యాపిడ్ ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో ప్రజ్ఞానంద మొత్తం 15.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ విజయంతో సుమారు రూ 2.24 లక్షల నగదు బహుమతి సొంతం చేసుకోవడంతో పాటు అత్యుత్తమ ప్లేయర్లు తలపడే మెల్ట్‌వాటర్ ఛాంపియన్స్ చెస్ టూర్‌కు అతను అర్హత సాధించాడు.

### ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో సరితకు స్వర్ణం



ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళ రెజ్లర్ సరిత మోర్ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. ఏప్రిల్ 15న అల్మాటీలో జరిగిన మహిళల 59 కేజీల విభాగం ఫైనల్లో సరిత 10-7తో షువ్‌దోర్ (మంగోలియా)పై విజయం సాధించింది. గతేడాది (2020) ఢిల్లీలో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లోనూ సరిత స్వర్ణం గెలుచుకుంది.

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో లిజెల్ లీ



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్ లిజెల్ లీ అగ్రస్థానంలో నిలిచింది. భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో లిజెల్ లీ (83 నాటౌట్, 4, 132 నాటౌట్, 69) అద్భుత ప్రదర్శన చేసింది. దాంతో ఆమె ఎనిమిదో స్థానం నుంచి అగ్రస్థానానికి ఎగబాకింది. ఈ ఘనత సాధించిన తొలి దక్షిణాఫ్రికా మహిళా క్రికెటర్‌గా ఆమె గుర్తింపు పొందింది. టాప్ ర్యాంక్‌లో ఉన్న బ్యూమోంట్ (ఇంగ్లండ్) రెండో స్థానానికి పడిపోయింది.

### ఐటీఎఫ్ టోర్నీ పురుషుల సింగిల్స్ విజేతగా నికీ కలియంద పునాచా



అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో నికీ కలియంద పునాచా (భారత్) విజేతగా నిలిచాడు. న్యూఢిల్లీలో ఏప్రిల్ 4న జరిగిన ఫైనల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నికీ పునాచా అమెరికాకు చెందిన ఒలీవర్ క్రాఫోర్డ్ పై విజయం సాధించాడు. నికీ కెరీర్‌లో ఇది రెండో ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్. 2018లో తొలిసారి అతను ఇండోనేసియా ఫ్యూచర్స్-3 టోర్నీ టైటిల్‌ను గెలిచాడు.

### ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో అగ్రస్థానంలో భారత్



ఢిల్లీలో మార్చి 28న ముగిసిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్ టోర్నీలో భారత్ 15 స్వర్ణాలు, 9 రజతాలు, 6 కాంస్యాలు సహా మొత్తం 30 పతకాలు కైవసం చేసుకుంది. ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో ఒకే ఈవెంట్‌లో ఒక దేశానికి 15 స్వర్ణాలు రావడం ఇదే ప్రథమం. పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన భారత్‌కు ప్రపంచకప్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 4 స్వర్ణాలు, 3 రజతాలు, ఒక కాంస్యంతో కలిపి మొత్తం 8 పతకాలతో అమెరికా రెండో స్థానంలో నిలిచింది. టోర్నీ చివరి రోజు భారత్‌కు రెండు స్వర్ణాలు, ఒక రజతం లభించాయి. మహిళల ట్రాప్‌లో శ్రేయాసి సింగ్, రాజేశ్వరి కుమారి, మనీషా కీర్‌లతో కూడిన భారత జట్టు స్వర్ణం సాధించింది.



Google: www.ourstudycircle.in/upscpdf/

హైదరాబాద్ షూటర్ కైనన్ చెనాయ్, పృథ్వీరాజ్ తొండైమాన్, లక్షయ్ షెరాన్‌ల భారత బృందం పురుషుల ట్రాప్‌లో స్వర్ణ పతకం సాధించింది. ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్‌లో భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. డాక్టర్ కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన ఈ పోటీలో భారత షూటర్లు స్వర్ణ, రజత, కాంస్యాలు కైవసం చేసుకున్నారు. 25 మీటర్ల విభాగంలో చింకీ యాదవ్ స్వర్ణ పతకం గెలుచుకున్నారు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌లో ఐశ్వరి ప్రతాప్ తోమర్ స్వర్ణం నెగ్గాడు. స్కీట్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో గనేమత్ సెఖాన్- అంగద్ వీర్‌సింగ్ బజ్వా జోడీ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. 10మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో మను భాకర్- సౌరభ్ చౌదరీ జోడీ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. ఈ జోడీకిది ఐదో ప్రపంచకప్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణం. ఈ టోర్నీలో 53 దేశాల నుంచి 294 మంది షూటర్లు పాల్గొన్నారు.

### తొలిసారి పురుషుల క్రికెట్ జట్టుకు కోచ్‌గా ఎంపికైన సారా టేలర్



ఇంగ్లాండ్ మాజీ మహిళా క్రికెటర్ సారా టేలర్ అరుదైన ఘనత సాధించారు. తొలిసారి పురుషుల క్రికెట్ జట్టుకు కోచ్‌గా ఎంపికయ్యారు. ఇంగ్లాండ్‌లోని దేశవాళీ జట్టు ససెక్స్‌కు వికెట్ కీపింగ్ కోచ్‌గా పనిచేయనున్నారు. పురుషులతో కలిసి అత్యున్నత స్థాయి క్రికెట్ ఆడిన మొదటి మహిళా క్రికెటర్ సైతం సారాయే కావడం గమనార్హం. ఇంగ్లాండ్ తరఫున 10 టెస్టులు, 126 వన్డేలు, 90 టీ20లు ఆడిన సారా టేలర్ 2019లో ఆటకు వీడ్కోలు పలికారు. సుదీర్ఘ ఫార్మాట్లో 300, వన్డేల్లో 4056, టీ20ల్లో 2177 పరుగులు సాధించారు. అన్ని ఫార్మాట్లలో కలిపి 104 స్టంపింగ్స్, 128 క్యాచులు అందుకున్నారు. 2017లో జరిగిన ఐసీసీ వన్డే మహిళల ప్రపంచకప్ గెలవడంలో సారా కీలక పాత్ర పోషించారు.

### ఓర్లియాన్స్ మాస్టర్స్ టోర్నీలో రన్నరప్‌గా విష్ణువర్ధన్ - కృష్ణప్రసాద్ జోడీ

ఓర్లియాన్స్ మాస్టర్స్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన పంజాల విష్ణువర్ధన్ గౌడ్-గారగ కృష్ణప్రసాద్ జంట రన్నరప్‌గా నిలిచింది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో మార్చి 28న జరిగిన ఫైనల్లో విష్ణువర్ధన్-కృష్ణప్రసాద్ ద్వయం బెన్ లేన్-సీన్ వెండీ (ఇంగ్లండ్) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది.

### భువనేశ్వర్ కుమార్‌కు 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డు



భారత పేస్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ 2021 మార్చి నెలకు గాను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని ఏప్రిల్ 13న ఐసీసీ ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ఈ ఏడాది జనవరిలో ఈ పురస్కారాన్ని ప్రవేశపెట్టగా వరుసగా మూడోసారి కూడా టీమిండియా ప్లేయర్‌కే దక్కింది.

### బార్సిలోనా జట్టు తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా మెస్సీ



అర్జెంటీనా ఫుట్‌బాల్ ఆటగాడు లియోనల్ మెస్సీ మరో ఘనత సాధించాడు. 121 ఏళ్ల చరిత్ర కలిగిన విఖ్యాత క్లబ్ బార్సిలోనా జట్టు తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా అవతరించాడు. 767 మ్యాచ్‌లతో జావీ హెర్నాండెజ్ పేరిట ఉన్న రికార్డును 768వ మ్యాచ్‌తో మెస్సీ అధిగమించాడు. ల లీగాలో భాగంగా రియల్ సోసిదాద్ క్లబ్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో మెస్సీ బరిలోకి దిగి రెండు గోల్స్ కూడా చేశాడు. ఒకే క్లబ్ తరఫున ఆడుతూ అత్యధిక గోల్స్ (బార్సిలోనా-467 గోల్స్) చేసిన రికార్డు కూడా మెస్సీ పేరిటే ఉంది.

### టోక్యో ఒలింపిక్స్‌లో పాల్గొనబోవడం లేదని ప్రకటించిన ఉత్తర కొరియా

2021 జులై, ఆగస్టు నెలల్లో జపాన్ రాజధాని టోక్యోలో జరగాల్సిన ఒలింపిక్స్ క్రీడల్లో తమ దేశం పాల్గొనబోవడం లేదని ఉత్తర కొరియా క్రీడా మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 6న ప్రకటించింది. ప్రాణాంతక కరోనా వైరస్ నుంచి తమ దేశ క్రీడాకారులను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. వాస్తవానికి టోక్యో ఒలింపిక్స్ 2020 జులై, ఆగస్టులలో జరగాల్సింది. అయితే కరోనా వైరస్‌తో ఈ మెగా క్రీడలను 2021 జులై, ఆగస్టుకు వాయిదా వేశారు. దక్షిణ కొరియాలో జరిగిన 2018 వింటర్ ఒలింపిక్స్‌కు ఉత్తర కొరియా 22 మంది క్రీడాకారుల్ని పంపింది. క్రీడాకారులతో పాటు 230 మంది ప్రభుత్వ అధికారులు, కళాకారులు, విలేకరులు, చీర్‌లీడర్స్ కూడా వెళ్లారు. ఈ క్రీడల్లో ఏకీకృత కొరియాకు ప్రతీకగా నీలిరంగు పటం కింద ఇరుదేశాల క్రీడాకారులు ఉమ్మడిగా మార్చ్‌పాస్ట్ చేశారు. 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో అరంగేట్రం

### ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారతీయ సెయిలర్‌గా నేత్రా కుమనన్




సెయిలింగ్ క్రీడాంశం మహిళల విభాగంలో ఒలింపిక్స్‌కు అర్హత పొందిన తొలి భారతీయ సెయిలర్‌గా తమిళనాడుకు చెందిన నేత్రా కుమనన్ ఏప్రిల్ 7న రికార్డు సృష్టించింది. చెన్నైకి చెందిన నేత్ర ఒమన్‌లో జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్‌లో లేజర్ రేడియల్ క్లాస్ ఈవెంట్‌లో పోటీపడుతోంది. ఏప్రిల్ 7న రేసులు ముగిశాక 21 పాయింట్లతో ఆమె అగ్రస్థానంలో ఉంది. ఏప్రిల్ 8న జరిగే చివరి రోజు రేసుల తుది ఫలితాలతో సంబంధం లేకుండా నేత్రకు ఒలింపిక్స్ బెర్త్ ఖరారైంది. మరో రేసు మిగిలి ఉండగానే నేత్ర కుమనన్ టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. అత్యధికంగా నలుగురు భారత సెయిలర్లు టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. ఒమన్‌లో జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్‌లో ఏప్రిల్ 8న విష్ణు శరవణన్ (లేజర్ స్టాండర్డ్ క్లాస్), గణపతి చెంగప్ప- వరుణ్ ఠక్కర్ (49ఇఆర్ క్లాస్)లు సత్తాచాటి టోక్యో బెర్తులు సొంతం చేసుకున్నారు. ఒలింపిక్స్ సెయిలింగ్‌లో మూడు ఈవెంట్లలో భారత్ బరిలో దిగుతుండటం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు ఒలింపిక్స్‌లో భారత్ తరఫున 9 మంది పాల్గొనగా కేవలం ఒకే ఒక్క ఈవెంట్‌లో బరిలో దిగారు. నాలుగుసార్లు ఇద్దరేసి క్రీడాకారులు పాల్గొన్నారు.

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

## టోక్యోలో ఒలింపిక్స్ టార్చ్ రిలే కార్యక్రమం


2021 జులై 23న టోక్యోలో మొదలయ్యే ఒలింపిక్స్ వేడుకకు సంబంధించి టార్చ్ రిలే కార్యక్రమం మార్చి 25న మొదలైంది. 121 రోజుల పాటు సాగే ఈ రిలే.. ఒలింపిక్స్ ఆరంభోత్సవ కార్యక్రమం వద్ద ముగుస్తుంది. జపాన్‌లోని ఫుకుషిమా ప్రాంతం నుంచి ఈ రిలే ఆరంభమైంది. 2011లో సునామీ కారణంగా ఫుకుషిమా తీవ్రంగా నష్టపోయింది.



సుమారు 18 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 2011 ఫిఫా ప్రపంచకప్ గెలిచిన ఫుట్‌బాల్ మహిళల జట్టులో కీలక సభ్యురాలు అజుసా ఇవోస్ సాకర్ శిక్షణ కేంద్రం నుంచి ఈ జ్యోతిని తీసుకు రాగా మిగిలిన 14 మంది సభ్యులు, కోచ్ నోరియో ఆమెతో కలిసి ముందుకు సాగారు. కరోనా నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అభిమానులను అనుమతించలేదు.

చేసిన ఉత్తర కొరియా ఆ తర్వాత రెండు ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొంది. అనంతరం రాజకీయ కారణాలతో 1984 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్, 1988 సియోల్ ఒలింపిక్స్ క్రీడలను ఉత్తర కొరియా బహిష్కరించింది. 1992 బార్సిలోనా ఒలింపిక్స్‌లో పునరాగమనం చేశాక 2016 రియో ఒలింపిక్స్ వరకు ఉత్తర కొరియా బరిలోకి దిగింది.

### బహ్రెయిన్ గ్రాండ్ ప్రి విజేత లూయిస్ హామిల్టన్




ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్ తొలి రేసు బహ్రెయిన్ గ్రాండ్ ప్రిలో మెర్సిడెస్ డ్రైవర్ లూయిస్ హామిల్టన్ విజేతగా నిలిచాడు. బహ్రెయిన్‌లోని సాఖిర్‌లో మార్చి 28న జరిగిన ఈ రేసులో 56 ల్యాప్‌ల దూరాన్ని అందరి కంటే ముందుగా గంటా 32 నిమిషాల 3.897 సెకన్లలో ముగించి హామిల్టన్ విజేతగా అవతరించాడు. హామిల్టన్ ఖాతాలో ఇది 96వ టైటిల్ కావడం విశేషం.

### జాతీయ టెన్నిస్ హార్డ్‌కోర్ట్ ఛాంపియన్‌షిప్ విజేత రష్మిక

జాతీయ టెన్నిస్ హార్డ్‌కోర్ట్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారిణి రష్మిక భమిడిపాటి ఛాంపియన్‌గా నిలిచింది. మార్చి 21న హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో రష్మిక గుజరాత్ క్రీడాకారిణి వైదేహి చౌదరిపై విజయం సాధించింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను మహారాష్ట్రకు చెందిన అర్జున్ ఖాదె గెలుచుకున్నాడు. ఫైనల్లో అతడు పృథ్వీ శేఖర్ (తమిళనాడు)పై విజయం సాధించాడు.



### జాతీయ అండర్-18 టెన్నిస్ ఛాంపియన్‌షిప్ విజేత సంజన సిరిమల్ల



జాతీయ అండర్-18 టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో సంజన సిరిమల్ల (తెలంగాణ) విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన 16 ఏళ్ల సంజన జాతీయ ఛాంపియన్‌గా ఆవిర్భవించింది. ఏప్రిల్ 2న ఇండోర్ నగరంలో జరిగిన బాలికల సింగిల్స్ ఫైనల్లో సంజన కర్ణాటకకు చెందిన సుహితపై విజయం సాధించింది.

### మయామి ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీ విజేత హుర్కాజ్

మయామి ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీ పురుషుల విభాగంలో పోలాండ్ ప్లేయర్ హుబర్ట్ హుర్కాజ్ ఛాంపియన్‌గా అవతరించాడు. ఏప్రిల్ 5న ఫ్లోరిడాలో జరిగిన ఫైనల్‌లో హుర్కాజ్ ఇటలీకి చెందిన జానిక్ సినెర్‌పై గెలుపొందాడు. హుర్కాజ్ కెరీర్‌లో ఇదే తొలి మాస్టర్స్ సిరీస్ టైటిల్. విజేతగా నిలిచిన హుర్కాజ్‌కు 3,00,110 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ 2 కోట్ల 22 లక్షలు)తోపాటు 1000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

### బీసీసీఐ మహిళల సీనియర్ వన్డే క్రికెట్ ఛాంపియన్‌షిప్ విజేత ఇండియన్ రైల్వేస్

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మహిళల సీనియర్ వన్డే క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో మిథాలీరాజ్ సారథ్యంలోని ఇండియన్ రైల్వేస్ విజేతగా నిలిచింది. ఏప్రిల్ 2న రాజ్‌కోట్ నగరంలో జరిగిన ఫైనల్‌లో రైల్వేస్ ఏడు వికెట్ల తేడాతో జార్ఖండ్‌ను ఓడించింది. 14 సార్లు మహిళల వన్డే టోర్నీ జరగ్గా.. 12 సార్లు ఇండియన్ రైల్వేస్ విజేతగా నిలవడం విశేషం.

### పీటీ ఉష రికార్డును అధిగమించిన ధనలక్ష్మి

ఫెడరేషన్ కప్ జాతీయ సీనియర్ అథ్లెటిక్స్‌లో మహిళల 200 మీటర్ల పరుగులో 23 ఏళ్లుగా అథ్లెటిక్స్ దిగ్గజం పీటీ ఉష పేరు మీద ఉన్న రికార్డును తమిళనాడు అథ్లెట్ ఎస్ ధనలక్ష్మి అధిగమించింది. జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మార్చి 18న పంజాబ్‌లోని పాటియాలాలో జరిగిన 200 మీటర్ల సెమీఫైనల్ హీట్‌ను అందరి కంటే ముందుగా 23.26 సెకన్లలో ముగించిన ధనలక్ష్మి మొదటి స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించింది. దాంతో 1998లో ఇదే మీట్‌లో పీటీ ఉష నెలకొల్పిన 23.30 సెకన్ల రికార్డు కనుమరుగైంది.



### యూఎస్ హాకీ జట్టు హెడ్ కోచ్‌గా హరేంద్ర సింగ్



ద్రోణాచార్య అవార్డు గ్రహీత, భారత హాకీ జట్టు మాజీ కోచ్ హరేంద్ర సింగ్ ఇకపై యూఎస్ పురుషుల హాకీ టీమ్ హెడ్ కోచ్‌గా పనిచేయనున్నారు. ఈ మేరకు అతడిని నియమిస్తూ యూఎస్ జాతీయ పురుషుల టీమ్ (యూఎస్ఎమ్ఎన్‌టీ) నిర్ణయం తీసుకుంది. ఈ విషయం ఏప్రిల్ 8న వెల్లడైంది. హరేంద్ర సింగ్ పర్యవేక్షణలోని భారత పురుషుల జట్టు 2018 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది.

### 'మాస్టర్స్' టోర్నీలో ఆసియా ప్లేయర్‌కు తొలిసారి టైటిల్

ప్రపంచ గోల్ఫ్ క్రీడలో ప్రతిష్ఠాత్మక టోర్నీగా పేరున్న 'మాస్టర్స్' ఈవెంట్‌లో తొలిసారి ఆసియా ప్లేయర్ ఛాంపియన్‌గా నిలిచాడు. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో జరిగిన ఈ టోర్నీలో జపాన్ గోల్ఫర్ హిదెకి మత్సుయామా టైటిల్ సాధించాడు. నిర్ణీత నాలుగు రౌండ్ల తర్వాత మత్సుయామా 278 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. విజేతగా నిలిచిన మత్సుయామకి 20,70,000 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ.15 కోట్ల 54 లక్షలు)తోపాటు గ్రీన్ జాకెట్‌ను అందజేశారు.




Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# వార్తల్లో ప్రదేశాలు

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 22 మంది జవాన్లు మృతి



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్-సుకుమా జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఏప్రిల్ 3న మావోయిస్టులు- పోలీసు బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 22 మంది జవాన్లు మృతి చెందగా మరో 30 మంది జవాన్లు గాయపడ్డారు. మావోయిస్టు పార్టీ అనుబంధ దండకారణ్య పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బెటాలియన్ ఈ దాడి జరిపింది. పీఎల్‌జీఏ అగ్రనేత హిడ్మా, ఆయన అనుచరురాలు సుజాతను ఈ దాడికి సూత్రధారులుగా భావిస్తున్నారు. మావోయిస్టు పార్టీలో భారీ దాడులకు వ్యూహకర్తగా పేరున్న అతడు ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) నంబర్ 1 బెటాలియన్‌కు కమాండర్‌గా, ఛత్తీస్‌గఢ్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సభ్యుడిగా ఉన్నాడు. రెండు దశాబ్దాలుగా దండకారణ్యంలో జరిగిన భారీ దాడుల్లో చాలా వరకు ఇతడి ప్రమేయం ఉన్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి.

## సూయజ్ కాలువలో ఇరుక్కుపోయిన భారీ సరకు రవాణా నౌక




అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కీలక పాత్ర పోషించే ఈజిప్టులోని సూయజ్ కాలువలో మార్చి 23న జపాన్‌కు చెందిన అత్యంత భారీ సరకు రవాణా నౌక 'ఎవర్ గివెన్' చిక్కుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 20 వేల కంటైనర్లతో ఆసియా నుంచి ఐరోపాలోని నెదర్లాండ్స్‌కు వెళ్తున్న ఎవర్ గివెన్ నౌక.. మార్చి 23న సూయిజ్ కాలువలో అడ్డంగా తిరిగి జిగురులాంటి మన్ను, ఇసుకలో చిక్కుకుంది. దీంతో అనేక చమురు, సరకు రవాణా నౌకలు ఎటూ వెళ్లలేక ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. నౌకను సరైన మార్గంలో ప్రవేశపెట్టేందుకు డచ్ నిర్మాణ సంస్థ బోస్కలియాస్‌కు చెందిన స్మిత్ సాల్వేజ్ కంపెనీకి పనులు అప్పగించారు. ఏడు రోజుల ప్రయత్నాల అనంతరం మార్చి 29న ఈ సంస్థ నౌకను కదిలేలా చేసింది. జలమార్గం నిలిచిపోవడం వల్ల ఈజిప్ట్ ప్రభుత్వానికి గడిచిన ఏడు రోజుల్లో సుమారు 95 మిలియన్ డాలర్ల (సుమారు రూ.710 కోట్ల) నష్టం వాటిల్లింది. 120 మైళ్లున్న సూయజ్ కాలువను 1869లో నిర్మించారు. ఉత్తరాన మధ్యధరా సముద్రాన్ని, దక్షిణాన ఉన్న ఎర్ర సముద్రాన్ని ఇది కలుపుతుంది. ఆసియా, యూరప్ దేశాల మధ్య సరకు రవాణా జరగాలన్నా, అరబ్ దేశాల నుంచి చమురు యూరప్ దేశాలకు, అక్కడ్నుంచి అమెరికాకు వెళ్లాలంటే ఈ కాలువే ఆధారం. అంతర్జాతీయ వాణిజ్యంలో 12% ఈ కాలువ ద్వారా జరుగుతుంది. ప్రపంచంలోని వాణిజ్య నౌకల్లో 30% ఈ కాలువ మీదుగా ప్రయాణిస్తాయి.

## చీనాబ్ వంతెన ఆర్చి నిర్మాణం పూర్తి



జమ్మూ-కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తున నిర్మిస్తున్న వంతెన స్టీల్ ఆర్చిని రైల్వేశాఖ పూర్తి చేసింది. కశ్మీర్ లోయను ఇతర ప్రాంతాలతో కలిపేందుకు ఉద్దేశించిన ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి దాదాపు రూ.1486 కోట్లు ఖర్చయ్యాయి. యూఎస్‌బీఆర్‌ఎల్ ప్రాజెక్టులో భాగంగా 1.315 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెనను నిర్మించారు. కాత్రా-బనిహాల్ మధ్య 111 కిలోమీటర్ల రైల్వే లైను నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడానికి ముందడుగు పడినట్లయింది. చీనాబ్ నదిపై 359 మీటర్ల ఎత్తులో అర్ధచంద్రాకారంలో ఉండే ఈ ఉక్కు వంతెన నిర్మాణంలో భాగంగా మొత్తం 8 ఉక్కు దిమ్మెలు ఏర్పాటు చేశారు. కశ్మీర్ లోయను మిగతా దేశంతో కలపడానికి వీలుగా రైల్వేశాఖ రూ 27,949 కోట్లతో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టు చేపడుతోంది. అందులో భాగంగా రూ.1,486 కోట్ల వ్యయంతో ఈ వంతెనను నిర్మిస్తోంది. ఈ వంతెనలో ప్రధానమైన ఆర్చి 467 మీటర్లు ఉంటుంది. దానిపైన వంతెన పొడవు 1,315 మీటర్లు. గంటకు 266 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులనూ ఇది తట్టుకోగలదు. దీని ఎత్తు ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు అధికం. చీనాబ్ నదీ ఉపరితలం నుంచి 359 మీటర్ల ఎత్తులో ఉంది.

## ఇజ్రాయెల్‌లో 1900 ఏళ్ల నాటి రాత ప్రతులు లభ్యం



క్రైస్తవ మతగ్రంథం 'బైబిల్' వచనాలున్న పురాతన చర్మపత్ర భాగాలను ఇజ్రాయెల్ పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. 'డెడ్ సీ స్క్రోల్స్'గా పిలిచే ఈ రాతప్రతులను జెరూసలేం నగరానికి దక్షిణాన 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న 'కేవ్ ఆఫ్ హారర్'లో గుర్తించినట్టు మార్చి 16న వెల్లడించారు. తోలుపై గ్రీక్ భాషలో యూదు మత ప్రవచనాలు రాసి చుట్టలుగా చుట్టిన వీటిని తాజా తవ్వకాల్లో గుర్తించారు. ఇవి 1900 సంవత్సరాల క్రితం నాటివని భావిస్తున్నారు. రోమ్‌కు వ్యతిరేకంగా యూదుల తిరుగుబాటుకు సంబంధించిన అంశాలు వీటిలో ఉన్నట్టు పరిశోధకులు వెల్లడించారు. బైబిల్ సంకలనంలోని జెకర్యా, నహూము గ్రంథాలకు చెందిన అంశాలు 12 మంది చిన్న ప్రవక్తల వ్యాఖ్యానాలు తమకు లభించిన 80



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

గ్రీకు ప్రతుల్లో ఉన్నట్లు ఇజ్రాయెల్ పురాతత్వ సంస్థ (ఐఏఏ) పేర్కొంది. క్రీ.శ. 1-3 శతాబ్దాలకు చెందిన ఇలాంటి పత్రాలు తొలుత వెస్ట్ బ్యాంక్‌లోని మృత సముద్రానికి ఉత్తరాన ఉన్న కుమ్రాన్ గుహల్లో 1940-50 మధ్య లభ్యమయ్యాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు జెరూసలేంకు దక్షిణాన 'కేవ్ ఆఫ్ హారర్'గా పిలిచే గుహలో ఇవి లభ్యం కావడం విశేషం.

### తైవాన్‌లో రైలు ప్రమాదం 48 మంది మృతి



తూర్పు తైవాన్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. కొండ పైనుంచి ఓ ట్రక్కు జారిపడి కిందనున్న పట్టాలపై పడగా అటుగా వెళ్తున్న రైలు దాన్ని ఢీకొని సమీపంలోని సొరంగంలో చిక్కుకుపోయింది. ఈ దుర్ఘటనలో ట్రైన్ డ్రైవరు సహా మొత్తం 48 మంది ప్రయాణికులు మరణించారు. సుమారు మరో వంద మంది తీవ్రంగా గాయపడ్డారు. టారోకో గోర్జ్ ప్రాంతం వద్ద ఏప్రిల్ 2న ఈ ఘటన చోటుచేసుకున్నట్లు నేషనల్ ఫైర్ సర్వీస్ వెల్లడించింది.

### ఇండోనేసియా దీవుల్లో 'సెరోజా' తుఫానుకు 100 మంది మృతి

తూర్పు తైమూర్, ఇండోనేసియా దీవుల్లో 'సెరోజా' తుఫాను కారణంగా పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. వరద ఉధృతికి వంతెనలు, రోడ్లు తెగిపోయాయి. దీంతో సుమారు 100 మంది ప్రాణాలు కోల్పోగా, చాలా మంది గల్లంతయ్యారు. ఇండోనేషియాలో కొండ చరియలు విరిగిపడటంతో పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. వాటిలో నివసిస్తున్న 73 మంది మరణించారు. తూర్పు తైమూర్‌లో విపత్తు కారణంగా 27 మంది దుర్మరణం పాలయ్యారు. తూర్పు నుసా తెంగ్గారా ప్రావిన్స్‌లోని అదొనరా ద్వీపంలో ఏప్రిల్ 4న లామెనెలా గ్రామంలో ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. తూర్పు నుసా తెంగ్గారాలోని ఇలి లెవోలోట్క్ ద్వీపంలో అగ్నిపర్వతం నుంచి సమీప గ్రామాలకు టన్నులకొద్దీ లావా ప్రవహిస్తోంది. వర్షాల కారణంగా ఇది ఘనీభవిస్తుండగా దీని కింద చిక్కుకొని 42 మంది సజీవ సమాధి అయ్యారు. వరద ఉధృతికి ఈ ప్రాంతంలో ఐదు వంతెనలు, నిర్మాణాలు నేలమట్టమయ్యాయి.

### ఈజిప్టులో 3,500 ఏండ్ల నాటి నగరాన్ని గుర్తించిన పురాతత్వ వేత్తలు



ఫారోల పాలనలో ఈజిప్టులో నిర్మించిన ఏటెన్ నగరాన్ని పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ప్రఖ్యాత ఫారో టూటామ్ ఖామూన్ మృతి తర్వాత ఆయనను మమ్మీగా మార్చే క్రమంలో పూజలు నిర్వహించిన ఆలయాన్ని కనుగొనడానికి తవ్వకాలు మొదలుపెట్టిన శాస్త్రవేత్తలు ఇసుక కింద కూరుకుపోయిన 'ప్రాచీన నగరాన్ని' గుర్తించారు. ఈజిప్టులోని లక్సర్ అనే ప్రాంతంలో కనుగొన్న ఈ నగరం 3,500 ఏండ్లనాటిదని తవ్వకాలు జరిపిన పురాతత్వవేత్త జహీ హవాస్ ఏప్రిల్ 9న వెల్లడించారు. ఈజిప్టులో ఇప్పటివరకు గుర్తించిన ప్రాచీన నగరాల్లో ఇదే అతిపెద్దదని పేర్కొన్నారు. టూటామ్ ఖామూన్ తాత ఆమెన్‌హెటెప్-3 దీనిని నిర్మించినట్లు భావిస్తున్నారు. ఈజిప్టు చరిత్ర అధ్యయనంలో టూటామ్ ఖామూన్ సమాధి ఆవిష్కరణ తర్వాత మళ్లీ అంతటి ప్రాధాన్యం ఉన్న ఆవిష్కరణ ఇదేనని చరిత్రకారులు పేర్కొంటున్నారు. టూటామ్ ఖామూన్ సమాధిని 1922లో కనుగొన్నారు.

ఆల్ ఇన్ వన్ గ్రూప్

## పుస్తకాలు



### సంజయ్ బారు 'ఇండియాస్ పవర్ ఎలైట్: క్లాస్, క్యాస్ట్ అండ్ కల్చరల్ రివల్యూషన్' పుస్తకం




మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు గతంలో సలహాదారుగా పనిచేసిన సంజయ్ బారు రాసిన కొత్త పుస్తకం ఏప్రిల్‌లో విడుదల కానుంది. 'భారత అధికార ఉన్నతవర్గం : కుల, వర్గ, సాంస్కృతిక విప్లవం (ఇండియాస్ పవర్ ఎలైట్: క్యాస్ట్, క్లాస్ అండ్ కల్చరల్ రివల్యూషన్)' పేరిట రాసిన ఈ ఆంగ్ల పుస్తకాన్ని పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా విడుదల చేయనుంది. ఈ పుస్తకంలో సమకాలీన భారతదేశంలో అధికార ఉన్నతవర్గానికి సంబంధించిన కొత్త గతిశీలతను ఆయన వెల్లడించనున్నట్లు ప్రచురణకర్తలు తెలిపారు. సంజయ్ బారు గతంలో మన్మోహన్‌పై 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' పుస్తకం రచించారు.

### మోహన్ కందా 'అగ్రికల్చర్ ఇన్ ఇండియా' పుస్తకం ఆవిష్కరణ

హైదరాబాద్‌లో మార్చి 31న సామాజిక, ఆర్థిక అధ్యయనాల సంస్థ(సెస్)లో జరిగిన కార్యక్రమంలో 'భారతదేశంలో వ్యవసాయం-రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో ప్రస్తుత సవాళ్లు (అగ్రికల్చర్ ఇన్ ఇండియా: కాంటెంపరరీ ఛాలెంజెస్-ఇన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ డబ్లింగ్ ఫార్మర్స్ ఇన్‌కం") అనే పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్ కందా ఈ పుస్తకాన్ని రచించారు.

### 'ఎస్కేప్డ్: ట్రూ స్టోరీస్ ఆఫ్ ఇండియన్ ఫ్యుజిటివ్స్ ఇన్ లండన్' పుస్తకం




'ఎస్కేప్డ్ ట్రూ స్టోరీస్ ఆఫ్ ఇండియన్ ఫ్యుజిటివ్స్ ఇన్ లండన్' అనే పుస్తకం మార్చి 21న ప్రచురితమైంది. లండన్‌లో జర్నలిస్టులుగా పనిచేస్తున్న దానిష్ ఖాన్, రుహీ ఖాన్‌లు ఈ పుస్తకాన్ని రచించారు. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, నౌకాదళ మాజీ ఆఫీసర్ రవి శంకరన్, సంగీతకారుడు నదీమ్ సైఫీ తదితరుల గురించి ఈ పుస్తకంలో ప్రస్తావించారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# సదస్సులు - సమావేశాలు

## 'రైసినా సంభాషణ' సదస్సు - 2021

'రైసినా సంభాషణ' సదస్సు ఏప్రిల్ 13 నుంచి 16వ తేదీ వరకు జరిగింది. ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలకమైన సదస్సు ఇది. కరోనా నేపథ్యంలో ఈ సదస్సును వర్చువల్ విధానంలో నిర్వహించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, మేధో మథన సంస్థ అబ్జర్వర్ రిసెర్చ్ ఫౌండేషన్(ఓఆర్ఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో ఏప్రిల్ 13న ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. కరోనా మహమ్మారి సృష్టించిన సంక్షోభం నుంచి మానవాళి సురక్షితంగా బయటపడాలంటే ప్రపంచ దేశాలన్నీ ఐక్యంగా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. నాటో సెక్రెటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బెర్గ్ ప్రసంగిస్తూ చైనా అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛాయుత నౌకాయానానికి అవరోధంగా మారిందని తెలిపారు. ఇరుగు పొరుగు దేశాలను చైనా బెదిరిస్తోందన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత శాంతి సంరక్షణలో భారత్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

### 9వ హార్ట్ ఆఫ్ ఆసియా మినిస్టీరియల్ సదస్సు

తజికిస్తాన్ రాజధాని దుషాన్‌బేలో 9వ హార్ట్ ఆఫ్ ఆసియా మినిస్టీరియల్ సదస్సు మార్చి 30న నిర్వహించారు. ఈ సదస్సుకు భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్, అఫ్గనిస్తాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడారు. యుద్ధంతో అతలాకుతలమైన అఫ్గనిస్తాన్‌లో ఇంటా బయటా శాంతి నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. అఫ్గనిస్తాన్ ప్రభుత్వం - తాలిబాన్ల మధ్య అలాగే అఫ్గాన్ అంతర్గతంగానూ చర్చలను పెంపొందించే దిశగా జరిగే అన్ని చర్చలకు భారత్ మద్దతిస్తుందని మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు.

### బ్రిక్స్ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశం



బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా-BRICS) దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకుల గవర్నర్ల సమావేశం ఏప్రిల్ 6న జరిగింది. వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ సమావేశానికి భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ విధానపరమైన మద్దతుకు తోడు, అంతర్జాతీయ సమన్వయాన్ని పెంచుకోవడం ద్వారా బ్రిక్స్ దేశాలు కరోనా మహమ్మారిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. 2021లో బ్రిక్స్‌కు భారత్ అధ్యక్షత వహిస్తోంది.

### 'ఇండియా గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్' సదస్సు

'ఇండియా గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్' సదస్సు మార్చి 17న ఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ మంత్రి సదానంద గౌడ, కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.



పెట్రో రసాయనాల ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ స్వయం సమృద్ధి సాధించేందుకు అవకాశాలున్నాయని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. అనంతరం కేంద్ర జౌళిశాఖ, ఫిక్కీ ఆధ్వర్యంలో జరిగిన టెక్నోటెక్స్ అంతర్జాతీయ టెక్నికల్ టెక్స్‌టైల్స్ సదస్సులో గౌతమ్‌రెడ్డి పాల్గొని రాష్ట్రంలో చేనేత, జౌళి రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

### ఐసీడీఆర్ఐ అంతర్జాతీయ సదస్సు

డిజాస్టర్ రెసైలియెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపై మార్చి 17న జరిగిన అంతర్జాతీయ సదస్సు (ఐసీడీఆర్ఐ-2021) వర్చువల్ విధానంలో జరిగింది. ఈ సదస్సు ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. విపత్తులను ఎదుర్కొనే విషయంలో ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారం కచ్చితంగా అవసరమని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. విపత్తుల కారణంగా దెబ్బతిన్న మౌలిక వసతులను పునరుద్ధరించడానికి, పూర్వ స్థితికి తీసుకురావడానికి అన్ని దేశాలు కలిసి పని చేయాలని సూచించారు. భారత్ లాంటి దేశాలు మౌలిక వసతుల రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఐసీడీఆర్ఐ సదస్సులో యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ మాట్లాడారు. ఈ సదస్సును నిర్వహించిన నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. వాతావరణ మార్పులపై జరుగుతున్న అంతర్జాతీయ పోరాటంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అద్భుతమైన పాత్ర పోషిస్తున్నారని బోరిస్ జాన్సన్ ప్రశంసించారు. ఈ సదస్సులో ఇటలీ ప్రధానమంత్రి మారియో ద్రాఘీ, యూకే ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ తదితరులతో పాటు పలు అంతర్జాతీయ సంస్థల, విద్యా సంస్థల ప్రతినిధులు, పలువురు నిపుణులు పాల్గొన్నారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

ఆల్ ఇన్ వన్ గ్రూప్

# పర్యటనలు

## అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ జే ఆస్టిన్ భారత్ పర్యటన



అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ జే ఆస్టిన్ మార్చి 19 నుంచి 21 వరకు భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ జే ఆస్టిన్ న్యూఢిల్లీలో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఉభయ దేశాలు ఎదుర్కొంటున్న భద్రతా సవాళ్లు, తూర్పు లద్దాఖ్‌లో చైనా దూకుడు వంటి అంశాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చాయి. ఇండో-యూఎస్ రక్షణ భాగస్వామ్యానికి జో బైడెన్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని లాయిడ్ ఆస్టిన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతర్జాతీయంగా పరిణామాలు వేగంగా మారిపోతున్న నేపథ్యంలో భారత్ తమకు ముఖ్యమైన భాగస్వామిగా మారుతోందని తెలిపారు. రెండు దేశాల మధ్య సైనిక సంబంధాలను పెంచే అంశంపై దృష్టి పెట్టామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. చర్చల అనంతరం రెండు దేశాల నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, అమెరికా తీర్మానించుకున్నాయి. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా రక్షణ సంబంధాలను విస్తృతం చేసుకోవాల్సిన అవసరం ఉందని, పరస్పర సహకారంతోనే ఇది సాధ్యమని నిర్ణయానికొచ్చాయి. చైనా దురాక్రమణ, ఆధిపత్య ధోరణి కనబరుస్తున్న ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్‌తో తమకు దృఢమైన భాగస్వామ్యం ఉండాలని అమెరికా ఉద్ఘాటించింది. అమెరికా రక్షణ తయారీ సంస్థ జనరల్ అటోమిక్స్ నుంచి 30 మల్టీమిషన్ ఆర్మ్‌డ్ ప్రిడేటర్ డ్రోన్లను కొనుగోలు చేసేందుకు భారత్ ప్రతిపాదించింది. గాలిలో ఏకబిగిన 35 గంటల పాటు ఉండగల ఈ డ్రోన్లు భూ, సాగరాలపై లక్ష్యాలను చేరుకోగలవు. వీటిని కొనుగోలు చేసేందుకు సుమారు రూ.21,732 కోట్లు (3 బిలియన్ అమెరికన్ డాలర్లు) వెచ్చించాల్సి ఉంటుంది. రష్యా నుంచి ఎస్-400 వైమానిక రక్షణ క్షిపణులను కొనుగోలు చేసేందుకు భారత్ 2018లో కుదుర్చుకున్న ఒప్పంద విషయమూ మంత్రుల మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఈ ఒప్పందం కారణంగా భారత్‌పై నాటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించవచ్చన్న ఆందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ క్షిపణులను కొనుగోలు చేసిన టర్కీపై అమెరికా ఆంక్షలు విధించింది. పర్యటనలో భాగంగా విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్, ప్రధాని నరేంద్ర మోడీతో ఆస్టిన్ వేర్వేరుగా సమావేశమై చర్చలు జరిపారు. అమెరికాలో జో బైడెన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ జే ఆస్టిన్ తొలిసారిగా భారత్‌లో పర్యటించారు.

## భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తజికిస్థాన్ పర్యటన



భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మార్చి 28 నుంచి 30వ తేదీ వరకు తజికిస్థాన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా తజికిస్థాన్ రాజధాని దుషాన్‌బేలో ఆ దేశాధ్యక్షుడు అధ్యక్షుడు ఎమోమలీ రెహ్మాన్‌తో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ సమావేశమై చర్చలు జరిపారు. కొవిడ్‌పై పోరులో తజికిస్థాన్‌కు భారత్ తరఫున సంఘీభావాన్ని వెల్లడించారు. తజికిస్థాన్ రక్షణ మంత్రి కల్నల్ జనరల్ షేరలీ మీర్జో, విదేశాంగ మంత్రి ముక్తర్ తిలెయుబెర్దీలతోనూ జైశంకర్ చర్చలు జరిపారు. పర్యటనలో భాగంగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఆ దేశ రాజధాని దుషాన్‌బేలో ఇరాన్, టర్కీ విదేశాంగ మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. చాబహార్ పోర్టు ప్రాజెక్టు, ద్వైపాక్షిక సహకారంపై ఇరాన్ విదేశాంగ మంత్రి జావెద్ జరీఫ్‌తో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ చర్చలు జరిపారు. అంతకుముందు ఆయన దుషాన్‌బే-చోర్మత్ జాతీయ రహదారి ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఇరాన్ దక్షిణ తీరాన సిస్థాన్-బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉన్న చాబహార్ రేవును భారత్, ఇరాన్, అఫ్గానిస్థాన్‌లు కలిసికట్టుగా నిర్మిస్తున్నాయి. ఇది తమ వాణిజ్య సంబంధాల బలోపేతానికి తోడ్పడుతుందని ఆ దేశాలు భావిస్తున్నాయి. పర్యటనలో భాగంగా తజికిస్థాన్ రాజధాని దుషాన్‌బేలో జరిగిన 9వ హార్ట్ ఆఫ్ ఆసియా మినిస్టీరియల్ సదస్సులో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పాల్గొన్నారు.

## పర్యావరణ మార్పులపై భారత్, బ్రిటన్ సంయుక్త పరిశోధన



పర్యావరణ మార్పులపై సంయుక్తంగా పరిశోధనలు కొనసాగించాలని భారత్, బ్రిటన్ దేశాలు నిర్ణయించాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సవాళ్లపై ఈ రెండు దేశాలు ఇప్పటికే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కీలక భూమికను నిర్వహిస్తున్నాయని, ఈ సహకారాన్ని మరింతగా విస్తరించే చర్యల్లో భాగంగానే పర్యావరణ అంశాలపై కలిసి పనిచేయనున్నాయని బ్రిటన్‌లో దక్షిణ ఆసియా వ్యవహారాల మంత్రి లార్డ్ తారిక్ అహ్మద్ తెలిపారు. భారత్‌లో అయిదు రోజుల పర్యటన ముగించుకొని మార్చి 20న ఆయన లండన్‌కు చేరుకున్నారు. నవంబరులో గ్లాస్గోలో నిర్వహించనున్న ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సు నాటికి రెండు దేశాలు తమ పరిశోధనల్లో మంచి పురోగతి సాధించగలవన్న ఆశాభావాన్ని అహ్మద్ వ్యక్తం చేశారు.

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

# దినోత్సవాలు

## ప్రపంచ పిచ్చుకల దినోత్సవం (మార్చి 20)



ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని మార్చి 20న నిర్వహించారు. 2021 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ 'I LOVE Sparrows'. ప్రపంచవ్యాప్తంగా అంతరించి పోతున్న ఊరపిచ్చుకలు మరియు ఇతర పక్షులను సంరక్షించాలన్నదే ఈ పిచ్చుకల దినోత్సవ ముఖ్యోద్దేశం. అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫ్రాన్స్‌కు చెందిన ఎకో-సిస్ యాక్షన్ ఫౌండేషన్ మరియు ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తుంది. మొట్టమొదటి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2010లో పాటించారు.

## ప్రపంచ అటవీ దినోత్సవం (మార్చి 21)



ప్రపంచ అటవీ దినోత్సవాన్ని మార్చి 21న నిర్వహించారు. 2021 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ 'Forest restoration: a path to recovery and well-being'. అడవుల సంరక్షణ అవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో, జనంలో చైతన్యం రావాలని మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా నిర్వహించాలని 2011 సం॥లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

## ప్రపంచ జల దినోత్సవం (మార్చి 22)



ప్రపంచ జల దినోత్సవాన్ని మార్చి 22న నిర్వహించారు. 2021 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ 'Valuing Water'. ఏటా మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ తొలిసారి 1992లో నీటి వనరుల నిర్వహణపై అంతర్జాతీయంగా అవగాహన కల్పించాలని చేసిన సిఫారసు మేరకు ఏటా జల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.


## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం (మార్చి 24)

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని మార్చి 24న నిర్వహించారు. క్షయవ్యాధి రావడానికి కారణమైన మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ క్రిమిని 24 మార్చి 1882లో జర్మనీ దేశానికి చెందిన 'రాబర్ట్‌కోచ్' (జీవితకాలం 1843 - 1910) అనే శాస్త్రవేత్త కనుగొన్నారు. ఆనాటి నుంచి ఇదే రోజున ప్రతి సంవత్సరం ప్రపంచ క్షయ నివారణ దినంగా పాటిస్తున్నారు. క్షయ క్రిమిని కనుగొన్నందుకు గాను రాబర్ట్‌కోచ్‌కు 1905లో నోబెల్ పురస్కారం కూడా లభించింది.

**ముఖ్యమైన దినోత్సవాలు - ఏప్రిల్**

| | |
|---|---|
| ఏప్రిల్ 5 | - సమతా దివస్ (బాబూజీ జయంతి) |
| ఏప్రిల్ 10 | - ప్రపంచ జలవనరుల దినోత్సవం |
| ఏప్రిల్ 12 | - ప్రపంచ విమానయాన, అంతరిక్ష యాత్ర దినోత్సవం |
| ఏప్రిల్ 16 | - భారతీయ రైల్వే దినోత్సవం |
| ఏప్రిల్ 17 | - ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం |
| ఏప్రిల్ 18 | - ప్రపంచ వారసత్వ దినోత్సవం |
| ఏప్రిల్ 19 | - ప్రపంచ కిడ్నీ దినోత్సవం |
| ఏప్రిల్ 21 | - సివిల్ సర్వీసుల దినోత్సవం |
| ఏప్రిల్ 22 | - ప్రపంచ ధరిత్రి దినోత్సవం |
| ఏప్రిల్ 23 | - ప్రపంచ పుస్తక, కాపీరైట్ దినోత్సవం |
| ఏప్రిల్ 24 | - జాతీయ గ్రామపంచాయతీ దినోత్సవం, మానవ పెత్తా దివస్ |
| ఏప్రిల్ 25 | - మలేరియా దినోత్సవం |
| ఏప్రిల్ 26 | - ప్రపంచ మేధోహక్కుల దినోత్సవం |
| ఏప్రిల్ 27 | - వరల్డ్ డిజైన్ డే |
| ఏప్రిల్ 29 | - ప్రపంచ నృత్య దినోత్సవం |
| ఏప్రిల్ 30 | - జాతీయ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవం |

## జాతీయ సముద్రయాన దినోత్సవం (ఏప్రిల్ 5)



జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని ఏప్రిల్ 5న నిర్వహించారు. 1919 ఏప్రిల్ 5న భారత దేశానికి చెందిన ది సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి చెందిన నౌక మొదటిసారిగా భారత దేశం నుంచి బ్రిటన్ దేశానికి బయలుదేరి వెళ్లింది. దీనికి గుర్తుగా 1964 ఏప్రిల్ 5 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (ఏప్రిల్ 7)



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఏప్రిల్ 7న నిర్వహించారు. 2021 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ 'Building a fairer, healthier world'. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఏప్రిల్ 7, 1948న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఏర్పాటైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని ఏటా ఏప్రిల్ 7ను ప్రపంచ ఆరోగ్య దినంగా పాటిస్తారు.

## ప్రపంచ అంతరిక్ష యాత్ర దినోత్సవం (ఏప్రిల్ 12)

ప్రపంచ అంతరిక్ష యాత్ర దినోత్సవాన్ని(ఇంటర్నేషనల్ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ డే) ఏప్రిల్ 12న నిర్వహించారు. 1961 ఏప్రిల్ 12న సోవియట్ యూనియన్‌కు చెందిన యూరి గగారిన్ మొట్ట మొదటిసారిగా అంతరిక్ష నౌకతో పాటు అంతరిక్ష యాత్ర చేశారు. దీనికి గుర్తుగా ఆనాటి నుంచి ప్రతి ఏటా ఏప్రిల్ 12న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad



# కరెంట్ అఫైర్స్ బిట్‌బ్యాంక్

1. 51వ దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని 2019వ సంవత్సరానికి గాను కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఏప్రిల్ 1న ఎవరికి ప్రకటించారు ?
   1. అమితాబ్ బచ్చన్ 2. అనురాగ్ కశ్యప్
   3. కమల్ హాసన్ 4. రజనీకాంత్

2. దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి సంబంధించి క్రింది వానిలో సరికానిది ?
   1. 1969 నుంచి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందజేస్తున్నారు. ఈ అవార్డు కింద రూ॥ 10 లక్షలతో పాటు స్వర్ణ కమలం అందజేస్తారు.
   2. దక్షిణాది సినీ ప్రముఖులకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఇవ్వడం ఇది 13వ సారి. 7గురు తెలుగు వారికి దక్కింది ఇప్పటి వరకు.
   3. ఈ అవార్డు అందుకున్న 50వ వ్యక్తి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్, ఇప్పటి వరకు 32 మంది హిందీ చిత్ర పరిశ్రమ వారు అందుకున్నారు.
   4. దాదా ఫాల్కే అవార్డు అందుకున్న 4వ తమిళ సినీ ప్రముఖుడిగా రజనీ గుర్తింపు పొందారు. (శివాజీ గణేశన్, కె.బాలచందర్, మున్నగ శంకర, రజనీ)

3. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
   1. లింగ వ్యత్యాస సూచీలో ఆఫ్ఘనిస్తాన్ స్థానం-156
   2. లింగ వ్యత్యాస సూచీలో పాకిస్తాన్ స్థానం-153
   3. లింగ వ్యత్యాస సూచీలో న్యూజిలాండ్ స్థానం-4
   4. లింగ వ్యత్యాస సూచీలో నార్వే స్థానం -2

4. ప్రపంచ లింగ వ్యత్యాస సూచీ (జీజీజీఐ)-2021 ప్రకారం స్త్రీ, పురుష సమానత్వంలో మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్న దేశాల వరుసక్రమాన్ని గుర్తించండి?
   1. ఐస్‌లాండ్, ఫిన్లాండ్, నార్వే
   2. ఐస్‌లాండ్, ఫిన్లాండ్, న్యూజిలాండ్
   3. ఐస్‌లాండ్, డెన్మార్క్, నార్వే
   4. ఐస్‌లాండ్, ఫిన్లాండ్, డెన్మార్క్

5. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఇఎఫ్) యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్-2021 నివేదికలో ఐస్‌లాండ్ మొదటిస్థానాన్ని దక్కించుకోగా, భారతదేశం ఎన్నవ స్థానంలో నిలిచింది?
   1. 130వ స్థానం
   2. 140వ స్థానం
   3. 138వ స్థానం
   4. 141వ స్థానం

6. వాతావరణ దుర్బలత్వ సూచిక ప్రకారం జాతీయ స్థాయిలో పర్యావరణ పరంగా తెలంగాణలో అత్యధిక ముప్పు కలిగిన మొదటి మూడు జిల్లాలు ఏవి?
   1. మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ
   2. కొమురంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి
   3. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం
   4. పెద్దపల్లి, వరంగల్ రూరల్, రాజన్న సిరిసిల్ల

7. కోవిడ్-19 మహమ్మారి నియంత్రణకు అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా అభివృద్ధి చేసిన వ్యాక్సిన్ పై ఇటీవల ఏ మూడు దేశాలు నిషేధం విధించాయి ?
   1. జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్
   2. ఇజ్రాయిల్, జపాన్, ఇటలీ
   3. పాకిస్థాన్, సౌదిఅరేబియా, ఖతార్
   4. ఇరాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్

8. వాతావరణ దుర్బలత్వ సూచిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో జాతీయస్థాయి కొలమానాల ప్రకారం అత్యంత హాని కలిగించే మొదటి మూడు జిల్లాలు క్రింది వాటిలో ఏవి?
   1. ప్రకాశం, గుంటూరు, కర్నూలు
   2. శ్రీకాకుళం, నెల్లూరు, విశాఖపట్నం
   3. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా
   4. చిత్తూరు, అనంతపురం, కడప

9. సెయిలింగ్ క్రీడాంశం మహిళల విభాగంలో ఒలింపిక్స్‌కు అర్హత పొందిన తొలి భారతీయ సెయిలర్‌గా నిలిచిన తమిళనాడుకు చెందిన మహిళ ఎవరు ?
   1. నేత్రా కుమనన్ 2. భవానీ దేవీ
   3. ప్రతిభా జంవల్ 4. వర్తిక జోషి

10. 2021 మార్చి నెలకు గాను "ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్" అవార్డు అందుకున్న క్రికెటర్ ఎవరు ?
   1. భువనేశ్వర్ కుమార్ 2. బాబర్ ఆజామ్
   3. షకీబుల్ హసన్ 4. జస్‌ప్రీత్ బుమ్రా

11. విజ్డెన్ "దశాబ్దపు వన్డే క్రికెటర్ల" జాబితాను సరిగ్గా జతపరుచుము ?

| | |
|---|---|
| 1. 1970-80 | ఎ) కపిల్ దేవ్ |
| 2. 1980-90 | బి) వివ్ రిచర్డ్స్ |
| 3. 1990-2000 | సి) విరాట్ కోహ్లి |
| 4. 2000-2010 | డి) సచిన్ టెండూల్కర్ |
| 5. 2010-2020 | ఇ) ముత్తయ్య మురళీధరన్ |

   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
   2. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి, 5-ఇ
   3. 1-బి, 2-ఎ, 3-డి, 4-ఇ, 5-సి
   4. 1-డి, 2-ఇ, 3-సి, 4-ఎ 5-బి



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

12. అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) బోర్డ్స్ పురుషుల సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచింది ఎవరు ?
1. సుమిత్ నాగల్ 2. దిగ్విజ్ శరణ్
3. నిక్ కలియండ ఫునారా 4. పురవ్ రాజా

13. 121 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రముఖ ఫుట్‌బాల్ క్లబ్ బార్సిలోనా జట్టు తరఫున అత్యధికంగా 768 మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా ఏ ఫుట్‌బాలర్ రికార్డు సృష్టించాడు?
1. జావీ హెర్నాండెజ్ 2. లియోనల్ మెస్సీ
3. జొహాన్ క్రుయిఫ్ 4. శామ్యూల్ ఎటో

14. ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో ఇటీవల అగ్రస్థానాన్ని దక్కించుకున్న ల్యాటన్ లిజెలీ ఏ దేశ క్రీడాకారిణి ?
1. ఆస్ట్రేలియా 2. ఇంగ్లాండ్
3. న్యూజిలాండ్ 4. దక్షిణాఫ్రికా

15. క్రింది వానిలో సరికాని అంశం ఏది ?
1. జాతీయ టెన్నిస్ హార్డ్‌కోర్ట్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారిణి రష్మిక భమిడిపాటి ఛాంపియన్‌గా నిలిచింది.
2. జాతీయ అండర్-18 టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో సంజన సిరిమల్ల (తెలంగాణ) విజేతగా నిలిచింది.
3. ఫెడరేషన్ కప్ జాతీయ సీనియర్ అథ్లెటిక్స్‌లో మహిళల 200 మీటర్ల పరుగులో పీటీ ఉష రికార్డును తమిళనాడు అథ్లెట్ ఎస్ ధనలక్ష్మి అధిగమించి రికార్డు నెలకొల్పింది.
4. ప్రపంచ గోల్ఫ్ క్రీడలో ఫేమస్ టోర్నీగా పేరున్న "మాస్టర్స్" టోర్నమెంట్‌లో ఇండియన్ ప్లేయర్ "ఆనంద్ సుర్జివాలా" తొలిసారి విజేతగా నిలిచాడు.

16. క్రింది వాటిని జతపరచండి?

| | |
|---|---|
| **1. సివిల్ సర్వీసెస్ డే** | **ఎ) ఏప్రిల్ 30** |
| **2. ప్రపంచ ధరిత్రి దినోత్సవం** | **బి) ఏప్రిల్ 26** |
| **3. జాతీయ గ్రామ పంచాయతీ డే** | **సి) ఏప్రిల్ 22** |
| **4. ప్రపంచ మేధోహక్కుల దినోత్సవం** | **డి) ఏప్రిల్ 24** |
| **5. జాతీయ బాల కార్మికుల దినోత్సవం** | **ఇ) ఏప్రిల్ 21** |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-డి, 2-ఎ, 3-ఇ, 4-బి, 5-సి
3. 1-సి, 2-ఎ, 3-ఇ, 4-బి, 5-డి
4. 1-ఇ, 2-సి, 3-డి, 4-బి, 5-ఎ

17. 9వ హార్ట్ ఆఫ్ ఆసియా మినిస్టీరియల్ సదస్సు మార్చి 30న ఎక్కడ నిర్వహించారు ?
1. కిర్గిజిస్తాన్ (బిష్కెక్) 2. తుర్క్‌మెనిస్తాన్ (అష్గాబాద్)
3. తజికిస్తాన్ (దుషాన్‌బే) 4. ఉజ్బెకిస్తాన్ (తాష్కెంట్)

18. క్రింది వానిలో 2021 సంవత్సరానికి సరికాని ఇతివృత్తాన్ని (థీమ్) గుర్తించండి ?
1. ప్రపంచ జల దినోత్సవం - Vaving Water
2. ప్రపంచ అటవీ దినోత్సవం - Forest restoration : a path to recovery and well - being.
3. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం - I love sparrows
4. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం - Health is Wealth for World

19. ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలకమైన 'రైసినా సంవాదం సదస్సు - 2021'ని వర్చువల్ పద్ధతిలో ఏ తేదీల్లో నిర్వహించారు ?
1. మార్చి 22-25 2. ఏప్రిల్ 4-7
3. ఏప్రిల్ 13-16 4. మార్చి 18-21

20. జతపరుచుము ?

| | |
|---|---|
| 1. ఇండియాస్ పవర్ ఎలైట్ క్యాస్ట్, క్లాస్ అండ్ కల్చరల్ రివల్యూషన్ | ఎ. మోహన్ కందా |
| 2. అగ్రికల్చర్ ఇన్ ఇండియా | బి. దానిష్ ఖాన్, రుహీఖాన్ |
| 3. ఎసెస్ట్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ ఇండియన్ పులిటిక్స్ ఇన్ లండన్ | సి. సంజయ్ బారు |

1. 1-సి, 2-ఎ, 3-బి
2. 1-బి, 2-సి, 3-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి
4. 1-సి, 2-బి, 3-ఎ

21. జమ్ముకశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన నిర్మిస్తున్న వంతెన స్టీల్ ఆర్చిని రైల్వేశాఖ ఇటీవల పూర్తి చేసింది ?
1. జీలం 2. చీనాబ్
3. రావి 4. బియాస్

22. అమెరికా దేశానికి చెందిన రక్షణ శాఖ మంత్రి లాయిడ్ జే ఆస్టిన్ ఏ తేదీలలో భారత్‌లో పర్యటించారు ?
1. ఫిబ్రవరి 23-25 2. ఏప్రిల్ 13-15
3. ఏప్రిల్ 5-7 4. మార్చి 19-21

23. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మార్చి 28 నుంచి 30వ తేదీ వరకు ఏ దేశంలో పర్యటించారు ?
1. తజికిస్తాన్ 2. శ్రీలంక
3. మారిషస్ 4. తుర్క్‌మెనిస్తాన్

24. అత్యంత శక్తివంతమైన సైనిక శక్తి దేశాల జాబితాలో ముందు నాలుగు దేశాల వరుసక్రమాన్ని గుర్తించండి ?
1. చైనా, అమెరికా, రష్యా, ఇండియా
2. అమెరికా, రష్యా, ఇండియా, ఉత్తర కొరియా
3. ఉత్తర కొరియా, చైనా, పాకిస్తాన్, రష్యా
4. ఇండియా, చైనా, అమెరికా, ఉత్తర కొరియా

25. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ - 2020 (ఐక్యూ ఎయిర్) పేరిట స్విస్ అనే సంస్థ రూపొందించిన జాబితాలో ప్రపంచంలో అత్యంత కలుషిత నగరం ఏది ?
1. ఢిల్లీ 2. ఘజియాబాద్
3. బులంద్ షహర్ 4. ఝింజియాంగ్

26. వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ - 2021 జాబితాలో ఫిన్లాండ్ మొదటి స్థానంలో, డెన్మార్క్ 2వ స్థానంలో నిలిచినా ఇండియా ప్రస్తుత ర్యాంకు ఎంత ?
1. 149 2. 136
3. 139 4. 142



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

27. ఆర్‌బీఐ కీలక పాలసీ వడ్డీ రేట్లు అయిన రెపోరేటు, రివర్స్ రెపో రేటును యథాతథంగా కొనసాగించినా ఆ రేట్లను కనుగొనండి ?
1. 4%, 3.3%
2. 3%, 4.5%
3. 5.3%, 3%
4. 4.3%, 3.5%

28. 2031-32 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏదేశం అవతరిస్తుందని బ్యాంక్ ఆఫ్ అమెరికా తన నివేదికలో పేర్కొంది ?
1. ఇండియా
2. జర్మనీ
3. ఆస్ట్రేలియా
4. జపాన్

29. 2021-22 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటు 12.5%గా ఉంటుందని ఏ సంస్థ అంచనా వేసింది ?
1. మూడీస్ ఇన్వెస్టర్స్
2. గ్లోబల్ లెండర్
3. యూఎన్‌సీ
4. ఐఎంఎఫ్

30. వర్తమాన దేశాల మధ్య వాణిజ్య అవకాశాలను మెరుగుపర్చేందుకు ఏర్పాటైన వరల్డ్ లాజిస్టిక్స్ పాస్‌పోర్ట్ (WLP) భారత్‌లో తన కార్యకలాపాల నిర్వహణ కోసం రెండో హబ్‌గా ఏ నగరాన్ని ఎంచుకుంది ?
1. చెన్నై
2. కోల్‌కత్తా
3. హైదరాబాద్
4. ఢిల్లీ

31. కింది వాటిని జతపరచండి ?

| | |
|---|---|
| 1. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాత్కాలిక ఛైర్మన్ | ఎ) మండాట సీతారామమూర్తి |
| 2. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) | బి) నీలం సాహ్ని |
| 3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) | సి) అతీష్ చంద్ర |
| 4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) ఛైర్మన్ | డి) సుశీల్ చంద్ర |
| 5. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ | ఇ) చింతా సాయిలు |

1. 1-ఇ, 2-డి, 3-బి, 4-ఎ, 5-సి
2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
4. 1-ఎ, 2-బి, 3-బి, 4-సి, 5-డి
5. 1-బి, 2-ఎ, 3-ఇ, 4-సి, 5-డి

32. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?
ఎ) బాక్సింగ్ అసోసియేషన్ (ఏఐబీఏ) ఛాంపియన్స్, వెటరన్స్ కమిటీ వైస్‌పర్సన్‌గా భారత్ బాక్సర్ మేరికోమ్ మార్చి 3న ఎంపికయ్యింది.
బి) అంతర్జాతీయ వార్త సంస్థ "రాయిటర్స్‌ కి తొలిమహిళ చీఫ్ ఎడిటర్‌గా అలెశాండ్రా గల్లోని ఇటీవల నియమితులయ్యారు.
1. ఎ మాత్రమే సరియైనది
2. బి మాత్రమే సరియైనది
3. ఎ మరియు బి సరియైనవి
4. పై రెండు సరియైనవి కావు

33. క్రింది వానిలో సరికానిది ఏది ?
1. భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ నూతలపాటి వెంకటరమణ నియమితులయ్యారు.
2. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడుతున్న తెలుగు వారిలో కోకా సుబ్బారావు తర్వాత జస్టిస్ ఎన్.వి.రమణ రెండో వ్యక్తి.
3. అనురాధ భాసిన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇంటర్‌నెట్ ద్వారా వ్యక్తం చేసే భావ ప్రకటన కూడా ప్రాథమిక హక్కు కిందికే వస్తుందని జస్టిస్ ఎన్.వి.రమణ తీర్పునిచ్చారు. ఈ తీర్పే కశ్మీర్‌లోయలో ఇంటర్‌నెట్ తిరిగి రావడానికి బాటలు వేసింది.
4. ఎన్.వి.రమణ 2018 నవంబర్ 27 నుంచి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

34. ప్రపంచవ్యాప్తంగా క్షయ నిర్మూలనకు కృషి చేస్తున్న "స్టాప్ టీబీ పార్టనర్‌షిప్ బోర్డు ఛైర్మన్" గా ఇటీవల నియమితులైన కేంద్రమంత్రి ఎవరు ?
1. నరేంద్ర సింగ్ తోమర్
2. డాక్టర్ హర్షవర్ధన్
3. ప్రకాశ్ జవదేకర్
4. సుబ్రమణ్యం జయశంకర్

35. నీతి ఆయోగ్ ప్రత్యేక కార్యదర్శి (స్పెషల్ సెక్రటరీ)గా ఇటీవల నియమితులైన కొలనుపాక రాజేశ్వరరావు ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ?
1. ఆంధ్రప్రదేశ్
2. కర్ణాటక
3. తమిళనాడు
4. తెలంగాణ

36. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డైరెక్టర్ జనరల్‌గా ఇటీవల ఎవరిని నియమించారు ?
1. సందీప్ నాగ్‌పాల్
2. పవన్ సెంగర్
3. ఎమ్.ఏ.గణపతి
4. రమేష్ సింగ్

37. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?
ఎ) వాణిజ్య ప్రోత్సాహక అంతర్జాతీయ సంస్థ బ్రిక్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అంతర్జాతీయ బ్రాండ్ అంబాసిడర్‌గా హైదరాబాద్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి స్పష్టి జూపూడి నియమితులయ్యారు.
బి) తెలంగాణకు చెందిన సాహితీ స్నిగ్ధకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా "రీసైక్లింగ్ హీరోయిన్" పురస్కారాన్ని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
1. ఎ మాత్రమే సరైనది
2. బి మాత్రమే సరైనది
3. ఎ మరియు బి సరియైనవి
4. పై రెండు సరియైనవి కావు

38. క్రింది వాటిని జతపరచండి ?

| | |
|---|---|
| 1. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ (ONGC) సీఎండీ | ఎ) సౌరభ్ గార్గ్ |
| 2. నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ (NJA) డైరెక్టర్ | బి) సంజీవ్ కుమార్ |
| 3. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఛైర్మన్ | సి) అమ్రేశ్వర్ ప్రతాప్ సాహి |
| 4. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా సీఈవో | డి) సుభాష్ కుమార్ |

సరియైన జవాబును గుర్తించండి?
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
4. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

39. ఇటీవల ఏ సాయుధ దళానికి డైరెక్టర్ జనరల్‌గా కుల్దీప్ సింగ్ నియమితులయ్యారు ?
1. Central Industrial Security Force
2. National Security Guard
3. Central Reserve Police Force
4. Border Security Force

40. భారత్, శ్రీలంక మధ్యనున్న 30 కిలోమీటర్ల పొడవైన పాక్ జలసంధిని 13 గంటల 43 నిమిషాల్లోనే ఈది రికార్డు నెలకొల్పిన తొలి తెలుగు మహిళ ఎవరు ?
1. రాధికా ఫాక్స్ 2. మీరా జోషి
3. శివాని కాథరియా 4. గోలి శ్యామల

41. గ్రామాలు, పట్టణ శివారు ప్రాంతాలకు తీగలు లేకుండా నాణ్యమైన, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను తక్కువ ధరకే అందించేందుకు "ఆస్ట్రోమ్" అనే అంకుర పరిశ్రమ ఏ సాధనాన్ని అభివృద్ధి చేసింది ?
1. గిగా వాట్ 2. గిగా లైట్
3. గిగా మెష్ 4. గిగా ఎమ్‌బీ

42. 2020 సంవత్సరానికి గాను ప్రముఖ మరాఠీ రచయిత డాక్టర్ శరణ్ కుమార్ లింబాలే సరస్వతి సమ్మాన్ పురస్కారానికి ఎంపికయ్యారు. అయితే ఆయన రచించిన ఏ పుస్తకానికి ఈ అవార్డు లభించింది ?
1. పాటలీపుత్రకీ సామ్రాజ్ఞి 2. సనాతన్
3. చెక్‌బుక్ 4. పక్షికి బత్తిగలిత్

43. క్రింది వాటిని జతపరచండి?

| జాబితా -1 | జాబితా -2 |
|---|---|
| 1. ఉత్తమ చిత్రం | ఎ) సర్ ఆంథోని హాప్కిన్స్ |
| 2. ఉత్తమ దర్శకుడు | బి) సోల్ |
| 3. ఉత్తమ నటి | సి) క్లోయీ జావ్ |
| 4. ఉత్తమ యానిమేటెడ్ | డి) ఫ్రాన్సెస్‌మెక్ డోర్మాండ్ |
| 5. ఉత్తమ నటుడు | ఇ) నోమాడ్ ల్యాండ్ |

సరియైన జవాబును గుర్తించండి.
1. 1-ఇ, 2-బి, 3-డి, 4-సి, 5-ఎ
2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
4. 1-ఇ, 2-సి, 3-డి, 4-బి, 5-ఎ

44. ఉమ్మడి మిలటరీ ఎక్సర్‌సైజ్ దస్త్‌లిక్-II మార్చి 11 నుంచి మార్చి 19 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రాణిఖేట్ వద్ద ఉన్న విదేశీ శిక్షణ ప్రాంతం చౌబాటియాలో ఏ రెండు దేశాల మధ్య జరిగింది ?
1. భారత్ - బంగ్లాదేశ్ 2. ఇండియా-ఉజ్బెకిస్తాన్
3. భారత్-అమెరికా 4. ఇండియా - రష్యా

45. తూర్పు హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఏప్రిల్ 5-7వ తేదీ వరకు "లా పెరోస్" నౌకాదళ యుద్ధ విన్యాసాల్లో భారత్‌తో పాటు 3 దేశాలు పాల్గొన్నాయి అయితే క్రింది నాలుగింటిలో పాల్గొనని దేశం ఏది ?
1. రష్యా 2. అమెరికా
3. జపాన్ 4. ఆస్ట్రేలియా

46. క్రింది వానిలో సరికాని అంశం ఏది ?
1. భారత్ - అమెరికా దేశాల మధ్య నౌకాదళ విన్యాసాలు "పాసెక్స్" పేరిట మార్చి 28,29 తేదీల్లో నిర్వహించారు.
2. భారత్ - బంగ్లాదేశ్ సైనిక విన్యాసాలు "శాంతిర్ ఒగ్రోషేన-2021" పేరుతో ఏప్రిల్ 4-12 వరకు బంగ్లాదేశ్‌లో నిర్వహించారు.
3. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై భారత్, పాక్, చైనా దేశాలు "పబ్బి యాంటీ టెర్రర్-2021" పేరిట విన్యాసాలు నిర్వహించనున్నాయి
4. శ్రీలంక-ఇండియా దేశాల మధ్య సైనిక ఎక్సర్‌సైజును "RAMSET-2021" పేరిట ఏప్రిల్ 18-20 వరకు నిర్వహించారు.

47. బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం అరుణాచల్‌ప్రదేశ్‌లోని జోసెఫైన్ అడవుల్లో ఏ పక్షిని గుర్తించారు ?
1. త్రీ బాండెడ్ రోజ్ ఫించ్ 2. రినోప్లెక్స్ బిలోర్యాటస్
3. టు బాండెడ్ పింక్ ఫించ్ 4. టౌకాన్స్ - ఛారాస్

48. అంగారకుడిపైకి ఉపగ్రహాన్ని పంపిన మొట్టమొదటి గల్ఫ్ దేశంగా రికార్డు సృష్టించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మొట్టమొదటిసారిగా ఏ మహిళా వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపనున్నట్లు ఇటీవల ప్రకటించింది ?
1. అనౌషే అన్సారీ 2. నౌరా అల్ మత్రౌషి
3. నౌరా అల్ ముల్లా 4. సాలి రైడ్ మత్రౌషి

49. 2020 సంవత్సరానికి గాను "డా.బి.రాఘవేంద్రరావు స్మారక పురస్కారం" ఇటీవల ఎవరికి లభించింది ?
1. ముక్తవరపు వెంకటరమణ 2. మాగంటి మురళీ మోహన్
3. ముక్తవరపు నరేంద్రనాథ్ 4. టి.సుబ్బిరామి రెడ్డి

50. సవన్నాలు మరియు అడవుల్లో నివసిస్తున్న ఏ జంతువులు అంతరించి పోయే ప్రమాదంలో ఉన్నాయని ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ రెడ్‌లిస్ట్‌లో చేర్చింది ?
1. ఆఫ్రికన్ జిరాఫీలు 2. ఆఫ్రికన్ పులులు
3. ఆఫ్రికన్ సింహాలు 4. ఆఫ్రికన్ ఏనుగులు

51. 2021 ఏప్రిల్ 1 నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద అణుశక్తి జలాంతర్గామిని ఏ దేశం వినియోగంలోకి తీసుకొచ్చింది ?
1. రష్యా 2. చైనా
3. కెన్యా 4. జర్మనీ

52. గ్రామీణ ప్రజలకు కేవలం 10 రూపాయలకే ఎల్ఈడీ బల్బులను అందించే ఏ పథకాన్ని కేంద్ర విద్యుత్, నూతన-పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ఆర్కేసింగ్ బీహార్‌లో ప్రారంభించారు ?
1. గ్రామ ఉజ్వల 2. ప్రధానమంత్రి-ఉజ్వల యోజనా
3. గ్రామ దీపము 4. గ్రామ ఉజాలా

53. దేశవ్యాప్తంగా చిన్నపిల్లలు వారి సంరక్షకుల ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ తీసుకొచ్చిన "ది నర్చరింగ్ నైబర్‌హుడ్స్ ఛాలెంజ్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఏ నగరాలు చోటు దక్కించుకున్నాయి ?
1. హైదరాబాద్, ఖమ్మం 2. హైదరాబాద్, వరంగల్
3. హైదరాబాద్, కరీంనగర్ 4. హైదరాబాద్, రంగారెడ్డి

54. 2021 ఏప్రిల్ 11న భారతదేశవ్యాప్తంగా ఎక్కువ మందికి టీకాలు అందించే లక్ష్యంతో ఏ కార్యక్రమము ప్రారంభమైంది ?
1. టీకా ఉత్సవ్ 2. జీవన్ ఉత్సవ్
3. టీకా మహోత్సవమ్ 4. ఆజాదీ కా అమృత్ ఉత్సవ్



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

55. పార్లమెంటులో తగిన ప్రతిభ కనబరుస్తున్నందుకు ఎంతమంది ఎంపీలకు సన్సద్ మహారత్న పురస్కారాలను భారతదేశ ప్రధాన ఎన్నికల కమీషనర్ సునీల్ అరోడా అందజేశారు ?
1. ఐదుగురు
2. ముగ్గురు
3. నలుగురు
4. ఆరుగురు

56. ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఏ ప్రాంతాన్ని రెండో బయోస్పియర్ రిజర్వ్‌గా ప్రతిపాదించింది ?
1. అనైముడి
2. నీలగిరి
3. మహేంద్రగిరి
4. ఉదయగిరి

57. 2020 సంవత్సరమునకు ప్రముఖ హిందీ రచయిత శరద్ పగారేకు వ్యాస్ సమ్మాన్ అవార్డు లభించింది, అయితే ఈయన రచించిన ఏ నవలకు ఈ అవార్డు దక్కింది ?
1. టిపార్ ఫీల్డ్
2. కన్యాధాన్
3. సుగంధి అలియాస్ అండల్ దేవనాయకి
4. పాటలీపుత్ర్ కీ సామ్రాజ్ఞి

58. సముద్ర గర్భంలోని జీవుల జన్యు వైవిధ్యాన్ని మ్యాపింగ్ చేయడమే లక్ష్యంగా కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ఏ పేరుతో ప్రాజెక్టును చేపట్టింది ?
1. ట్రిస్ మియోమీ
2. ట్రేస్ బయోమీ
3. ట్రీస్ బయోమీ
4. ఫోర్స్ బయోమీ

59. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గుజరాత్‌లోని నవసరీ జిల్లా జలాల్‌పూర్ తాలుకాలోని దండి గ్రామంలో ఏర్పాటు చేసిన 25 రోజుల "దండి పాదయాత్ర" ముగింపు కార్యక్రమానికి ఎవరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ?
1. ప్రధాని నరేంద్రమోధి
2. రాష్ట్రపతి రామ్‌నాథ్ కొవింద్
3. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
4. హోంమంత్రి అమిత్‌షా

60. హేమ ఎల్లాప్రగడ యూకేలో ప్రారంభించిన "యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు హిందూ ఆర్గనైజేషన్ (ఉకో) ఉద్యమానికి ఇటీవల ఏ పురస్కారం దక్కింది?
1. మహాత్మాగాంధీ శాంతి పురస్కారం
2. నెల్సన్ మండేలా హ్యూమానిటేరియన్ అవార్డు
3. ది పులిట్జర్ బహుమతి
4. యూకే పార్లమెంట్ వీక్ యాక్టివిటీ ఆఫ్ ది ఇయర్

61. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?
ఎ) ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన "జాతీయ మౌలిక వసతులు, అభివృద్ధి పెట్టుబడుల బ్యాంక్" బిల్లుకు ఇటీవల పార్లమెంట్ ఆమోదం తెలిపింది.
బి) మద్యం తాగి చనిపోతే బీమా చెల్లించాల్సిన అవసరం లేదని జస్టిస్ ఎం.ఎం.శాంతన్ గౌండర్, జస్టిస్ వినీత్ శరణ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు చెప్పింది.
1. ఎ మాత్రమే సరైనది
2. బి మాత్రమే సరైనది
3. ఎ మరియు బి రెండూ సరియైనవి
4. పై రెండూ సరియైనవి కావు

62. జంతువుల కోసం మొట్టమొదటిసారిగా అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని ఏ రాష్ట్రం ఇటీవల నిర్ణయించింది ?
1. గుజరాత్
2. తమిళనాడు
3. మహారాష్ట్ర
4. ఆంధ్రప్రదేశ్

63. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రతిష్ఠాత్మకమైన అమెరికా కార్నర్ విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. అయితే మొట్టమొదటి అమెరికా కార్నర్ భారతదేశంలో ఎక్కడ ఏర్పాటు చేశారు ?
1. అహ్మదాబాద్
2. వారణాసి
3. ఉదయ్‌పూర్
4. అమృత్‌సర్

64. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 73 జిల్లాల్లో ఇటీవల క్షయ నివారణ సర్వే చేపట్టింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి క్షయ వ్యాధి నివారణలో 2015 సం॥తో పోల్చితే 2020 సంవత్సరానికి 20 శాతం తగ్గుదలకు గాను ఏ జిల్లాను కాంస్య పతకానికి కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేశారు?
1. విశాఖపట్నం
2. శ్రీకాకుళం
3. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
4. కృష్ణా జిల్లా

65. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?
ఎ) రాష్ట్రంలోని గ్రామాలన్నింటినీ పరిశుభ్రంగా ఉండాలని, వాటిని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో "జగనన్న స్వచ్ఛ సంకల్పం" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది.
బి) పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 100 రోజుల పాటు ఈ బృహత్తర కార్యక్రమం కొనసాగుతుంది.
1. ఎ మాత్రమే సరైనది
2. ఎ మరియు బి సరియైనవి
3. బి మాత్రమే సరైనది
4. పై రెండు సరియైనవి కావు

66. దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై సాయం అందించేందుకు గాను ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్‌తో కేంద్ర వ్యవసాయశాఖ ఏప్రిల్ 14న ఒప్పందం కుదుర్చుకుంది ? అయితే క్రింది వాటిలో ఆ రాష్ట్రాలు ఏవి ?
ఎ) ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, హర్యానా, రాజస్థాన్
సి) తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక
డి) మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘడ్
సరియైన జవాబును ఎంచుకోండి ?
1. 1 మరియు 3 మాత్రమే
2. 1 మరియు 2 మాత్రమే
3. 2 మరియు 3 మాత్రమే
4. 3 మరియు 4 మాత్రమే

67. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ భవనంలో "పఢ్‌నా లిఖ్‌నా అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఎవరు ?
1. ఎమ్. వెంకట రమణరావు
2. పి.వెంకటరామయ్య
3. ఆదిమూలపు సురేష్
4. వెల్లంపల్లి శ్రీనివాస్

68. 2021 మార్చి 19న భారత రక్షణ మంత్రిత్వ శాఖ భారత సైన్యానికి సుమారు 4960 మిలాన్-2టీ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైళ్లను



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

అందించేందుకు ఏ సంస్థలో ఒప్పందం కుదుర్చుకున్నది ?

1. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (DRDO)
2. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL)
3. భారత్ డైనమిక్ లిమిటెడ్ (BDL)
4. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (BARC)

69. భారతదేశంలో తొలిసారిగా చేపట్టబోతున్న మానవ సహిత అంతరిక్ష యాత్ర "గగన్‌యాన్" ప్రాజెక్ట్ కోసం ఏ దేశం తోడ్పాటు అందించనుంది ?

1. అమెరికా
2. ఫ్రాన్స్
3. బ్రిటన్
4. రష్యా

70. ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలను ఛేదించే మధ్య తరహా క్షిపణి "మీడియం రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిసైల్" (ఎంఆర్ఎస్ఏం)లోని కీలక భాగాన్ని ఉత్పత్తి చేసిన ఏ సంస్థ తమ తొలికిట్‌ను భారత సైన్యం, వైమానిక దళానికి అందించింది ?

1. కల్యాణి రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (కేఆర్ఏఎస్)
2. డసాల్ట్ ఏవియేషన్
3. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)
4. టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లేబొరేటరి (టీబీఆర్ఎల్)

71. క్రింది వాటిలో సరికానిది ఏది ?

1. ఆంధ్రప్రదేశ్ రానున్న 2021-22 ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలల (ఏప్రిల్-జూన్) కాలానికి 70,983.11 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించారు.
2. తొలి మూడు నెలల వరకు అన్ని రంగాలకు వ్యయం చేసేందుకు ఆర్టికల్ 213(1) ప్రకారం ఆర్డినెన్స్ జారీకి గవర్నర్ ఆమోదం తెలిపారు.
3. ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా మూడేళ్లుగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించడం ఇదే మొదటిసారి.
4. ఓటాన్ అకౌంట్ మొత్తం బడ్జెట్ ప్రతిపాదనలో వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు.

72. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో నిర్మించిన విమానాశ్రయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పేరు పెట్టింది ?

1. వేదిరే రామచంద్రరెడ్డి
2. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
3. గొట్టిపాటి బ్రహ్మయ్య
4. వావిలాల గోపాలకృష్ణయ్య

73. ఇటీవల అదానీ గ్రూపు పూర్తిగా కైవసం చేసుకున్న కృష్ణపట్నం పోర్టు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో కలదు ?

1. శ్రీకాకుళం జిల్లా
2. విజయనగరం జిల్లా
3. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
4. పశ్చిమ గోదావరి జిల్లా

74. 2021 మార్చి 22న కేంద్ర సాంస్కృతిక శాఖ 2019-2020 సంవత్సరమునకు గాను ప్రపంచంలోని వివిధ ప్రముఖులకు ఇచ్చే గాంధీ శాంతి పురస్కారానికి ఎవరి పేర్లను వెల్లడించింది ?

1. సుల్తాన్ ఖబూస్ బిన్ సయిద్ అల్ సయిద్ (ఒమన్), షేక్ ముజీబుర్ రెహ్మాన్ (బంగ్లాదేశ్)
2. షేక్ ముజీబుర్ రెహ్మాన్ (బంగ్లాదేశ్), ఆంగ్‌సాన్ సూకీ (మయన్మార్)
3. ఆంగ్‌సాన్ సూకీ (మయన్మార్), ఖబూస్ సయిద్ (ఒమన్)
4. షేక్ మొహ్మమద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ (యూఏఈ), ఇమ్రాన్‌ఖాన్ (పాకిస్థాన్)

75. క్రింది వాటిలో సరికానిది ఏది ?

1. ఇండియన్ కోస్ట్‌గార్డ్ షిప్ వజ్రను చెన్నైలోని కట్టుపల్లి వద్ద కోస్ట్ గార్డ్‌కు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్ అప్పగించారు.
2. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన నిఘా యుద్ధనౌక "ఐఎన్ఎస్ ధ్రువ్"ను త్వరలో భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టనున్నారు.
3. బీటా కిరణాలను వెదజల్లుతున్న అత్యంత సుదూర గెలాక్సీని రష్యా శాస్త్రవేత్తలు గుర్తించారు.
4. చమురు, ఇంధనం వెలికితీసే హైడ్రాలిక్ రిగ్స్ విభాగంలోకి మౌలిక రంగ సంస్థ మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రవేశించింది.

76. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ స్వశక్తీకరణ్ పురస్కారం కింద జిల్లా స్థాయి అవార్డుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఏయే జిల్లాలు ఎంపికయ్యాయి ?

1. విజయనగరం, కర్నూలు
2. చిత్తూరు, నెల్లూరు
3. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి
4. గుంటూరు, కృష్ణా

77. టాంజానియా మొదటి మహిళా అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసింది ఎవరు?

1. సమియా సలుహు హసన్
2. ఉమ్మీ అల్లి మ్వాలియు
3. జోకిమ్ మగామ
4. జానెట్ మగుఫులి

78. క్రింది అంశాల్లో సరైనవి ఏవి?

1. మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై మార్చి 23న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్‌ఆర్‌సి)లో శ్రీలంకపై బ్రిటన్, కెనడా, జర్మనీ, మలావి, మాంటినెగ్రో, నార్త్‌మాసిడోనియా దేశాల కోర్ గ్రూప్ ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందింది.
2. 2009లో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంపై (ఎల్‌టీటీఈ) శ్రీలంక ప్రభుత్వ సాయుధ పోరాటం ముగిసింది. అనంతరం బాధితులకు సరైన న్యాయం చేయలేదనే ఆరోపణలు రావడంతో జెనివాలో జరిగిన యుఎన్‌హెచ్‌ఆర్‌సి సమావేశాల్లో శ్రీలంక మానవ హక్కులపై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
3. 47 సభ్య దేశాలు ఉన్న యుఎన్‌హెచ్‌ఆర్‌సి ఓటింగ్ ప్రక్రియలో 11 దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా, 22 దేశాలు అనుకూలంగా ఓట్లు వేశాయి.
4. భారత్, నేపాల్‌తోపాటు మొత్తం 14 దేశాలు ఓటింగుకు దూరం పాటించాయి.

సరియైన జవాబును గుర్తించండి?

1. 1, 2, 3 మాత్రయే సరియైనవి
2. 2, 3, 4 మాత్రమే సరియైనవి
3. 1, 3, 4, మాత్రమే సరియైనవి
4. పైవన్నీ సరియైనవే



Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad

79. ఇటీవల భారతదేశంలో అతిపెద్ద తేలియాడే "సోలార్ ప్రాజెక్ట్"ను ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు?
1. ఆంధ్రప్రదేశ్ (అనంతపురం)
2. రాజస్థాన్ (జోధ్‌పూర్)
3. తమిళనాడు (కోయంబత్తూర్)
4. తెలంగాణ (రామగుండం)

80. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల పొడవు ఎన్ని కిలోమీటర్లకు చేరింది?
1. 5,540 కిలోమీటర్లు
2. 4,640 కిలోమీటర్లు
3. 4,540 కిలోమీటర్లు
4. 6,540 కిలోమీటర్లు

81. మెడికల్ టెక్నాలజీ రంగంలో ఉన్న అమెరికా దిగ్గజం "మెడ్‌ట్రానిక్ ఇంజనీరింగ్, ఇన్నోవేషన్ సెంటర్"ను హైదరాబాద్‌లో ఎక్కడ ఏర్పాటు చేసింది?
1. బొల్లారం
2. నానక్‌రామ్‌గూడ
3. హకీంపేట్
4. బాలానగర్

82. విదేశీ వలస కార్మికుల కనీస వేతన పరిమితిని 500 రియాళ్ల నుంచి 1000 రియాళ్ల వరకు పెంచుతూ ఏ దేశం ఇటీవల కొత్త చట్టాన్ని రూపొందించింది?
1. సౌదీ అరేబియా
2. ఖతర్
3. ఇజ్రాయిల్
4. ఇరాన్

83. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి?
ఎ. 2011లో సంభవించిన సునామీ, భూకంపం తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్న ఫుకుషిమా దైచీ అణువిద్యుత్ కేంద్రంలోని విషపూరిత అణు జలాలను పసిఫిక్ సముద్రంలో వదిలేయాలని జపాన్ ప్రభుత్వం నిర్ణయించింది.
బి. ఈ ప్రక్రియకు కనీసం 20 సంవత్సరాలు పడుతుందని ప్లాంటు నిర్వహణ సంస్థ టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) అంచనా వేసింది.
సరియైన జవాబును గుర్తించండి?
1. ఎ మాత్రమే సరియైనది
2. బి మాత్రమే సరియైనది
3. పై రెండు సరియైనవే
4. పై రెండు సరియైనవి కావు

84. 2021 సెప్టెంబర్ 11 నాటికి అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్లపై ఉగ్రదాడి జరిగి 20 ఏళ్లు పూర్తవుతుండటంతో ఏ దేశం నుండి తమ బలగాలను పూర్తిగా ఉపసంహరించనున్నట్లు ఇటీవల జోబైడెన్ ప్రకటించారు?
1. పాకిస్తాన్
2. మయన్మార్
3. ఆఫ్ఘనిస్తాన్
4. బంగ్లాదేశ్

85. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి?
1. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ వాతావరణ దుర్బలత్వ సూచికను 2021 ఏప్రిల్ 17న విడుదల చేసింది.
2. ఈ సంచిక ప్రకారం అత్యంత హాని కలిగించే రాష్ట్రాలుగా అస్సాం, మిజోరాం, ఒరిస్సా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.
3. వాతావరణ దుర్బలత్వ సూచిలో 0.510 స్కోర్‌తో ఆంధ్రప్రదేశ్ 17వ ర్యాంకులో 0.480 స్కోర్‌తో తెలంగాణ 20వ ర్యాంకులో నిలిచాయి.
4. సాపేక్షంగా తక్కువ హాని కలిగించే రాష్ట్రాలలో హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ, సిక్కిం రాష్ట్రాలు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.
సరియైన జవాబును గుర్తించండి?
1. 1, 2, 3 మాత్రమే సరియైనవి
2. 1, 3, 4 మాత్రమే సరియైనవి
3. 1, 2, 4 మాత్రమే సరియైనవి
4. పైవన్నీ సరియైనవే

86. అణ్వాయుధాల విషయంలో ఉత్తర కొరియాను కట్టడి చేసేందుకు 2021 ఏప్రిల్ 2న వాషింగ్టన్‌లో జరిగిన జాతీయ భద్రతా సలహాదారుల సమావేశంలో ఏ మూడు దేశాల మధ్య అంగీకారం కుదిరింది?
1. ఇరాక్, దక్షిణ కొరియా, ఇజ్రాయిల్
2. అమెరికా, జర్మనీ, ఇటలీ
3. జపాన్, దక్షిణ కొరియా, అమెరికా
4. జపాన్, ఇటలీ, ఇజ్రాయిల్

## KEY


| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 4 | 2) 4 | 3) 4 | 4) 1 | 5) 2 | 6) 1 | 7) 1 | 8) 1 | 9) 1 | 10) 1 | 11) 3 | 12) 3 | 13) 2 |
| 14) 4 | 15) 4 | 16) 4 | 17) 3 | 18) 4 | 19) 3 | 20) 1 | 21) 2 | 22) 4 | 23) 1 | 24) 1 | 25) 4 | 26) 3 |
| 27) 1 | 28) 1 | 29) 4 | 30) 3 | 31) 1 | 32) 3 | 33) 4 | 34) 2 | 35) 4 | 36) 3 | 37) 3 | 38) 1 | 39) 3 |
| 40) 4 | 41) 3 | 42) 2 | 43) 4 | 44) 2 | 45) 1 | 46) 4 | 47) 1 | 48) 2 | 49) 3 | 50) 4 | 51) 2 | 52) 4 |
| 53) 2 | 54) 1 | 55) 2 | 56) 3 | 57) 4 | 58) 2 | 59) 3 | 60) 4 | 61) 3 | 62) 4 | 63) 1 | 64) 2 | 65) 2 |
| 66) 2 | 67) 3 | 68) 3 | 69) 2 | 70) 1 | 71) 4 | 72) 2 | 73) 3 | 74) 1 | 75) 3 | 76) 4 | 77) 1 | 78) 4 |
| 79) 4 | 80) 3 | 81) 2 | 82) 2 | 83) 1 | 84) 3 | 85) 4 | 86) 3 | | | | | |

Printed, Published by SAYYAD RAJA on behalf of SAEED PUBLICATIONS, Owned by SAEED PUBLICATIONS, Printed at Sri Charan Offset Printers, # 1-178/A, Chikkadpally, Near RTC 'X' Roads, Hyderabad-20, Telangana. Published from : SAEED PUBLICATIONS, Flat No.101, D.M Estate, Street No.8, Himayathnagar, Hyderabad-500029.
Editor : SAYYAD RAJA, RNI No. TELTEL/2014/57442.



ఆల్ ఇన్ వన్ గ్రూప్
Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad




Google: www.ourstudycircle.in/upscpdf/

https://telegram.me/upsc_iassquad Google: www.ourstudycircle.in/upscpdf/ https://telegram.me/upsc_iassquad




Google: www.ourstudycircle.in/upscpdf/